సంపుటము-IX
నెం. 4

29 డిశంబరు 1993,
బుధవారము,
(శక సం. 1915,
పుష్యం-8)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజీ నెం.

1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు. 465 –

2. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు. 483

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షలు

అధికార నివేదిక

(పదకొండవ సమావేశము : ఎనిమిదవ రోజు)

బుధవారము, 29 డిశంబరు, 1993.

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమ్మైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

దక్షిణాది పాల గ్రిడ్

61–

*8798– సర్వశ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) ఎ. నరేంద్ర (హిమాయత్ నగర్), బద్దం బాల్ రెడ్డి (కార్వాన్) :– పశుసంవర్ధక, పాడి పరిశ్రమశాఖ మంత్రి దయచేసి ఈక్రింది విషయములు తెలిపెదరా:

(అ) బెంగుళూరు వద్ద 1993 జులైలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి శాఖ మంత్రుల సమావేశంలో దక్షిణాది మిల్క్ (పాల) గ్రిడ్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అట్టి నిర్ణయానికి మన రాష్ట్రం కూడా ఇక బాగస్వామా; దీనివల్ల ఒనగూడబోవు ప్రయోజనాలేమిటి?

పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎన్. రఘువీరారెడ్డి):– (అ) అవునండీ.

(ఆ) అవునండీ. సదరన్ మిల్క్‌గ్రిడ్‌ను ఏర్పాటు చేయడం వలన, దక్షిణాది రాష్ట్రాలు పరస్పర ప్రయోజనాలను పెరవేర్చుకునే నిమిత్తం లభ్యంగావున్న మీగులు రవాణా, కన్వర్షన్, మార్కెటింగు సౌకర్యాలను వినియోగించుకోవడానికి వీలవుతుంది.

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ నిహార్ విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఈ సమావేశానికి సంబంధించిన నోటీసింగ్‌ను సభముందు ఉంచుతారా? ఈ మిల్క్ గ్రిడ్ బాగానే వున్నది. అది పాల ఉత్పత్తి మీద ఆధారపడి వుంటుంది. కాని ఈనాడు రాష్ట్రంలో వున్న భయంకర పరిస్థితి లక్షలాది పశువులు యాంత్రిక వధ శాలలో చనిపోతూ వున్నాయి. మొన్న మంత్రిగారు పాడి పొట్టలకు బదులు పాలు తక్కువ రేటుతో ఇస్తామనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వారి ఆలోచన మంచిదే. లక్షలాది పశువులు వధ శాలలో చనిపోతూ వుండడంతో పాలకు సంబంధించిన ప్రశ్న కాబట్టి మంత్రి గారికి మనవిచేసేది ఈ ప్రభుత్వం దీనిని అరికట్టడానికి ఏదయినా చర్య తీసుకుంటుందా?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు మిల్క్ గ్రిడ్ గురించి మాట్లాడుతారనుకుంటే వధ శాలలకు వెళ్ళారు. పాలు సర్‌ప్లస్‌గా వున్నవనే మాట మొన్న కూడా మనవిచేశాను. ఇక సదరన్ గ్రిడ్‌కు సంబంధించి అక్కడ తీసుకున్న నిర్ణయాల గురించి సభ ముందు ఉంచుతారా అని అడిగారు, దానికి ఎలాంటి అభ్యంతరం లేదు. అది ఓపన్ డాక్యుమెంట్. సభ ముందు వుంచడం జరుగుతుంది. పాడిపశువులు వధ శాలకు పోతున్నాయనే ఆరోపణ చేశారు. మొన్ననే దాని విషయంగా నేను చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. గతివారంలో అనేకమైన ఫిర్యాదులు, గౌరవ శాసన సభ్యుల నుంచి ఉత్తరాలు వచ్చాయి. వధ శాలకు పాలు ఇచ్చే యోగ్యమైన పశువులు, సేద్యానికి యోగ్యమైనా పశువులు పోతే వాటిని చెక్ చేయడానికి, కంట్రోల్ చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆలోచన చేస్తున్నాము. అతి త్వరలో దాని మీద ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర:– అధ్యక్షా, అతిత్వరలో నిర్ణయం తీసుకుంటామని సభలో మంత్రి గారు చాలా ఇస్తున్నారు. ఈ లోపల రోజుకు 4 1/2 వేల పశువులు కట్ అవుతున్నాయి. ప్రభుత్వం చెక్ చేసే లోపల రాష్ట్రంలో వున్న పశు సంతతి మొత్తం కూడా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుంది. పశు సంతతి నష్టపోయిన తరువాత ఈ గ్రిడ్ కానీ, ఇంకా ఏమయినా వేసినా ఉపయోగం ఏమిటి? సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడానికి అవకాశం వుంటుందా? అల్ కబీర్, అల్ఫా వంటి పశు వధ శాలలను వెంటనే మూసి వేయడానికి ఏమయినా ఆలోచిస్తారా? వాళ్ళకు లైసన్స్ ఇవ్వడం ఆపి వేస్తారా? ప్రభుత్వం తీసుకోబోయే చర్య ఏమిటి? పశువులు వుంటేనే పాలు ఉత్పత్తి జరిగేది. పాలు వివిధంగా వస్తాయనేది కూడా ఆలోచించాలి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:– అధ్యక్షా, నాకు అనుమానం ఏమి వస్తున్నదంటే వీళ్ళు ఏదో పేపర్లో మాని క్వశ్చన్ వేస్తున్నట్లు వున్నది. మిల్క్ గ్రిడ్ మీద వీళ్ళకు ఆసక్తి వున్నట్లు లేదు. అల్ కబీర్ ఇది అది అని ఎక్కడెక్కడికో పోతున్నారు.

(అంతరాయం)

శ్రీ ఎ· నరేంద్ర:– ఆ విధంగా చెప్పడం సబబుగా లేదు· పేపర్లో చూసి చేయడం ఏమిటి? గ్రిడ్ వల్ల ప్రభుత్వం తీసుకోబోయే నిర్ణయాలు ఏమిటి? ఆ నిర్ణయాలు అమలుచేయడానికి అవకాశం వుంటుందా?

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, మాకు తెలియక కాదు· ప్రభుత్వం ఈ కార్యక్రమం మీద ఎన్ని కోట్ల ఖర్చు పెడుతున్నది· మాకు తెలుసు· మంత్రుల సమావేశాలు, ముఖ్యమంత్రిగారి ఢిల్లీ ట్రిప్పులు ఇవన్నీ నామమాత్రమే· పేపర్ వర్క్ మెంట్ వరకే పరిమితం అయ్యాయనేది మాకు తెలుసు· సంతోషం· సమావేశం యొక్క రిపోర్టును సభ ముందు పుంచమన్నాము· కానీ అతి ప్రధానమైన అంశం ఒకటి వున్నది· రాష్ట్రంలోని పాడి సంపదకు సంబంధించిన అంశం కాబట్టి అడుగుతున్నాము· అనుబంధ ప్రశ్నగా జవాబు ఇచ్చారు· వర్యలు తీసుకోబోతున్నాం అన్నారు· అంతిక పశు వధ శాలకు వెళ్లే పశువులను చెక్ చేస్తాము, పాడి ఇచ్చే పశువులను తీసుకపోము అన్నారు· ఏ విధంగా వర్యలు తీసుకుంటారు? ఏ విధంగా చెక్ చేస్తారు? పర్యావరణకు సంబంధించిన అన్ని విభాగాలు దీనిని నిషేధించాలి· ఇక్కడ వుండవద్దని కేంద్రం, రాష్ట్రం, హైకోర్టు అన్నీ చెప్పినప్పటికి కూడా అన్నిటిని అతిక్రమించి, ప్రభుత్వాన్ని అతిక్రమించి ఎంతోమందికి కోట్ల రూపాయల లంచాలు ఇచ్చి లక్షలాది పశువులను వధిస్తూ వుంటే దీనిని అనుబంధంగా తీసుకుని మాట్లాడుతున్నారు· అది మంచి పద్ధతి కాదు· దీని విషయంలో ఏమి స్టెప్స్ తీసుకోబోతున్నారో చెప్పాలి·

మిస్టర్ స్పీకర్:– ఇంకో ప్రశ్న వచ్చేట్లు చేయాలి· అనుబంధాన్ని మించి పోతే తిప్పలు వస్తాయి· పేపర్ చూసి అని తమాషాగా చెయవద్దు· దక్షణాది రాష్ట్రాల గ్రిడ్ మీటింగ్ ఏమి అయింది, తీసుకోబోయే యాక్షన్ ఏమిటనేది చెప్పండి·

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:– కర్నాటకలో మీటింగ్ జరిగింది· దక్షాబాది రాష్ట్రాలకు సంబంధించిన పశు పంవర్ధక శాఖామంత్రులు సమావేశమునకు హాజరు కావడం జరిగింది· అతి త్వరలోనే ఆ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది· గతంలో తీసుకున్న అనేకమైన నిర్ణయాలను ఫాలోఅప్ చేయడానికి దీనిని స్ట్రెంగ్థన్ చేయడానికి సమావేసం ఉపయోగపడుతుందని మనవిచేసున్నాను·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, పేపర్‌లో చూసి చెబుతున్నారని మంత్రిగారు అంటున్నారు· నేను చెప్పేది పేపర్లో చూసి కాదు· నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా కొరియన్‌గారు వున్నప్పుడు తెలుగుదేశం భవాంలో డెలిగేషన్ వెళ్ళింది· అందులో గౌరవనీయులైన మంత్రి సమరసింహారెడ్డిగారు కూడా వున్నారు· ప్రతిపక్ష నాయకులు అందరు వున్నారు· వాళ్ళతో బాటు నేను కూడా వెళ్ళాను· మన రాష్ట్రంలో పశ సంతతిని

పెంచాలి అంగరు సూచించారు. పశు సంతతిని పెంచడానికి, పాల ఉత్పత్తిని పెంచడానికి ఆరోజు చేసిన సూచనలను ఇప్పుడు మంత్రిగా వున్న రెడ్డి సత్యనారాయణగారు ఇప్పటి మంత్రికి అందించి వుంటారు. ఆ ప్రాజెక్టు ఏమయినా వుంటే డైరీ డెవలప్‌మెంట్ వాళ్ళు అమలుపరుస్తున్నారా? అమలు పరచడానికి ఎంత కాలం పడుతుంది. ఈ పశు సంతతిని రక్షించడానికి చర్యలు తీసుకోగలిగిందా? ఈ పశు సంతతిని అల్ కటీర్, సంస్థ ద్వారా వధించడం జరుగుతున్నది. దానిని ఆపడానికి ప్రయత్నం చేశారా? లేతే దేశానికి రాబు. లేతే దేశానికి వెన్నెముక అని మాత్రం అంటారు పశు సంతతి తేకపోతే పని పిల్లలు కావే. వ్యవసాయకంగా సన్నకారు, చిన్నకారు రైతులు ఏమయినా బ్రతకగలుగుతారా? పాడి పరిశ్రమను పెంచడానికి ఈ ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? కొరియన్‌గారు చేసిన సూచనలు పాటిస్తారా? ఈ డెతిగేషన్ వెళ్ళిన రిపోర్టు మూపగలుగుతారా?

శ్రీ ఎస్. రఘువీరారెడ్డి:– పశు సంతతిని పెంచడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాము. ఆర్టిఫిషయల్ ఇన్‌సెమినేషన్ గతంలో 16 లక్షలు వుంటే ఆ సంవత్సరం 32 లక్షలు చేయాలనే కార్యక్రమం తీసుకుంటున్నాము. ఇక వధ శాలల గురించి మాట్లాడినప్పుడు నిరుపయోగంగా వున్న పశువులను అక్కడ ప్రాసెస్ చేయడంలో తప్పులేదు. పాలు ఇచ్చేవి, సేద్యానికి ఉపయోగపడేవి వధశాలకు పోకుండా చెక్ చెయడానికి ఆలోచనలు చేస్తున్నాము. దానిపైన త్వరలో ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. దానికి సంబంధించి ఏమయినా సూచనలు ఇస్తే ఆ సూచనలను తప్పకుండా స్వీకరిస్తాము. ఇక కొరియన్ సూచనల విషయంలో మాకు ఉపయోగపడే ప్రతి సూచనలను కూడా అమలు చేస్తాము. కాని వారు ఇచ్చిన అన్ని సూచనలు అమలుపరచవలసిన నెసిసిటీ లేదు. వారు ఇచ్చిన సూచనలు అన్నీ ఇంప్లిమెంట్ చేయాలంటే ఇక్కడ పాల రేటును తగ్గించాలి. అది తగ్గించలేము. రైతులకు ఏది ఉపయోగపడుతుందో దానిని తప్పకుండా మేము స్వీకరిస్తాము.

శ్రీ కె. ముద్దు కృష్ణమనాయుడు (పుత్తూరు):– దక్షణాది గ్రిడ్ ఏర్పాటు చేస్తాము అన్నారు. ఫెడరేషన్ పెట్టిన తరువాత అక్కడ వుండే యూనియన్స్‌కు స్వేచ్ఛ లేకుండా పాల ఉత్పత్తి అంతా ఫెడరేషన్ వాళ్ళే అమ్మాలని అన్నారు. ఈ ఆంధ్ర ప్రదేశ్‌లో పాల ఉత్పత్తిదారులకు దాదాపు రు. 13,14 కోట్లు బకాయిలు వున్నాయి. చిత్తూరు డిల్లాలో రు. 10 కోట్లు వరకు బకాయిలు వున్నాయి. గత 8 మాసాలుగా ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. దానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది? ఎప్పటి లోగా బకాయిలు చెల్లిస్తారు?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:– అధ్యక్షా, రు. 18 కోట్లు బకాయిలు వున్నవనే విషయం మొన్నవే మాట్లాడుకున్నాము. చిత్తూరు డిల్లాలో రు. 12 కోట్లు బకాయిలు వున్న విషయం కూడా మాట్లాడుకున్నాము. ఇప్పుడు రు. 25 కోట్లు పిలువవేసే పాలవాడి, నెయ్యి పిల్ల వున్నది. వీటిని వీలైనంత త్వరలో లిక్విడేట్ చేయడం ద్వారా ఆ డబ్బు తీసుకుని రైతులకు బకాయిలు చెల్లించే ఏర్పాటు చేస్తాము.

శ్రీ జి· ముద్దు కృష్ణమనాయుడు:– గత సంవత్సరంగా చిత్తూరు జిల్లాలో పేమెంట్ లేదు· పేద వాళ్ళు చాలా ఇబ్బందులు పడుతున్నారు· సభలో ముఖ్యమంత్రిగారు వున్నారు· ప్రభుత్వం ఏదయినా అడ్వాన్స్ ఇచ్చి చేయవచ్చు గదా? ముఖ్యమంత్రిగారు ఏమ్మయినా చెప్పవచ్చు గదా?

ముఖ్యమంత్రి(శ్రీ కె· విజయభాస్కరరెడ్డి):– అధ్యక్షా, మా మంత్రిగారు చాలా చక్కగానే చెప్పారు· నా తరుపున కూడా చెప్పారు· చాలా సిల్వలు వున్నాయి· ఆ సిల్వలు క్లియర్ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నాము· అది అయిపోయిన వెంటనే బకాయిలు చెల్లిస్తాము· త్వరగా ఇందులో కొంత అమౌంట్ ఇవ్వాలనే ఆలోచన వున్నది· వీటన్నిటిపైన సభ్యులు ఏమయినా సలహా ఇస్తే బాగుండేది· ఆ నోస్టీ పైన ఎంక్వయిరీ జరుగుతూ వున్నది· అవకతవకలన్నీ బయటకు వస్తాయి·

శ్రీ జి· ముద్దు కృష్ణమనాయుడు:– ఎంక్వయిరీ కాదు సర్· అడ్వాన్స్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా? రు· 12 కోట్లు బకాయిలని మంత్రిగారు కూడా చెప్పారు· ముఖ్యమంత్రిగారు ఎంక్వయిరీ అన్నారు· ఎంక్వయిరీ వేసుకోండి· కాదనలేదు· రు· 12 కోట్లు ఒక్క జిల్లాలోను బకాయి వుంటే ఆ పేద రైతులు ఏమి కావాలి? రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్ ఇచ్చి పేమెంట్ చేయాలి· ముఖ్యమంత్రిగారు దయచేసి అందులో సగం·: అంటే రు· 6 కోట్లు అయినా ఇవ్వండి· సిల్వల సంగతి తరువాత చూసుకుందాము·

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:– అధ్యక్షా, గౌరవనీయ ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు· అక్కడ వుండే యూనియన్ సక్రమంగా పనిచేయక వ్యవసాయం చెండడమే ఇందుకు ప్రధానమైన కారణం· మిగిలిన జిల్లాల్లో ఏదో రు· 50 లక్షలో తేక రు· 60 లక్షలో, లేక ఒక కోటి రూపాయల వరకో బకాయిలు వున్నవి· కానీ చిత్తూరులో మాత్రం రు· 12 కోట్లకు పెరిగిందంటే అర్థం అక్కడ చాలా అవకతవకలు జరిగాయి· అక్కడ యూనియన్‌కు సంబంధించిన వాళ్ళు ప్రయివేట్ డైరీ వాళ్ళకు అమ్ముడు పోయారు· కొమ్ము కాశారనే విషయం కూడా ప్రభుత్వ దృష్టికి వచ్చింది· విచారణకు వేసాము· అన్ని విషయాలు బయటకు వస్తాయి· ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చాయి·

(అంతరాయం)

శ్రీ జి· ముద్దు కృష్ణమనాయుడు:– అధ్యక్షా, అధ్యక్షా····

శ్రీ బి· జనార్దన్(చెన్నూరు):– అధ్యక్షా, అధ్యక్షా, మంత్రిగారు····

మిస్టర్ స్పీకర్:– ఫిర్యాదులు అందాయని అన్నారు· I have made a mistake to allow you to speak.

(interruptions)

మీకు సభ సజావుగా నడుపుకుందామనేది సిన్న లేదు, ఇవాళ కూడ లేదు.

శ్రీ డి. ముద్దు కృష్ణమనాయుడు:– మంత్రిగారు బేస్‌లెస్ ఎలిగేషన్ చేశారు.

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:– అధ్యక్షా, ఏది ఏమి అయినా, వాళ్లు ఎన్ని పాపాలు చేసినా, ఎన్ని తప్పులు చేసినా రైతులను ఆదుకోవలసిన జవాబుదారీ ఈ ప్రభుత్వానికి వున్నది కాబట్టి తప్పకుండా రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– మీరు ఏదయినా ఉద్దేశ్యంతో వస్తే నేను చెప్పలేను. ఎర్రన్నాయుడుగారు మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ కె. ఎర్రన్నాయుడు(హరిశ్చంద్రాపురం):– హౌస్ ఆర్డర్‌లో లేదు.

Mr. Speaker:– I cannot help like this if you go on disturbing.

(interruptions)

మీకు ఏమైనా వున్నట్లు ఈ సభ నడవాలంటే ఎలా నడుస్తుంది.

If you want to say, say something.

క్వశ్చన్ 8703 పోస్ట్ పోన్డ్, క్వశ్చన్ 8924.....

(అంతరాయం)

శ్రీ ఎ. నరేంద్ర:– సభను కంట్రోల్ చేయాలి.

మిస్టర్ స్పీకర్:– ఒక్కరేనా కంట్రోల్ చేసేది. ఇదేనా పద్ధతి? సభ ఇందుకేనా వున్నది? సభ్యులందరు కోఆపరేట్ చేస్తేనే సభ సజావుగా సాగుతుంది.

(అంతరాయం)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– బకాయిల చెల్లింపు విషయంలో ప్రభుత్వం పట్టించుకోకుండా బేస్‌లెస్ సమాధానం చెబితే ఎలాగండి. ప్రభుత్వం విచారణ చెయవచ్చు, యాక్షన్ తీసుకోవచ్చు, అందుకు మేము కాదనడం లేదు.

మిస్టర్ స్పీకర్:–మీరు ఈ విధంగా జవాబు వచ్చినా కూడా అడ్డం కలిగిస్తూ వుంటే నేను సభ నడపను. ఇలాగే కూర్చుంటాను. విద్యాసాగరరావుగారు మీ కోఆపరేషన్ లేకుంటే అసెంబ్లీ నడవడం కష్టం. అన్ని క్వశ్చన్‌లకు మీరు కావాలనుకున్న పద్ధతిలో జవాబు రాదు. ఒక్క క్వశ్చన్ మీదనే 18 నిమిషాలు గడిచింది. మీ మనస్సులలో ఏదో పెట్టుకుని సభకు వస్తే నేను ఏమీ చేయలేను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, అన్నిటికన్నా ముఖ్యంగా మీరు మా హక్కులను పరిరక్షించాలి. మీరు మాకు సహకరించాలి.

మిస్టర్ స్పీకర్:– నేను సహకరించవలయునా? ఒక్క ప్రశ్నకు ఎన్నినిమిషాలు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మా అందరికన్నా మీరు ప్రశాంతంగా వుండాలి తమరు ఒక్కటే ఆలోచించాలి. మంత్రిగారు ఆ గ్రిడ్ చదువుకుని అన్నిటిలో బ్రహ్మాండంగా పెండిత్యం వున్నదని చెబుతు రాష్ట్రంలో పాలు సరిపస్తుగా వున్నాయని సెలవిచ్చిన తరువాత మాకు ఎన్ని అనుబంధ ప్రశ్నలు వుంటాయో తమరే ఆలోచించాలి. రాష్ట్రంలో పాలు సరిపస్తుగా వున్నాయా? ఎన్ని చిల్లింగ్ సెంటర్స్ మూతపడ్డాయో చెప్పమనండి. ముఖ్యమంత్రి గారు సభలో వున్నారు. పశు వధ జరగదని గతంలో జనార్ధనరెడ్డిగారు శాసన సభలో హామీ ఇచ్చారు. మేము ఈనాడు గౌరవనీయ ముఖ్యమంత్రిగారితో ఒక ఎస్యూరెన్స్ తీసుకుందామనుకున్నాం.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– మంత్రిగారు అలిగేషన్ చేశారు.

మిస్టర్ స్పీకర్:–అది ఆరోపణకాదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:–మీరు వాటిని రికార్డుల నుండి తొలగించండి.

మిస్టర్ స్పీకర్:–మీమీద ఆరోపణలుంటే తొలిగిస్తాను. ఎవరి పేరు మీదన్నా వస్తే నేను తప్పకుండా రికార్డుల నుండి తొలగిస్తాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– ప్రభుత్వం మీదే కాబట్టి అలిగేషన్స్ మీద ఎంక్వయిరీ చెయించండి. ఏమైనా ఫ్యాక్ట్స్ వుంటే బయట పెట్టారి కాని, బేస్‌లెస్ ఆరోపణలు చేయడం ఏమిటి అధ్యక్షా?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:– అధ్యక్షా, ఆరోపణలు మా దృష్టికి వచ్చాయి. వాటిమీద ఎంక్వయిరీ చేశామని చెప్పుతున్నాను.

శ్రీ డి. ముద్దుకృష్ణమనాయుడు:– రిపోర్టు బయటపెట్టండి.

Mr. Speaker:– It is not good on your part.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:– అధ్యక్షా ఆరోపణలు వచ్చాయని చెప్పడం కూడ వారికి తప్పా?

శ్రీ ఎ. నరేంద్ర:– అధ్యక్షా, ఇందాక మంత్రిగారు సెలవిస్తూ రాష్ట్రంలో పశు సంపదను రెండింతలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని వారు చెప్పారు. గత అసెంబ్లీ సమావేశాల్లో కూడ అప్పటి ముఖ్యమంత్రి జనార్దన్ రెడ్డిగారు ఈ సభాముఖంగా ఒక హామీ ఇచ్చారు– పశుసంపదను కాపాడేందుకు పశు వధశాలలను వెంటనేమూయిస్తామని చెప్పారు: పశుసంపదను కాపాడితేనే ఉత్పత్తి ఉంటుంది. కాని ఈ పశు వధశాలల వల్ల రోజురోజుకి పాల ఉత్పత్తి తగ్గిపోయే ప్రమాదం ఉంది. వ్యవసాయ శాఖ కూడ గవర్నమెంటీకు ఒక రిపోర్టు ఇచ్చింద– రెండు సంవత్సరాల్లో రాష్ట్రంలోని మొత్తం పసు సంపదకు ఈ అల్ కబీర్ వల్ల నష్టం వస్తుందని. పశుసంపద మొత్తం నాశనం అయిపోతే, మీరు ఏవిధంగా పాల ఉత్పత్తి చేస్తారని నా ప్రశ్న.

Mr. Speaker:– This is a subject concerned to the Southern grid.

శ్రీ ఎ. నరేంద్ర:– పాల ఉత్పత్తి ఉంటేనే గ్రిడ్ ప్రశ్న వస్తుంది. పాల ఉత్పత్తి లేక పోతే గ్రిడ్ నుండి మిమ్మల్ని తొలగించేస్తారు. గ్రిడ్‌లో మిమ్మల్ని ఎందుకు ఉండనిస్తారు. పశుసంపదను కాపాడి, పాల ఉత్పత్తి పెంపడానికి మీరు తీసుకోబోయే చర్యలు ఏమిటి? అల్ కబీర్‌ను బంద్ చేయించే దానికి మీరు హామీ ఇస్తారా?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:– అధ్యక్షా, ఈ రాష్ట్రంలో పాల ఉత్పత్తి సర్‌ప్లస్‌గా లేదని మళ్లీ మళ్లీ వారు చెప్పుతున్నారు. నేను సభ్యులకు మనవి చేసేది ఏమిటంటే, సర్‌ప్లస్ ఉండబట్టే మనం కలకత్తాకు 181 లక్షల లీటర్లు, తమిళనాడుకు 14లక్షల లీటర్లు, కేరళకు 12 లక్షల లీటర్లు, కర్నాటకకు 63 లక్షల లీటర్లు, ఒరిస్సాకు 18 లక్షల లీటర్లు, మహారాష్ట్రకు 6 లక్షల లీటరుల పాలను గత సంవత్సరం పంపడం జరిగింది. అది ఒకటి. ఇక రెండవది, అల్ కబీర్ విషయంలో తప్పకుండా చర్య తీసుకొంటాము.

శ్రీ ఎ. నరేంద్ర:– అది కాదు అధ్యక్షా, పశుసంపదను రక్షించడానికి మీరు ఏమ్మెన్సీయాక్షన్ తీసుకొంటారా?

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:– అధ్యక్షా, నూటికి నూరుపాళ్లు యోగ్యమైన, పాలు ఇచ్చే అర్హత ఉన్న, సేద్యానికి అర్హత ఉన్న పశువులను వధశాలలకు పోకుండా ఉండేందుకు అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుతుంది·

శ్రీ ఎ· నరేంద్ర:– సార్, మంత్రిగారు సెలవు ఇస్తున్నది ఏమిటంటే, యోగ్యమైన పశువులను రక్షించడానికి ప్రయత్నం చేయబోతున్నట్లుగా చెప్పారు· నేను ఇప్పుడే మంత్రి గారిని అక్కడకు తీసుకొని వెళ్లి చూపిస్తాను· పాలు ఇచ్చే ఎన్ని పశువులు అక్కడ కబే అవుతున్నాయో తెలుస్తుంది·

మిస్టర్ స్పీకర్:– అడిగిన ప్రశ్నకు దీనికి సంబంధం ఏమి ఉంది?

శ్రీ ఎ· నరేంద్ర:– సంబంధం ఎందుకు లేదు అధ్యక్షా? పాల ఉత్పత్తి దేని ద్వారా జరుగుతుంది? పశువుల ద్వారా వస్తుంది· మరి ఆ పశువులే లేక పోతే, పాల ఉత్పత్తి వారు ఎట్లాచేస్తారు?

మిస్టర్ స్పీకర్:– దానికి ఇక్కడ సమాధానం ఏమిరాదు· వారు చర్య తీసుకొంటామని అన్నారు·

శ్రీ ఎ· నరేంద్ర:– సభలో ముఖ్యమంత్రిగారు ఉన్నారు· వారు జవాబు ఇచ్చారు– పశుసంపదను కాపాడి, పాల ఉత్పత్తి చేయిస్తామని· రోజుకి నాలుగున్నర వేల పశువులు అల్ కబీర్‌లో కబే అవుతున్నాయి· అలాంటప్పుడు మీదగ్గర ఉన్న మొత్తం పశుసంపద ఎంత? రాష్ట్రంలో పశు సంపద మొత్తం నష్టమయ్యే ప్రమాదం ఉంది· అది త్వరలోనే రానుంది· మళ్లీ అసెంబ్లీ సమావేశాలు పెట్టేటప్పటికి, పశుసంపద సగానికి సగం తగ్గిపోతుంది· అప్పుడు అందరం బాధపడవలసి వస్తుంది· కాబట్టి అధ్యక్షా···

మిస్టర్ స్పీకర్:– వారు తప్పకుండా చర్య తీసుకొంటామన్నారు కదా!

శ్రీ ఎ· నరేంద్ర:– మీ కావాలండీ, వేగ్గా సమాధానం చెప్పితే ఎట్లా? సన్నెన సమాధానం చెప్పించండి·

మిస్టర్ స్పీకర్:– సమాధానం చెప్పారు· అంతకన్నా ఎక్కువ సమాధానం రాదు·

శ్రీ ఎ· నరేంద్ర :–ఏమి సమాధానం ఇచ్చారండి?

మిస్టర్ స్పీకర్:– తప్పకుండా చర్యలు తీసుకొంటామని చెప్పారు·

శ్రీ ఎ· నరేంద్ర:– ఏమి చర్యలు తీసుకొంటారో ఒకటి, రెండు, మూడు చెప్పమనండి·

శ్రీ పి.హెచ్. విద్యాసాగరరావు:– సార్ ఒక అనుబంధ ప్రశ్న···

Mr. Speaker:– I request you to take your seat in this regard.

శ్రీ పి.హెచ్. విద్యాసాగరరావు:– నో సార్··· దిస్ ఈజ్ నాట్···

మిస్టర్ స్పీకర్:– నేను చెప్పే మాట వింటేనే సరి లేకపోతే క్వశ్చన్స్ డిమ్మ్ టు హావ్ బీన్ అన్సర్డ్ అనవలసి వస్తుంది.

శ్రీ ఎ. నరేంద్ర:– సార్, ఇది రెవెన్యూకి సంబంధించిన సమస్య.

శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతి:– జనాబ్ స్పీకర్ ఈ సవాల్ పర్ ———

మిస్టర్ స్పీకర్:– మీరు నాకు రెండు నిమిషాలు ఇవ్వాలి. ఐ హావ్ టు గివ్ ఎ రూలింగ్.

శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతి:– కాటే వాలే జానవర్ దూధ్ దేనే వాలే నహీ హోతే. జ్యాదా తర్ దూధ్ దేనే వాలే జానవర్ కాటే జాతే హైం ఖుద్ వహాం పర్ డాక్టర్ మౌజూద్ హోతే హైం. జితనే భీ జానవర్ కాటే జాతే హైం ఉస్కీ జాంచ్ హోనే కే బాద్ డాక్టర్ కాటనే కీ ఇజాజత్ దేతా హై. యే జానవర్ దూధ్ దేనే వాలే నహీ హోతే. జో దూధ్ నహీం దేతే వహీ జానవర్ కాటా జాతా హై.

శ్రీ పి.హెచ్. విద్యాసాగరరావు:– అంటే మాకు జవాబు మస్కతిగారిలో ఇప్పిస్తారా? బి.కె.పి. అడిగిన ప్రశ్నకు మజ్లిస్‌తో సమాధానం ఇప్పిస్తారా?

మిస్టర్ స్పీకర్:– నేను వారికి (శ్రీ మస్కతి) మైక్ ఇవ్వలేదు, వారిని సమాధానం చెప్పమని లేదు. It is not good. Assembly should know. They have taken 29 minutes.

(interruptions)

శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతి:– ఏక్ మినట్ వక్త్ దీజియే.

మిస్టర్ స్పీకర్:– ఆప్ భీ మేరా సాథ్ దేనా చాహియే. వో లోగ్ జో చాహే బాత్ కర్తే హైం.

శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతి:– ఖుద్ మేరే పాస్ 4 జానవర్ హైం.

మిస్టర్ స్పీకర్:– ఆప్ సే నహీం పూఛా సే భీ నహీం పూఛా.

శ్రీ వి. వాగేశ్వరరావు(ఖమ్మం):–అధ్యక్షా, ప్రధానమంత్రిగారు మొన్న శ్రావణబెళగోళ వచ్చినపుడు పశు సంతతి గురించి నష్టం జరుగుతోందని వారి దృష్టికి తెచ్చినపుడు ఎంక్వయిరీ చేస్తామని అన్నారు. పర్యావరణ పరిరక్షణ మాత్రమే కాకుండా పాలకు కూడ ప్రమాదం రాకుండా చూడాల్సిన అవసరం వుంది. వారు పరిశీలిస్తామనన్నారు. అది కాస్త

త్వరగా జరిగేట్లు చూస్తే ఈ ప్రశ్న శాసనసభలో పదేపదే రాకుండా వేయవచ్చు· నేను బీ·జె·పి· వారికి సమాధానం యిస్తున్నట్లుగా దయచేసి భావించవద్దు·

శ్రీ కె· విజయభాస్కరరెడ్డి:– ఆయనగారు ఏదో చెప్పారు కాబట్టి కొంచెం స్పందించాలని బుద్ధి పుట్టింది· ఈ మధ్య ఒక స్వామీజీ వచ్చారు· ఆయన నిరాహార దీక్ష చేస్తానని నోటీసు కూడ యిచ్చాడు· ఆ సందర్భంగా నన్ను కలిశారు· నేను వెంక సంగతికి పోదల్చుకోలేదు· ఎవరు పర్మిషను యిచ్చారని చూడటానికి పోను· వారు భయపడేటంతగా పశువులు పోతున్నాయన్నది కరెక్టు కాదు· జెనులు జీవహింసకు వ్యతిరేకంగా చేసేది యిది· పశువులను అక్కడ డాక్టర్లు చూస్తారు· నూకు కూడ అది యిక్కడ పెట్టాలని, వుంచాలని ఆ భావం లేదు· రాష్ట్ర ప్రభుత్వం తరపున ఢిల్లీవారికి చెప్పాను· ఆ విషయం ప్రస్తుతం సుప్రీం కోర్టులో వుంది· అది తేలిన తర్వాత చూద్దాం·

(శ్రీ సిపెచ్· విద్యాసాగరరావు, శ్రీ డి· బాల్‌రెడ్డి, శ్రీ ఎ· నరేంద్ర లేచి మాట్లాడటానికి ప్రయత్నించారు·)

మిస్టర్ స్పీకర్:– ఒక సారి ముఖ్యమంత్రి గారి జవాబు అయినాక మరి నేను ఎవరినీ అనుమతించను· ఇప్పటికే చాలా సమయం అయింది·

శ్రీ సిపెచ్· విద్యాసాగరరావు:– ఎన్ని గంటలు మేము మొత్తుకున్నామో రికార్డులు పరిశీలించండి అధ్యక్షా· ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు· ఇలా ఎన్నో సార్లు యిచ్చారు· సి·ఎం· గారు యిప్పుడు కొత్త పద్ధతిలో జీవహింస ప్రధానాంశంగా తీసుకున్నారు కాబట్టి పకడ్బందీగా అమలు చేస్తారని ఆశ వుంది· ముఖ్యమంత్రి గారిని ఒకసారి అల్‌కబీర్ ఫ్యాక్టరీని సందర్శించమనండి· ఇదెక్కడో యితర దేశంలో లేదు· ఏ ప్రజాప్రతినిధి గాని, ఏ పార్టీ గాని, రాష్ట్రమంత్రులు గాని ఎవ్వరూ మా ఫ్యాక్టరీకి రావాల్సిన అవసరం లేదని, మేము ముందుకు పోతామని వారంటున్నారు· ఇదే పశువధశాలను ఇతర రాష్ట్రప్రజలు, తన్ని తరిమి కొడితే మన రాష్ట్రానికి వచ్చి పడింది· అధ్యక్షా, పాల గ్రేడ్ అనేది చాలా స్వల్పమైన విషయం· పాలు 'సర్‌ప్లస్' లేక· పాల ధర పెంచడం వల్ల, పిల్లలకు పాలకొరత, యితర రాష్ట్రాలకు పంపడం యిది వేరే విషయం· కనీసం పశువులు వుంటే లక్షలాది ప్రజలకు బ్రతుకుతెరువుగా, వ్యవసాయానికి ఎరువులు సమకూర్చేవిగా వుంటాయి· మస్కతి గారికి వ్యతిరేకంగా చెప్పడం కాదు· మీరు ఒకసారి పోయి చూడండి· ఆవుల్ని వధించకూడదు· మేము రోజు ఆవుల్ని లక్షలాది పశువుల్ని చూస్తున్నాం· లక్షలాది పశువులు పోతూవుంటే మీరు యిక్కడ నిముషాలు లెక్క పెట్టడం కాదు· ప్రత్యక్ష చర్య తీసుకుని దానిని ఆపుచేయడానికి ముఖ్యమంత్రిగారు ఒక్క సారి అక్కడ విజిట్ చేయండి· వెళ్ళి పరిశీలన జరిపి ఏ చర్య తీసుకున్నా మేము సిద్ధంగా వున్నాం· గౌరవనీయులు నాగేశ్వరరావు గారు చెప్పినట్లు, ఈ శాసనసభలో ఎన్నో పార్టీ దీని ప్రస్తావన రావడం జరిగింది· స్పీకర్ రామవంద్యారెడ్డి గారు ఎన్నో గంటలు సమాధానాలు యిచ్చారు· నేను ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను, అభ్యర్థిస్తున్నాను, మీ ద్వారా

వారిని కోరుతున్నాను. ఒక్కసారి ఆ ప్యాక్టరీని చూసి రమ్మని, దానిని చూసే వాళ్ళు మనకు లేదా? వారి వినతితోసమస్య పరిష్కారం అవుతుంది. ప్రధానమంత్రిగారు ఎయిర్‌పోర్టులో సెక్యూరిటీని కూడా కాదని దీనిని పరిశీలించారు. ఎంతోమంది బంగ్లాదేశీయులకు సంబంధించిన వారు అక్రమంగా వీసాలున్నవాళ్ళు ఈ కార్యక్రమాలు నడుపుతున్నారని పేపర్లలో రోజు వస్తోంది. చూడండి. సమస్యలు పరిష్కారం కావాలంటే ఒకసారి ముఖ్యమంత్రి అవగాహన చేసుకుని దీనిని పరిష్కారం చేస్తానని హామీ యివ్వాలి. ఇది రాష్ట్ర ఎకానమీకి, పాలకు సంబంధించింది.

(శ్రీ బి. బాల్‌రెడ్డి, శ్రీ ఎ. నరేందర్ లేచి నిలబడ్డారు.)

మిస్టర్ స్పీకర్:– మీరు ఎన్నిసార్లు చెప్పినా లాభం లేదు. I cannot ask him. Some action has to be taken.

(interruptions)

సుప్రీం కోర్టులో వుందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆలోచిస్తానున్నారు.

(At this stage all B.J.P. Members stood up)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మా రిక్వెస్టు ఒక సారి చూసి రమ్మని.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:– దీనికి అంతం వుందనుకుంటే ఏమీ చెప్పినా ప్రయోజనం వుంటుంది. మా విడిటీ అన్నది ప్రసక్తి కాదు కానీ, యిది 1984 ప్రాంతంలో పర్మిషన్ యివ్వాలు. అది శాంక్షన్ అయినాక కట్టించారు. కట్టించేక అది మా మీద పడింది. ఎన్ని పనులు చస్తాయన్నది కాదు కానీ.....

శ్రీ టి. ముద్దుకృష్ణమనాయుడు:– కేంద్రప్రభుత్వం యిచ్చింది ఇప్పుడు చెప్పడం కాదు. పరిష్కారం చెప్పాలి.

(అంతరాయం)

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:– 1984 ప్రాంతంలో పర్మిషన్ వచ్చింది. వాస్తవాన్ని తెలుసుకోండి. ఆ తర్వాత కట్టారు. కట్టిన తరువాతనే ప్రభుత్వాలు వచ్చాయి. వాళ్ళకోర్టు కూడ పర్మిషన్ యిచ్చింది. అయినా యిప్పుడు సుప్రీం కోర్టులో పెండింగు వుంది. అది కేసులో మాడ్డామనే చెప్పాను. ఇది. కాకుండా క్వెనమని తేది నిర్ధారించినపుడు నేను వారికి ఉత్తరం రాశాను. కేంద్ర ప్రభుత్వానికి కూడ ఇది ఎక్సపోర్టు పాలసీ అని, రెవ్యూ వేయమని రాశాను. ప్రభుత్వం వేయవలసిన కార్యక్రమాలన్నీ మాస్తాను. సుప్రీం కోర్టులో వున్నది. కాని దీనివి రాజకీయంగా ఉపయోగించుకోడానికి కొన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటిస్తున్నాయి. వారికి నేనేమీ చెప్పాలి?

(ఇంటరప్షన్)·

మిస్టర్ స్పీకర్:– ఈవిధంగా మాట్లాడడం బాగాలేదు·· 9·1 ఉ·

శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు:– పార్లమెంట్ సభ్యులను రానివ్వడంలేదు·

Mr. Speaker:– You are doing a wrong thing .. I should not comment...

హోంశాఖ మంత్రి(శ్రీ ఎ· ధర్మారావు):– మీరు కూర్చోని మీ ఫ్రెండ్ నర్సిరెడ్డి గారికి అవకాశం ఇవ్వండి·

మిస్టర్ స్పీకర్:– మరీ ఇంత ఓపిక పరీక్షిస్తే బాగాలేదు· విద్యాసాగర్ కూర్చోండి· విద్యాసాగరరావుగారూ, దయచేసి కూర్చోండి· నేను మీకుఇవ్వను· నామాట వినండి· ఇప్పటికి 5 సార్లు అవకాశం ఇచ్చాను· నేను మిమ్ములను కూర్చోమని చెబుతున్నాను· I hope you will hear me atleast ..Qn.No. 62 postponed on the request of the member....

శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు:– పరిస్థితులు ఎంత దారుణంగా వున్నాయంటే, గౌరవనీయులైన సభాపతిగారికి క్షమాపణ కోరి సమయం తీసుకోవలసి వస్తున్నది·

మిస్టర్ స్పీకర్:– విద్యాసాగర్‌రావ్, 41 నిముషాలు తీసుకున్న తరువాత, ముఖ్యమంత్రిగారు రెండుసార్లు సమాధానం చెప్పిన తరువాత కూడా ఈవిధంగా చేయడం ఇది మంచిది కాదు·

శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు:– ముఖ్యమంత్రిగారికి ఓపిక ఉంది· అందుకనే సమాధానం అడుగుతున్నాము·

మిస్టర్ స్పీకర్:– ఇది మంచిది కాదు· ఎన్ని సార్లు సమాధానం చెప్పినా గానీ, మీరు ఈవిధంగా చేస్తుంటే వాళ్లు మనసులో ఏమనుకొంటున్నారో మీకు అర్థం కాదు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– పార్లమెంట్ మెంబర్స్‌కు ఎంట్రీ లేదు· వాళ్లను కూడా రానివ్వడం లేదు కాబట్టి ముఖ్యమంత్రిగారు విడిట్ చేసి వాస్తవాలు తెలుసుకోవాలి·

మిస్టర్ స్పీకర్:– దీని గురించి చెప్పారు· ఇంకా ఎన్నిసార్లు చెబుతారు? If you want to make an appeal or give any suggestion, there it no scope in question Hour....

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:– వీలున్నప్పుడు ముఖ్యమంత్రిగారిని వెళ్ళి చూడమని చెప్పండి సార్.

మిస్టర్ స్పీకర్:– ఆయన వెళ్ళినా, లేకున్నా మంచి సమాధానం చెప్పారు. దానితో సంతృప్తి పడండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:– ఒకసారి పోయి చూడమనండి సార్.

మిస్టర్ స్పీకర్:– నేను చెప్పిన తరువాత కూడా మీరు ఈవిధంగా చేయడం మంచిది కాదు. ఇక నేను...

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:– ఇది సమస్య కాదని అనుకొంటున్నారా? పదే పదే వార్నింగ్ చేసినంతమాత్రాన నేను సభదృష్టికి తేదలచుకున్న సమస్యను మానను.

MR. SPEAKER:–There is no appeal and suggestion in the Question Hour, except supplementaries..If you do not know the rules, you study them... It is not a supplementary...Already you have taken much time...

ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖమంత్రి(శ్రీ కె. రోశయ్య):– మరి ముఖ్యమంత్రిగారిని వెళ్ళిరండని పదే పదే విజ్ఞప్తి చేస్తున్నారు. నేను కూడా మిమ్ములను పదే పదే కోరుతున్నాను. దయచేసి ఒక సెకండ్ కూర్చోండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– మీరు ఇంత చెప్పిన తరువాత కూడా... మీరు మీ లీడర్ మాట వినకుంటే ఎట్లా?

SELLING OF AMMUNITION AS SCRAP BY ARMED RESERVE POLICE

63–

*8924.Q:–Sri C. Narsi Reddy(Makthal):–Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that some police officials are selling ammunition and other meterial from the Armed Reserve Head Quarters at Hyderabad to private businessmen treating it as scrap; and

(b) if so, the action taken by the Govrnment against the concerned officers?

Sri A. Dharma Rao:-Answer

(a) some store articles such as empty ammunition boxes, empty catridges, petromax lights, tents etc, ware disposed of clandestinely by some police officers of CAR Headquarters.

(b) A case has been registered at CCS in Cr.No. 124/93 under Sections 406. 408, 471 of IPC read with section 25 of Indian Arms Act. The case is under investigation.

శ్రీ సి. నర్సిరెడ్డి:–అధ్యక్షా, ఈ పోలీసు డిపార్ట్‌మెంట్‌లో పోలీసు అధికారులు, కార్టేజెస్, పెట్రోమాక్స్, టెంట్స్ దొంగతనంగా అమ్ముకొంటున్నట్లుగా జవాబులో చెప్పారు. ఈ విషయంలో గతంలో పేపర్లో కూడా వచ్చింది. ఈ సంవత్సరం సెప్టంబరు 28న వచ్చింది. దొరగారు కూడా చెప్పారు, పోలీసు డిపార్ట్‌మెంట్‌లో దొంగదాటున కార్టేజెస్, పెట్రోమాక్స్ లైట్లు, టెంట్స్ అమ్ముకుంటున్నారని. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఇనస్పెక్టర్ దాడిచేసి వారిని పట్టుకోవడం జరిగింది. పోలీసు డిపార్ట్‌మెంటువారు తమ డిపార్ట్‌మెంట్‌లోనే దొంగతనం చేయడానికి ప్రయత్నించడంతో పోలీసు డిపార్ట్‌మెంటుపై ప్రజలకు ఏవిధంగా కాన్ఫిడెన్స్ ఉంటుందనేదానికి ఏమి సమాధానం చెబుతారు? రెండవది ఈ పట్టుకొన్న వాటిలో కార్టేజెస్ ఎన్ని? పెట్రోమాక్స్ లైట్లు ఎన్ని టెంట్స్ ఎన్ని?: మూడవది కేసు నమోదు చేశామన్నారు. ఎవరిపైన నమోదు చేశారు? ఏ తేదీన నమోదు చేశారు? ఇన్వెస్టిగేషన్ ఏ స్టేజిలో ఉంది చెబుతారా?

శ్రీ ఎ. దర్మారావు:–అధ్యక్షా, పోలీసు ఆఫీసర్లు, ఇటువంటి ఆవినీతికి పాల్పడడం చాలా విచారకరం అయిన విషయం. వారూ మానవులే, వారిలో కూడా ఆవినీతిపరులు వుంటారు. వాళ్లను చెక్ చేయడానికి, కంట్రోల్ చేయడానికి, ఎరాడికేట్ చేయడానికి తీవ్రమయిన ప్రయత్నం చేస్తున్నాము. నోర్ప్‌కు రిజర్వ్ ఇనస్పెక్టర్ ఇన్‌చార్జిగా వుంటారు. ఇంకా ఒక కానిస్టేబుల్ ఫుల్ చార్జిగా వుంటారు. వీరుకాక ఎ.పి.పి., డి.సి.పి. పార్ట్‌టైం చేస్తుంటారు. ఎవిడెన్స్ డిటెక్ట్ కావడంతో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ వసిపోయాడు. కానిస్టేబుల్‌ను సస్పెన్షన్‌లో పెట్టాము. ఇన్వెస్టిగేషన్ జరుగుతోంది. మరొక్కటి మిస్సింగ్ ఆర్టికల్స్

ఎంతవరకు మిస్సయ్యాయి. ఇన్‌స్పెక్ట్ చేసి రెస్పాన్సిబిలిటీ ఎవరిదో ఫిక్స్ చేయడంకో హైలెవెల్ కమిటీని వేశాము. ఐ.డి. బెటాలియన్స్, కమల్‌కుమార్‌ద్వారా వెరిఫికేషన్ జరు తోంది. ఇప్పుడు ఇన్వెస్టిగేషన్ ప్రొసీడింగ్స్ జరుగుతోంది. కొన్ని వస్తువులను రిక వేశాము. ఇంతకంటే ఎక్కువ పోయిందనే అనుమానం కలుగుతోంది. కొన్ని తక్కువధర సేల్ వేశారని అర్థం అవుతోంది. రెండువైపులా చర్య జరుగుతోంది. The action in progress now. It has not yet reached the final stage.

శ్రీ సి. నర్సిరెడ్డి:– ఇప్పుడు దొంగతనం అయిన కార్పెంటెస్ ఏమయినా ఎక్స్‌ట్రామిస్ చెతులలోకి పోయాయా? ఆ సమాచారం ఉందా? ఇలాంటి దొంగతనం మళ్లీ జ జరగకుండా ప్రత్యేకమయిన చర్యలు తీసుకొంటున్నారా?

శ్రీ ఎ. ధర్మారావు:– అధ్యక్షా, ఈ మిస్ అయిన వాటిలో కార్పెంటెస్ మిస్ కాలే టెంట్స్, ఇతర మెటీరియల్ మిస్ అయింది. అందువలన ఎక్స్‌ట్రామిస్‌ట్స్ చెతుల్లోకి పోలే ఇకముందు ఇటువంటివి జరుగకుండా అక్కడ ఒక ప్రత్యేక అధికారిని నియమించడ ప్రత్యేకమయిన ఏర్పాట్లు చేయడం జరుగుతోంది.

చలనచిత్రాలకు సబ్సిడీ

64—

*8675–శ్రీ సిహెచ్. జయరాంబాబు(గుంటూరు–II) సమాచార,పౌరసంబంధ సినిమాటోగ్రఫీ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం తెలుగు చలనచిత్రాలకు ఇస్తున్న సబ్సిడీ ఎం

(ఆ) అసభ్యతను, అశ్లీలతను, హింసను చూపే చలనచిత్రాలకు సబ్సిడీ యివ్వ విషయం వాస్తవమేనా;

(ఇ) అట్టి విషయాలను నిర్ధారించే కమిటి సభ్యులు ఎవరు?

(ఈ) ఆ విషయాలను గురించి నిర్ణయించే సంఘంలోని సభ్యులు ఎవరు,

సమాచార, పౌరసంబంధాల,సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి (శ్రీ డి. శ్రీనివాస్):–

(అ) రూ. 3.00 లక్షలు.

(ఆ) అవునండీ.

(ఇ) సంఘాన్ని ఇంకా ఏర్పాటు చెయలేదు.

శ్రీ సిహెచ్· జయరాంబాబు:–అధ్యక్షా, ఈనాడు కొంతమంది నిర్మాతలు ముఖ్యమంత్రిని మంత్రులను, శాసనసభ్యులను కించపరిచే విధంగా సినిమాలు తీయడం జరుగుతోంది· అటువంటి నిర్మాతలకు ప్రభుత్వ ఆదరణ లభిస్తోంది· అందువలన ప్రభుత్వం, చట్టాన్ని మార్పుచేయవలసిన అవసరం వుంది· దీనివలన సమాజంలో చాలా చెడ్డ మార్పులు వస్తున్నాయి· హత్యలు చెయించడం గానీ, ఇతర విషయాలు గానీ చెడుని ప్రోత్సహించే విధంగా వుంటున్నాయి· దీనిని మార్పుచేసి, కొత్తచట్టాన్ని తెచ్చే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉందా?

శ్రీ డి·· శ్రీనివాస్:– ప్రభుత్వం దృష్టిలోకి వచ్చినపుడు గౌరవ సభ్యులు జయరాంబాబు 9-2
చెప్పినట్లు ఈ సినిమాల వల్ల యువకులపైన, ప్రజలపైన చెడు ప్రభావం పడుతున్న ఉ·
దృష్టాంత, ఈ సబ్సిడీ మంచి చిత్రాలకు కన్సెషన్ ఇయ్యాలనే ఉద్దేశ్యంతో ఒక కమిటీని వేయాలన్న నిర్ణయం తీసుకోవడం జరిగింది· త్వరలోనే ఈ కమిటీని వేస్తాము· కమిటీ వేసి, సబ్సిడీని అటువంటి చెడ్డ సినిమాలకు ఇవ్వకుండా, మంచి సినిమాలు, ప్రజలకు పనికి వచ్చే సినిమాలు, యువకులలో మంచి అలవాట్లను పోత్సహించే సినిమాలకు మాత్రమే సబ్సిడీ ఇవ్వడానికి ఈ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతోంది·

శ్రీ పి· ఇంద్రారెడ్డి(చేవెళ్ల):– అధ్యక్షా, గౌరవ మంత్రిగారు సమాధానం చెప్పారు: నేటి సమాజం, ముఖ్యంగా భారతదేశ వ్యవస్థ మీకు తెలియంది కాదు· మన సంస్కృతి, సాంప్రదాయాల ప్రకారం మన దేశంలో మహిళలను ఆరాధ్య దేవతగా పూజించే వ్యవస్థ మనది· అటువంటి వ్యవస్థలో, అటువంటి సమాజంలో, మన సినిమా ప్రపంచం స్త్రీలను విలాస వస్తువులుగా నేటి సినిమాలలో చిత్రీకరించడం మనకు తెలియండి కాదు· ఈనాడు కుటుంబ సభ్యులతో కలిసి సినిమాలు చూసే పరిస్థితి లేదు· అటువంటి సినిమాలను నిషేదించడం కోసం పలన చిత్రాలకు సంబంధించిన చట్టాలను గురించి సమగ్రంగా పర్సించి చట్టాలలో సమగ్రమైన మార్పులను తేసుకువస్తారా అని అడుగుతున్నాను· అలాగే, మంచి చిత్రాలకు రు· 3·00 లక్షలు రాయితీలు ఇవ్వేందుకు ప్రభుత్వం ముందుకు వస్తుంది· మంచి చిత్రాలను పోత్సహించడం కోసం, రాయితీలను పెంచేందుకు మీరేమైనా ఆలోచన చేస్తారా అని అడుగుతున్నాను· రాష్ట్రప్రభుత్వం పలనచిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థ ద్వారా సారానిషేధం గురించి ప్రచారం చేయడం కోసం డాక్యుమెంటరీ ఫిల్మ్ తీయడం జరిగింది· ఎన్ని డాక్యుమెంటరీలు తీసారు? దానికి ఎంత ఖర్చు అయింది? పబ్లిసిటీకి సంబంధించి ఎంత ఖర్చు అయింది? ఎన్ని డాక్యుమెంటరీలు తీశారు? అంజేకాక మహిళలను ఆగౌరవ పరిచే అంశంమీద ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారితో పర్సించి సమగ్రమైన మార్పులను తేసుకువస్తారా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాము·

శ్రీ డి· శ్రీనివాస్:– అధ్యక్షా, ఇంద్రారెడ్డి గారు మహిళలను ఆగౌరవపరచడం అనే మాట అంటున్నారు· అది దృష్టిలో పెట్టుకొని, మేము చాలా సినిమాలు చూసిన తరువాత ఇది మంచిది కాదనే ఉద్దేశ్యంతో, ప్రభుత్వం తరపున అటువంటి వాటికి మాత్రం సబ్సిడీ ఇవ్వకూడదనే ఉద్దేశ్యంతోనూ స్పష్టంగా మేము ఒక నిర్ణయంతీసుకోవడం జరిగింది· సెన్సార్ బోర్డ్ అనేది ఒకటి ఉంది· అది చేయవలసిన పనులు కొన్ని ఉన్నాయి· The films

should not exhibit violence, indicipline among the student community beyond reasonable limits, Exhibition of sex and assault on women by men, obscenity, vulgar dialogue which in the view of the Committee are excessive– నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానికి త్వరలోనే కమిటీ వేస్తున్నాము. కమిటీ ఏర్పాటు అయ్యాక, సబ్మిట్ మంచి చిత్రాలకు ఇవ్వడం జరుగుతుంది. తదుపరి, ఇంద్రారెడ్డి గారికి "వల్గారిటీ, అబ్సెనిటీ, సెక్సు" అడవారి యొక్క గౌరవం గురించి మాట్లాడుతుంటే నాకు ఆశ్చర్యంగా ఉంది.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారికి ఆశ్చర్యం ఎందుకు వచ్చిందో చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:– ఆయన అన్నది ఏమీ లేదు, ఆడవారి గురించి మాట్లాడుతున్నారు అని అన్నారు. మీరు అన్నదాంట్లో ఔరపాటు ఏమీ లేదు....

శ్రీ ఎం. నర్సింహాలు(ఆలేరు):– అధ్యక్షా, మంత్రిగారు మంచి చిత్రాలను ప్రోత్సహిస్తామని అన్నారు. డా|| పద్మావతి అనే డాక్టరు, డా|| బి. ఆర్. అంబేద్కర్ గారిపై ఒక సినిమా తీసారు. దానికి ప్రభుత్వ పరంగా లోన్ కూడా ఇవ్వడం జరిగింది. అయితే, అది కమర్షియల్ చిత్రంకాదు. దానికి డబ్బులు ఏమీ రావడం లేదు. పాపం ఆమె తన ఎద్ద మళ్ళినీ కూడా మానుకొని ఎంతో కష్టపడి ఆసినిమా తీసారు. కాబట్టి ఆ ఇవ్వని లోన్ను మాఫీ చేయాలని, నేను అడుగుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్:–అధ్యక్షా, A request has already been made by Smt. Padmavathi and the file is in circulation. దానిని ఫైనల్గా మేము పరిశీలించి ఒక నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ జే. రత్నాకరరావు(బుగ్గారం):– అధ్యక్షా, నిన్న హౌజ్ లో సస్పెండ్ చెయబడిన సభ్యులు కొంతమంది వచ్చి కూర్చున్నారు. దానిని మీరు ఏమైనా రివోక్ చేశారేమోనని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– సస్పెండ్ అయిన వారు ఎవరు వచ్చారు?

శ్రీ జె. రత్నాకరరావు:– మాధవరెడ్డి గారు ఉన్నారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– వారు ఇక్కడ లేరు. నావద్ద లీస్టు ఉంది.

(అంతరాయం)

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:–అధ్యక్షా, ఈ ప్రశ్నకు మంత్రిగారు ఇచ్చిన జవాబుని బట్టి చూస్తే, మొట్టమొదట మంత్రిగారికి అశ్లీలత మీద ఏమైనా అవగాహన ఉందోలేదో అనే అనుమానం వస్తుంది· ఎందుకంటే, ఇంతవరకు కమిటీ ఫార్మ్ కాలేదు· అన్నారు· అశ్లీలం విశృంఖలత్వం ఏవిధంగా ఉందో తెలుసుకునేందుకు మీరు ఒకసారి సినిమేలు చూడనక్కరలేదు· జంటనగరాలలోను రాష్ట్రవ్యాప్తంగా పోస్టర్లు చూస్తే మీకు అర్థమవుతుంది· మీరు ఏ సినిమాకు ఏ సర్టిఫికేట్ ఇచ్చారు అనేది తరవాత విషయం, కాని అశ్లీలత ఉన్న సినిమాలకు కూడా ప్రభుత్వపరంగా సర్టిఫికేట్ గాని, లేక ఏదో విధంగా సహాయం ఇవ్వడం జరుగుతున్నది· దానిని అరికట్టడంలో మీరు విఫలం అయ్యారు అనేది ఒకటి· ఇంక రెండో విషయం· ఫిలిం సెన్సార్‌బోర్డ్‌లో సభ్యులను వేస్తారు· అందులో భార్యాభర్తలు సభ్యులు· భార్యాభర్తల మధ్య అశ్లీలత ఏమి వుంటుంది? వారు తనిఖీమాలను ఎంజాయ్ చేస్తున్నారు· భార్యాభర్తలను మీరు సెన్సార్ బోర్డులో సభ్యులుగా వేసి, అశ్లీలమైన సినిమా చూపిస్తే అందులో కట్టిపడిన సమస్యలేదు· They are enjoying the pictures. They are the memhers· భార్యాభర్తలను కలిపి ఇందులో సభ్యులుగా వేశారు· కాబట్టి అశ్లీలతకు సంబంధించినటువంటి అంతం గురించి రాష్ట్రంలో ఏమీ అర్థం కావడంలేదు· ఇంక మూడో విషయం ఏమిటంటే, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలో సినిమాలో బ్లూఫిలిం వేస్తు ఉంటే, స్వయంగా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు They have arrested them and they have warned them.... గౌరవ మంత్రిగారు మళ్లీ ఈ రెండు సీనీమా థియేటర్లను ఓపెన్ చేయడానికి పర్మిషన్ ఇచ్చినట్లుగా పదంతులు ఉన్నాయి· కాబట్టి మంత్రిగారు అశ్లీలత సాంధ్రతను, అశ్లీలత అంటే ఏమిటో అవగాహన చేసుకొని, ఈ మూడు ప్రశ్నలకు సమాధానంలోపాటు రాష్ట్రంలో ఈ అశ్లీలతను, విశృంఖలతను తగ్గించే ప్రయత్నాలు చేయవలసిందిగా కోరుతున్నాను·

మిస్టర్ స్పీకర్:– ఆయన పోస్టర్లు చూసే అవకాశం లేదు·

శ్రీ డి· శ్రీనివాస్:– ఫిలిం సెన్సార్ బోర్డు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకి రాదు, కేంద్ర ప్రభుత్వ పరిధిలోనిది· ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది కాబట్టే వల్గర్ సినిమాలకు సర్టిఫికేట్ ఇవ్వకూడదనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది· అశ్లీలతను ప్రోత్సహించే ప్రసక్తే లేదు· దాని గురించి మళ్లా మళ్లా ఆలోచించే ప్రశ్న లేదు· త్వరలోనే కమిటీని వేస్తాము·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, భార్యాభర్తలను కలిపి సెన్సార్ బోర్డులో సభ్యులుగా వేశారు·

మిస్టర్ స్పీకర్:– (శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు వైపు చూస్తూ) ఇది వారికి సంబంధం ఉన్న ప్రశ్న కాదు· ఇంక రెండో విషయం వారు రోజూ పోస్టర్లు చూస్తూ కూర్చోరు·

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:–మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలో వేరు...

మిస్టర్ స్పీకర్:– అది విచారించి మాడాలి. హి విల్ లుక్ ఇన్‌టు దీ మేటర్.

శ్రీ డి. శ్రీనివాస్:– దీనికన్నా ఇంకా ఎక్కువ కావాలంటే ఈ ప్రశ్నకి వేరుగా ప్రశ్న వేయండి.

(అంతరాయం)

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు:– అధ్యక్షా, ఇందాక ఇంద్రారెడ్డిగారు ఒక మాట అన్నారు. ఎఫ్.డి.సి. వారు సారా నిషేధం మీద, ప్రభుత్వ విధానం మీద ఒక డాక్యుమెంటరీ తీశారు. దానికి ఎంత ఖర్చు పెట్టారో చెప్పమనండి?

శ్రీ డి. శ్రీనివాస్:– ఈ ప్రశ్నకూ దానికి ఏమీ సంబంధం లేదు. వేరుగా ప్రశ్న వేయండి. ఎస్పామ.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– కొన్ని కోట్ల రూపాయలు దుర్వినియోగ మయ్యాయి.

శ్రీ డి. శ్రీనివాస్:– ఇలాంటి ఎలిగేషన్స్ చేసే అలవాటు ఉంటే చాలా తప్పని మనవి చేస్తున్నాను.Let me tell you Sir, that we have not spent a single pie on this.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– మేము ప్రూవ్ చేస్తాము.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– ఎవరి ప్రూవ్ అవసరంలేదు. నేను ఎవరిని అలా చేయడం లేదు.

FOOD PROCESSING UNITS

65-

*8969-Q.-Sri K.V. Narsi Reddy (Gurazala):-Will the Minister for Agriculture be pleased to state:

(a) whether some private enterpreneurs and Non Resident Indians propose to setup "Food Processing Units" in the State;

(b) if so, the places where they intend to set-up such units;

(c) the estimated cost of each unit; and

(d) the amenities to be provided by the Government?

Minister for Major Industries (Sri V. Rambupal Chowdary):-

(a) Yes, Sir,

(b) and(c): There are 187 food Processing Units coming up in various districts in the State. The name of the unit and the District in which it is proposed to be set up and estimated cost of each unit is placed on the Table of the House.

(d) Government have recognised "Food Processing Industry" as thrust Sector and sun-rise industry and extends 20% investment subsidy subject to maximum of ₹.20/-lakhs. Sales Tax Exemption subject to a ceiling of 100% of the fixed capital cost or ₹.35/- lakhs whichever is less for a period of 5 years for Tiny and Small Scale Units. Deferent of Sales Tax from 50% to 100% or fixed capital cost for a period of 10 years. All new industries are eligible for 25% rebate in-power bills for a period of 3 years, A.P. Industrial Infrastructural Corporation provided plots/sheds which necessary infrastructural facilities to establish Food Processing Industry.

COMMISSIONERATE OF INDUSTRIES: :INDUSTRIES INFORMATICS CENTRE NEW PROJECTS PROPOSED IN ...

(FOOD PROCESSING INDUSTRIES)

(Rs.in lacks)

Sl. No.	Name	Product	Dist.	Investment.
(1)	(2)	(3)	(4)	(5)
1.	Frigerio Conserva Allana Ltd.	Frozen/Chilled meat and canned meat of buffalo Sheep and Goat.	Medak	1,004.77
2.	Frigerio Conserva Allana Ltd.	Frozen and Canned Fruit and Vegetable Products	Medak	1,004.77
3.	Goldchick Hatcheries Foods Ltd.	Processed and Dressed Chicken.	Medak	1,900.00
4.	Coduras Foods Ltd.	Vaccum Freeze Drying of vegetable, Fruits, Herbs, Fish Foultry and Meat Products.	Nalgonda	807.00
5.	Balaji Foods and Feeds Ltd.	Egg powder, Lysozyms	Mahaboobnagar	2,535.02
6.	Singh Foods Ltd.	Processing of Broiler Chicken	Ranga Reddy	468.00
7.	Amrut Milk Products Ltd.	Processed Pasteurised Milk	Hyderabad	925.00
8.	Khaitan Arro Industries Pvt.Ltd.	Processed Chease	Guntur	6,075.00
9.	Katta Seshagiri Rao	Milk & Cream not concentrated for contaiing added Sugar or other sweetaning matter.	Chittoor	90.00
10.	Heritase Foods (India) Ltd.	Malted Butter(Ghee), Tond milk, lactose, skimmed milk, Skimmed Milk Power, Fresh Whetner salted not (Butter)	Chittoor	1,701.00

312 29 డిసెంబర్, 1993 వ్యక్తిలు - వార్తల సంక్షిప్తాలు

(1)	(2)	(3)	(4)	(5)
11.	V. Nagaraja Naidu	Cheese	Chittoor	7,100.00
12.	Krishna Kanhya Dairies	Melted Butter(ghee)	Mahaboobnagar	445.00
13.	Babita Agarwal	Malted butter(ghee), whose milk powder, fresh buter oil,Milk food for babies, condensed Milk	Mahaboobnagar	445.00
14.	Foods Fats and Fertilisers Ltd.	Malted milk foods	Ranga Reddy	60.00
15.	Sankaranth Agro Farms pvt. Ltd.	Skimmed milk Products	Nellore	1,240.52
16.	HMM Ltd.	Malted Milk Food	East Godavari	905.37
17.	Shailesh R. Gandhi	Milk Powders	Chittoor	2,940.00
18.	Sunanda Dairy Products (P) Ltd.	Liquid Milk	Ranga Reddy	85.57
19.	Smithkline Beecham Consumer Brands Ltd.	Cream	East Godavari	705.37
20.	Khaitan Agro Industries Pvt. Ltd.	Processed Cheese	Chittoor	6,075.00
21.	Shri Balaji Milk Products	Milk Powder, Milk	Chittoor	265.00
22.	Smithkline Beecham consummer Brands Ltd.	Malted Milk Food	East Godavari	1,240.00
23.	Dr.K. Madan Mohan Rao & Associates.	Skimmed/whole milk powder & Desi Ghee	Prakasam	340.00
24.	Ravilaala Dairy Products Ltd.	Skimmed Milk Powder	Nellore	1,565.52

(1)	(2)	(3)	(4)	(5)
25.	Amrut Milk Products Ltd.	Processed pasteuried Milk	Guntur	517.00
26.	Indodan Industries Ltd.	Skimmed Milk Powder	Guntur	950.00
27.	Smithklime Beecham consumer Brands Ltd.	Malted Milk Food	East Godavari	905.37
28.	M.P.Agrawall	Milk & Cream	Guntur	250.00
29.	Indiana Enterprises	Processed Pasteurised Milk	Hyderabad	925.00
30.	Shaik Abdullah Processed Ltd. Company.	Pastaurised Milk	Ranga Reddy	510.00
31.	Prakasham Dt.Co.op. Milk Producers Union Ltd.	Skimmed Milk Powder	Prakasham	1,970.50
32.	Coromandal Spices & Resins (P) Ltd.	Chilly Oledresins	Krishna	110.00
33.	Leafin Exports Ltd.	Mango concentrates, Tomato Paste, Banana puree	Chittoor	3,189.76
34.	Eskay Agro Tech Ltd.	Carned Button Mushrooms.	Chittoor	1,537.50
35.	Pansui Foods Ltd.	Fruit Juices, Concentrates and purees (orangs, Pineapple, Banana and Guavai)	East Godavari	2,520.96
36.	Manas Agro Farms Ltd.	Mushrooms.	Krishna	423.00
37.	Amity Agro Product (P) Ltd.	Spice Oils and oleoresin chilli, olso resins, pepper oil & olsoresins, turmeric oleorisn ginger oil.	Krishna	108.70

(1)	(2)	(3)	(4)	(5)
38.	Techtran Agro Industries Ltd.	Mushrooms & Canned Mushrooms	Medak	1,572.00
39.	Eastern Exports	Processed Table Grames	Ranga Reddy	21.76
40.	Classic Fruit Products Ltd.	Mangc Concentrates	Chittoor	2,121.00
41.	Vijaya Fruits & Vegetables Growers Association.	Pre cooled fresh Mangoes	Krishna	108.00
42.	Classic Agro Foods Ltd.	Fruit concentrates	West Godavari	12,700.00
43.	Pranav Oil Processing Company Ltd.	Oleoresins Extracted from spices, Flowers and other Vegetables & Fruits.	Ranga Reddy	4,575.75
44.	Nagarjuna Farm Products.	Edible Botton mushrooms eduivalant cenned nushrooms Fresh fruits.	Medak	200.00
45.	Orchards	Fresh fruits.	Medak	120.00
46.	Maharashtra Hybrids seeds Company Ltd.	All Kinds of Pplanting and vegetable seeds processing	Medak	390.67
47.	Mushrooms Immex India Ltd.	Mushrooms.	Ranga Reddy	1,515.00
48.	Eskay Agro Tech. Ltd.	Mushrooms (whole & Buttons) Mushrooms (Randam)	Chittoor	1,527.50
49.	Dieure Foods Ltd.	Banana Puram	Ranga Reddy	2,061.12
50.	Classic Agro Foods Ltd. (Classic mushrooms Ltd.)	White button Mushrooms	Vizianagaram	1,858.40
51.	Rail Products Ltd.	Fruit Juice Concantrate	Nalgonda	1,417.89

(1)	(2)	(3)	(4)	(5)
52.	Hyderabad Agro Dry Products(p) Ltd.	Drying of fresh grapes to Manufacture resins	Ranga Reddy	180.00
53.	Srinidhi agro Industries (P) Ltd.	Mushrooms.	Nalgonda	525.00
54.	Anity Agro Product (P) Ltd.	Chilly oleorisins or turmeric Olecresins or penner oleo resins.	Krishna	108.70
55.	Innovative Marine Foods Ltd.	Frozen marine Products	Krishna	497.50
56.	Siris Aqua Ltd.	Shrimp, Shrimp seed	East Godavri	398.06
57.	Dr. K.V.L.N. Raju.	Frozen prawans	Nellore	3,065.00
58.	Sirma Aqua Farms & Exports Ltd.	Shrimp fry, shrimp	Krishna	456.49
59.	Carewell Investments Ltd.	Proceseed Shrimp	Nellore.	277.00
60.	Marvel Sea Foods Ltd.	Srrimms	Nellore	249.00
61.	Teknomin Aqua Exports (India)	Frozen shrimmp	Nellore	569.98
62.	Sharat Sea Foods Ltd.	Frozen Shrimmp	Nellore	1,794.63
63.	Magunta Aqua Frams Ltd.	Processed Shrimp, Shrimp feed	Nellore	3,527.00
64.	Indo Anutics Ltd.	Prawns Frozen	Nellore	1,140:64
65.	Suvarna Aqua & Exports Ltd.	Shrimp	Nellore	2,016.36
66.	Dal Maritech Ltd.	Processed Prawns, fish & other marine products	Nellore	1,118.07

(1)	(2)	(3)	(4)	(5)
67.	Thapar Water-Bass Ltd.	Processed prawns (from integrated farm including hatchery, feed mill and processing unit)	Nellore	1,424.00
68.	B.N. Murthy	Shrimp	Nellore	385.00
69.	Choice Canning Company	Frozen raw, cooked marine productis (E.G. Various Varieties of fish, shrimms etc.)	Nellore	244.00
70.	Yanam Marines Ltd.	Fish (All kinds)	Visakhapatnam	1,605.00
71.	Vijaya Marine products Ltd.	Processed Shrimps (Blast frozen plats frozen or iqf)	Visakhapatnam	1,508.00
72.	P.A. Sea-Food Exports Ltd.	Frozen Shrimps and fish	Visakhapatnam	348.00
73.	Brk Transport & Marine Products Ltd.	Frozen shrimps	Visakhapatnam	69.06
74.	Brk Tansport & Marine Products Ltd.	Frozen shrimps	Visakhapatnam	1,608.00
75.	Satyndra Acquaculture Ltd.	Fish (All Kinds) Despasna fishing	Visskhapatnam	1,608.00
76.	Atlanta Food Processers (P) Ltd.	Surini, frozen fish pastayhprotance fishmeal	Visakhapatnam	528.00
77.	Tirumal Fujitech Aquaform Ltd.	Prawns Frozen (Aqoa culture)	Visakhapatnam	547.00
78.	Lalitha Sea Foods (P) Ltd.	Fish and Fishery Products.	Visakhapatnam	65.00
79.	oriental Highseas Fisheries Ltd.	Surimi (Fish paste), fish meal, Fish Fillets.	Visakhapatnam	1,250.00
80.	Siri Aquaforms & Exports (P) Ltd.	Prawn/Sarimp (Aqua culture)	Visakhapatnam	521.28

(1)	(2)	(3)	(4)	(5)
81.	Coastal Trawlers Ltd.	Frozen Sea Food	Visakhapatnam	586.30
82.	Alsa Marine & Hervests Ltd.	Freezing of maring products (Shrimps, cuttle fish, fish etc.)	Visakhapatnam	20.00
83.	Monota Aquafoods Ltd.	Frozan Prawns.	Visakhapatnam	270.70
84.	Kay Jay Exports (P) Ltd.	headon shirmp, Headless shrimp, Shark fins other Marina Products.	Visakhapatnam	0.00
85.	Aquamarine Food Products Ltd.	Crustaleans.	Nellore	1,181.80
86.	Kalyan Seafoods Ltd.	Prawns, Shrimp (Frozen), Feed for Prawns & Shrimp	East Godavari	365.00
87.	Coramandal Aqua Culturs Ltd.	Shrimp Culture	Nellore	904.00
88.	Rank Aqua Estate Ltd.	Crustaleaps	Nellore	1,278.00
89.	Indo Aquatic Ltd.	Prawns Frozen	Nellore	941.78
90.	Aquanarine Food Products Ltd.	Cultured Shrimps	Nellore	1,036.50
91.	Indo Aquatics Ltd.	Prawns Frozen	Nellore	1,140.64
92.	Aquadev India Ltd.	Processed Shrimp, Shrimp Feed, Shrimp Seed, Shrimp.	Prakasam	2,460.63
93.	Vijaya Shninex Ltd.	Shrimps and other Sea foods.	Nellor	910.00
94.	Bay Liners ltd.	Tuna, Tuna like Fishers and sherks.	Visakhapatnam	350.00

(1)	(2)	(3)	(4)	(5)
95.	Atlanta International Ltd.	Frozen Frawn, Frozen Labbters, Frozen fish.	Visakhapatnam	73.75
96.	Pannar Acqua Exports Ltd.	Shrimp (Aquaculture)	Nellore	395.00
97.	Bommidal Aquamarine Ltd.	Shrimp - Headleiss	Nellore	266.94
98.	Nava Bharat Aqua products Ltd.	Hatchery-Crow up Farm, Feed(shrimp)Mill, Processing Plant,	Nellore	2,428.72
99.	Coramandal Aquaculture Ltd.	Shrimp, Seed, Shrimp Processing	Nellore	897.61
100.	Pram Magnet Pvt. Ltd.	proceesing of Shrimps	Visakhapatnam	105.00
101.	Thirupathi Raju, D.V.	Prawn(Aquaculture)	East Godavari	562.86
102.	Surya Chakra Sea Foods Pvt. Ltd.	Praton Fish Cultivation Praocessing & Frozen Storage.	West Godavari	355.00
103.	Pagera Farms (P) Ltd.	Shrimps	Nellore	198.53
104.	Sri Kumara Swamy Aqua Products (P) Ltd.	Prawns (Shrimps)	Nellore	260.00
105.	Semkamp Mering Foods Ltd.	Crustaceans	Visakhapatnam	745.60
106.	Sudarshan Foods Ltd.	Rice	Nalgonda	2,956.00
107.	Jaya Food Industrices Ltd.	Sameline of wheat, wheat flour, Maida, Altta	Nalgoda	233.11
108.	Laxmi Moderan Mills.	Rice	Chittoor	1,070.00

(1)	(2)	(3)	(4)	(5)
109.	Sri Venkateswara Co-op. Sugar Factory Ltd.	Sugar	Chittor	1,070.00
110.	Emp. Sugars and Chimicals Ltd.	Sugar	Nellore	200.00
111.	Amadalavalasa Co-opSugars Ltd.	Sugar	Nellore	200.00
112.	Sree Kailas Sugars & Chemicals Ltd.	Sugar	Srikakulam	1,728.00
113.	Thirumala Sugars Ltd. (Saraswati Co-op. Sugar)	Sugar	Adilabad	3,920.00
114.	Prudential Capital Ltd.	Sugar	Chittoor	4,200.00
115.	Sharads Food products Pvt. Ltd.	Chacolates	Srikakulam	79.37
116.	P.K. Sastry.	Vanaspati Ghee other than animal oils	East Godavari	392.00
117.	Sudha Agro oil & Chemical Industries Ltd.	Vanaspati	East Godavari	165.55
118.	Tungabhadra Imdustries Ltd.	Hyderabad Vegetables Oils(Vanaspati)	Kurnool	956.10
119.	The Andhra Sugars Ltd.	Vanaspathi	Guntur	30.00
120.	Agrarwal Industries Ltd.	Hydreg pated vegetable Oils-Vanaspati	Hyderabad	100.00
121.	Agarwal Industries.	Vanaspathi	Hyderabad	100.00
122.	Kediya Vanaspathi Ltd.	Vanaspathi	Hyderabad	116.26

(1)	(2)	(3)	(4)	(5)
123.	Sireesh Exports Pvt. Ltd.	Vanaspathi	Kurnool	500.00
124.	SMT Banthesh Agarwal	Vanaspathi, Ghee	Mahaboobnagar	1,495.00
125.	New Vijayalaxmi Oil Extn.and Refinery Pvt Ltd.	Vanaspathi, Ghee	Mahaboobnagar	0.00
126.	Sri Ramalingeswara Agro Processors Pvt. Ltd.	Vanaspati	Prakasam	185.00
127.	Swastic Vegetable Oil Products Pvt. Ltd.	Vanaspati	Hyderabad	75.00
128.	Indomdam Industries Ltd.	Melted Butter(Ghee)	Krishna	801.00
129.	Bhaskera Rao Petluri(Uma Agro Oils (P) Ltd.)	Vegetable oils & Its products-Vanaspati, Refiners of vegetable oils	Guntur	440.00
130.	Babu Ram Goel	Vanaspati Ghee(other than animal fats)	Ranga Reddy	585.00
131.	Vinod Kumar Agarwal	Hydrogenated vegetable oils - vanaspati	Ranga Reddy	180.00
132.	Swastik Oleochams Ltd.	Hyderabad vegetable oils - vasaspati	Ranga Reddy	30.00
133.	Ashok Kumar Kedia	Vanaspati & edible Vegitable oils Along with back integration of solvent extractions	Ranga Reddy	725.00
134.	Dulchand Industries	Hydrogenated vegetable oils - vanaspati	Ranga Reddy	140.00
135.	Tirumala Cotton & Agro products Pvt. Ltd.	Vegetable fats and oils and their fractions	Guntur	162.00
136.	Tirumala Oil Refineries Pvt. Ltd.	Refined vegetable oils	Cuddapah	38.00

(1)	(2)	(3)	(4)	(5)
137.	Bindusaria Extractions Ltd.	Hydregenated vegetable oils (vanaspati) and refined vegetable oils.	Hyderabad	75.00
138.	Tharakarma Agro Oil & Chemicals Pvt. Ltd.	Manufacture of edible refined oil from oil seed, Oil cakes, Solvent oil refined oil from oil seed.	Cuddapah	312.16
139.	Sri Venkatrama Oil Industries Ltd. Oil, Veg. Oil	Refined Oil-Vegetable rice bran, soyabeen, Groundnut, Pala oil, Sunflower, Coconut, Ra Oil Veg.Oil	East Godavari	225.00
140.	Swastic Vegetable oil Products Pvt. Ltd.	Refined vegetable oils	Hyderabad	75.00
141.	Kanakadurga Agro Oil Products Ltd.	Solvent Extracted vegetable oils (from oil cakes viz., Sunflower, Soya, Groundnut, Cotton seed Salseed)	Krishna	281.22
142.	Subbaraya Solvant Oil Extraction Ltd.	Refined Vegetable Oil	East Godavari	60.00
143.	Ravindra Solvant Oils Ltd.	Refined Vegetable Oils	Krishna	140.00
144.	Sri Dhana Lakshmi Cotton and Rice	Refining of vegetable Oils, Solvant extracted vegetable oils, cotton seed/seeds proce. by Expellar	Guntur	60.00
145.	Sri Dhana Lakshmi Cotton and Rice Mill Ltd.	S.E.Veg.Oil from oil cakes major/minot oil seeds	Guntur	378.77
146.	Sandhya Salvant Oil Refinaries pvt. Ltd.	Refined Vegetable oils	Nellore	200.00
147.	Anand Arros (P) Ltd.	Solvant Extraction oils	Nalgonda	180.00

(1)	(2)	(3)	(4)	(5)
148.	Makhariya Cotton & Oil Trading Co. Pvt. Ltd.	Vegetable fats and oil and their fraction (Vanaspati)	Nalgonda	215.00
149.	Kalyani Refinaries Ltd.	Sunflower oil edible, Non-edible, rice bran oil	Mahaboobnagar	403.80
150.	Nagarjuna Agro Tech (P) Ltd.	Solvant Acted Rice/Bran Oil	Nalgonda	110.00
151.	Ramcharan Oil Industries	Solvent Extracted rice bran oil	Ranga Reddy	180.00
152.	Krishna Devaraya Oils Proteins Ltd.	Vegetable edible oils from major oils seeds and seasonal oil seeds.	Anantapur	1,600.50
153.	Kakatiya Agro Products & Oils (P) Ltd.	Crushing of seeds by expellar process (coton seed Oil)	Prakasam	135.62
154.	Kakayatiya Agro Products & Oils (P) Ltd.	Extraction of Oil from cotton seed cake by means of selvant extraction process	Prakasam	418.10
155.	Regent Agro Products Ltd.	Virgin coconut oil	West Godavari	2,299.16
156.	Sree Venkata Narasimha Solvent Oils (P) Ltd.	Refining of Edible Oils extracted by solvent method.	Warangal	136.15
157.	Maheswari Oil Industries Pvt. Ltd.	Processing of all types of oil seeds/oil cakes/oil bearing materials by solvent extraction process	Ranga Reddy	162.06
158.	Confro Agros Ltd.	Coconut Oil	East Godavari	231.00
159.	Sree Shakti Agro Oils Pvt. Ltd.	Refined Vegetable oils	Nellore	421.00
160.	Sri Priyanka oils Ltd.	Groundnut solvant refinded oil, sunflower seed oil, Soyabeen oil, rice bran oil, palm oil.	Nellore	297.74

(1)	(2)	(3)	(4)	(5)
161.	Asian Solvex Ltd.	Sovent extraction soyabeen oil	Medak	1,600.00
162.	Jagannath Agro Tech Ltd.	Cotton Seed processing & Refining upto washed oil stage	Mahaboobnagar	575.20
163.	Raj Agro products.	Vanaspati & Edible Vegetable Oils along with back integration of Solvant extractions.	Nalgonda	130.00
164.	Satya Kamal Agros Ltd.	Vegetable edible oils from major oilseeds & rice bran oil.	Nalgonda	1,426.00
165.	Nuotech Agros Ltd.	Refined Vegetable oil groundnut	Kurnool	260.00
166.	Bharani oils Ltd.	Refined Vegetable Oils (edible)	East Godvari	345.00
167.	Pnr Marchantile Pvt.Ltd.	Hyderabad vegetable oils-vanaspati	Nalgonda	2,725.00
168.	Dulchand Agro Products	Vanaspathi & Edible vegitable oils along with back integration of solvent actractions.	Nalgonda	130.00
169.	Ramcharan Oil Industries	Hyderabad vegetable oils - vanaspati	Ranga Reddy	105.00
170.	Foods Facts & Fertilisers Ltd.	Hydrogented Vegetable Oils vanaspati	West Godavari	120.00
171.	The Padmaja Edible Oils Ltd.	Soya Bean Oil, G.N.Oil Sunflower & Cotton sead Oil, rice bran oil, vegetable facts, oil cake, solvant ext.	West Godavari	329.00
172.	Alka Refinery & Vanaspati Pvt. Ltd	Vegetable facts and oil and their fraction vanaspati	Ranga Reddy	180.00
173.	Tirumala Cotton and Agro products Pvt.Ltd.	Vegetable fats and oils and their fractions	Guntur	212.00

(1)	(2)	(3)	(4)	(5)
174.	Ushodaya Oil Reffineries (P) Ltd.	Refined vegetable oils	Warangal	345.00
175.	Nagarjuna Agro Tech.(P) Ltd.	Refined rice bran oil	Nalgonda	150.00
176.	Nagarjuna Agro Tech (P) Ltd.	Solvent Extracted rice bran oil	Nalgonda	75.67
177.	Nutech Agros Ltd.	Solvent extraction ground nut oil	Kurnool	125.68
178.	Anam Dilip Kumar Asian Coffee Ltd.	Spary dried instant coffee, Aglomerated instant coffee, liquied extract coffee, Rcast & Ground coffee	Medak	778.67
179.	Lipten India Ltd.	Compound animal feeds such as fish, prawn, Shrimp, cattle, labanimal, poultary feed and other feeds.	Krishna	85.00
180.	Dr. B.R. Reddy	Compounded animal feed.	Kurnool	82.00
181.	Avanthi Industries Ltd.	Shrima feed	West Godavari	549.53
182.	Godrej Agrevet Ltd.	Animal feeds - cattle feeds in mash, pellet from poultry feeds pallets, crumbles, concentrate.	Krishna	604.00
183.	Godrej Agrevet Ltd.	Aqua feed-fish and prawns feed in mach/pellet form.	Krishna	0.00
184.	Vensa Biotek Ltd.	Maize starch	East Godavari	316.10
185.	Ready Foods Pvt. Ltd.	Frozen Vegetables, frozen delicacies	Chittoor	1,855.00
186.	Modern Proteins Ltd.	All other preparations of flout meal, starch or malt extract	Kurnool	167.60
187.	Indo-dutch Proteins Ltd.	Egg powder & products	Ranga Reddy	667.00
				1,73,072.28

శ్రీ కె.వి. నర్సిరెడ్డి:–అధ్యక్షా, ఫుడ్ ప్రాసేసింగ్ యూనిట్స్ రు. 20 లక్షల ధర అయిను వాటికే సబ్సిడి ఇస్తామని మంత్రిగారు అన్నారు. ఇంకా ఎక్కువ ఉన్నా కూడా ప్రభుత్వం రాయితీ కల్పించినట్లయితే ఈ యూనిట్ల నుండి ప్రభుత్వానికి ప్రజలకు ఉపయోగం కలుగుతుందని మనవిచేస్తున్నాను

(అంతరాయం)

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:–గౌరవనీయ సభ్యులు పొరపాటుగా విన్నట్లు ఉన్నారు. రు. 20 లక్షలకు మించకుండా క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ మీరు ఇస్తామని అన్నాను.

COLLECTION OF HUMAN SKULLS FROM FORENSIC LABORATORY

67--

*8341-Q.-Sarvasri V. Mohan Goud (Nagarkurnool), C. Narsi Reddy and D. Kiran Kumar (Achampet):-Will the MINISTER FOR HOME be pleased to state:

(a) Whether it is fact that nearly 300 human skulls sent by Police Stations to the Forensic Laboratory for super imposition have not been collected so for by the concerned Police Stations;

(b) whether such a step is not hampering the investigation and filing prosecutions; and

(c) if so, what steps the Government propose to put an end to the lethergy of the investigating officers?

Sri A. Dharma Rao:-(a) No Sir, As on 27-12-1993, only 26 cases of skulls are lying in Forensic Science Laboratory for return to the concerned Police Stations.

(b) Does not arise.

(c) Does not arise.

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, ఈ 26 కేసులు మాత్రమే ఈ హ్యూమన్ స్కల్ప్ పోలీస్ స్టేషన్లకు పంపలేదని చెప్తున్నారు. మేము ప్రశ్న వేసిన రోజు 300 కేసులు పంపకుండా వారి దగ్గరే ఉండడం వాస్తవమా? 27–12–93 నాటి రికార్డ్ చెబుతున్నారా? అసలు మేము ప్రశ్న వేసిన రోజు ఎన్ని హ్యూమన్ స్కల్స్ పంపకుండా వారి వద్ద ఉన్నాయి. ఈ ఫారెన్సిక్ ల్యాబరేటరీలో ఈ 26 కూడా ఎప్పటి నుంచి ఉన్నాయి? ఇంకా ఎంత కాలం ఉంటాయి? ఎప్పుడు వీటిని పంపుతారు ఈ విషయాలు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఏ. ధర్మారావు:– ఫారెన్ సిక్ ల్యాబరేటరీలో పడిఉన్న స్కల్స్ అన్ని కూడా కేవలం ఉపయోగమయినవేకాదు. పంపించేప్పుడు మాత్రం కేసులకు ఉపయోగపడ్తాయోమో అని పంపుతారు. అవి పరీక్ష చేసిన తరువాత రిపోర్ట్ పంపిన తరువాత ఆ కేసుకు వీటికీ సంబంధం లేకపోతే ఆ పోలీస స్టేషన్ వారు వాటిని వాపసు తీసుకోకుండా అక్కడే వదలినవి ఉంటాయి. 10 సంవత్సరాలపాటు ప్రిజర్వ్ చేసి డెస్ట్రాయ్ చేస్తారు. ఆ బాపతే కానీ ఇక్కడ అప్పుడప్పుడు నిల్వలు ఉంటే కేసులకు సంబంధించినవి ఎక్కువ కాలం నిలువ ఉండవు. షుమారుగా ఒక నెల రోజుల లోపల చూసి రిపోర్ట్ ఇవ్వడం జరుగుతుంది. రెండు నెలల్లో షుమారుగా తీసుకువెళుతూ ఉంటారు. కేసులకు అవసరమయినవి మాత్రమే ప్రస్తుతం నిలువ లేవు. ఎప్పుడయినా నిలువ ఉంటే కొద్దిగా తప్ప వందలలో నిలువ వుండే సందర్భాలు ఎప్పుడూ తటస్థపడలేదు.

సబ్సిడీపొందే గ్రామీణ వైద్యశాలల మూసివేత

68–

*8784– సర్వశ్రీ ఎన్ రాఘవరెడ్డి(నక్కెకల్), బి. వెంకటేశ్వరరావు(మధిర), పి. పి. రామయ్య(నిడుమోలు), డి. రాజగోపాల్(ఆవంట):– ఆర్థిక, ఆరోగ్య, వైద్యశాల మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో సబ్సిడీపొందే 308 గ్రామీణ వైద్యశాలలు ఇటీవల మూసివేయబడిన విషయం వాస్తవమేనా; అయినచో అందుకుగల కారణాలెవ్వి;

(ఆ) అటువంటి ప్రదేశాలలో ఏవైనా ప్రత్యామ్నాయ వైద్య, ఆరోగ్య సదుపాయాలను కల్పించారా; అయినచో, అందుకు సంబంధించిన వివరాలెవ్వి?

శ్రీ కె రోశయ్య:– అవునండీ. ఈ ఆర్థిక సహాయం పొందిన గ్రామీణ ఔషధాలయాలను ఈ క్రింది కారణాలవల్ల మూసి వేయడమయింది. 30–3–93 తేదీగల ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమశాఖ ఎం ఎస్.నెం. 199 జీ.ఓ.లో అందుకు సంబంధించిన ఉత్తరువులు జారీ అయ్యాయి.

(1) ఆర్థిక సహాయం పొందిన గ్రామీణ ఔషధాలయాలు సంతృప్తికరంగా పనిచేయలేక పోవడం,

(2) ఆర్థిక సహాయం పొందిన గ్రామీణ ఔషధాలయాలను ఏ ప్రయోగం నిమిత్తం నెలకొల్పడమయిందో ఆ ప్రయోజనాన్ని సాధించలేక పోవడమవుతున్నది.

(ఆ) లోగడ మూపివేసిన ఆర్థిక సహాయం పొందిన గ్రామీణ ఔషధాలయాలను పున: ప్రారంభించాలని, 4-11-93 తేదీగల ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ, ఎం.ఎస్. నెం. 531, జీ. ఓ లో ఇటీవల ఉత్తరువులు జారీ అయ్యాయి.

శ్రీ ఎన్ రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు పలానా కారణాల చేత మూసి వేశామన్నారు. ఈ కారణాలు 3 నెలల్లో సర్దుకొని ఈ ప్రశ్న వేసిన తర్వాత ఓపెన్ చేశారా? అర్థం కాని పరిస్థితి ఏమంటే ఈ అలోపతి వైద్యం మీద జనానికి పోతోంది. మందుల రేట్లు పెరగడం సామాన్యుడెవరూ ఈ వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉన్నప్పుడు కొంచం చౌకగా వచ్చేది పేద ప్రజల అందుబాటులో ఉండే, ఇవి గ్రామాలలో ఉంటే అవి బాగు చేయడానికి ఏ చర్యలు తీసుకోవడంలేదని భావిస్తున్నారు. మొట్టమొదటి లోపమేమంటే మందులకు తగినంత కేటాయించడంలేదు. మందులు లేకుండా ఊరికే అలా ఉంటే ఉపయోగం లేదు. హోమియో వైద్యశాలలూ ఉన్నాయి. అలాగే ఆయుర్వేదం ఉన్నాయి. తగినంత మందులు కేటాయించకపోతే వాటి వల్ల నష్టం వస్తుంది ఇచ్చిన మందులు వారం రోజులకు సరిపోవు. తరువాత ఆయన మానడం జరుగుతుంది. వారిని భవిష్యత్తులో అక్కడే ఉండేట్లు ఏర్పాటు చేయాలి మందులు తగినంత కేటాయించాలి ప్రజలకు అందుబాటులో ఉండే వైద్యం ఇది మాత్రమే. వీటిని సరిదిద్ది సక్రమంగా నడిపించేందుకు ఏమయినా చర్యలు తీసుకుంటారా? మందులకు ఏమయినా పెంచుతారా?

శ్రీ కె. రోశయ్య:– నేను ఇందాక ప్రశ్నకు సమాధానం చెప్పేప్పుడు చెప్పాను. డాక్టర్స్ అక్కడ ఉండకపోవడం, సరిగ్గా పని చేయకపోవడం అనే కారణాలతో మూసివేయడం జరిగింది. హెడ్ క్వార్టర్స్ వీటిని కొనసాగించాలనే ఉత్తర్వులు దృష్టిలో పెట్టుకొని 4-11-93 నుంచి వీటిని ప్రారంభించడానికి, మూసివేసిన వీటిని తెరచి నడపడానికి ప్రయత్నం చేస్తున్నాము. గౌరవనీయులైన రాఘవరెడ్డిగారు చెప్పిన మాటలతో నేను ఏకీభవిస్తున్నాను. కాబట్టి మరల వీటిని ఎగ్జిస్టింగ్‌లోకి తీసుకువచ్చాము. వీటి పనితీరును మరల మెరుగుపరచవలసిన అవసరం ఉంది. వాటికి మందులు ఇవ్వాలి.

o మందులకు కావలసిన డబ్బు మాత్రమే ప్రొవైడ్ చేయవలసి వస్తుంది. వీటిని ఎఫెక్టివుగా ఏ ఉద్దేశ్యంతో అయితే నడుపుతున్నామో ఇంతకాలంగా ఆ ఉద్దేశ్యం నెరవేరేటట్లుగా గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు వైద్య సౌకర్యాలు కల్పించే సందర్భం ప్రభుత్వం ఆలోచించి తప్పకుండా చర్య తీసుకొంటుంది.

మిస్టర్ స్పీకర్:– మిస్టర్ ఫ్రెనాన్స్, 8632.

బి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, మ్మెక్, ఇది చాలా కీలకమ్మైన సమస్య నేను మాటాడతాను మీరు ఇవ్వాలండీ·

మిస్టర్ స్పీకర్:– ఐదు నాట్ డీవియేట్ ది ప్రిన్సిపుల్, జె·కె·రెడ్డి గారు మాట్లాడతా నంటే కూడా ఇదే చెప్పాను·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, మ్మెక్ ఇవ్వాలి· దయచేసి నాకు ఒక్క అవకాశం కల్పించండి·

మిస్టర్ స్పీకర్:– నన్ను రూల్ డివియేట్ చేసే వొరపాటు చేయకండి· దయచేసి కూర్చోండి· బి·ఎ·సీ· లో మీరు తీసుకొంటే నేను మిమ్ములను అలౌ చేస్తాను· నేను సిద్ధాంతాలను తప్పను·

బి· వెంకటేశ్వరరావు:– అయితే మేము సభనుంచి వాకౌట్ చేస్తున్నాము·

(గౌరవ సి·పి·ఐ (ఎం·) సభ్యులు సభనుంచి వాకౌట్ చేసిరి·)

సివిల్ సర్వీసు టీములకు కోచ్‌ల నియామకం

69–

*8632– సర్వశ్రీ డి· శివరామరాజు(అత్తిలి), ఎం· రత్నబోసు(గన్నవరం), ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వివిధ సివిల్ సర్వీసుల టీములకు శిక్షణ వొందని ఎన్·ఐ·ఎస్· కోచ్‌లను నియమిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) శిక్షణ వొందిన ఎన్·ఐ·ఎస్ (జాతీయ క్రీడా మండలి) కోచ్‌లను నియమించాలని ప్రభుత్వం యోచిస్తున్నదా;

(ఇ) లేనిచో, అందుకుగల కారణాలేవి?

ముఖ్యమంత్రి తరపున (శ్రీ కె· రోశయ్య):–

(అ) అవునండీ·

(ఆ) లేదండీ·

(ఇ) ఆంధ్రప్రదేశ్ క్రీడామండలి ద్వారా నిర్వహిస్తున్న వివిధ, క్రీడలు, ఆటల కార్యకలాపాల కోసం జాతీయ క్రీడా సంస్థలో శిక్షణ పొందిన కోచ్‌ల సర్వీసులు ఎవసరమవుతాయి. సివిలు సర్వీసు టీములకు శిక్షణ ఇవ్వడానికి, వారివెంట వెళ్లడానికి, శిక్షణ పొందిన కోచ్‌లనే నియమించడానికి ఎల్లప్పుడూ సాధ్యపడదు. అవసరమయిన సందర్భాలలో ఆయా ఆటలు, క్రీడలో ప్రావీణ్యతగల వారిని కోచ్‌లుగా నామినేటు చేయడం జరుగుతుంది.

శ్రీ ఎం. రత్నబోస్:– అధ్యక్షా, గ్రామీణ స్థాయిలో కనీసం మండల స్థాయిలో అయినా కోచ్‌లను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాలలో ఉండే క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉందా? రాష్ట్ర క్రీడా మండలి ద్వారా ప్రావీణ్యం లేని కోచ్‌లను నియమించుతున్నారు. వీరిని నియమించడంలో ఉద్దేశ్యం ఏమిటో వివరిస్తారా? ఈ ప్రావీణ్యం లేని కోచ్‌లను నియమిస్తూ ఉంటే అక్కువల్‌గా ఈ క్రీడలలో ప్రావీణ్యత ఉన్న వారు మరుగున పడుతున్నారు. ఈ క్రీడలో ప్రావీణ్యం ఉన్నవారిని నియమించేతే క్రీడాకారులలో స్ఫూర్తి ఉంటుంది, స్పోర్ట్స్‌మెన్ స్పిరిట్ ఉంటుంది. దీనిని రాజకీయం చేసి క్రీడలలో ప్రావీణ్యత లేకుండా చేయరాదు. ఇప్పుడు అలా చేస్తున్నారు. అటువంటిది చేయకూడదని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, కోచ్‌ల నియమకములలో ప్రావీణ్యత అర్హతగా ఉంటుంది. కాని దీంట్లో రాజకీయ ప్రమేయము లేదు. దయచేసి రత్నబోసు అడిగినది గ్రామీణ ప్రాంతాలలో క్రీడలలో ఆశక్తి కలిగిన వారికి ట్రెయినింగ్ ఇవ్వడానికి, కోచ్‌ల నియామకం అప్రశ్నార్థకం. ఈ ప్రశ్న సివిల్ సర్వీసులలో ఉన్నవారు బయటకు ఎక్కడైనా గేమ్స్‌లో పార్టిసిపేట్ చేయడానికి టీమ్స్‌లో వెళితే ఆ టీమ్స్ వాళ్లు అప్పుడు ఎన్.ఐ.ఎస్. కోచస్‌ని వారితో పంపుతారా అంటే వాళ్లు అక్కడకు వెళితే ఒక గేమ్ 15 రోజులు పట్టవచ్చు వారు ఇచ్చే ట్రెయినింగ్‌కి అవరోధం ఔతుంది నెంబర్ ఆఫ్ కోచ్‌లు తక్కువ ఉన్నారు. కాబట్టి బయటకు వెళ్లేటప్పుడు ఎన్.ఐ.ఎస్. కోచ్‌లను పంపించలేము. అయినా కూడా ఏ ఏ గేమ్స్‌కి సంబంధించినటువంటి టాలెంటెడ్ పర్సన్ ఉంటాడు, వారిని పంపుతున్నాము, వారు గ్రామీణ ప్రాంతాలలో క్రీడలలో ఆశక్తి కలిగిన వారికి ట్రెయినింగ్‌కి కోచ్‌లు గా పెట్టి కొంటున్నాము. దటీ ఈస్ ఎ సపరేట్ ఇస్యూ.

ఆగ్రో కేంద్రాల కమీషన్ ఏజంట్లు

70–

*4022– సర్వశ్రీ ఇ. తిరుపతి నాయుడు(కనిగిరి), కె.పి. కొండారెడ్డి(మార్కపుర్), జే. రాఘవరావు(అద్దంకి), కె. ఎర్రన్నాయుడు, టి. వెంకయ్య(తాడికొండ), ఎం. మహేందర రెడ్డి(కందుకూరు), ఎస్. పిచ్చిరెడ్డి(దర్శి):– వ్యవసాయశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆం.ప్ర. వ్యవసాయ పరిశ్రమాభివృద్ధి సంస్థ నడిపే ఆగ్రో సేవాకేంద్రాల కమీషన్ ఏజంటుగా నియమకానికి ఏవైనా అర్హతలను నిర్దేశించినారా;

(ఆ) ప్రకాశం జిల్లా, కనిగిరిలోని ఆగ్రో కేంద్రంలో నియమించిన కమీషన్ ఏజెంటు అర్హతలు గలవాడేనా;

(ఇ) లేనిచో, అర్హతలుగల వ్యక్తిని నియమించుటకై ఇంత వరకు తీసుకున్న చర్యఏమి, అట్టి నియామకం చేసిన వ్యక్తిపై తీసుకున్న చర్యఏమి?

వ్యవసాయశాఖ మంత్రి(శ్రీ కె. జానారెడ్డి):–

(అ) అవునండీ.

(ఆ) అవునండీ.

(ఇ) ఆయన దరఖాస్తు చేసుకున్న తేదీనాటికి గల విద్యార్హతలను సడలిస్తూ, ఆయనను నియమించడం జరిగింది. దరిమిలా ఆయన అర్హత పొందడమే కాకుండా బ్యాంకు పూచిని కూడా ఇచ్చారు.

(ఈ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఇ. తిరుపతి నాయుడు:– అధ్యక్షా, 1990–91 లో వేసిన ప్రశ్న ఇది కాని ఆ రోజు విద్యార్హతలు పాటించకుండానే ఆయన నియమాకం జరిగింది.

శ్రీ పి. నాగేశ్వరరావు(ఖమ్మం):– అధ్యక్షా, ప్రశ్న మీకు రావడానికి మూడు సంవత్సరాలు పట్టింది. దీంట్లో పోస్టల్ మిస్టేక్ ఏమి లేదు.

మిస్టర్ స్పీకర్:– వాకి పేరు ఇందులో ఇంక్లూడ్ చేసి ఉంటారు...

శ్రీ ఇ. తిరుపతి నాయుడు:– ఇప్పటికైనా ఆ వ్యక్తులను తొలగించి అర్హత లేకుండా ఉన్న ఆయనను తొలగించి అర్హత కల వ్యక్తికి ఈ ఆగ్రో సర్వీస్ సెంటర్‌ని ఇవ్వ వలసినదిగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను... అక్కడ ఇప్పటికి కూడా సక్రమంగా డిస్ట్రిబ్యూషన్ జరగడం లేదు. కాబట్టి వెంటనే ఆ సంస్థ నుండి ఆయనను తీసి వేసి సర్వేన అభ్యర్థికి ఇచ్చి సక్రమంగా పంపిణీ చేయాలని మనవి.

శ్రీ కె. జానారెడ్డి:– అధ్యక్షా, ఆ వికాస కేంద్రం ఇప్పటికే మూత పడింది, తప్పకుండా అర్హత పరిశీలించి న్యాయం చేయడానికి, డిస్ట్రిబ్యూషన్ సక్రమంగా చేయడానికి ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకొంటున్నామని గౌరవ సభ్యులకు హామీ ఇస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- 59(8275) తీసుకొనే ముందు ఒక సంతాప ప్రతిపాదన ఉంది తీసుకుందాము.

సంతాప ప్రతిపాదన

ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ కె.వి. గంగధర్ మరణంపట్ల సంతాపము.

మిస్టర్ స్పీకర్:-"ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజి సభ్యులు శ్రీ కె.వి గంగాధర్ గారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు".

శ్రీ కె.వి. గంగాధర్ గారు 1967 సంవత్సరం నుండి 1972 వ సంత్సరం వరకు నిజామాబాద్ నియోజక వర్గం శాసన సభ్యునిగా ఉన్నారు. వీరు 1961 - 64 సంవత్సరాలలో పురాపాలక సంఘ అధ్యక్షులుగాను, 1966-73 సంవత్సరములలో వ్యవసాయ మార్కెటు కమిటీ అధ్యక్షులుగా కూడా పని చేశారు. వీరు వారి నియోజక వర్గ ప్రజలకు పెక్కు సేవలందించారు. వీరు 1993, సెప్టెంబరు 19 వ తేదీన మరణించారు వీరి వయస్సు 74 సంవత్సరములు.

(సభ రెండు నిముషాలు మౌనం పాటించడం జరిగినది)

ప్రకటన

ఉప సభాపతి ఎన్నిక గురించి.

Mr. SPEAKER: "Under Rule 8 of the Rules of procedure and conduct of Business in the Andhra Pradesh Legislative Assebly, I have first to read out to the House the names of the Members who have been duly nominated for the Deputy Speakership together with the names of the proposers.

Name of the Candidate	Name of the Proposer
Sri B. Vedavyas.	Sri K. Vijya Bhaskara Reddy
Sri B. Vedavyas.	Sri K. Rosaiah.

Name of the Candidate	Name of the Proposer
Sri B. Vedavyas.	Sri M.K. Baig
Sri B. Vedavyas.	Sri J.K. Reddy
Sri B. Vedavyas	Smt. N. Rajakumari
Sri B. Vedavyas	Smt. P. Samanthakamani
Sri B. Vedavyas.	Sri K.V. Ch. Mohan Rao
Sri B. Vedavyas	Sri Komati Bhaskara Rao
Sri B. Vedavyas	Sri K. Easwar Kumar
Sri B. Vedavyas	Sri Mohd. Jani
Sri B. Vedavyas	Sri V. Sobhana Chalapathi Rao
Sri B. Vedavyas	Sri Paladugu Venkata Rao
Sri B. Vedavyas	Sri P. Nageswara Rao
Sri B. Vedavyas	Sri B. Venkateswara Rao
Sri B. Vedavyas	Sri C.V. Sesha Reddy.

As Sri B. Vedavyas is the only candidate who has been duly nomited, I declare Sri B. Vedavyas to have ben duly elected to the office of the Deputy Speaker".

శ్రీ కె· విజయ భాస్కర రెడ్డి:– అధ్యక్షా, యువకుడు వేదవ్యాస్ ఏకగ్రీవంగా డెప్యూటీ స్పీకర్ కావడం చాలా సంతోషంగా వుంది· వదువు కున్నవాడు, లా గ్రాడ్యుయేటు, సౌమ్యుడు అయిన అతనిపై పిన్న వయస్సులోనే ఈ బాధ్యత మోపాం· చాలా చక్కగా ధైర్యంగా ఆ కుర్చీకి గౌరవాన్ని ఆపాదిస్తూ నడుపుతాడని నా నమ్మకం· నేను ముఖ్యమంత్రి అయినప్పటినుంచీ అసెంబ్లీలో చాలా మంది యువకులు వున్నారు· మా పార్టీలో కూడా చాలా మంది యువకులు వున్నారు· యువకుల గురించి ఆలోచించి, సాధ్యమైనంతవరకూ యువకులను పెంచాలన్న ఉద్దేశ్యంతో యువకులను చాలా మందిని మా మంత్రి వర్గంలోకి తీసుకున్నాము· రెండవ తరం రావాలి· యువకులు బాధ్యతలు వహించి రాబోయే రోజులకు బాధ్యుల్ని కావాలన్న ఉద్దేశ్యంతో ఇది చేశాము· యువకులు తప్పకుండా ఈ సభకు గౌరవం తెస్తారని నా నమ్మకం· యువకుడైన వేద వ్యాస్‌కు అటువంటి శక్తిని యివ్వాలని భగవంతుణ్ణి కోరుతు అతనిని నేను అభినందిస్తున్నాను·

శ్రీ పి· ఇంద్రారెడ్డి:– యువకుడు వేద వ్యాస్ కృష్ణాజిల్లా మళ్లేశ్వరం నియోజక వర్గానికి చెందిన వారు· గౌరవ శాసన సభ్యుడు ఈ రోజు డిప్యూటీ స్పీకరుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వారిని నేను అభినందిస్తున్నాను· ఒక్క మాటలో చెప్పాలంటే స్పీకరు, డిప్యూటీ స్పీకరు పదవులు అలంకరించడం అంటే అక్కడ పెద్దలను, అటు అధికార పక్షం వారినీ, యిటు ప్రతిపక్షాల వారిని సమన్వయం చేస్తూ, ప్రజా సమస్యల పట్ల స్పందిస్తూ, భారత దేశ సాంప్రదాయానుగుణంగా ప్రయాణం చేయవలసి వుంటుంది· ఆ పరంపరానుగతంగానే ఆంధ్రప్రదేశ్ శాసన సభకు సంబంధించిన డెప్యూటీ స్పీకరు పదవికి యువకుడు,

న్యాయవాది అయిన వేద వ్యాస్‌ను ఎన్నుకోవడంలో మా తెలుగు దేశం పార్టీ తమ పూర్తి మద్దతును ప్రకటించింది. అవకాశాన్ని కల్పించడం జరిగింది. ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు డెప్యూటీ స్పీకరుగా తీసుకున్న ఈ యువకుడు తమ పదవిని చక్కగా నిర్వహిస్తూ, ముఖ్యంగా ప్రతిపక్షాలను సమన్వయ పరచడం, ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు వేసే ప్రశ్నలకు స్పందించి జవాబులు చెప్పించే బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తారనీ, జవాబులు యిప్పించడంలో అత్యుత్తమ బాధ్యతను వహిస్తారని ఆశిస్తున్నాను. వారిని అభినందిస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, యువకుడు, లా గ్రాడ్యుయేటు అయిన శ్రీ వేదవ్యాస్ డెప్యూటీ స్పీకరుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల నా సంతోషాన్ని, ఆనందాన్ని తమ ద్వారా వ్యక్తం చేస్తున్నాను. ముఖ్యమంత్రి శ్రీ విజయ భాస్కర రెడ్డిగారు జాగ్రత్తగా ఆలోచించి, ఒక మంచి యువకుడు శాసన సభా కార్యక్రమాలు నిర్వహించడంలో తమకు చేదోడువాదోడుగా వుంటూ, వర్చల స్థాయిని పెంచడానికి పనికి వచ్చే రీతిలో పనిచేసే వ్యక్తిని నామినేట్ చేశారు. కనుక ప్రప్రథమంగా వారిని నేను అభినందిస్తున్నాను. అలాగే ప్రతిపక్ష పార్టీలు కూడ సహకరించడం జరిగింది. శ్రీ నాగేశ్వరరావుగారు, శ్రీ వేంకటేశ్వరరావుగారూ నామినేషన్లు కూడా వేశారు. మిగిలిన వారు చేయక పోయినప్పటికీ ఎన్నిక ఏకగ్రీవంగా కావడానికి దోహదపడిన ప్రతిపక్షాలు, ఈ సభలో వున్నటువంటి సభ్యులందరికీ కూడా ప్రభుత్వం తరపున నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. శాసన సభా కార్యక్రమాలు నిర్వహించడం అన్నది ఇదివరలో అంత శ్రమతో కూడినది కాదు. కాని యిప్పుడు కొంచెం శ్రమతో కూడినదే అయినా, ఇతర రాష్ట్రాలతో పోల్చినట్లయితే మన రాష్ట్రం తీరు తెన్నులు, చర్చలు బాగున్నాయనడానికి నేను ఎంతో సంతోషిస్తున్నాను. ఇంకా దీనిని మెరుగు పరచవలసిన అవసరం వుంది. కనుకనే చెప్పిన అంశాలు మనకు ప్రాపిజను వున్నంత వరకూ శాసన సభలో అరమరికలు లేకుండా చర్చించుకోవచ్చు. విజయ భాస్కరరెడ్డిగారు సభలో ఏ సమస్యనూ ప్రక్క దారి పట్టించడం కానీ, దేనినీ చర్చించవద్దనికానీ అనరు. దేని మీద రిజర్వేషను వుందన్న ప్రశ్నేలేదు. డ్రాచేయడం జరగదు. ఓపెన్‌మైండ్‌తో ప్రజా సమస్యల చర్చించడానికి మీకు అస్కారం వుంది. దానికి అవసరమైన అవకాశాన్ని వాతావరణాన్ని పెంచుకుందాం. యువకుడు డెప్యూటీ స్పీకరు అయిన శ్రీ వేదవ్యాస్ తన పదవీ కాలంలో శాసన సభలో మాకు తోడుగా వుండి కార్యక్రమాల నిర్వహణ, సందర్భంలో చర్చల స్థాయిని పెంచడంలో బాగా కృషి చేస్తారని ఆయన పదవీ కాలం జయప్రదం కావాలని మన:పూర్వకంగా కోరుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఈ వేళ శాసన సభకు ఒక మంచి రోజు. ఎందుకంటే అదృష్టవశాత్తూగానీ, దురదృష్టవశాత్తూగానీ స్పీకరు గారు వున్నపుడు ఒక సందర్భంలో తప్ప డెప్యూటీ స్పీకరు గారు లేరు. డెప్యూటీ స్పీకరు గారు వున్నప్పుడు 0-00 స్పీకరు గారు లేకుండా ఈ శాసన సభ ఎక్కువ కాలం పని చేయవలసి వచ్చింది కానీ ఇప్పుడు శ్రీ రోశయ్యగారు చెప్పినట్లు చాలా అత్యంత క్లిష్టమైన సమయంలో ఈ పార్లమెంటరీ వ్యవస్థ ఉన్న సందర్భంగా మీతోబాటు భారం పంచుకోవడానికి మరొకరికి డిప్యూటీ స్పీకర్ పోదా ఇవ్వడం నాకు చాలా సంతోషంకలుగుతుంది. అందుకనే మిత్రులు

వేదవ్యాస్ గారిని కాంగ్రెస్ పారీ తరుపున ప్రపోజ్ చేసినా, స్పీకర్‌గా లోకసభ సాంప్రదాయాలు వేరు ఇక్కడ సాంప్రదాయాలు వేరు అండి· దాని వివాదంలోకి పోవలసిన అవసరంలేదు· మంచి నిర్ణయం చేశారు· ఒక పట్టుదల కల్గిన యువకుడుని ఎడ్యుకేటెడ్ అనేక యాస్‌పెక్ట్‌లో పరిశీలన చేసిన తరువాత ప్రతిపాదనలు చేసేరు అన్న తరువాత మేము కూడా మంచిదే అనే అభిప్రాయంతో ఏకగ్రీవంగా చేయడంతోబాటు ప్రత్యక్షంగా ప్రతిపాదన మంచిది అనే అభిప్రాయంతో వారి నామినేషన్ మీద నేను కూడా మాపార్టీ తరుపున సంతకం చేశాను· సోదర పార్టీ వాళ్లు కూడా సంతకాలు చేశారు· వారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు అభినందిస్తూ మీకు చేదోడు వాదోడుగా ఉండి రాగద్వేషాలకు అతీతంగా, మా పైనే మూడమని అనడంలేదు· ఈ వ్యవస్థ యొక్క ఔనత్యాన్ని కాపాడటంకోసం పార్లమెంటరీ సిష్టమ్ మీద ఒక వైపే దాడి జరుగుతున్న సందర్భంగా దీనియొక్క ఔన్యత్యాన్ని కాపాడటంకోసం రాగద్వేషాలకు అతీతంగా శ్రీ వేదవ్యాస్‌గారు ఆ పదివిలో జయప్రదం కావాలని నిండు మనస్సుతో వారి డిప్యూటీ స్పీకరీషిప్ హుందాగా వ్యవహరించి మాకు సహాయసహకారాలు అందించి ఈ సందర్భంగా మీకు భారం తగ్గినందుకు మాకు సంతోషంగా ఉందని తెలుపుతూ మీకు దన్యవాదాలు తెలియచేస్తున్నాను·

శ్రీ ఎ· ధర్మారావు:– అధ్యక్షా! శ్రీ వేదవ్యాస్‌గారు ఏకగ్రీవంగా డిప్యూటి స్పీకర్‌గా ఎన్నిక కావడం చాలా ముదావహమైనటువంటి విషయం· శ్రీ వేదవ్యాస్ ఒక రాజకీయ కుటుంబానికి చెందినవాడు· వాళ్ల నాయన బాగా ఆరితేరిన సమర్థవంతమైన లెజిస్లేటర్ లాయరు అలాగే వేదవ్యాస్ చిన్న తనంలో రాజకీయ కార్యకలాపాలతోబాటు న్యాయవాద వృత్తిలో ఉంటూ కూడా లాయర్‌గా చిన్న తనంలో పేరుపొంది గత 4 సంవత్సరాలు శాసన సభ్యుడుగా క్రమశిక్షణకు మారు పేరుగల చాలా చక్కగా ప్రవర్తించి అంది అభిమానపాత్రుడు అయినాడు· యువకులకు అవకాశం ఇవ్వాలని ప్రోత్సహించాలని ఉద్దేశ్యంతో మంచి క్యారక్టరు గల సమర్థవంతంగల యువకుడుని ఎంపిక చేయాలి నిర్ణయం కూడా మంచిదే· నాముందు పెద్దలు చెప్పినట్లు పార్లమెంటరీ సిష్టమ్ నడవడం చాలా కస్టం అనేక త్యాగాలు వస్తున్నాయి· దాని మీద నమ్మకం ప్రజలకు సడలిపోతున్న అటువంటి పరిస్థితులు అక్కడక్కడ అటువంటి రోజులు వారిని ప్రత్యక్షంగా చేసికొని మరి దేశంలో మన శాసన సభ ఉత్తమ సాంప్రదాయాలు పేరుప్రతిష్టలు మెయింటైన్ చేసుకొని అటువంటి వారిలో అందరి మీద ఉన్నది ఆ బాధ్యత· శ్రీ వేదవ్యాస్ సమన్యాయ దృష్టితో న్యాయదృష్టితో సమర్థవంతంగా నిర్వర్తిస్తారు అనే దాంట్లో నాకు ఎట్టి సందేహంలేదు మరి యువకుడుని సెలక్టు చేసి అట్టి బాధ్యతలు అప్పగించి ముఖ్యంగా అన్ని పక్షాల వారు సహకరించి సభ హుందా కాపాడుకోవలసిన అవసరం ఉంది· ముఖ్యంగా అన్ని పార్టీలకు చెందిన యువకులు సూర్తిని హెల్ప్ హౌస్‌ను కాపాడటానికి తోడ్పడతారని చెప్పి ఆయన పదవి కాలం విజయవంతంగా నడుస్తుందని ఆశిస్తున్నాను·

శ్రీ టి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా! సభకు డిప్యూటీ స్పీకర్‌గా చిన్న వయస్సులో ఎన్నికైనటువంటి గౌరవ సభ్యుడు వేదవ్యాస్‌ను నేను అభినందిస్తున్నాను· ఆయన ఉన్నత విద్యావంతుడు న్యాయశాస్త్ర పట్టభద్రుడు స్వాతంత్ర్య ఉద్యమం కుటుంబంలోనుంచి

వచ్చినటువంటి వాడు· ఇప్పుడు ప్రధానంగా చిన్నతనంలో ఈ ఉపాధ్యక్ష పదవికి ఎన్నుకోబడటం అయనకు ఒక పరిక్ష లాంటిది· శాసన సభను నిర్వహించడం చాలా చిక్కు సమస్యలు ఉన్నాయి· అతీతంగా ప్రయత్నం చేసినా అక్కడక్కడ వారికి తప్పనిసరిగా కొంత ఇబ్బంది తప్పదు· అందువల్ల ఆయన రాగద్వేషాలకు అతీతంగా తాను ఉత్తమ సాంప్రదాయాన్ని నెలకొల్పాలని రాజకీయంగా అభివృద్ధిలోకి రావాలని ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షిస్తూ ఆయనను అభినందిస్తూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ పాలడుగు వెంకట్రావు(నూజివీడు):– అధ్యక్షా! యువకుడు శ్రీ వేదవ్యాస్‌గారు ఈ సభ ఉపాధ్యక్షపడవికి ఏకగ్రీవంగా తీసుకొచ్చినందుకు ఈ సభానాయకుడుకు నా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను· ముఖ్యంగా 15 సంవత్సరాలుగా నాకు తను గ్రాడుయేటు నుంచి తెలుసు· అందరి దగ్గర పాజిటివ్‌గా అలవాటు ఉంటుంది· వారు ఏ సమస్య అన్నా కాని నెగేటివ్ అప్రోచ్‌లేదు· తమ దృష్టికి రెండు విషయాలను తీసుకురావాలని, మేము ఎం·ఎల్·ఎ·గా ఈ శాసన సభలో నాకు ఉన్నటువంటి అభిప్రాయమే, మా ధర్మం నిర్వర్తించలేక పోతున్నాము· ఈ సభను గుర్తించడం రావలసినటువంటి వాటా వారి ప్రాతినిథ్యం నిర్వర్తించడం రావడంలేదు· గతంలోమనవిచేశాను మళ్ళీ ఈ సంధర్భంగా మనవి చేస్తున్నాను· మాకు న్యాయం జరగడంలేదు మాప్రజా ప్రతినిధులుగా ప్రజలకు మేము చేయవలసిన ధర్మాన్ని ఇక్కడ జరుగుతున్నచర్చలవల్ల ఇక్కడ ఉన్న రాజకీయ పక్షాల నాయకులు తీసుకున్నటువంటి చర్యలవల్ల మా ప్రజలకు ఈ రాష్ట్రంలోనీ ప్రజలకు ముఖ్యంగా వారి సమస్యలను చెప్పడంలో పెదలు అవుతున్నాము· రాష్ట్ర పరిపాలనలో ఎక్జిక్యూటివ్ ఏది అయితే ఉన్న దో వారు చేసేటటువంటి పనులలో మాకు ఉన్నటువంటి కష్టాలు చెప్పడం నిలయదీయడానికి మాకు అవకాశం లేకుండా ఈ రాష్ట్ర· మొత్తానికి అన్యాయం చేసినారని సభముఖంగా తెలియచేస్తున్నాను· ముఖ్యంగా ఇప్పుడు పెద్దలు శ్రీ విజయభాస్కరరెడ్డి రెండో తరానికి తీసుకురావలసిన అవసరం ఉంది ప్రజాస్వామ్యంలో నెలకొల్పవలసిన అవసరం అనే మాట ఇది చాలా ఉన్నతమైనటువంటి మాట· ప్రజాస్వామ్యం అసలు మనగల్గుతుందాలేదా అనే అనుమానం హోంమినిష్టరు గారు చెప్పారు నాకు కూడా అనుమానం ఉంది· దాని లక్షణాలు మాత్రం నాకు అయితే కనబడడంలేదు· మనం నడిపించాలి అన్న ధోరణిలో సభా నాయకులు చెప్పినందుకు నేను సంతోషిస్తున్నాను· ఈ సభలో ఉన్నత ప్రమాణాలు ఉండాలి· ప్రపంచంలో ఒక ఆనవాయితే ఉంది స్పీకర్‌గా ఎన్నికైటువంటి పెద్దలు ఎవర్నైన తిరిగి మళ్ళీ అసెంబ్లీ మెంబరుగా కూర్చొనెటటువంటి గౌరవం అంత మంచిది కాదు· అలాగే జడ్జిలలో కూడా ఆస్థానంలో కూర్చోని మళ్ళీవచ్చి క్రింద చైర్‌కు ఎదురుగా అటువంటి పరిస్థితిలు సభ్యులకు వస్తున్నాయి· ఇది ప్రపంచ ప్రజాస్వామ్యానికి మనుగడకు కాని సభ్యులకు యొక్క పనిజరిగేటటువంటి తీరు కాని ఇది కాదు· ఉన్నత స్థానాన్ని నిలబెట్టుకొన్నప్పుడు అటు కాని సక్రమైన పద్ధతిలో నడిపి అధ్యక్షా మిమ్ములను వోటుయవద్దు అని కాదు· మీరు ఎప్పుడు సభాధ్యక్షుడుగానే ఉండాలని కోరుకొంటున్నాను· అందులో నాకు ఏమి రెండో అభిప్రాయంలేదు· కాని ఈ సాంప్రదాయాలు మనం ఈ దేశంలో నెలకొల్పుకొనేది ఇది ప్రజాస్వామ్యానికి మనం అర్హులం అవుతాము ఈ ప్రజల పరిపాలన చేయడానికి అర్హులవుతాము అని మనవిచేస్తున్నాను·

వేదవ్యాస్‌కు చక్కని అవకాశం ఇచ్చినవారికి ధన్యవాదలు తెలియచేస్తూ మరి ఇది తొలి మెట్టు మాత్రమే అని చెప్పి ధన్యవాదాలు చెప్పుకొంటూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా! శ్రీ వేదవ్యాస్ గురించి మాట్లాడేటప్పుడు వారు మాముందు స్థానంలో ఉంటారని మేము అనుకొన్నాము. మీ వైపు చూస్తూ వారి వైపు సైగ చేస్తూ మాట్లాడే పరిస్థితి ఉండి. ఏది ఏమైనా మేము వెతుక్కోవలసి వస్తుంది సభలో ఉన్నారా లేదా అనే అనుమానం మాకు కల్గుతుంది.

మిస్టర్ స్పీకరు:– అయనను నేను పిలుస్తాను – మీ ప్రసంగాలు అయిన తరువాత. 10.1

(శ్రీ ఎ. ధర్మారావుగారు శ్రీ బి. వేదవ్యాస్ ను వెనుక బెంచీనుంచి తీసుకొని వ ముందు బెంచీలో ఆశీనులను చేశారు.)

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:– ఇప్పుడు మాకు నమ్మకం కలిగింది సర్. గౌరవనీయులైన ధర్మారావుగారు మంత్రివర్యులు అయిన తరువాత వెంటనే డెప్యూటీ స్పీకర్‌గారి నియామకం జరుగుతుందని మేము ఆశించాము. అది చాలా రోజులు ఖాళీగా ఉంటే మాకు ఎన్నో అనుమానాలు వచ్చాయి. ఈనాడు ఆ అనుమానాలు అన్నీ నివృత్తి అయినాయి. ప్రతిపక్ష పార్టీకి చెందినటువంటి సభ్యుడికి డెప్యూటీ స్పీకరు పదవి ఇస్తారేమోనని ఆలోచన కలిగింది మొదట. దాని తరువాత ఉపముఖ్యమంత్రి పదవి దళిత సోదరునికి ఇస్తారని అన్నారు. ఆ సందర్భంలో డెప్యూటీ స్పీకరు పదవి వారికి ఇస్తారేమోననే ఆలోచన మాకు ఉండేది. గౌరవనీయులైన వేదవ్యాస్‌గారు యువకుడు. ఈనాడు వారు డెప్యూటీ స్పీకరుగా ఎన్నిక అయిన తరువాత మాకు మొట్టమొదట ఆనందం కలిగించేది. ఏమిటంటే – ఆరోగ్యం గురించి మీకు తెలియదు కాని చాలామంది ఆందోళన పడుతున్నారు. ఎన్నో గంటలు నిర్విరామంగా చర్చలలో పాల్గొని సభలో సభ్యులను అదుపులో పెట్టడానికి ఉచ్చస్వరంతో ఎన్నో గంటలు మీరు లేనమ్మ పోతున్నారు. మీకు ఉపశమనం కలగడానికి తొందరలో అవకాశం వచ్చింది.

(నవ్వులు)

డెప్యూటీ స్పీకరుగారు యువకులు. వారు మంచి ఆలోచన ఉన్నటువంటి వ్యక్తి. మేము శాసనసభలో గత 4 సంవత్సరాలనుంచి చూస్తున్నాము. మొత్తం భారతదేశంలో ఇప్పటికీ–ఈ రాష్ట్ర శాసనసభలో జరుగుతున్నటువంటి కార్యకలాపాలు కొంత బాధా కరమైనవిగా ఉన్నప్పటికి ఇంకా మనం మెరుగుగా ఉన్నామని చెప్పుకోకతప్పదు. శ్రీ వేదవ్యాస్‌గారు రాష్ట్ర శాసనసభ గౌరవాన్ని కాపాడడానికి, హుందాగా నడవడానికి కృషి చేస్తారనడంలో మాకు గట్టి నమ్మకం ఉంది. ప్రతిరోజు రాష్ట్ర శాసనసభ కార్యక్రమాలు ఉదయం వందేమాతరంతో ప్రారంభం కావాలని, జనగనమనతో ముగియాలని మొట్టమొదటిగా శ్రీ వేదవ్యాస్‌గారు ప్రతిపాదించారు. అప్పుడు వారి యొక్క ఉన్నత భావాలను గురించి నేను గ్రహించాను. అందుకు వారికి మీ ద్వారా నా హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాను. మాకు నమ్మకం ఉంది. భవిష్యత్తులో ఈ శాసనసభ కార్యక్రమాలను వారు చాలా హుందాగా నడుపుతారనే నమ్మకంతో నేను సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:– అధ్యక్షా, ఈరోజు వేదవ్యాస్‌గారిని ఎన్నిక చేయడం నిజంగా అభినందించతగ్గ విషయం. ఈ సందర్భంలో ముఖ్యమంత్రిగారికి ప్రతిపక్షనాయకులందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను· శ్రీ వేదవ్యాస్ యువకుడు, అందులోను అందమైనవాడు·

(నవ్వులు)

అధ్యక్షా, మీరు కూడా అందంగా ఉంటారు· పెద్దవారిలో మీరు కూడా బాగుంటారు·

శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు:– శ్రీపాదరావు అందగాడు కాదనా·

(నవ్వులు)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:– శ్రీ పాదరావుగారు కూడా అందగాడే· ఆ పిరునవ్వులు చిందిస్తూ ఇక్కడ వేడిని తగ్గించి చక్కగా నడపగలడనే నమ్మకంతోనే మీలాగ అందంగా ఉన్నాడంటి, నవ్వేటట్టువంటి యువకుడిని చేప చేఫ్ మినిస్టరుగారు ఎంపిక చేసారు· మిమ్ములను సమర్థించినట్లుగానే అపోజిషను లీడర్ను అంతా చక్కగా వేదవ్యాస్‌ను కూడా సమర్థించారు, చాలా సంతోషం· ఎవరు చెయిర్‌లో ఉన్నా – పేనల్ స్పీకరుగారు కాని డెప్యూటీ స్పీకరుగారు కాని స్పీకరుగారు కాని అపోజిషను వైపే తల పెడుతున్నారు· కొంచెము ఇటు కూడా తల తిప్పాలని కోరుతున్నాను· ఒకసారి ఇటువైపు కూడా చూడండి· ప్రతిపక్ష నాయకులకు ప్రాధాన్యం ఇవ్వవలసిందే· మేము కూడా ఎక్కువమంది ఉన్నాము· వేదవ్యాస్‌గారిని డెప్యూటీ స్పీకరు అయినందుకు అభినందిస్తూ అందరిని సమానంగా చూడాలని కోరుతున్నాను· ఈ సభ సమర్థవంతంగా నడవాలని, ఆయన యువకుడు అని, చిన్నవాడు అని అదిరించి, బెదిరించి కాకుండా చక్కగా సౌమ్యంగా ఆ పక్షంవారు, ఈ పక్షంవారు – అందరూ సహకరిస్తారని భావిస్తూ మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను·

మిస్టరు స్పీకరు:–నేను, వేదవ్యాస్ మిమ్ములను చూస్తూఉంటాము·

(నవ్వులు)

మిమ్ములను అంటే కాంగ్రెస్‌వైపు అని· ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ప్రతి పక్షాలను, వీరిని కలుపుకొని పోతు ఉంటే సౌమ్యంగా నడుస్తుంది·

శ్రీ కె· ముద్దు కృష్ణమనాయుడు: అధ్యక్షా, మీరు ఇటు చూడనే చూడరు·

శ్రీ సి· నర్సిరెడ్డి:– అధ్యక్షా, శ్రీ వేదవ్యాస్‌గారు యువకుడే కాకుండా బాగా చదువుకున్నటువంటి వ్యక్తికూడా· ఆయన ఈ సభకు డెప్యూటీ స్పీకరుగా ఎన్నికకావడం చాలా సంతోషం· ఈ సందర్భంలో నేను వారికి మనఃపూర్వకమైన అభినందనలు

తెలియజేస్తున్నాను· పదవి వచ్చిందని సంతోషపడటం కాదు· ఇది చాలా కష్టమైన పని, చాలా ఇబ్బందితో కూడిన పని· బాగా చాకచక్యం, తెలివితేటలు ఉపయోగించి ఈ కార్యాన్ని నిర్వహించవలసిన అవసరం ఎంతైనా ఉంది· దానికి వారు సంసిద్ధులు కావలసిన అవసరం ఉందని నేను వారికి మనవిచేస్తున్నాను· గతంలో ఆస్థానానికి సభ్యులందరు గౌరవం ఇచ్చేవారు· అంటే ఇప్పుడు ఇవ్వడం లేదని కాదు· కాని ఒక్కొకప్పుడు మరచిపోతున్నాము· ఆ మరచినప్పుడల్లా మీరు మాకు జ్ఞాపకంచేసి ఆస్థానంయొక్క గౌరవాన్ని నిలబెట్టడానికి పూర్తి ప్రయత్నం చేయవలసిన అవసరం, బాధ్యత మీపైనా, నూతనంగా ఎన్నిక అయిన డెప్యూటీ స్పీకరుగారి పైన ఎంతో ఉందని నేను మనవిచేస్తున్నాను· ఆ స్థానానికి గౌరవం ఉండాలి· వారు చాలా విజయవంతంగా కార్యనిర్వహణ సాగించాలంటే సిష్టుక్షేత్ర స్థైర్యం అనేది చాలా ముఖ్యమైనది· దానిని అవలంభిస్తే కాని ఆ పదవికి కాని వారికి కాని గౌరవం ఉండదనే విషయాన్ని గమనించవలసిన అవసరం ఉంది· చీఫ్ విప్‌గారు మొదలుపెడుతూ ఒక మాటచెప్పారు· మా ప్రక్కమూడవలసిన అవసరం ఉంది· వారి ప్రక్కకాదు, అందరి ప్రక్క మూడవలసిన అవసరం ఉంటుంది· అప్పుడే వారికి గౌరవం ఉంటుంది· ఈ సభయొక్క ప్రశాంతతనం కొనసాగుతుంది· దానిని తప్పకుండా పాటించాలని కోరుతున్నాను· అధక్షా, నాకు ఈ అవకాశం కల్పించిన మీకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ సి·హెచ్· వెంకటహరిరామజోగయ్య:– అధక్షా, అన్ని పార్టీలు ఉన్నా, తెలివితేటలు ఉన్నా రాజకీయాలలో రాణించాలంటే ఒక బాపతువారికి సాధ్యపడే విషయంకాదు· అటువంటిది చిన్న వయసులోనే వేదవ్యాస్ శాసనసభ్యుడు అయ్యాడు, అప్పుడు డెప్యూటీ స్పీకరు అవగలిగాడు· ఇది అయన తెచ్చుకొన్నదిగా నేను భావిస్తున్నాను·· ఈ అద్భుతాన్ని కలుగజేసినటువంటి మా ముఖ్యమంత్రిగారికి, మా పార్టీ నాయకులకు నేను ప్రత్యేకమైన ధన్యవాదాలు అర్పిస్తున్నాను· వేదవ్యాస్ చిన్నప్పటినుండి నాకు తెలిసినవ్యక్తి, మాఇంటిలో పెరిగిన వ్యక్తి· అయన కొత్తగా చేప్పినటువంటి ఈ పదవికి తప్పకుండా రాణించగలుగుతాడనే నమ్మకం ఉంది· ఈ సభలో ఈ ప్రక్కన కూర్చున్నవారికన్నా ఆ సీటులో కూర్చున్నవారికి సభను నడపటంలో ఎన్ని ఇబ్బందులు ఉంటాయో, ఎన్ని చిక్కులు ఉంటాయో మనకు తెలియనిది కాదు· ఆ చిక్కులన్నింటిని అయన తొలగించి తప్పకుండా ఈ పదవిలో రాణించగలుగుతాడు, రాణించాలని కోరుకంటూ అయనకు ప్రత్యేకమైన అభినందన తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను·

شری ابراہیم بن عبداللہ مستقلی :۔ جناب اسپیکر صاحب و یداویاس صاحب کو ڈپٹی اسپیکر بنایا گیا ہے میں اور میری پارٹی کی طرف سے ان کو مبارکباد دیتا ہوں۔ میں امید کرتا ہوں کہ وہ سبھا کے اندر اپوزیشن پارٹیوں کا خاص خیال رکھیں گے۔ ابھی راجکماری صاحبہ نے کہا کہ ان کی طرف خیال رکھنا۔ میری گذارش ہے کہ ہم تمام اپوزیشن کی طرف خیال رکھیں گے اور سبھا کو بہترین لیکر چلیں گے۔

10-20 శ్రీ కె. ప్రభాకర రావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ వేదవ్యాస్‌గారు ఉపసభాపతిగా
ఉ ఎన్నికయినందుకు వారికి శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. ప్రప్రథమంగా చాలా సంతోషకరమైన విషయం ఏమంటే ముఖ్యమంత్రిగారు సెకెండ్ ఛేంజ్ ఆఫ్ లీడర్‌షిప్ బిల్డప్ చేయడానికి యంగ్‌స్టర్స్‌కు, ఫ్రెష్ బ్లడ్‌కు అవకాశం ఇవ్వాలని ఫ్రెండ్ చెప్పడమే కాకుండా అవరణలో కూడా మాటీనందుకు వారు అభినందనీయులు. నాకు వ్యక్తిగతంగా సంతోషకరమైన విషయం ఏమంటే ఆయన తండ్రి నిరంజన రావుగారు కూడా శాసన సభ్యులే. తండ్రీ కొడుకులు నాకు సహచరులుగా ఉండడం వ్యక్తిగతంగా సంతోషకరం. ఇప్పుడు ఎన్నికయిన ఉపసభాపతిగారిని అనుభవపూర్వికంగా కోరుతున్నాను. గతంలో నేను కూడా ఛైర్‌లో పేనల్ ఆఫీసి ఛైర్మన్‌గా ఉన్నాను మూడు సంవత్సరాలు పేనల్ ఛైర్మన్‌గా ఉండి. సీనియర్ శాసన సభ్యుడిగా చెబుతున్నాను. సభాపతి స్థానంలో ఉన్న వారు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిది. సభ్యులకు అవకాశం ఇస్తే మంచిది. పది సంవత్సరాలు ప్రతిపక్షంలోను, 11 సంవత్సరాలు రూలింగ్ పార్టీలోను ఉన్నాను. అనుభవంతో గ్రహించాను. సీనియర్ మోస్ట్ స్పీకర్‌ను చూసిన వ్యక్తిని.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. యిర్రన్నాయుడు:– అధ్యక్షా,...

మిస్టర్ స్పీకర్:– నేను సరిగ్గా వినలేదు.

శ్రీ కె. ప్రభాకర రావు:– గోల్డెన్ వర్డ్స్ రిపీట్ చెయ్యరాదు.

మిస్టర్ స్పీకర్:– గోల్డెన్ వర్డ్స్ అనేశానేమో భావించాలి కదా?

శ్రీ కె. ప్రభాకర రావు:– స్పీకర్‌గా ఉన్నవారు తక్కువగా మాట్లాడితే మంచిది.

డెమాక్రసీలో అపోజిషన్ వాచ్‌డాగ్ కనుక ప్రతిపక్ష సభ్యులు నిర్మాణాత్మకమైన విమర్శలు చేస్తారు. కనుక వారికి అవకాశం ఇవ్వవలసి ఉంటుంది. రూలింగ్ పార్టీలో ఉన్న వారికి తరచుగా మాట్లాడడానికి అవకాశం ఇవ్వలేకపోయిన వారికి సఫిషియెంట్ టైం ఇవ్వాలి. గౌరవ ఉపసభాపతి గారికి నా సూచన. ఈ సీనియర్ సభ్యుని సూచనను పరిగణలోకి తీసుకోవాలి. ఆయన కేరీర్‌లో ఇదొక బిగినింగ్. జోగయ్య కూడా చెప్పారు. నేను అభినందించేది వేదవ్యాస్‌గారి తల్లిదండ్రులను. వారి యొక్క సుశిక్షణలో మంచి అలవాట్లతో, గౌరవ ప్రదమైన ప్రవర్తనతో ఆయువకుడు ప్రవర్తించారు కాబట్టి ఈ సభకు వచ్చిన వెంటనే వారు అందరినీ ఆకర్షించారు. అధికార పక్షంలోనే కాకుండా ప్రతిపక్షాలను కూడా ఆకర్షించుకున్న సౌమ్యుడు, మంచి వ్యక్తి. అలుపెరుగని వ్యక్తి. ఆయన తన నియోజకవర్గంలో డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ గురించి కృషి చేశారే తప్ప వ్యక్తిగత గురించి వారి మట్టా, వీరి చుట్టా తిరిగే పద్ధతి లేదు. ఆయనకు చాలా భవిష్యత్తు ఉందని చెబుతూ ఒక విషయం. ఇంత చిన్న వయస్సులో పదవి వచ్చిందనే అహం తలకెక్కకుండా ఉండాలి. భగవంతుడు ఇంకా ఎన్నో అవకాశాలను కల్పించాలని కోరుతూ ధన్యవాదాలు తెలుపుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– కూర్చోమన్నప్పుడు సభ్యులు కూడా కూర్చోవాలి. ఇబ్బంది పెడితే మాట్లాడవలసి వస్తుంది. కాబట్టి సూచన.

శ్రీ ఎం. ఓంకార్(నర్సంపేట్):– అధ్యక్షా, నా సహచరుడు నిరంజనరావు గారి కుమారుడు వేదవ్యాస్‌గారు ఈ రోజున ఏకగ్రీవంగా ఉపసభాపతిగా ఎన్నిక అయినందుకు అభినందిస్తున్నాను. వారు తమ విధి నిర్వహణలో కృతకృత్యులు అవుతారనే సంపూర్ణ విశ్వాసం కలిగి ఉన్నాను. సభకు వన్నె తెస్తారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో తమ పాత్రను వారు నిర్వహిస్తారని ఆశిస్తూ విధి నిర్వహణలో కృతకృత్యులు కావాలని కోరుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ(గుంటూరు):– మిత్రుడు వేదవ్యాస్‌గారు డెప్యూటీ స్పీకర్‌గా ఈ సభకు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం అభినందనీయం. నేను వ్యక్తిగతంగా వారిని అభినందిస్తున్నాను. ఉన్నతమైన స్థానం పార్లమెంటరీ వ్యవస్థలో సభాపతి తరువాత ఉపసభాపతిది. పార్లమెంటరీ వ్యవస్థలో ఉన్నత విలువలను కాపాడుతూ, సభ హుందాతనాన్ని, గౌరవాన్ని కాపాడే శక్తిని భగవంతుడు వారికి ప్రసాదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె.కె. రెడ్డి(నెల్లూరు):– అధ్యక్షా, వేదవ్యాస్‌గారు ఉపసభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు వారిని అభినందిస్తున్నాను. నాలుగు సంవత్సరాలు శాసన సభ్యుడిగానే కాకుండా ఒక సంవత్సరం నేను పి.యు.సి లో చైర్మన్‌గా వారు సభ్యుడిగా ఉండగా చాలా దగ్గరగా వారిని గమనించే అవకాశం వచ్చింది. యువకులు, పరిమితిని మించిన మంచితనం వారిలో ఉంది. అందరినీ ఆ కట్టుకునే మంచి లక్షణాలు వారిలో ఉన్నాయి. రెండవ తరానికి చెందిన ప్రతినిధిగా నాయకత్వ బాధ్యతలు డెప్యూటీ స్పీకరుగా స్వీకరించారు. ఎన్టీఆర్ శాసన సభలో రెండవ తరం నాయకులున్నారు. వారికి అవకాశం ఇవ్వడం లేదు. నేనడం వేరయినా అన్ని పార్టీల వారికి కల్పించాలని కోరుతున్నాము. ముఖ్యమంత్రిగారు ఇచ్చిన సదావకాశాన్ని బాధ్యతతో నిర్వహించి, భవిష్యత్తును బంగారు బాట చేసుకోవాలని దానితో వారు కృతకృత్యులవుతారనే, మంచి సునిషయిన యువకుడుగా డెప్యూటీ స్పీకరుగా రాణిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ కె.ప్రభాకర రావు:– ఒక విషయం క్లారిఫై చెయ్యనివ్వండి. నేను మాట్లాడినప్పుడు వేదవ్యాస్‌గారు పైరవీలకు తిరగరు, నియోజక వర్గం డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ కోసమే తిరుగుతారు అని చెప్పాను. ఎవరినీ ఉద్దేశించి కాదు. ఎవరయినా అపార్థం చేసుకుంటే క్షమించాలి. అవసరమైతే ఆమాటను వీత్‌డ్రా చేసుకోడానికి సిద్ధంగా ఉన్నాను రికార్డు నుంచి తీసేసినా సరే. I never meant or entertained the idea of hurting any body with my words. I am taking about his personal thing.

మిస్టర్ స్పీకర్:– తెలంగాణాలో పైరవీ అంటే ఫరవా లేదు. తప్పు కాదు. మీరు కూడా ఎవరయినా వస్తే చేసి పెట్టవచ్చు.

Sri K. Prabhakara Rao:– If the rules permit Sir.

10-30 ఉ. శ్రీమతి జి. శ్రీరుణ (వండ్రగిరి):–అధ్యక్షా, సభ్యులు వేదవ్యాస్ గారిని డిప్యూటీ స్పీకరుగా చేసినందుకు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నాను. అదే విధంగా యీ హౌస్‌లో ఇదివరలో లేని విధంగా యువకుల్నైన వారిని డిప్యూటీ స్పీకరుగా చేసి రికార్డు సృష్టించిన మన ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను. 1989లో ఎలక్షన్సు జరిగిన తరువాత నేను హైదరాబాదు రావడం జరిగింది. అప్పుడు నేను మా పాదర్‌తో వచ్చాను. అప్పుడు వారు కూడా వారి ఫాదర్‌తో హైదరాబాదు వచ్చారు. అప్పుడు మాపరిచయం జరిగింది. మాతండ్రిగారు వారి తండ్రిగారు కలిగ్స్. అప్పటి నుండి మంచి సోదరుడుగా కలసి ఎన్నో సమస్యలు పరిష్కరించుకుంటూ వుంటాము అంత మంచి సోదరుడిని. అందరికి అభిమాన పాత్రుడైన వారిని డిప్యూటి స్పీకరుగా పెట్టినందుకు ముఖ్యమంత్రిగారినే అభినందిస్తున్నాను. అదే విధంగా వారి అభిప్రాయాలను ఎంకరేజ్ చేసినందుకు ప్రతిపక్షాల వారిని కూడా అభినందిస్తున్నాను. మన డిప్యూటి స్పీకరుగారు అయినా మా మహిళలగురించి పట్టించుకోవాలి. మహిళలను అనేకసార్లు ప్రతిచోట కూడ చిన్న చూపు చూస్తున్నారు. ముఖ్యంగా మీరు మాకు ధన్యు యివ్వడం లేదు. కనీసం వేదవ్యాస్‌గారు అయినా మహిళలకు ఎక్కువ అవకాశం యివ్వాలని మహిళల అందరి తరపునకోరుతూ సెలవు తీసుకుంటున్నాను. ..బ్రేక్..

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి (అర్మూరు):– అధ్యక్షా, యువకులు, విద్యాంతులు, న్యాయశాస్త్ర పట్టభద్రులైన శ్రీ వేదవ్యాస్‌గారి ఏకగ్రీవ ఎన్నిక – ఉపసభాపతిగా – ఆతరం యీ తరానికి పేరుగుతున్న అంతరాన్ని తగ్గించడానికి తీసుకున్న చక్కని నిర్ణయముగా నేను యీసందర్భంగా భావిస్తూ, యీ స్థానానికి వేదవ్యాస్‌గారిని నియమించినందుకు, యీశాసన సభతో అన్ని పక్షాలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రత్యేకంగా ప్రతిపక్షాలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ మరి ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. వేదవ్యాస్‌గారు యింత చిన్న వయస్సులోనే అత్యున్నతమైనటువంటి ఉప సభాపతి పదవిని అలంకరించడం అదృష్టమేగాకుండా ఆయన విద్యావంతుడు, న్యాయశాస్త్ర పట్టభద్రుడుకావడం వల్ల ఉప సభాపతి పదవికి బాగా ఉపయోగ పడుతారు. వారు సమర్థవంతంగా, చక్కగా శాసన సభను నిర్వహించడములో అన్ని పక్షాలవారి మన్ననలను పొంది అనుభవాన్ని గడించి అంచెలంచెలుగా ఎదగాలని, కోరుతూ హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. నేను అయ్యప్పదీక్షలో వున్నానుగాబట్టి, పెద్దవాడిని గాబట్టి ఆశీర్వదించడానికి యోగ్యత పుంది గాబట్టి ఆశీర్వదిస్తూ ఆయన సమర్థవంతంగా, యోగ్యతతో ఉపసభాపతిగా నిస్పక్షపాతంగా వ్యవహరిస్తూ – శాసన సభలో ఏరకంగా క్రమశిక్షణ వుంటున్నదో తమకు తెలుసు – జీవాట్మకు గురి గాకుండా అన్ని పక్షాలవారిని క్రమశిక్షణతో వుంచాలని, మరోకసారి ఆయనను అభినందిస్తూ, యీ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. రాంబాబు (రేపల్లె):–అధ్యక్షా, ఈ రోజు మిత్రుడు వేదవ్యాస్‌గారు డిప్యూటీ స్పీకరుగా ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు నా హృదయపూర్వకమైన అభినందనలు తెలుపుతున్నాను. చిన్న వయస్సులోనే పెద్దభారాన్ని వారి నెత్తిన పెట్టడం జరిగింది. ఐనప్పటికి సమర్థవంతంగా వేదవ్యాస్ గారు యీపదవిని నిర్వహించి యువకులకు మంచి

పేరు తెస్తారని ఆశిస్తున్నాను· యువకుడి మీద మహత్తరమైనటువంటి బాధ్యతను పెట్టేటటు వంటి ముఖ్యమంత్రి గారికి యువకులైన శాసన సభ్యుల తరపున ధన్యవాదాలు తెలియచేస్తున్నాను·

శ్రీ కె· సాయిరెడ్డి (మంజూరాబాద్):–అధ్యక్షా, మొట్టమొదటి సంతోషం–నోదరుడు వేదవ్యాస్ గారు ఉపసభాపతి కావడం, వారిని అభినందిస్తున్నాను· రెండవ సంతోషం, మీ కష్టాలు చాలా వరకు తగ్గాయి· సంవత్సరం నుండి ఏకాదాటిగా మీరు చాలా కష్టపడిపోతున్నారు· డిప్యూటి స్పీకరు పదవి ఖాళీగా వుండినది· మీ కష్టాలు తీరుతున్నందుకు సంతోషిస్తున్నాను· వారు వచ్చినందుకు వారిని అభినందిస్తున్నాను· నాకోరిక· వేదవ్యాస్‌గారికి కూడ అప్పుడప్పుడు అవకాశం యిచ్చినా యివ్వకపోయినా వేదవ్యాస్ గారికి అవకాశం యిస్తే వారు అయినా మాకు అవకాశం యిస్తారు· మీరు ఎప్పుడు కూర్చోమంటే అప్పుడు కూర్చుంటున్నాను, వేదవ్యాస్ గారు సౌమ్యుడు· శాసన సభ స్పీకరు అయినప్పుడు తమరు కూడ సౌమ్యులే· తరువాత కొంత మార్పు వచ్చింది; పరిస్థితుల ప్రభావం వల్లనేమో వారు అట్లాగే సౌమ్యులుగా వుండి, వారు తక్కువగా మాట్లాడి మాకు ఎక్కువ మాట్లాడానికి అవకాశం యిస్తారని ఆశిస్తూ, వారికి శుభాకాంక్షలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను·

మిస్టర్ స్పీకర్ :– దేశము సుభిక్షంగా వున్నదన్న·మాట, ఎందుకంటే సాయిరెడ్డి గారు సుభిక్షంగా వున్నారు·

శ్రీ ఎన్· రఘురాం (జగ్గయ్యపేట):– అధ్యక్షా, శ్రీ వేదవ్యాస్ గారు యి శాసన సభ ఉపసభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నిక అయిన సందర్భంగా నేను మనస్ఫూర్తిగా వారిని అభినందిస్తున్నాను· ఆయన కృష్ణా జిల్లాలోని మల్లేశ్వరం నియోజకవర్గం నుండి ఎన్నిక అయి వచ్చారు· నేను జగ్గయ్యపేట నియోజకవర్గం నుండి ఎన్నిక అయి వచ్చాను· మా యీ నాలుగు సంవత్సరాల పరిచయంలో తెలుసుకున్నది, ఆయన చాలా మంచితనం, సౌమ్యత మూర్తీభవించిన వ్యక్తి· శాసన సభ నిర్వహణలో, ప్రజాస్వామ్యములోని ఉత్తమ సాంప్రదాయాలకనుగుణంగా శాసన సభ వ్యవహారాలను అతి సమర్థవంతంగా నడపగలరనడంలో ఎటువంటి అనుమానం లేదనే అభిప్రాయాన్ని తెలియజేస్తూ వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ వి· లక్ష్మయ్య (జనగాం):– అధ్యక్షా, నాకు రెండు రకాలుగా సంతోషం అనిపిస్తున్నది· ఈ హౌస్‌లో మాట్లాడడానికి అవకాశం కలిగినందుకు సంతోషం, రెండవది, సోదరుడు విద్యావ్యాస్(వేదవ్యాస్) డిప్యూటి స్పీకరుగా ఎన్నిక కావడం సంతోషం వారు ఎంతో విద్యావంతులు గాబట్టి విద్యావాస్ అన్నా పర్వాలేదు· వేదవ్యాస్ గారి నియోజకవర్గములో తిరిగే అవకాశం నాకు రెండు మూడు సార్లు కలిగింది· ఇక్కడ కన్పించే విధంగా గాకుండా నియోజకవర్గములో వారు అందరితో ఎంతో చక్కగా సన్నిహిత సంబంధం కలిగిన వ్యక్తిగా వుంటూ ప్రజల అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు తీసుకుంటున్నారు అటువంటి యువకుడికి అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యే అవకాశం కల్పించినందుకు అందరికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ ఎ· సుభాస్ చంద్రబోస్(భీమవరం):–అధ్యక్షా, నాలుగన్నర సంవత్సరాల [illegible] దయ కలిగినందుకు చాలా సంతోషం· మీ దయ··

మిస్టర్ స్పీకరు:–ఇప్పుడు తెలుస్తుంది మా వ్యాస్ గారికి వారి యిబ్బంది ఎంత అనేది···

శ్రీ ఎ· సుభాష్‌చంద్రబోస్:– ఇక్కడ మాట్లాడడానికి శ్రీపాదరావుగారినుంచి ఎట్లా అవకాశం తీసుకోవాలన్నది ఇంత కాలానికి నేను తెలుసుకొన్నందకు నన్ను నేను అభినందించుకొంటాను· వేదవ్యాస్‌కు అయినా అర్థం అవుతుందనే అభిప్రాయంతో నేను ఉన్నాను· వేదవ్యాస్ మర్యాదస్తుడు· పెద్దలు ఈవేళ సెకండ్ గ్రేడ్ లీడర్‌సిప్‌ను డెవలప్‌చేయాలన్న అభిప్రాయంలో ఆయనను ఏకగీవంగా ఎన్నుకొన్నారు· శ్రీ కృష్ణదేవరాయల టైంలో ఆయన తన సింహాభిషేకం నిమిత్తం సింహాసనంలో కూర్చోనేందుకు మెట్లు ఎక్కుతోంటే ఆయన గురువు ఒక్కసారి తెంపమీద కొట్టాడట· ఎందకు అంతా మహారాజును తెంపకాయ కొట్టారు, గురువు అయినంతమాత్రాన ఇలా కొట్టడం న్యాయమా అని ఆ గురువుగారిని అడిగితే రేపటినుంచి అవకాశం నాకు రాదు, అందుచేత ఈవేళే తెంపమీద కొట్టానని అన్నారట· అచేవిధంగా రేపటినుంచి వేదవ్యాస్‌గారిని నేను అధ్యక్షా అని సంబోధిస్తే ఆయన కూర్చోండి బోస్‌గారు అంటే నేను కూర్చోవాలి, రేపటినుంచి ఆయనను వేదవ్యాస్ అని సంబోధించలేను కనుక ఇప్పుడు అట్లా సంబోధించడం జరిగింది· వేదవ్యాస్‌గారు అయురారోగ్యాలతో వుండాలని భగవంతుడిని కోరుకొంటున్నాను· Commonsense is the most important thing and not the experience. ప్రభాకర్‌రావుగారు చెప్పినదానితో నేను ఏకీభవిస్తున్నాను· మీరు మాట్లాడుతున్నారని నేను అనడంలేదు అధ్యక్షా· నేను పార్లమెంటులో కూడా ఉన్నాను· కాబట్టి దానిని కూడా కలిపి చెపుతున్నాను· నాలుగు సంవత్సరాలలో రెండు నిమిషాలు మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన మీకు నాధన్యవాదాలు· వేదవ్యాస్‌గారికి భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని, నేను ఆయనను ఆశీర్వదిస్తూ సెలవుతీసుకొంటున్నాను·

మిస్టర్ స్పీకర్:– నాకు అవకాశం ఇవ్వకుంటే కాదు అని అనే సభ్యులు వుండగా బోస్‌గారికి ఎట్లా అవకాశం దొరుకుతుంది?

శ్రీ కె· ఎర్రంనాయుడు:–అధ్యక్షా, యువకులు, బి· వేదవ్యాస్‌గారు ఏకగ్రీవంగా డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికకావం చాలా అభినందనీయం· వేదవ్యాస్‌గారికి తెలుసు, రాష్ట్రంలో అత్యున్నతమైన వ్యవస్థ శాసనసభ· వారు ప్రజాస్వామిక సాంప్రదాయాలను పరిరక్షిస్తూ ఈ శాసన సభను నడిపించడంలో వారు మంచి పేరుప్రతిష్ఠల్ని సంపాదించుకోవాలని, అందుకు భగవంతుడు వారికి తగిన శక్తిని ఇవ్వాలని కోరుకొంటున్నాను· ఎందుకంటే ఈనాడు దేశంలో పార్లమెంటరీ సాంప్రదాయాలు ఎలా ఉన్నాయో, శాసనసభలు ఏవిధంగా నడుస్తున్నాయో తమకు తెలుసు· అందువల్ల హుందాగా ఈ శాసనసభను నడిపించవలసిన అవసరం ఉంది· అందుకు మాతాలూకు పూర్తి సహాయసహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలియజేస్తూ డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికయిన వేదవ్యాస్‌గారిని హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను·

Mr. Speaker:-Now I request the newly elected Deputy Speaker Me. Vedavyas to come and occupy his seat in the capacity of Deputy Speaker. I congratulate him and ask him to come here and conduct the business with the postponed question.

(After Sri Vedavyas, Dy. Speaker, reached the podium the Hon'ble Speaker shook hands with him and aked him to occupy the chair.)

(DY. Speaker in the Chair)

Sri Ch. Vidyasagar Rao:-Sir, Zero Hour...

Sri P. Nageswara Rao:-You must takeup SNQ Sir. Speaker has announced it. It is not Zero Hour.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్(బి. వేదవ్యాస్):- అధ్యక్ష, గౌరవ సభ్యులకు కృతజ్ఞత తెలుపుకొనే అవకాశం కూడా నాకు ఇవ్వకపోతే ఎట్లా? ఉప సభాపతి పదవికి నా పేరును ప్రతిపాదించిన గౌరవ ముఖ్యమంత్రి విజయభాస్కర్‌రెడ్డిగారికి, ఆర్థిక శాఖామాత్యులు రోశయ్యగారికి, మంత్రివర్యులు డి. శ్రీనివాస్‌గారికి, మంత్రివర్యులు బేస్‌గారికి, చీఫ్ విప్ గారికి, జె.కె. రెడ్డిగారికి, పువ్వాడ నాగేశ్వరావుగారికి, బోడేపూడి వెంకటేశ్వరరావుగారికి కృతజ్ఞతలు. నన్ను ఏకగ్రీవంగా ఉప సభాపతి పదవికి ఎన్నుకొన్నందుకు అన్ని పక్షాలవారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో శాసనసభ అత్యున్నతమైన స్థానం, ఒక దేవాలయం. ప్రజల సమస్యల్ని గురించి చర్చించి, ప్రజల క్షేమం, సంక్షేమంకొరకు నిర్ణయాలు తీసుకోవలసింది ఈ శాసనసభ. ఎంతో పెద్దలు, మహానుభావులు సభాపతి, ఉప సభాపతి పదవులు నిర్వహించడానికి దిన్న వయస్సు కలిగిన నన్ను ఉపసభాపతిగా ఎన్నుకొన్నందుకు మీ అందరికీ కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. నేను పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నత విలువలు కలిగినటువంటి శాసనసభను రాగద్వేషాలకు అతీతంగా నిష్పక్షపాతంగా నిర్వహించి అందరి మన్ననలను పొందుతానని, అందరి ఆదరాభిమానాలను చూరగొంటానని మనవిచేస్తున్నాను. ఈ 20వ శతాబ్దంలో ఐరోపా, ఏషియా దేశాలలో జరిగే మార్పులు చూస్తుంటే ప్రజాస్వామ్య వ్యవస్థలోనే ఈ ప్రపంచంలోని ఏదేశమైనా మనగలుగుతుందని ప్రపంచంలోని అనేక దేశాల ప్రజలు ప్రజాస్వామ్యంవైపే మొగ్గుచూపుతున్నారు. అలాంటి పరిస్థితులలో మనది చక్కటి సాంప్రదాయం కలిగిన ప్రజాస్వామ్యం. ఇంకా పటిష్టంగా ఉండి అనేకమైన మంచి నిర్ణయాలు తీసుకోవాలి. ఈమధ్యకాలంలో కొన్ని అపశ్రుతులు వినవడుతున్నా ఇక్కడి మన ప్రవర్తనా, నడవడి ప్రజలందరూ చూస్తారు కనక మనం ఈ సభను హుందాగా నడిపి, అందరం మంచి పేరు తెచ్చుకొనే విధంగా వ్యవహరించాలని ఆకాక్షిస్తున్నాను. సభాపతికిగానీ, ఉప సభాపతికిగానీ సంక్రమింపజేసిన అధికారాలు సభను చక్కగా నిర్వహించేందుకే కాబట్టి గౌరవ సభ్యులంతా అందుకు సహకరించి సభను చక్కగా నడిపించే అవకాశాన్ని కలుగజేయవలసిన అవసరం కూడా ఉంది. చక్కటి సాంప్రదాయాలు కలిగినటువంటి మన సభకు మన్ను

ముఖ్యమంత్రి తనకు తప్పకుండా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తాననే నన్ను మరీమరీ అభినందిస్తూ మాట్లాడిన పెద్దలందరికీ, ముఖ్యంగా మన ముఖ్యమంత్రి విజయభాస్కరరెడ్డిగారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకొంటూ ముగిస్తున్నాను·

(అన్ని పక్షాల సభ్యులనుంచి చప్పట్లు)

ఫోన్ చేయబడిన ప్రశ్నతో ప్రారంభిస్తున్నాను·

ప్రశ్నలు – వాగ్రూపసమాధానాలు

ఎస్·ఎల్·బి·సి· కొరకు గ్లోబల్ టెండర్లు

*8275– సర్వశ్రీ ఎన్· రాఘవరెడ్డి, టి· వెంకటేశ్వరరావు, పి· రామయ్య(నీడుమోలు), కె· రాములు (ఇబ్రహీం పట్నం), కె·ఆర్· సురేష్ రెడ్డి(భాలకొండ): ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) శ్రీశైలం ఎడమ గట్టు కాలువకు టన్నెల్ (సొరంగము) పనియొక్క ఆచరణ సాధ్యతను మదింపు చేయుటకై టెండర్లను పిలిచినారా;

(ఆ) అయినచో, ఆ విషయం ప్రస్తుతం ఏదశలోనున్నది?

ముఖ్యమంత్రి తరపున (శ్రీ కె· ప్రభాకరరావు):–(అ) అవునండి·

(ఆ) ముందుగానే అర్హతలు నిర్ణయించబడిన 14 టెండరుదార్లలో నుండి 27–8–93 తేదీన 10 టెండర్లు అందాయి· సాంకేతిక అంశాల టెండర్లను 27–8–93 తేదీన హాజరయిన టెండరుదార్ల సమక్షములో తెరవడం జరిగింది· సాంకేతిక సలహా సంఘం సాంకేతిక అంశాలకు సంబంధించిన పై టెండర్లను మార్కుల శాతం ఆధారంగా మదింపు చేసి టెండరుదార్లకు ర్యాంకులను కేటాయించింది· సాంకేతిక సలహా సంఘం, కొత్త ఢిల్లీలోని మెస్సర్సు థాపర్ హైడ్రో కన్సల్ట్ కంపెనీని అత్యధిక ర్యాంకు పొందిన సాంకేతిక టెండరుదారుగా ఖరారు చేసింది· మెసర్సు థాపర్ హైడ్రో కన్సల్ట్ కంపేనీ వారి ఆర్థిక అంశాల టెండరును 8–11–93 తేదీన తెరవడం జరిగింది· ఆ కంపేనీతో సంప్రదింపులు కొనసాగుతున్నాయి·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– టూ టెక్నికల్‌గా సమాధానం వస్తూ ఉంది· నేను ముఖ్యంగా నిన్న చెప్పాను· ఈ ప్రాజక్టు అసలు గడచిన అయిదు సంవత్సరాలలో ఇంచ్ కూడా జరగని విషయం· ఎక్కడ ఉందో అయిదు సంవత్సరాల క్రింద, ఇప్పుడు కూడా అక్కడనే ఉంది·

వచ్చిన ముఖ్యమంత్రిల్లా వాగ్దానము చేస్తున్నాడు తప్పకుండా చేపడతాము ఎస్·ఎల్·బి·సి· అని· అట్లాగే జనార్దనరెడ్డిగారు నేను క్లియరెన్స్ తెస్తానని చెప్పారు, వారు పోయారు· ఇ తరువాత విజయభాస్కరరెడ్డిగారు వచ్చి ఇదివరకు పర్యావరణ క్లియరెన్సు వచ్చిందని చెప్పి వారుకూడా చెప్పారు· ఇప్పుడు పర్యావరణ క్లియరెన్స్ లేదు· అసలు ఈ టెండర్స్ పిలుస్తున్నాము పిలుస్తున్నాము అని చెప్పబడి అసలు పడుతుంటో నొరంగం పడదో అనీ టెండర్స్ పిలవడానికే ఇన్ని సంవత్సరాలు పడితే ఈ ప్రాజెక్టు ఇంక అక్కడ ఎట్లా ముందరపడుతుంది· లక్షలాది మంది మొత్తం ప్రదర్శనలు చేస్తున్నారు· ఇప్పుడు మండాల ముందు ధర్నాలు చేస్తున్నారు· ఒక వైపున తెలంగాణా ఏజిటేషన్ చేస్తామని చెప్పి అసలు వారు – తెలుగు గంగ ప్రారంభించారు అసలు పర్యావరణ క్లియరెన్స్, దానికి ఏమీ పర్మిషన్ లేకుండా, దానికి ఖర్చు పెడుతున్నారు, దీనికి పెట్టడం లేదు· అందుకని ఈ ప్రాంతము మీద వివక్షణ చూపిస్తున్నారు అనేటటువంటి వాదనతోటి ఒక దిక్కు రీజినల్ ఇమ్‌బాలెన్సెస్ వస్తున్నవని ఒప్పి వాదన లేవదీస్తున్నారు· ఇటువంటి వాటికి అన్నిటికి ఇది ఒక సమస్యగా మారింది· అందుకని అసలు ఈ ప్రాజెక్టు ఉంటుందా అసలు వస్తుందా రాదా అని ప్రభుత్వం యొక్క చిత్త శుద్ధిని శంకించవలసిన పరిస్థితి వస్తూ ఉండి అయిదు సంవత్సరాల నుంచి, దీనిమీద పదే పదే వస్తున్న వాదన తోటి· అందుకని అసలు ఈ ప్రాజక్టు గురించి క్లియర్‌గా చెప్పమని నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను· ఎందుకంటె ఇది పదేపదే, నాలుగు సంవత్సరాలలో అయిదుసార్లు చర్చకు వచ్చింది· అయిదుసార్లు కూడా ఇటుపంటి అన్నరే చెప్పబడ్డది· అందుకని ఏదైనా ఇది సాధ్యమవుతుంది అంటే అవుతుందని చెప్పండి కాకపోతే కాదని చెప్పండి· కాని ఇట్లా ఊరపెట్టి ఈ జనములో అపవిశ్వాసానికి గురికావద్దని కోరుతూ, ముఖ్యమంత్రిగారిని చెప్పమని కోరుతున్నాను·

శ్రీ కె· విజయభాస్కరరెడ్డి:– అధ్యక్షా, రాఘవరెడ్డిగారు చాలా సీరియస్‌గా చెప్పారు· ఇక్కడ జరుగుతున్న విషయాలు కూడా తెలుసుకుని ఉంటారు· నేను వచ్చిన తరువాత చెప్పగలుగుతాను, ముందు జరిగిన దాని విషయం అయనే చెప్పారు· దీనికి పర్యావరణ క్లియరెన్స్ తెచ్చాననే మాట చెప్పలేదు నేను· టెక్నికల్ కమిటీ, పర్యావరణ టెక్నికల్ కమిటీ క్లియరెన్స్ ఇచ్చిందని ప్రభుత్వముతో చేయించడానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పాను· దానికి ఇప్పుడు కూడా ప్రయత్నము చేస్తున్నాను· ఏ ప్రాజక్టు అయినా ఈ టెక్నికల్ క్లియరెన్స్ రానిదే కష్టం· అది తొందర గానే తేవడానికి నేను ప్రయత్నం చేశాను· ఇంతవరకే చెప్పాను కాని పర్యావరణ క్లియరెన్స్ వచ్చిందని చెప్పడం లేదు· కాని దీని మీద అనుమానం ఉండవలసిన అవసరం లేదు· ఖచ్చితముగా ఈ ప్రభుత్వం ఎడమ కాలువత్రవ్వడానికి టన్నల్ ద్వారా నీళ్ళు తేవడానికి, దానికి ఖచ్చితముగా ప్రయత్నం చేస్తున్నాము, చేసి తీరుతాము సక్సీడ్ అవుతామనే మాట చెప్పడం నా విధి· ఏవయినా అనుమానాలు ఉంటే ఈ ఒక్క సంవత్సరములో మేము చేసిన కార్యక్రమాలు తెలుసు· అది కూడా దయచేసి, మేము చేసే ప్రయత్నాలు తెలిసి కూడా మీరు మమ్మల్ని అభినందించకపోతే ఎట్లా?

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– ఇప్పుడు న్ని మొన్న జలసంఘం నిరాకరించిందని పత్రికలలో వచ్చింది· అట్లాగే ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రిగారికి చాలా సన్నిహితముగా ఉన్నారనే విషయం అందరికి తెలిసిన అంశం· అదీగాక ప్రధానమంత్రిగారు తెలంగాణా వారు, వారికి బాగా తెలుసు· మరి ఇటువంటి సందర్భముగా రాకుంటే ఇంక

ఎప్పుడు వస్తుండని అనుకోవాలి? అందుకని ఆసలు దీనిని ఏవిధంగా అయినా ఈ కాలములో సాధించవలసిన అవసరం ఉండినది· ఇప్పటికి మీరు వచ్చి సంవత్సరం దాటింది· మరి ఇప్పటికి దీనిమీద ప్రోగ్రెస్ ఏమీ జరిగినట్లు లేదు·

శ్రీ కె· విజయభాస్కరరెడ్డి:– ఏవిధమైన అనుమానాలు ఉండవలసిన అవసరం లేదు· ప్రధానమంత్రిగారికి దీని మీద, చాలా తీవ్రంగా దానిని శాంక్షన్ చేయించాలనే ఆయన కూడా బాధపడుతున్నాడు· ఆయన, నేను ఇద్దరం కలిసి ప్రాజక్టు తప్పకుండా శాంక్షన్ చేయించి తీరుతాము· పని కూడా మొదలుపెట్టి తీరుతాము·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– ముఖ్యమంత్రిగారు చెప్పిన దాని విషయములో నాకు ఏమీ అనుమానం లేదు· కాని ఇటీవల మోటూరి హనుమంతరావుగారు, ఎమ్·పి· ఆయన కేంద్ర జల వనరుల శాఖ మంత్రి శ్రీ శుక్లాగారికి లెటర్ వ్రాస్తే ఆయన డిసెంబరు 14వ తేదీన వ్రాసినటువంటి లెటర్‌లో ఒక భాగం చదివి వినిపిస్తాను· ఎందుకంటే ముఖ్యమంత్రిగారు సిన్సియర్‌గా ప్రయత్నం చేస్తున్న మాట నిజం· పర్మిషన్ తీసుకోవడం కోసం ప్రయత్నం చేస్తున్న మాట నిజం· ఇందులో ఏది వాస్తవం అనే అనుమానం వస్తోంది·

"Ten Major Projects, namely, Polavaram - Pulichinthala - Srisailam Left Bank Canal - Galeru Nagari - Sujala Sravanthi - Shima Lift - Gundlakamma - Sriram Sagar Stage II - Modernisation of Godavari Delta System - Modernisation of Krishna Delta System and Modernisation of Pennar Delta - and all other medium projects namely:

Janjavathi - Kalvada Kalava - Peddavagu - Chelmalavagu - Yerravagu - Peddedu Reservoir - Bahuda Barrage - Modikuntavagu - Palam Vagu - Bhupathipalam - Peddagadda Reservoir Scheme - have been sent back to the State Government, due to non-availability of water on long-term basis, non-inclusion in VIII Plan; basic deficiencies in project planning; non-compliance of observance of Central Appraising Agencies etc., the State Government is required to submit modified project's report...."

ఇది శుక్లాగారు ఉత్తరంలో వ్రాసిన విషయం· మరి వారేమో మేము తిరిగి వెనక్కి పంపించామన్నారు· ఇప్పుడు నేను ఇందులో ముఖ్యమంత్రిగారి చిత్తశుద్ధి మీద కాని దీని మీద కాని శంకించడం లేదు· ఒకవైపున కేంద్ర జల వనరుల శాఖామంత్రిగారి మాట అంటున్నాము· ఇందులో మాకు అనుమానం వచ్చింది· అందువల్ల దయచేసి నేను ముఖ్యమంత్రిగారిని ఈ సభకు వచ్చి ఇవ్వమని కోరుతున్నాను· కారణం ఏమిటంటే వారు వ్రాసిన లేఖ మీకు కూడా తెలుసు·

శ్రీ వి· ఇంద్రారెడ్డి:– గౌరవనీయ ముఖ్యమంత్రిగారు, శ్రీశైలం, ఎడమ కాలువకు సంబంధించినటువంటి విషయం తెలంగాణా జిల్లాల్లో ఎంతో ప్రాధాన్యత కలిగి వటువంటి శ్రీశైలం ఎడమ కాలువ వ్యవహారం అనేక సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం,

కినికి సంబంధించినటువంటి జల వనరుల సంఘం వారు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక వివరణాత్మకమైనటువంటి నివేదిక కోరడం జరుగుతోంది. దీనిలో మళ్ళీ అనేక సందర్భాలలో ఈ సభలో శ్వేశ్వలం ఎడమ కాలువ సంబంధించిన చర్చ జరుగుతున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం ప్లాన్, నాన్‌ప్లాన్‌లో సరిపోయేటటువంటి పనులు కేటాయించి ఈ కార్యక్రమం పేపట్టవలసిన రాష్ట్ర ప్రభుత్వం జల వనరుల సంఘానికి సమగ్రమైన నివేదిక ఇవ్వడం లేదు. రాష్ట్ర ప్రభుత్వానికి ఏమీ ఇబ్బందులో ? సుస్పష్టముగా గౌరవనీయ ముఖ్య మంత్రిగారు తెల్యచేయాలని మనవిచేస్తున్నాను. టెక్నికల్ కమిటీ వారు క్లియరీగా టెండర్స్ పిలిచిన తరువాత కూడా, ఢిల్లీలో ఉన్నటువంటి మెస్సర్స్ థాపర్ ప్రాజ్ కన్సల్ట్ కంపెనీ అత్యధిక రాంకులు పొందినటువంటిదని సాంకేతిక నిపుణులు కూడా ఆమోదించిన తరువాత ఈ శ్వేశ్వలం ఎడమ కాలువ కార్యక్రమాన్ని, పనిచేయించే కార్యక్రమానికి ఏమి అభ్యంతరాలు వస్తున్నాయో గౌరవనీయ ముఖ్యమంత్రిగారు తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:– వెంకటేశ్వరరావుగారు చెప్పిన హనుమంతరావుగారి ఉత్తరం మాకు తెలుసు. ఇది మనము కొంచెము శాగ్రత్తగా చేయవలసిన విషయం. ఎందుకంటే రివర్ వాటర్స్ డిస్‌ప్యూట్ గురించి కేంద్ర ప్రభుత్వం వారు చాలా ప్రాజెక్టులు ఇవ్వరు. ఏదో క్లారిఫికేషన్ అడుగుతూ ఉంటారు. ఈనేళ డెసిషన్ వచ్చిన తరువాత మనము పోవాలనే ఉద్దేశం కాదు మాది. వారిని ఒప్పించడానికి ప్రయత్నములు చేస్తూ మన కార్యక్రమాలు మనము చేసుకుంటూ పోతున్నాము. ఇంతకుముందు రాఘవరెడ్డిగారు తెలుగు గంగ అన్నారు. తెలుగు గంగ ప్రత్యేకం. దానికి దీనికి సంబంధము లేదు. మంచినీళ్ళ విషయం కూడా ఉంది. దానిని ఉపయోగించి మనము ఏదో చేసుకోవాలి. ఇది కూడా అదే విధముగా చేయాలనే మా ఉద్దేశం. కాని కేంద్ర ప్రభుత్వానికి, వారు అడిగిన సమాచారాలు చెప్పుకుంటూనే ఈ కార్యక్రమాలన్ని మనము ఒప్పించుకోవాలి. నేను వచ్చిన ఈ సంవత్సరములో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఈ ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ నుంచి దానిని క్లియరెన్స్ చేయించడానికి ప్రయత్నం చేస్తున్నాము. దానికంటే ముందు టెక్నికల్ కమిటీస్ వేసి టన్నల్‌కి కావలసిన టెండర్స్ పిలిచి షార్ట్‌లిస్ట్ చేసే దానిలో టెక్నికల్ కమిటీ చేస్తుంది. మా లెవెల్‌కు రాదు. టెక్నికల్ కమిటీకి అప్పచెప్పాము. దానికొరకు కాచుకొని వుండకుండా ముందే ఇవన్నీ క్లియర్‌గా చేసుకొని ప్రాజెక్టును మొదలుపెట్టాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకువోతుంది. ఇది ఇంటర్‌స్టేట్ రివర్స్ అన్నప్పుడు కొన్ని ప్రాబ్లమ్స్ వుండాయి. వాటన్నింటినీ అధిగమించి ఈ కార్యక్రమాలు చేపట్టడానికి ప్రభుత్వం కావలసిన చర్యలన్నీ తీసుకొంటోంది. అంతేకాకుండా నేను అసెంబ్లీలో చెప్పానో లేక నల్లగొండ జిల్లాలో చెప్పానో నాకు గుర్తులేదు, బహుశా అసెంబ్లీలోనే చెప్పానని నా ఉద్దేశం, అదేమిటంటే ఈ టన్నల్‌కు మూడు సంవత్సరాలు పడుతుంది. కాలువకు ఇంతకుముందు 40 కోట్లు ఖర్చు పెట్టారు. టన్నల్, మిగతా వోర్క్స్ – రెండూ ఒక్కటేసారి వూర్తి అయ్యే విధంగా – ఒక 3, 4 సంవత్సరాలకు ప్లాన్‌చేస్తోంది ప్రభుత్వం. ఎన్విరోన్‌మెంటల్ క్లియరెన్స్ వచ్చిన తరువాత, ఈ టెండర్స్ టెక్నికల్ కమిటీ క్లియర్ చేసిన తరువాత ఫస్ట్ టన్నల్ గురించి ఆలోచన చేయాలి. అది అయిన తరువాత పని మొదలుపెట్టడానికి ప్రభుత్వం నిర్ణయించుకొంది.

(ఈ సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రిగారు సభనుంచి నిష్క్రమించారు)

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సభలో ఉండాలి·

శ్రీ కె· యాదగిరిరెడ్డి (రామన్నపేట):– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఉండాలి· కేంద్ర జల సంఘం ఎస్·ఎల్·బి·సి· ప్లెన్‌ను ఆమోదించకుండా ఎప్పుడైతే రిటర్న్ కొట్టిందో అప్పటినుంచి నల్గొండ జిల్లా ప్రజలలో తీవ్ర అసంతృప్తి ఏర్పడింది· ఈ విషయాన్ని తీవ్రమైనదిగా గుర్తించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను· లక్ష సంతకాలు సేకరించి జిల్లాలోని అన్ని పక్షాల వాళ్ళం ప్రధానమంత్రిగారు వద్దకు వెళ్ళడం జరిగింది· గత 10, 20 సంవత్సరాలుగా ఈ జిల్లాలో ఏర్పడిన అనావృష్టిని తట్టుకొనడానికి జిల్లా ప్రజలందరూ ఏకోన్ముఖంగా ఎస్·ఎల్·బి·సి· లెఫ్ట్ బ్యాంకును ప్రారంభించాలని కోరడం జరిగింది· గత ప్రభుత్వం 30 లక్షల శాంక్షన్ చేస్తే రెగ్యులేటర్ దగ్గర ఎక్కడ పని మొదలుపెట్టారో ఈనాటివారకూ ఎక్కడిది అక్కడే ఉంది, ఏ పనీ ప్రారంభించలేదు· పైగా టెక్నికల్‌వారు టైగర్ ప్రాజెక్టుకుగానీ, ప్రాజెక్టుకుగానే ఎలాంటి నష్టం జరగబోదనే చెపుతున్నారు· ఇదివరకు చీఫ్ ఇంజనీర్‌గా వున్న జగన్నాధరావుగారు రెండు మూడు సార్లు బ్రిటన్‌కు, అమెరికాకు, సోవియట్ యూనియన్‌కు వెళ్ళిరావడం జరిగింది· టన్నల్ త్రవ్వడం కోసం టెండర్స్ పిలవడానికి వారు అక్కడికి వెళ్ళివచ్చి వారి అభిప్రాయం కూడా చెప్పడం జరిగింది· 3, 4 సంవత్సరాలలో ఇది పూర్తి అవుతుంది· ఈ ప్రాజెక్టుకుగాని, టైగర్ ప్రాజెక్టుకుగాని ఎలాంటి ప్రమాదం వుండబోదని టెండర్‌దారులు కూడా వారి అభిప్రాయం తెలియచేసినట్టు వారు మాకు చెప్పడం జరిగింది· ఇన్ని అనుకూలాలు వున్నా కుంద్రా జల సంఘం ఆమోదించకుండా పోయినందుకు నల్గొండ జిల్లా ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి ఏర్పడింది· కొన్ని జిల్లాలో తెలుగుగంగకు సంబంధించిన గాలేరు–నగిరి మొదలైన వాటి పనులు జరుగుతున్నాయి· కాని ఎస్·ఎల్·బి·సి· ని మాత్రం ప్రారంభింపకుండా వున్నందుకు నల్గొండ జిల్లా ప్రజలలో తీవ్ర అసంతృప్తి ఏర్పడింది· అందులోనూ క్షామపీడిత ప్రాంతంలో గుర్తింపబడిన దేవరకొండ మొదలైన నల్గొండ జిల్లాలలోని ప్రాంతాలకు ఎస్·ఎల్·బి·సి· నే ఆధారం తప్ప మరొక మార్గం లేదు· దీనిగురించి ప్రజలంతా తీవ్ర ఆందోళన చెందుతున్నారు· రాష్ట్ర ప్రభుత్వం మళ్ళీ కేంద్ర జల సంఘం అనుమతి తెచ్చి ఎప్పటివరకు ఈ పనిని ప్రారంభిస్తారని ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను· దీనికి సంబంధించిన వివరాలు మారగ్గర చాలా ఉన్నాయి· మీరు సమయం ఇస్తే ఈ వివరాలన్నీ ప్రభుత్వానికి అందించడానికి సిద్ధంగా వున్నాం·

శ్రీ సివెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, శ్రీశైలం ఎడమగట్టు కాలువకు సంబంధించిన అంశం ఎన్నోసార్లు రాష్ట్ర శాసనసభలో ప్రస్తావనకు వచ్చింది· ఎన్నోసార్లు ప్రతిపక్ష పార్టీలు వాకౌట్ చేయడం కూడా జరిగింది· అంతేకాదు, ఎన్నో సందర్భాలలో అప్పటి ముఖ్యమంత్రులు, సంబంధిత మంత్రులు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ఎన్నోసార్లు మీటింగ్స్ పెట్టారు· టన్నెల్, లిఫ్ట్ అనేదానిపై ఎంతో రభస జరిగిన తరువాత ప్రభుత్వం లిఫ్ట్ స్కీమ్ కాదని, టన్నల్ అని నిర్ణయం చేసింది· టనల్ స్కీమ్‌పై ఖచ్చితంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది కాబట్టి వెంటనే మొదలవుతుందని ఆశించాం· కాని ఈనాడు నల్గొండ జిల్లా ప్రజలకు, వేలాది మంది రైతాంగానికి మళ్ళీ అన్యాయం చేస్తోందని మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను· నేను మూడు అనుబంధ

ప్రశ్నలను అడుగుతున్నాను· దురదృష్టవశాత్తూ ముఖ్యమంత్రిగారు వారు చెప్పదలచుకొన్న సమాధానం చెప్పి సభలో లేకపోవడం చాలా విచారకరమని మా పార్టీపరంగా మీకు మనవి చేసుకొంటున్నాను· ఒకటి, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రిపోర్టు మొన్న చాలా నష్టంగా అన్ని పేపర్లలోనూ ప్రధానంగా వచ్చింది· అందులో కేంద్ర ప్రభుత్వంగానీ, రాష్ట్ర ప్రభుత్వంగానీ శ్రీశైలం ప్రాజెక్టును గిన్ అప్ చేస్తుంది, తీసుకొనే సమస్యలేదు అన్న విధంగా వారు స్పష్టంగా చెప్పారు· 57 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టాక కూడా అసలు ఈ ప్రాజెక్టుకు ఎంత ఖర్చు అవుతుంది, ఎన్ని సంవత్సరాలలో పూర్తి చేస్తామన్న ఆలోచన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేదని దాదాపు అభిషంపించినట్టుగా సి·ఏ·జి· రిపోర్టు చాలా స్పష్టంగా వచ్చింది· ఫ్రంట్ పేజీలో ఈ రిపోర్టు రావడం జరిగింది· ఈ ప్రభుత్వం సి·ఏ·జి· రిపోర్టులో పేర్కొన్న అంశాలకు ఏవిధంగా జవాబు చెపుతుంది అనేది ఒకటి· ఇక రెండవది ఎన్విరాన్‌మెంటల్ రిపోర్టు అంటున్నారు· అక్కడ మున్నటువంటి సాంక్చురీలో మున్నటువంటి పెద్దపులులకు శబ్దం వల్ల బాధకలుగుతుందనే అంశంమీదవే వారు అబ్జక్షన్ చెప్పారు· పెద్ద పులుల నిద్రకు భంగం కలుగుతుందన్న నెపంమీద లక్షలాది మందికి ఉపయోగపడే ప్రాజెక్టును డిలేచేయడంలో గల ఔచిత్యం ఏమిటని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను·····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– క్వశ్చన్ వేయండి·····

శ్రీ సివాజీ· విద్యాసాగరరావు:– ముఖ్యమంత్రిగారు వారు చెప్పవలసింది చెప్పి వెళ్లిపోయారు· నేను వివరంగా చెప్పకపోతే బాగుండదు· రిపోర్టు ఉందన్నారు, ఈ రిపోర్టును శాసనసభలో ఎన్నో సందర్భాలలో పదిపి వినిపించారు···· It was tabled before the House.

శ్రీ కె· ప్రభాకర్‌రావు:– విద్యాసాగర్‌రావుగారూ, గతంలో కూడా ఇదే శాసనసభలో మనం ఇంకో పార్టీ పరిపాలనలో ఉన్నాం· అప్పుడు కూడా మీరంతా వారితో సహకరించారు· అనాడు ముఖ్యమంత్రులు శాసనసభలో ఎన్ని గంటలు కూర్చునేవారండీ? ఎన్నిసార్లు వారి పోర్టుఫోలియోస్‌కు ఇతర మంత్రులకు డెప్యూటీచేసి మాడమని చెప్పలేదు·

శ్రీ సివాజీ· విద్యాసాగరరావు:– ముఖ్యమంత్రులు మారిపోతారు, అందువల్ల ఎవరు ఎంతసేపు శాసనసభలో కూర్చుంటారన్న ప్రశ్నకు తావులేదు· అది మీకు కూడా తెలుసు, మీ పిజ్ఞతకే వదలిపెడుతున్నాము· మాకు కావలసింది సమాధానం· శ్రీశైలం ప్రాజెక్టుకు సంబంధించిన అంశంపై ముఖ్యమంత్రిగారే సమాధానం ఇవ్వవలసిన అవసరం ఉంది· ఎందుకంటే ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన అంశాలు ఇమిడి వున్నాయి· ఇందువల్ల నా అవేదనను వ్యక్తపరుస్తున్నాను····

శ్రీ కె· ప్రభాకర్‌రావు:– సర్, వీఫ్ మినిస్టరుగారి తరపున ఇక్కడ నేను సమాధానం చెపుతున్నాను, నేను ఇక్కడ ఊరికే కూర్చోవడానికి రాలేదు· I have made the exercise for hours together with officers.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– ధన్యవాదాలు· ఇందులో టన్నెల్ ఇన్వెస్టిగేషన్‌కు ఫారెన్ కరెన్సీ అవసరం· సెంట్రల్ గవర్నమెంట్ ఇంతవరకూ మేకు ఫారెన్ కరెన్సీకొరకు క్లియరెన్స్ ఇవ్వలేదు· రెండవది వాటర్ క్లియరెన్స్, సెంట్రల్ వాటర్ కమీషన్ దానికి క్లియరెన్స్ ఇవ్వలేదు· రెండు వేల సంవత్సరం దాటితే, అంటే ఇంకో ఆరు సంవత్సరాలు ఈ ప్రాజెక్ట్‌ఎమీద దాటివేస్తే ఈ ప్రాజెక్టుం వచ్చే సమస్యే లేదు, దీనిని పూర్తిచేసే ప్రసక్తే రాదు· సెంట్రల్ వాటర్ కమీషన్ క్లియరెన్స్ ఇవ్వాలంటే 30 టి·ఎం·సి·ల నీరు కావాలి, ఏ విధంగా ఇస్తారో చెప్పండి· ఒకసారి ఎస్యూరెన్స్ ఇవ్వండి· ఎస్·ఆర్·బి·సి·కి సంబంధించి మీరు 19 టి·ఎం·సి·ల నీరు ఇస్తామని ఎస్యూరెన్స్ ఇస్తేనే ఆ ప్రాజెక్టుకు క్లియరెన్స్ వచ్చింది· ఆ ప్రాజెక్టును, ఈ ప్రాజెక్టును ఒకేసారి ప్రారంభించి ఒక దానికేమో ఎస్యూరెన్స్ ఇచ్చారు, రెండవ దానికి ఇవ్వలేదు· ఈ 30 టి·ఎం·సి· ల నీటిని ఏ విధంగా ఇస్తారో చెప్పకుండా సెంట్రల్ వాటర్ కమీషన్‌నుంచి క్లియరెన్స్ వస్తుందని మమ్ముల్ని మభ్యపెడితే మేము విని మోసపోవడానికి సిద్ధంగా లేమని మనవిచేస్తున్నాను· ఇది కేవలం దురుద్దేశంతో, నల్లగొండ జిల్లా ప్రజలను మోసం చేయడానికే చేస్తున్న ప్రయత్నమే· ఈ ప్రయత్నాన్ని ఆపివేయాలని మనవిచేస్తున్నాను· సెంట్రల్ వాటర్ కమీషన్ క్లియరెన్స్ రావాలంటే 30 టి·ఎం·సి·ల నీరు ఎలా ఇస్తారు? ఫారెన్ కరెన్సీ క్లియరెన్స్ వచ్చిందా? లేకుంటే ఎప్పుడు తెప్పిస్తారు? మూడవది సి·ఏ·జి· రిపోర్టులో వచ్చిన అంశాల మీద ప్రభుత్వం ఏవిధంగా స్పందిస్తుంది అనేది స్పష్టంగా చెప్పాలి· ఇక మీరు 57 కోట్ల ఖర్చుపెట్టారు· ఈ ప్రాజెక్టును మీరు ప్రపంచ బ్యాంకునుంచి సహాయం పొందుతారా రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌తోనే చేపడతారా? ఈ ప్రాజెక్టుకు మీరు ఎన్ని వందల కోట్లు కేటాయించి ఎన్ని సంవత్సరాలలో పూర్తిచేస్తారో చెప్పవలసిందిగా మీద్వారా కోరుతున్నాను·

అధ్యక్షా, మంత్రిగారు నిశ్శబ్దంగా, నిర్మలంగా ఏదో వ్రాసుకొంటున్నారు, నేను ఇంతవరకూ మాట్లాడిందేమీ వినబట్టుగా అనిపిస్తోంది·

శ్రీ కె· ప్రభాకరరావు:– అధ్యక్షా, విద్యాసాగర్‌రావుగారికి ఎంతసేపూ ముందుమాపే తప్ప వెనక చూపు ఉండడంలేదు· స్పీకర్‌గారి అనుమతి కోసం ఆయన వెనక ఎంతమంది సభ్యులు వెయిట్ చేస్తున్నారో తెలియడం లేదు· ఒక్కొక్క గౌరవ సభ్యుడు మాట్లాడిన తరువాత సమాధానాలు చెపుదామనుకొంటే స్పీకర్‌గారు ఏమన్నారంటే అందరూ మాట్లాడాక ఒకేసారి సమాధానాలు చెప్పమన్నారు కాబట్టి విద్యాసాగరరావుగారికంటే ముందు మాట్లాడిన గౌరవ సభ్యులు చెప్పిన పాయింట్స్‌ను కూడా నోట్ చేసుకొంటున్నాను· దానికి భూతద్దం పెట్టి చూస్తే, ఎట్లా? ప్రతి దానికి భూతద్దంతో చూస్తే ఎలా?

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– నాలుగు ప్రశ్నలు అడుగుతాను దానికి సమాధానాలు యిస్తే సరిపోతుంది·

శ్రీ కె· ప్రభాకరరావు:– నోట్ చేసుకుంటున్నాను· స్పీకర్‌గారి ఆదేశం ప్రకారం అందరు అయిన తరువాత సమాధానం చెప్పాలని ఊరుకున్నాను·

శ్రీ సివాచ్· విద్యాసాగరరావు:– అది సరైన పద్ధతి కాదు – కాని మంత్రిగారు మేము చెప్పిన అనుమానాలను నివృత్తిచేయాలని మనవిచేస్తున్నాను·

Sri K. Prabhakara Rao:- Is it wrong to note down the points? Mr. Vidyasagar Rao must be some what charitable towards me.

శ్రీ ఎ· మాధవరెడ్డి (భోన్గిర్):– యింత ఇంపార్టెంట్ చర్చ జరుగుతుంటే కొంత వరకు సమాధానం చెప్పి ముఖ్యమంత్రిగారు వెళ్లిపోవడం నీజంగా వీచారకరమైన విషయం·

శ్రీ కె· ప్రభాకర్‌రావు:– తమరు ప్రభుత్వంలో ఉన్నపుడు ముఖ్యమంత్రిగారు ఎన్నిటికి సమాధానం చెప్పారో అది చెప్పండి? ఒకసారి చరిత్ర మాని చెప్పండి మీరు? మమ్మల్ని అంటారెందుకు? అయన తప్పు·····

శ్రీ ఏ· మాధవరెడ్డి:– నాలుగు సంవత్సరాల నుంచి మాస్వేనల్లగొండ జిల్లాలో వుండె ప్రజాప్రతినిధులతో ముఖ్యమంత్రిని వచ్చినపుడూ, పోయినప్పుడూ అడుగుతున్నాము, వారు వస్తున్నారు వాద్దానాలు చేస్తున్నారు వెళ్లిపోతున్నారు· చెన్నా రెడ్డిగారు, జనార్దనరెడ్డిగారు శాసనసభ్యులను కూర్చోబెట్టి డిస్కషన్ వేశారు 'డన్' అన్నారు· శ్రీ కె· విజయభాస్కరరెడ్డిగారు శ్రీ పి·వి· నర్సింహారావు దగ్గర తప్పకుండా ప్రయత్నం చేస్తామన్నారు· యీ పరిస్థితి ఏమిటీ అధ్యక్షా, కరువుకు గురయ్యే నల్లగొండ ప్రాంతం మూడు లక్షల ఎకరాలకు నీరు యివ్వాలని ఉద్దేశ్యంతో తెలుగుదేశం ప్రభుత్వంలో సుమారు 50 కోట్లు ఖర్చుపెట్టినప్పటికి – త్రవ్విన కాలువలు మాతపడి పోయి, డిపిజన్లను ఎత్తివేశారంటే, యీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వున్నట్లయితే·····

(ఇంటరప్షన్)

బచావత్ అవార్డు ద్వారా 2000 సంవత్సరం వరకే అవకాశం వుంది· అప్పటివరకే వాడేట్లయితే ఈ ప్రాజెక్టు పరిస్థితి ఏమవుతుందో ఒకసారి మంత్రిగారు చెప్పవలసిందిగా కోరుతున్నాను· ఎస్యారెస్పీ వాటర్ రెండు వేల సంవత్సరం వరకు ఎస్·ఎల్·బి·సి·కి ఏ విధంగా యివ్వబోతున్నారు? ప్రాజెక్టు చేయాలనే చిత్తశుద్ధి మీకుంటే బడ్జెట్‌లో ఎంత డబ్బు కేటాయించబోతున్నారో చెప్పండి?

శ్రీ ఎం· ఓంకార్:– నేను మూడు ఉప ప్రశ్నలను వేస్తున్నాను సార్· మొదటిది ఏమిటంటే, యీ ప్రాజెక్టును అమలుచేసే విషయంలో ప్రభుత్వం మాపుతున్నటువంటి నిర్లక్ష్యం వైఖరి, పక్షపాత వైఖరి వల్ల ఆంధ్రా, తెలంగాణా వీటిలోలు తీవ్రస్థాయికి పోతున్న విషయం ప్రభుత్వం గమనించిందా? రెండవది, అసలు యీ కుడిగట్టు కాలువ, ఎడమగట్టు కాలువ నిర్మాణంలో జరిగిన చర్చలో నేను కూడా వున్నాను· అప్పటివరకు

ముఖ్యమంత్రిగారు వున్న చెన్నారెడ్డి చేసిన వాగ్దానం అట్లాంటి ఎగువ కాలువలో ప్రారంభిస్తా ... ఇన్నారు· కుడిగట్టుకాలువ ప్రారంభించి, ఎడమగట్టు కాలువ టన్నెల్ ద్వారా చేస్తా ... ఉన్నారు, ఆపేశారు· ఆ సందర్భంలో మన ఇంజనీర్లు ఎవరు అయితే స్పందించారు, ... గట్టుకాలువ పొలిటికల్ ప్రాజెక్టు తప్ప యిది ఆచరణసాధ్యంకాదని, తప్పుదోవ ... పట్టించే విషయమని అనేకసార్లు యీ సభలో ప్రస్తావించినది నిజమా కాదా? మూడవది – టెక్నికల్ కారణాలు ఎలా వున్నాయంటే, ఎడమగట్టు ప్రాజెక్టు యొక్క నిర్మాణానికి వ్యతిరేకంగా వున్నాయి· ఎన్నో కాదు; ఫీజిబిలిటీ, మీడియా, టెక్నికల్ రిపోర్టులకు – టెక్నికల్‌గా పెద్దగా అయ్యేది కాదు; ఏడ్నెనా మీకున్న చొరవ ఏది? అధికారం ఉపయోగించి దీన్ని తక్షణమే ప్రారంభించడానికి పూనుకుంటారా? అట్లా పూనుకుంటేనే అవుతుంది· యిది ... కాదు వాయిదాపడుతుందనే విషయం మీకు తెలిసిందే·

శ్రీ ఎస్· రాఘవరెడ్డి:– ఇప్పుడు, మంత్రిగారికి నేను మరొక విషయం అడుగుతున్నాను· యీ ప్రాజెక్టు కనుక అమలులోకి వస్తే, యిప్పుడు లీఫ్టులో వున్న 10 టి·ఎం·సి·ల నీరు బచావత్ అవార్డులో కేటాయించబడింది· ఆ వాటర్ దీనికి ఉపయోగపడుతుందా అనే విషయం ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ వాటర్ కమీషన్‌కు తెలియచేసిందా? అసలు 10 టి·ఎం·సి·ల నీరు ఉపయోగించడానికి వీలు వున్నదనే అంశం ఏమ్నెనా మీ దృష్టిలో వున్నదా?

శ్రీ కె·కె· రెడ్డి:– అధ్యక్షా, అనాడు తెలుగుదేశం ప్రభుత్వం నీళ్లు ఉన్నాయో లేదో, నిధులున్నాయో లేదో, దీని యొక్క ఫీజిబిలిటీ చూడకుండా కాలువల పని మొదలు పెట్టారు· మొదలు పెట్టారు సంతోషం· చాలావరకు కాలువలు తవ్వారు· యిది అంతా రాష్ట్రం డబ్బు, 50 – 60 కోట్లు ఖర్చు చేశారు· యీనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో శ్రీ పి·వి· నరసింహారావుగారు ప్రధానమంత్రిగా వున్నారు; శ్రీ కె· విజయభాస్కరరెడ్డిగారు చెప్పారు తప్పకుండా సాధిస్తామని – సాధిస్తారనే నమ్మకం కూడా వున్నది· ఎందుకంటే, ఢిల్లీలో వారు చాలాసార్లు ప్రధానమంత్రిని కలిసి చేసిన ప్రయత్నాలన్ని మనకు తెలుసు· పర్యావరణ పరిరక్షణ క్లియరెన్సుకాని, సెంట్రల్ వాటర్ కమీషన్ క్లియరెన్సుగాని వారు ఏదోచేసి పోయారు; వారపాటు చేశారని ఊరుకుంటే కాదు· తెలంగాణాకు యీనాడు నీరు ఇవ్వాలని ఒక మంచి ఉద్దేశ్యం వుంది· ప్రధానమంత్రిగారు, అలాగే, కె· విజయభాస్కర రెడ్డిగారు పట్టుదలతో ఉన్నారు· ఇప్పటికైనా దీని మీద కూలంకషంగా అధికారులతో చర్చించి యీ ప్రాజెక్టుయొక్క పని ప్రారంభం చేయడానికి తగిన చర్యతీసుకోవాలి· అలాగే యీనాడు కొంతమంది అధికారులున్నారు· అక్కడ పనిలేదు· పని లేకుండా కూర్చుని ఆ పాత కాంట్రాక్టులను పునరుద్ధరించుకుంటూ ఆ కార్యక్రమాల్లో వున్నారు· ప్రభుత్వానికి నిర్దుష్టంగా యీ కాలువను ఏ రకంగా పూర్తిచేయాలనే సలహా యిచ్చే పరిస్థితిలో అధికారులు లేరు· ఇది అంతా కూడా ప్రభుత్వం గమనించి, ఎస్·ఎల్·బి·సి·కి ప్రయారిటీ యిచ్చి పూర్తిచేయడానికి సత్వర చర్యలు తీసుకోవాలని మీద్వారా మనవిచేస్తున్నాను·

శ్రీ సి· నర్సిరెడ్డి:– యీ ప్రాజెక్టు గురించి అందరం ప్రశ్నలు వేశాము మరి మంత్రిగారు సమాధానం చెప్పుతున్నారు· ఇందులో ముఖ్యమైన అనుమానాలను

నివృత్తిచేయవలసి వున్నది· ఎంతసేపటికి ప్రాజెక్టు పేరు చెప్పుకుని బ్రతకడం జరుగుతుంది కాని గత ప్రభుత్వం అయినా యీ ప్రభుత్వం అయినాగాని ఎవరు కూడా దీన్ని ఆచరణ రూపంలోకి తెస్తారని, యీ ప్రాంతానికి నీరు అందిస్తారనే నమ్మకం లేదు· కరువు పీడిత ప్రాంతంకు నమ్మకం కలిగించే టన్నెల్ కాలువ చేశారన్నారు·· సాంకేతికపరమైన టెండర్లు ఓపెన్ చేసి నిర్ణయం తీసుకున్నారు· ఆ తరువాత మళ్లీ మెస్సర్స్ టాపర్స్ ప్రాజెక్ట్స్ కన్సల్టెన్ కంపెనీ వారు టెండర్లు యిచ్చారని చెప్పారు· యీ టెండర్లు ఎప్పుడు ఫైనల్ చేయబోతున్నారు? దానికి నిజంగా పని ప్రారంభించేటటువంటి ముహూర్తం ఏమైనా పెట్టబోతున్నారా? ఎప్పటివరకు యీ నీరు అందచేస్తారు? రెండు వేల సంవత్సరాలు దాటిన తరువాత ప్రాజెక్టును చేపట్టటకు వుండదు· ఆ లోపల దీనికి ముహూర్తం పెట్టి కనీసం నీరు అందించడానికి ప్రయత్నం ఏమైనా చేస్తున్నారా? చేస్తే ఫలానా తారీఖు అని చెప్పి యీ ప్రాంతం ప్రజలకు వుండే అనుమానాన్ని నివృత్తి చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందా అని అడుగుతున్నాను·

శ్రీ కె· ప్రభాకరరావు:– అధ్యక్షా, ఎంతోమంది గౌరవ సభ్యులు ఎంతో అదుర్దాలో అనేక వివరాలను కోరడం జరిగింది· వారియొక్క అనుమానాలను నివారించడం కోసం యాజ్ ఆన్ టుడె అటువంటి పరిస్థితిని సభ్యుల యొక్క దృష్టికి తీసుకురావడం కోసం నేను వివరాలను క్యానలాజికల్ ఆర్డర్‌లో మనవిచేస్తాను· దయచేసి కొంచెం ఓపికతో వాటిని విన వలసిందిగా మనవిచేస్తున్నాను· అధ్యక్షా, యిది శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్ సుమారుగా మూడు లక్షల ఎకరాలు, డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాలో నల్లగొండ జిల్లాలో ఉపయోగపడాలనే అభిప్రాయంకుండా ఉన్నది· 212 వేల ఎకరాలు 28 మండలాలలో వున్నాయి· కొన్ని ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ ఏరియాస్ వున్నాయి· 30 టి·యం·సి· నీరు కావలసిన మాట వాస్తవమే· చాలా మంది ప్రజలు రిప్రజెంట్ చేసిన తరువాత ప్రభుత్వం స్పందించి 1979లో యిన్వెస్టిగేషన్ ఫీజిబిలిటీ రిపోర్టు కోసం ఒక ఆర్డర్ యిస్యూ చేయడం జరిగింది· 1980 సంవత్సరంలో feasibility investigation report for lift irrigation from fore shore area + 750.....

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, సభ ఆర్డర్‌లో లేదు·

శ్రీ కె· ప్రభాకరరావు:– అధ్యక్షా, నేను మనవిచేసేది ఏమంటే ఈ ప్రశ్నపైన ఆరేడు గంటలు నేను ఆఫీసర్స్‌తో కూర్చొని ఎక్స్‌ప్లెయిన్ చేసిన తరువాత నేను తీసుకున్న నోట్స్ ప్రకారం, ఫ్యాక్ట్స్ మనవిచేస్తున్నానే తప్ప, ఊహాగానంగా చెప్పేది కాదు· ఆఫీసు రికార్డుల నుండి వెరిఫై చేసి ఆఫీసర్స్ యిచ్చిన వివరాలను చెబుతున్నాను· కొందరు సభ్యులకు తెలిసినా, మరికొందరు సభ్యులకు తెలియకపోవచ్చును· అందువల్ల పూర్వాపరాలను చెబుతున్నాను· మధ్యలో యింగ్లీష్‌లో వదిలిన వాటికి రాఘవరెడ్డిగారిని కోప్పడకుండా వుండవలసిందిగా కోరుతున్నాను· Preliminary investigation for lift irrigation from fore shore area + 750 contour was carried out and the Report was submitted. On 1.8.1991, Government issued G.O. 341 to take up detailed investigation of Left Bank Canal

keeping in view the over all availability of water as a result of proposed diversion of Godavari Waters into Krishna River. 1983లో అల్ పార్టీ మీటింగ్ జరిగింది· ఆ పార్టీ మీటింగ్‌లో యిన్‌వెస్టిగేషన్ ఫీజిబిలిటీ రిపోర్టును ఎక్స్‌పిడైట్ చేయవలసిందిగా చెప్పడం జరిగింది· అల్ పార్టీ మీటింగ్ అయిపోయిన తరువాత 12·4·83లో Administrative approval for construction of Head Regulator was revised for Rs. 660 lakhs. Government, in G.O. 202, permitted the Chief Engineer, Srisailam to use the existing approach road of 160 Kms. to the site of Head Regulator situated in Amanabad Reserve Forest of Nagarjunasagar Wild Life Sanctuary. 1981 జూలైలో గవర్నమెంట్ మరొక జీవో ఫారెస్ట్ ల్యాండ్ నుండి వెళ్లడానికి అనుమతిస్తూ యివ్వగా, దానికి గవర్నమెంట్ ఆఫ ఇండియా అభ్యంతరం తెలిపింది· వైల్డ్ లైఫ్ శాంక్చువరీ నుండి ఇన్‌వెస్టిగేట్ చేయడానికి ఒప్పుకోలేదు· 1983లో గవర్నమెంట్ ఒక జీవో ద్వారా Technical sanction of works costing Rs. 16 crores 40 lakhs and other components beyond a common point. Based on the above orders, works for 25 Kms. were grounded. 1983–84 సంవత్సరంలో 25వ కిలోమీటరు తరువాత నుండి కాలువ త్రవ్వడానికి పని ప్రారంభించడానికి, సెప్టెంబరు 1983లో జీవో ఇవ్వడం జరిగింది· ప్రాజక్టు రిపోర్టును రూ· 480 కోట్ల అంచనాతో సెంట్రల్ వాటర్ కమీషన్‌కు పంపించడం జరిగింది· The proposal for de-reservation of forest area over an extent of 583 hectares was made by the Chief Conservator of Forests. తరువాత 1985లో గ్లోబల్ టెండర్స్ పిలవడం జరిగింది· గ్లోబల్ టెండర్స్‌ను పిలవడానికి The Technical Advisory Committee was constituted in April, 1986 to conduct evaluation of global tenders. Based on the Technical Advisory Committee recommendations, Government issued award. "లెపొలేన్ యింటర్‌నేషనల్ సంస్థ వారిని సెలెక్ట్ చేయడం జరిగింది· కానీ తదుపరి In view of the persistent demands and representations made by the public representatives a meeting was held by the Chief Ministers. Instructions were issued to expedite the feasibility study of pumping scheme taking simultaneous action to execute it as a tunnel scheme. It was also proposed to draw water for drinking water supply to Twin Cities also.... Government directed the preparation of detailed report for pumping scheme and a project report for Rs. 253 crores for lift irrigation was sent to C.W.P.C. స్కీము సబ్‌మిట్ చేయడం జరిగింది· తరువాత A Committee for Environment and Ecological Impact Studies on S.L.B.C. was constituted. 1986 ఆగస్టులో C.W.P.C. stated that water has not been allocated to S.L.B.C. and requested the

State Government to establish firmly and clearly the water availability to this project. 1987 జనవరిలో మరలా సెంట్రల్ వాటర్ కమీషన్ వారు Further informed that processing of Project report for lift irrigation scheme would be taken up after availability of water to this project is established. In March, 1987 Government of Andhra Pradesh informed tha C.W.P.C. that the availability of water was included in the demands of combined and continued working tables of Srisailam and Nagarjunasagar reservoirs prepared in connection with the clearance of Telugu Ganga Project.....

Sri Ch. Vidyasagar Rao:- Sir, the Hon. Minister is reading so many details. అధ్యక్షా, నా సలహా ఏమంటే, యిప్పటికి మంత్రిగారు 1987 సంవత్సరం వరకు వచ్చారు· ఇంకా 1993 వరకు రావలసి వుంది· మంత్రిగారిది పొరబాటు కాదు· వివరంగా ఆరు గంటలు వర్షించారు కాబట్టి చెప్పడానికి సిద్ధంగా వున్నారు· మేము మీ ద్వారా మంత్రిగారిని అడిగేది, ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు· ప్రాజెక్టు కట్టడానికి సిద్ధంగా లేరు· అందుకోసం జీవోలు యిస్తున్నారు· స్పెసిఫిక్ ఆన్సర్ చెప్పమనండి· మేము చిన్నపిల్లలం కాదు· How are you going to get clearance from C.W.P.C.? Waht is your answer to C. & A.G. Report? What about foreign exchange permission? ఆ విషయం చెప్పండి·

శ్రీ కె· ప్రభాకరరావు:- అధ్యక్షా, వారడిగింది మాకన్యమే చెప్పాలనీ లేదు సర·

శ్రీ సివిచ్· విద్యాసాగరరావు:- వాటర్ ఏ విధంగా యిస్తారో చెప్పకుండా వరిత్ర అంతా చెబితే ఎలా?

Sri K. Prabhakar Rao:- Sir, an enormous responsibility is cast upon my head to submit the available facts to the House. వారు అడిగిందే కాకుండా యింకా కొన్ని వివరాలు చెప్పవలసి వుంటుంది· It should go on record. మీ అనుమానాలు నివృత్తి చేస్తాము· వినడానికి ఓపిక వుండాలి· వారు పెద్దలు, అన్ని విషయాలు తెలిసిన వారు· ఒక చిన్న ప్రశ్నకు 39 సీములు తీసుకున్నారు· ప్రాధాన్యత గల ప్రశ్నకు ఎన్ని సీములు తీసుకోవాలో చెప్పండి· ఎగ్జామినేషన్ మేడ్ ఈజీ గ్రేడ్ అన్నట్లు కాదు కదా· 1987 మార్చిలో the Government of Andhra Pradesh informed the C.W.P.C. that the availability of water was included in the Demands of combined and continued working tables of Srisailam and Nagarjunasagar reservoirs.

శ్రీ ఎం· ఓంకార్:– అధ్యక్షా, నేను యింటరప్ట్ చేయదలచుకోలేదు· ఒక్క విషయం· ఈ లెక్కలన్నింటినే ఆనాటి ఇంజనీర్స్ కావాలని, ఆంధ్ర, తెలంగాణా అనే వివక్షతో మనకు వ్యతిరేకంగా చేసిపెట్టారు· ఆ రికార్డు మాకు వదిలి పిసిపిస్తే ప్రయోజనం ఏమిటి? పొలిటికల్‌గా డెసిషన్ తీసుకుంటే తప్ప యిది కాదు· దాని గురించి చెప్పమనండి· ప్రయత్నాలనేవి కాగితాల మీద, రికార్డులలో మాత్రమే కనబడుతున్నాయి· అవన్నీ
11·30 ఎస్·ఎల్·బి·సి· కే వ్యతిరేకమే తప్ప వేరొకటి కాదు· కుడి కాల్వకు ఏమయిందీ? కుడి
ఉ· కాలువకు ఏమొచ్చింది? ఆంధ్ర, తెలంగాణా ఫీలింగ్‌తో చేశారు· ఆ విధంగా చెయ్యడం వల్ల ఆంధ్ర, తెలంగాణా ప్రజలు ఒకరి తల మరొకరు పగలగొట్టుకుంటారు· నల్గొండ, మహబూబ్‌నగర్ వంటి డ్రాట్‌పోన్ ఏరియాస్ మొత్తానికి మొత్తం కష్టపడే స్థితికి తెచ్చారు· కాగితం మీద ఎస్·ఎల్·బి·సి·కి వ్యతిరేకంగా ఉంది· కావాలని, సృష్టించి పెట్టారు వారు· దానిని మంత్రిగారు వదిలి పిసిపిస్తే ఎట్లా?

శ్రీ కె· ప్రభాకరరావు:– 1990లో టన్నెల్ అని డిస్మెడ్ చేశారు·

The Government decided to take the S.L.B.C. as tunnel scheme adopting foreign technology after obtaining from Central Water Commission of the Government of India దాని తరువాత,

The Government constituted a Committee vide G.O.Ms.No. 211 to take up the study of the ecological and environmental impact for obtaining clearance for the tunnel scheme.

The Government of Andhra Pradesh addressed the Central Water Commission to clear from Hydrological angle pending receipt of modified project report for S.L.B.C.

ఫిబ్రవరి, 1992లో

The Government issued a G.O.No. 12 to call for fresh tenders for investigation and preparation of detailed project feasibility report for Tunnels 1 and 1 of the S.L.B.C. following the international brick procedure. మార్చి 1992లో గ్లోబల్ టెండర్స్ పిలిచాము· Last date of calling for the tenders was July, 1992. జూన్ 1992లో టెక్నికల్ అడ్వయిజరీ కమిటీని ఏర్పాటుచేశాము· To evaluate the pre-qualification of these tenders. 1993 మే లో Issued orders to update tender document for preparation of these details of the tunnel vide G.No. 119.జూలై 1993లో 10 టెండర్స్ వచ్చాయి ఆగస్టులో Evaluation of final pits జరిగింది· 08·11·1993 నాడు

Evaluation of final pits జరిగింది.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఏమిటిది?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అడిగిన దానికి చెప్పకుండా ఏదో చెబితే ఎట్లా?

శ్రీ కె. ప్రభాకరరావు:– దయచేసి ఓపికతో వినండి.

శ్రీ ఎం. ఓంకార్:– నీరు ఎట్లాగూ రాదని మంత్రిగారు మాటలలో తుప్పిపడ మంటున్నారు.

శ్రీ సి. నర్సిరెడ్డి:– ఏం వినాలండీ?

శ్రీ కె. ప్రభాకరరావు:– ఫ్యాక్ట్స్ చెప్పవద్దా? అడిగిందే చెప్పాలా?

శ్రీ ఎం. ఓంకార్:– ఏమిటండీ ఇది? మేము వాస్తవంగా బాధపడవలసి వస్తోంది. అభాసుపాలు కావలసి వస్తున్నది. ఏమిటిది?

శ్రీ ఎం. నర్సింహులు:– మేము అడిగిన దానికి చెప్పమనండి. 1991లో మొదలు పెట్టారు. 1994 వస్తోంది. 1994 వరకూ సొరంగమా ఏమిటి అనుకుంటూ ఉంటే ఏం చేస్తారండీ.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, తాము ఆలోచించి చెప్పండి.

శ్రీ కె. ప్రభాకరరావు:– ప్రభుత్వపరంగా చెప్పవలసిన సమాచారం చెప్పాలి. చెబుతున్నాను. నా బాధ్యతా. వారడిగిన దానికే వస్తున్నాను. వినమనండి.

శ్రీ సి. నర్సిరెడ్డి:– ఈ సమస్య ఎప్పటికీ తేలదు. తెలంగాణాకు అన్యాయం జరిగింది.

శ్రీ ఎం. నర్సింహులు:– నల్గొండ జిల్లా ప్రజలకు న్యాయం చెయ్యడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా లేదు.

శ్రీ కె. ప్రభాకరరావు:– టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ వారు టెండర్స్ స్క్రీనింపై ఒక పద్ధతి పెట్టారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ సి·హెచ్· విద్యాసాగర రావు:–అధ్యక్ష, మీరు·····

శ్రీ సి· నర్సిరెడ్డి:–అడిగిన దానికి సమాధానం చెప్పమనండి·

శ్రీ ఎం· నర్సింహులు:–అడిగిన దానికి చెబుతారా మరొకటి చెబుతారా?

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:–ముందు మీరు కూర్చోండి· చెబుతారు·

(బెల్)

శ్రీ ఎస్· రాఘవ రెడ్డి:–1991లో టన్నల్ అని ఆలోచించాము· 94 వరకు నీరంగం అని కూర్చున్నారు·

శ్రీ కె· ప్రభాకర రావు:–ప్రభుత్వం యొక్క సమస్యను చెప్పనవసరం లేదా? సెంట్రల్ వాటర్ కమీషన్ వారు పర్మిషన్ ఇవ్వమంటే గభాలున ఇస్తారా?

శ్రీ సి·హెచ్· విద్యాసాగర రావు: అధ్యక్ష· ···

శ్రీ ఎస్· రాఘవ రెడ్డి:–స్పెసిఫిక్ క్వశ్చన్ మీద ప్రశ్న వాయిదా వెయ్యబడింది·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:–అందరూ కూర్చోండి· ఒక్కరు మాట్లాడితే బాగుంటుంది·

శ్రీ సి·హెచ్· విద్యాసాగర రావు:– 90లో స్పెసిఫిక్‌గా టన్నల్ కోసం నిర్ణయం తీసుకోవాలని అన్నారు· ఫీజీబిలిటీ కోసం నిర్ణయించారు· టెండర్స్ పిలిచారా? కమీట్‌మెంట్ ఎంత ? ఎన్ని వందల కోట్లు పెడతారు? ప్రపంచ బ్యాంకు ముందు పెట్టబోతున్నారా? సెంట్రల్ వాటర్ కమిషన్ పర్మిషన్ ఉందా? 30 టి·ఎం·సి· ద్వారా ఏ విధంగా సెంట్రల్ వాటర్ కమిషన్ వారిని కన్విన్స్ చెయ్యబోతున్నారు?

శ్రీ జి· యాదగిరి రెడ్డి:–అధ్యక్ష,··

శ్రీ ఎం· నర్సింహులు :–·····

(ఇంటరప్షన్స్)

ఎప్పటిలోగా పూర్తి చేయబడుతుంది·

శ్రీ పి· ఇంద్రా రెడ్డి:–అధ్యక్షా,

(ప్రతిపక్షానికి చెందిన పలువురు గౌరవ సభ్యులు నిలబడి ఒకసారి మాట్లాడసాగారు·)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :–దయచేసి అందరూ కూర్చోండి·

శ్రీ ఎం·టీ· చౌహాన్:–నీరు ఎప్పటికి ఇస్తారు? ఎప్పుడవుతుంది?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :–సమాధానం కావాలంటే కూర్చుంటే వస్తుంది·

శ్రీ ఎన్· రాఘవ రెడ్డి:–అడిగిన దానికి కాకుండ మరొకటి వెబుతుంటే ఎట్లా? కేటగారికల్‌గా మూడు, నాలుగు అడుగుతాము వాటికి చెప్పమనండి· దీనికి 10 టి·ఎం·సి మూపడానికి షీలుంది· కుడి కాలువకు ఎక్కడ నుంచి మూపుతారు? రెండూ ఒకేసారి అనుకుంటే అది మొదలయింది· ఇది కాలేదు· 1990లో మనం అనుకున్నాము· 1994 వరకూ పెట్టుకుంటే ఎట్లా?

శ్రీ పి· ఇంద్రారెడ్డి:– ప్రధానంగా గల సమస్య ఇది· బచావత్ అవార్డ్ ప్రకారం 2000 సంవత్సరం లోగా మిగులు జలాలను వాడుకోవాలని ఉంది· తెలంగాణా జిల్లాలకు నీరు వచ్చే ఎస్·ఎల్·బి·సికి ఇంత కాలయాపన జరుగుతోంది· ఎప్పటికి దీనిని పూర్తిచేస్తారు? సెంట్రల్ వాటర్ కమీషన్ వారి అనుమతి ఇతరత్రా టెక్నికల్ అంశాల మీద వారం రోజులలో ఉన్నత స్థాయి సమావేశం పెట్టి, చర్చించి నిర్ణయం తీసుకుంటారా? ఎప్పుడు ప్రాజెక్ట్ ప్రారంభిస్తారు? ఇదేమీ లేకుండా ఏదో కథ చెబితే రెండు వేల సంవత్సరం అవుతుంది· తెలంగాణాకు అన్యాయం జరుగుతుంది·

శ్రీ కె· ప్రభాకర రావు:– వాటర్ రిసోర్సెస్ అడుగుతున్నారు· ఇంతకు ముందే సి·ఎంగారు చెప్పారు· 2 వేల సంవత్సరం వరకూ ఉన్న ఎక్సెస్ వాటర్‌ను వాడుకోవచ్చు· అప్పటి వరకూ వేసుకోవచ్చు· చెయ్యాలనే ప్రయత్నంతో ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నది· సి·ఎం గారు ఇందాకే చెప్పారు· టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఉంటాయి· ఇష్టం వచ్చినట్లు గభాలున తీరడానికి లేదు·

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం· నర్సింహులు:–అధ్యక్షా .....

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్· రాఘవ రెడ్డి:–అధ్యక్షా, అసలు....

శ్రీ కె· ప్రభాకరరావు:– కూర్చుంటే చెబుతాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– ప్రతిపక్షాలడిగిన నాలుగు ప్రశ్నలను మీరు ఎంపిచేసి సమాధానం ఇప్పించండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు కూర్చుంటే మంత్రిగారిని అడుగుతాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అడిగిన దానికి చెప్పకుండా ఏవో నోట్స్ చెబి ఎట్లా? గత 10 సంవత్సరాల నుంచీ ప్రజలను మోసం చేస్తున్నారు·

(ఇంటరప్షన్స్)

శ్రీ కె· ప్రభాకర రావు:–నన్ను చెప్పనివ్వండి· ఈ టెక్నికల్ ప్రాబ్లమ్స్ మీద గ్లోబల్ టెండర్స్ పిలవయితే టన్నెల్ ఇన్వెస్టిగేషన్ కొరకు పిలిచామో దానికి మార్కుల పద్ధతి పెట్టాము· ఎవరికయితే పాస్ట్ ఎక్స్‌పీరియన్స్ టన్నెల్ తవ్వడంలో కాని మ్యానేపవర్, మెషినరీ ఎవరికయితే ఉన్నదో వారిని పెట్టమని చెప్పి టూ టెన్ పాయింట్స్‌గా టెండర్స్ పెట్టమన్నాము· ఇందులో ఉన్న ఎక్స్‌పీరియన్స్ క్వాలిఫికేషన్స్ ఒక ప్యాకేజి· తరువాత రేట్స్ కోట్ చేయడం రెండవ ప్యాకేజీ· మొట్టమొదట వాళ్ళకున్న ఎక్స్‌పీరియన్స్ కవర్‌ని విప్పాము· కాపర్ కంపెనీ వాళ్ళకు హయ్యస్ట్ మార్కులు వచ్చాయి· వారు కోట్ చేసిన కవరు లాస్ట్ మంత్‌లో విప్పడం జరిగింది· ఆ కంపెనీతో నెగోసియేషన్స్ జరుపుతున్నాము· టనెల్ తవ్వడానికి సుమారు రు· 5 కోట్లు ఎక్స్‌పెండిచర్ అవుతుంది·

Sri. Ch. Vidyasagar Rao:– Sir, my submission is that you have decided to go in for Tunnel. What made you again to call for fresh tenders? to Know the feanbility of the tender? Without knowing how did you announce on the floor of the House? Do you want cheat all the Nalgonda People? You have cheated all the people. You have already told that the tunnel scheme has already been finalised.

శ్రీ కె· ప్రభాకర రావు : నేను స్టెప్ బై స్టెప్ వస్తున్నాను·

Do not misunderstand me.

Sri Ch. Vidyasagar Rao:– Have you approached the Government of India for the clearance of the foreign exchange? రు· 1000 కోట్లు అవుతుంది· ప్రపంచ బ్యాంకు నుంచి తీసుకుంటామా లేక మీరు పెడతారా చెప్పమంటే ఇప్పుడు టనెల్ ఫిజీబిలిటీ కాదా అవునా ఆలోచిస్తుంటే ఫిజిబిలిటీ కాదంటే కొంప మునిగి పోతుంది కదా?

శ్రీ కె· ప్రభాకర రావు :–ఫిజిబిలిటీ అంటే ···

శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు:–ఫిజిబిలిటీ అంటే ఫిజిబిలిటీనే· దానికి చెప్పేదే ముంది?

శ్రీ కె· ప్రభాకర రావు:–చేప్పనివ్వండి· డోన్ట్ మిసండర్‌స్టాండ్ మి· ఈ లోపల తవ్వినప్పుడు వచ్చిన మట్టిని 43 కి·మీ బయటకు తీసుకురావాలి· అది అంతా కూడా

శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు:– సర్ మీరు చెప్పండి· సొరంగం తవ్వితే మట్టి బయటకు రాదా? మీరు టన్నెల్ ద్వారా తీసుకు పోతామని గతంలో శాసన సభలో ప్రకటించిన మాట వాస్తవం కాదా? టన్నెల్ స్కీమ్ కొరకు ప్రభుత్వానికి ఎంత అవుతుంది? రు· 100, 500 కోట్లు అయితే ఎక్కడి నుంచి తెస్తారు? ఎప్పుడు పూర్తి చేస్తారు? చెప్పండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:–మంత్రి గారిని చెప్పనివ్వండి· చెబుతున్నారు·

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:–ఫిజిబిలిటీ కోసం మాస్తున్నామంటే మీరు కావాలని ఇంకా ఎన్నో కారణాలు సృష్టించి ఈ ప్రాజెక్టు ముందుకు పోకుండా చేస్ ప్రయత్నం తప్ప మరొకటి కాదు. దయచేసి స్పెసిఫిక్‌గా ఆన్సర్ ఇప్పించండి.

శ్రీ కె. ప్రభాకర రావు:– టనెల్ తవ్వడానికి రిజర్వ్ ఫారెస్టు వాళ్లు అభ్యంతర పెట్టారు. దానికి ప్లెనుంచీ వాల్స్ వేసి డిఫరెంట్ ప్లేసెస్‌లో ఎంత లోతుగా కవ్వారీ, 43 కి.మీ తవ్వినా మట్టిని తీసుకురావడానికి, లోపలకు వెళ్లడానికి ఈ ప్రాబ్లమ్స్ సాల్వ్ చేయడం కోసం గ్లోబల్ టెండర్స్ పిలవడానికి దీని కోసం వాళ్లు రిపోర్టు ప్రిపేర్ చేసి కావలసిన ఇన్‌ఫర్మేషన్ అంతా ప్రిపేర్ చేసి ఇవ్వడానికి కాపర్ కంపెనీకి ఇవ్వడం జరిగింది. ఇప్పుడు వాళ్లతో నెగోషియేషన్స్ జరుగుతున్నాయి. They are negotiating with that Company.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:–టనెల్ తవ్వడానికి నిర్ణయం తీసుకుంటే ఫారెస్ట్ ఎక్సేంజ్‌కు సెంట్రల్ గవర్నమెంట్ పర్మిషన్ ఇచ్చిందా?

శ్రీ కె. ప్రభాకర రావు:–ఫారెస్ట్ ఎక్సేంజ్ ప్రాబ్లమ్ లేదు.

శ్రీ ఎం. ఓంకార్:–టనెల్ ద్వారా తెస్తారా లేదా చెప్పండి. ఖర్చు ఎక్కువ కావచ్చు. తక్కువ కావచ్చు. మీ ప్రభుత్వ నిర్ణయం ఏమిటో స్పష్టంగా చెప్పండి. మీరు అనుకున్నంత తేలిక కాదు. ఆంధ్ర తెలంగాణా ఫీలింగ్స్ దీనిలో పోతున్నాయి. సమ్మెక్యత కోసం నిలబడ్డ వాళ్లం జవాబు చెప్పలేకుండా ఉన్నాము. కావాలని ఉద్దేశ్య పూర్వకంగా నష్టాలను కలిగించి కూర్చున్నారు. ముఖ్యమంత్రి గారు సభలోకి వచ్చారు. వారిని చెప్పమనండి. పొలిటికల్ డెసిషన్ చెప్పాలి. టెక్నికల్‌గా ఎవరితో మాట్లాడారు, రేటు ఎంత అన్నది మాకు అవసరం లేదు.

శ్రీ కె. ప్రభాకర రావు:– దయచేసి వినండి. గౌరవ సభ్యులు రీజినల్ ఫీలింగ్స్ తేవద్దు.

శ్రీ ఎం. ఓంకార్:–తెచ్చి కూర్చున్నారు. అనాడున్న ఇంజినీర్లు ప్రభుత్వంలో ఉన్న అధికారులు ఎవరయినా కాని.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:–వీత్ ఆల్ అఫిషియల్స్ మీటింగ్ పెట్టండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:–ఎవరో ఒకరు మాట్లాడండి.

శ్రీ ఎం. ఓంకార్:–నాకు అవకాశం ఇవ్వండి. నేను మాట్లాడతాను. ముఖ్యమంత్రి గారు వున్నారు. శ్రీశైలం యొక్క కుడిగట్టుకాలువ ఎడమ గట్టు కాలువ నిర్మాణ విషయంలో నిర్ణయం తీసుకున్న మొదటి రోజులలో ఆ సమావేశాలలో అన్నిటిలో ఆనాడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యగారితో పాటు నేను కూడా వున్నాను.

శ్రీ కె· ప్రభాకర రావు:–కాపర్ కంపెనీతో నెగోషియేషన్స్ జరుగుతున్నాయి రు· 5 కోట్లు అవుతుందని అనుకుంటున్నాము· ఇందులో ····

శ్రీ ఎం· ఓంకార్:– ముఖ్యమంత్రి గారికి విన్నవిస్తున్నాము· నేనలా కట్‌షాట్‌గా చెబుతున్నాను· మొదలు మా పాయింట్ వినండి·

శ్రీ కె· ప్రభకర రావు:–అక్టోబరు 1993 లో ···

శ్రీ ఎం· ఓంకార్:–ఉర్దూలో ఒక సామెత ఉంది·

ضابطہ کی تکمیل مگر کام تکمیل

కోట్లు ఉన్నాయి· కాని పని మాత్రం శూన్యం· ముఖ్యమంత్రి గారికి నేను విన్నవిస్తున్నాను· కుడి గట్టు, ఎడమ గట్టు కాలువలు రెండూ ఒకేసారి చేపడతామని ఆనాడు జరిగిన సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నాము· ముఖ్యమంత్రి చెన్నారెడ్డి గారు హామీ ఇచ్చారు· దీనికి భిన్నంగా కుడి గట్టు కాలువ చేపడితే ఎడమ గట్టు కాలువ అగిపోయింది· అప్పుడు తక్షణమే తీసుకుంటామన్నారు· జుల్మె అని, ఆగస్టు అని వాయిదాలు పెడుతూ వచ్చారు· మాకు తెలిసింది ఏమంటే ఆనాడు ఇంజనీర్లు మహానుభావులు ఆంధ్ర, తెలంగాణా ఫీలింగ్ తెచ్చి ఢిల్లీ వెళ్ళి శ్రీశైలం కుడి గట్టు కాలువ పొలిటికల్ ప్రాజెక్టు అవుతుందని దానికి సాధ్యం కాదని వాళ్ల బుర్రలోకి ఎక్కించారు· దానిని అప్పుడు బేస్ చేసి కూర్చున్నారు· ఆ తరువాత జరిగిన మొత్తం పరిమాణాలలో ఇవి· పి·ఏ·సి చైర్మన్‌గా ఉన్నప్పుడు అప్పటికి శ్రీశైలం ప్రాజెక్టు పని ఇంకా పూర్తి కాలేదు· రిజర్వాయర్ నిండ లేదు· ఎడమగట్టు కాలువ తవ్వాలనుకున్నప్పుడు నీరంగం ద్వారా పోవాలి· ప్రాజెక్టు నిండక ముందే నీళ్లు రాకముందే ఇప్పుడే చేయండి అంటే ఇంజనీర్లు కూడా అన్నారు· మాకు అధికారం ఉంటే మేము తప్పనిసరిగా చేస్తాము కాని ఇప్పుడు మా చేతిలో అధికారం లేదు· గవర్నమెంటు నిర్ణయం తీసుకోవాలన్నారు· పబ్లిక్ అకౌంట్సు కమిటీ రిపోర్టులో స్ట్రాంగ్ రికమెండేషన్ చేశాము· దానిని పట్టించుకోలేదు· ఆ రోజు నుంచీ ఈరోజు వరకూ జల సంఘం వారితో మాట్లాడాము, వారితో మాట్లాడాము, వీరితో మాట్లాడాము అని మీరు చెప్పే కారణాలు కుడి గట్టు కాలువ కోసం ఎందుకు రాలేదు? కుడి గట్టు కాలువకు లేని అభ్యంతరాలు ఎడమ గట్టు కాలువకు ఎందుకు వస్తున్నాయి? ఇప్పుడు అన్ని ప్రశ్నలే సర్‌ప్లస్ వాటరా లేక అస్యూర్డ్ వాటర్ కావాలా, ఇదికావాలా, అది కావాలా అన్న తతంగం మొత్తం తేవాలంటే లూజ్ సాయిలా, హార్డ్ సాయిలా ఈ విషయాలన్ని చెబుతున్నారు· నేను ముఖ్యమంత్రి గారిని కోరేది ఒక్కటే· టన్నెల్ ద్వారానే దీనికి నీళ్లు ఇవ్వడం కోసం గవర్నమెంటు ఒకసారి కమిట్ అయ్యింది· సాధ్యంఅవుతుంది· ఈనాడు టెక్నాలజీ అభివృద్ధి అయ్యాక టన్నెల్ ద్వారా తీసుకోలేదనే దానికి వీలు లేదు· ఆ పరిస్థితి లేనే లేదు· కాబట్టి రు· 4 కోట్లా, 5 కోట్లా ఎంతయినా కావచ్చు· ఎక్కువ కావచ్చు· తక్కువ కావచ్చు· పొలిటికల్ డెసిషన్ తీసుకుని ముందుకు సాగాలి తప్ప టెక్నికల్‌గా కంప్లీట్ చేసి పై నుంచీ పర్మిషన్ తీసుకు వచ్చి కంప్లీట్ చేస్తామంటే అయ్యే పని కాదు· ఈ పని చేయకపోతే ఆంధ్ర, తెలంగాణా ఫీలింగు అపడం ఎవరి నుంచీ కాదు· సమైక్యత కోసం నిలబడ్డ వాళ్లం కూడా ఏమీ మాట్లాడలేని దుస్థితిలో ఇప్పటికే పడివోతున్నాము· ఏమీ చేస్తారో ఖచ్చితంగా చెప్పండి· మాకు టెక్నికాలిటీస్ అక్కరలేదు· ఏమీ నిర్ణయం తీసుకున్నారో తప్పకుండా చెప్పండి·

శ్రీ సివాచ్· విద్యాసాగర రావు:– అధ్యక్షా, ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను ఈసమస్య ఎన్నో సార్లు వచ్చింది· గత 8 సంవత్సరాలుగా శాసన సభలో ప్రతి సంవత్సరం అజెండాలో ఉంటోంది· మళ్ళీ ఈ సమస్య ఉత్పన్నం కాకుండా ఉండాలంటే ముఖ్యమంత్రి గారు వారి కమిట్‌మెంట్ ఉంది· కాదనడం లేదు· వారికి సదుద్దేశ్యం ఉంది· కాని సమస్య ఆవిధంగా వస్తున్నది· టన్నెల్ అన్నది ఒక నిర్ణయం చేసుకున్నారు· అయిన తరువాత టెక్నికల్ ఫిజిబిలిటీ ఉన్నదా, లేదా అని ఆలోచిస్తున్నారు·ఆర్ బి సి కి గతంలో ఎన్నోసార్లు శాసన సభలో హామీలు ఏవిధంగా ఇచ్చారంటే ఆర్ బి సి కి ఏ విధంగా ముందుకు పోయామో, అప్పుడు ప్రారంభించిన విషయం కాబట్టి ఇప్పుడు లెఫ్ట్ కెనాల్‌కి కూడా అదే విధంగా పోతామన్నారు· తెలుగు గంగకు పర్మిషన్ ఉన్నా, లేకున్నా యదేచ్ఛగా తీసుకు పోయాము· అదే విధంగా దీనిలో కూడా తీసుకు పోవచ్చు· ఇందులో ఒక ముఖ్య విషయం శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్‌కు సర్‌ప్లస్ వాటర్ తీసుకుపోయే దానికి అవకాశం ఉంటుంది· రిజర్వాయర్స్ వుయ్ కెన్ కన్‌స్ట్రక్ట్ కాబట్టి తీసుకుపోయే దానికి అవకాశం ఉంటుంది· 30 టి· ఎం· సి నికర జలాలు కేటాయించవలసిన అవసరం ఉంది· నికర జలాలు లేకుండా టన్నెల్స్ తీసుకుపోవడానికి వీలు లేదు· ఎందుకంటే ఆకాశంలో నీళ్ళను స్టోర్ చేయలేము· రైట్ కెనాల్‌కు ఆ బాధ లేదు· సర్‌ప్లస్ ఫ్లడ్స్ ఉన్నా సరిపోతుంది· నికర జలాలు మీరంతా చెప్పినట్లు రిజర్వాయర్లు నిర్మాణం తీసుకున్నాము కాబట్టి ఫ్లడ్ 11·50
ఫ్లో ఉన్నప్పుడు రిజర్వాయర్లో నీటిని నింపుకోవచ్చు· కాని లేఫ్ట్‌లో అస్యూర్డ్ వాటర్ ఉంటే ఉ·
శ్రీశైలం టన్నెల్ ద్వారా మీరు తీసుకుపోవడానికి ఇంత ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర జల సంఘాన్ని నమ్మించవలసిన అవసరం ఉంది· ఆర్·బి·సి కి చాలా స్పష్టంగా చెప్పారు· 19 టి·ఎం·సి· లు ఎట్లా వస్తుందంటే రీజనరేషన్ ఆఫ్ దివాటర్, పోలవరం డ్రెవర్షన్‌లో 10 టి·ఎం·సి లు అప్పుడు ఇస్తాము అందులో కూడా ఇప్పుడే తీసుకోవచ్చన్న విషయం చెబితే దానికి కన్విన్స్ అయిపోయి క్లియరెన్స్ ఇచ్చారు· మరి 30 టి·ఎం·సి లకు ఏ విధంగా కన్విన్స్ చేస్తారు? మీగతా పోలవరం నుంచే ఇస్తారా, ఎట్లా ఇస్తారు? రాఘవ రెడ్డి గారు చెప్పారు· 10 టి·ఎం·సి లు ఆల్ రెడీ ఉంది·

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

(బెల్)

మీరు వస్తూనే బెల్ కొడితే ఎట్లా సర్?

మిస్టర్ స్పీకర్:– వాట్ ఐ మీన్ టు సే – మీరు ఈ క్వశ్చన్ ఇట్లాగే జాగరం చేస్తే 3, 4 గంటలు తీసుకుంటే సమాధనం వస్తుందన్న నమ్మకం ఉంటే సరే· మీరు చెప్పేదంతా అయిపోయింది· ఐడియా ఇవ్వండి· మరి నేను వస్తూనే బెల్ కొట్టిక ఏమీ చేయాలి?

శ్రీ ఎన్· రాఘవ రెడ్డి:– సమాధానం రానివ్వండి· మీరు ఇక్కడ ఉన్నప్పుడు కూడా శ్రీశైలం ఎడమగట్టు కాలువ గురించి ఎన్నో సార్లు వచ్చింది· ఇప్పుడు అక్కడ ఉండి అలా చెబితే ఎలా? మరి సమస్యకు పరిష్కారం ఎక్కడ నుంచే రావాలి?

శ్రీ సివాచ్· విద్యాసాగరరావు:– ఫారెన్ ఎక్స్చేంజ్ గురించి లేకపోతే వాటర్ గురించి మన ప్రభుత్వం ఏమి వ్యవహారం చేస్తున్నది· 6 సంవత్సరాలు మిగిలి ఉంది· 6 సంవత్సరాల తరువాత నీరు ఉపయోగించుకునే అవకాశంలేదు· 6 సంవత్సరాలలో కూడా ఈ సంవత్సరం వోయింది·

మిష్టర్ స్పీకర్:– రాఘవరెడ్డిగారు చెప్పిన దానితో నేను అగ్రీ అవుతాను· ఇది 10 సంవత్సరాలనుంచే ఉన్న జటిలమయిన సమస్య· ఇంకో రెండు గంటలు మాట్లాడితే తెలుతుందా?

శ్రీ సివాచ్· విద్యాసాగరరావు:– ఇవన్నీ చాలా సమస్యలున్నాయి· అభ్యంతరకరమయిన విషయాలున్నాయి· త్వరలో ఇవన్నీ పరిష్కారం కావాలంటే ముఖ్యమంత్రిగారిని టైం అడిగి రెండు నిమిషాలు మాట్లాడి····

మిష్టర్ స్పీకర్:– ఒక ప్రక్క వొలిటికల్ డెసిషన్ అంటారు ఒక దిక్కు రెండు నిముషాలు మాట్లాడాలి అంటారు· మీరు కూర్చోండి·

శ్రీ సివాచ్· విద్యాసాగరరావు:– ఇవన్నీ అనుమానాలకు దాని తీస్తున్నాయి· కాబట్టి ఫారెన్ ఎక్స్ఛేంజ్ క్లియరెన్స్ అయినా సెంట్రల్ వాటర్ కమీషన్ అయినా ఇన్ని టి·ఎం·సి·ల వాటర్ ఇస్తామని కానీ ఇన్ని కోట్లు ఇస్తున్నామని కాని, టనెల్ పర్మనెంట్ చేస్తున్నామని కాని ప్రభుత్వం చెప్పే పరిస్థితిలో లేదు· కనీసం ఇక్కడ ఉన్న దానిని బట్టి మిగతా దానిని బట్టి చేస్తే· ముఖ్యమంత్రిగారికి మనవి చేసేది ఉన్నత స్థాయి అధికారులతో కాని అన్ని పార్టీల నాయకులతో కాని సమావేశం ఏర్పరచండి· నిర్ణయంచేసి దానిని చేయండి· 10 సంవత్సరాలుగా జరిగిన వొరపాట్లు ఏమిటని కాదు ఫైనల్‌గా నల్గొండజిల్లా ప్రజలకు అభయం ఇవ్వండి· ఇవన్ని కూర్చుంటేనే అర్థం అవుతాయి· ముఖ్యమంత్రిగారు వెంటనే నిర్ణయం తీసుకోండి· మళ్లీ మళ్లీ ప్రశ్నలు వేస్తే ఇంకొక సంవత్సరం గడచి వోతుంది· కోట్ల రూపాయలు ఇప్పటికే ఖర్చు పెట్టాము· వెంటనే ఉన్నత స్థాయి కమిటీని వేయండి·

మిష్టర్ స్పీకర్:– మీరు కూర్చోండి· అయన చెబుతారు·

శ్రీ కె· విజయభాస్కరరెడ్డి:– ఉన్నత స్థాయి ఉద్యోగస్తులతో అంతా జరిగివోయి చాలా రోజులయింది· నిర్ణయాలు తీసుకున్నాము· దానికి ఏదయినా కాని చేసి తీరాలనే ప్రయత్నంతో వచ్చింది· పర్యావరణ క్లియరెన్సు ఇచ్చారు· టనెల్ గురించి వివాదంలేదు· టనెల్ ఫైనల్టైజ్ అయివోయింది· టనెల్ చేయడానికి ఎక్స్పర్ట్ కమిటీపెట్టి టెండర్స్ పిలిచాము· అంతేకాని ఫిజిబిలిటీ అవునా కాదా అన్న విషయం కాదు· ఇది నిర్ణయం ఎప్పుడో జరిగింది· టనెల్ తవ్వడానికి ఏ విధంగా తవ్వాలని కూడా పర్యావరణం కూడా క్లియరెన్సు ఉంది· టైగర్ ప్రాజెక్టు ఉందని అడ్డుకున్నారు· 3 వేల అడుగుల క్రింద వోతుంది కాబట్టి టనెల్ ఇబ్బంది కాదని వాళ్లను ఒప్పించాము· వాళ్లను రప్పించి చూపించాము· టనెల్ డెసిషన్ అయివోయింది· ఎప్పుడో ఎక్స్పర్ట్ కమిటీ అందరూ కలసి నిర్ణయం కేసుకున్నారు· నీళ్లు ఉన్నాయని కాని లేవని కాని ఇబ్బంది లేదు· ఈ ప్రభుత్వం ఎడమ కాలువ తవ్వడానికి నిర్ణయించింది· త్వరలో వేస్తాము· దానికి కూడా చర్యలు మేము చాలా

తీసుకున్నాము· తీసుకోబోతున్నాము· నేను మళ్లీ చెబుతున్నాను· దాదాపు 3 సంవత్సరాలలో అవుతుంది· కాలువ పూర్తి అయ్యే దానికి మూడు సంవత్సరాలు రెండూ ఒకేసారి అయ్యే విధంగా చేయడానికి ప్రభుత్వం నిర్ణయించుకుంది· దయచేసి దీనిని ప్రాంతీయ తత్వాలతో రెచ్చ గొట్టే దానికి ఉపయోగించవద్దు· స్టేట్ సమగ్రతను కాపాడడానికి రెండు సార్లు ఉద్యమం వస్తే మేము చేసిన త్యాగం బహుశా మర్చిపోరనుకుంటా· ఒకసారి పదవులు వొగొట్టుకున్నాము· రెండవ సారి ఉద్యమం వస్తే ఈ రాష్ట్రం ముక్కోటి ఆంధ్రులకు కావాలని కోరి సంపాదించుకున్నాము కాబట్టి మా కాంగ్రెసు సంస్థ ఇవన్ని నిర్వహించి బలపరచడానికి చర్యలు తీసుకుంటుంది· ప్రాంతీయ తత్వాలకు అవకాశం ఇవ్వవద్దు· మేము కూడా చూసేది వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కొరకు, రాష్ట్ర సమగ్రతే మాధ్యేయం అని చెబుతున్నాను· దానికి కావలసిన డబ్బు వరల్డ్ బ్యాంకు నుంచే లోన్స్ కేంద్ర ప్రభుత్వం నుంచే తెప్పిస్తాము· దయచేసి ప్రాంతీయ తత్వాలకు అవకాశం ఇవ్వవద్దు· ఇప్పుడు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టి త్వరలో ముగించడానికి నిర్ణయం తీసుకున్నాము·

శ్రీ ఎన్· రాఘవ రెడ్డి: ముఖ్యమంత్రి గారికి చేయాలనే పట్టుదల ఉంది· ఏళ్లతర బడి చేస్తున్నారు· 10 టి·ఎం·సి లు ఆఫ్‌రెడీ కేటాయించారు· బచావత్ అవార్డు ప్రకారం నాగార్జున సాగర్ ఎడమ కాలువ క్రింద ఉన్న లిఫ్ట్ కనుక దీనిలో కవర్ అవుతాయి· ఆ వాటర్ ఇప్పుడు ఉపయోగించగలుగుతామన్న ఆలోచన షీరికి లేకపోతే వీళ్లు ఎట్లా చూపిస్తున్నారో నాకు అర్థం కాలేదు· 10 టి·ఎం·సి లు చూపించలేని, తెమ్చుకోలేని దశలో ఉన్నాము· 1991లో టన్నెల్ నిర్ణయం చేశాము· రేపటికి 1994 కూడా వస్తున్నది· 4 సంవత్సరాల నుంచి ఏమీ చేశామంటే ఆలోచిస్తూనే ఉన్నాము· టెండర్స్ పిలుస్తున్నాము అన్నారు· టెండర్స్ పిలవడానికి ఏడాది పట్టింది· టెండర్ ఫైనల్ కాలేదు·

మిస్టర్ స్పీకర్: ముఖ్యమంత్రి గారు స్పందించి అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పిన తరువాత మళ్లీ ఒకసారి మాడవలసిన అవసరం ఉంది·

శ్రీ ఎన్· రాఘవ రెడ్డి: స్టేట్ సమ్మైక్యత ఉండాలి· వారి కంటే ఎక్కువ త్యాగం చేశాము· అన్ని విజయభాస్కర రెడ్డి గారికి తెలుసు· తన్నులు తిన్నాము· గుద్దులు పడ్డాము· ఆ వాదం వస్తుంటే మాకు బాధ కలుగుతోంది· సపరేట్ అన్న పదం వస్తుంటే మాకు చాలా బాధ కలుగుతోంది· ఎన్నాళ్లో కష్టపడి సాధించాము· స్టేట్ సమ్మైక్యతకు భిన్నంగా అవుతుందేమో, నష్టం కలుగుతుందేమానన్న భావనకు బాధపడుతున్నాము· ఎన్నో సార్లు ప్రాంతీయ వాదనలు రాకుండా చేయమని చెబుతున్నాము తప్ప రెచ్చగొట్టే వాళ్లం కాదు·

మిస్టర్ స్పీకర్: కాదు కాని వారు కూడా సమయం తీసుకుని ఇస్తాము అన్నారు·

శ్రీ ఎన్· రాఘవ రెడ్డి: ఇట్లాంటి చర్యలు వేసి చిమ్ము పెడతారా? చేయకుండా చూడండి·

మిస్టర్ స్పీకర్: ఇక ముందు రానివ్వకుండా మాడవలసిన అవసరం ఉంది·

శ్రీ కె· ప్రభాకర రావు:–రాఘవ రెడ్డి గారు పెద్దలు ఎప్పుడయినా ఎవరయినా సెక్షలోకి వెళితే తప్పని మందలించే వారు· అటువంటి వారు నిన్న కోప్పడి ఉద్రేకంలో అంతా ఏదో అన్నారు· అందుకని గతంలో జరిగిన విషయాలు అన్ని వివరంగా చెప్పడానికి ప్రయత్నం చేశాను తప్ప లేకపోతే ఇంతశ్రమ తీసుకుని ఇన్‌ఫర్మేషన్ తీసుకు రావలసిన అవసరం ఉండదు· రాముడు కబ్జా కొబ్జా తెచ్చే అన్న విధంగా చెప్పేవాడిని· ఆ పని నేను చేయలేదు· ఐ మస్ట్ డూ మై డ్యూటీ, సిన్సియర్లీ· అందుకే చెప్పాను·

మిస్టర్ స్పీకర్:–ఎస్· ఎన్· క్యు నెం 9146 – x· x

శ్రీ ఎ· ధర్మారావు:– రాత్రి అంతా వాడావుడి పడి తెప్పించిన సమాచారం· సర్వీస్ మ్యాటర్స్‌కు సంబంధించినది· కొన్ని టెక్నికల్ టర్మ్స్ ఉన్నాయి· అందుకని ఇంగ్లీషులో చదువుతాను·

శ్రీ ఎస్· రాఘవ రెడ్డి:–ప్రతి సారి అభ్యంతరం చెబుతున్నా అలాగే చేస్తున్నారు· ఇదేమో నాకు అర్థం కావడం లేదు·

శ్రీ ఎ· ధర్మారావు:–తెలుగులో కూడా అన్నరుంది· అయినా రాఘవ రెడ్డి గారికి అటు నుంచి ఇంగ్లీషు మాట్లాడుతుంటే అభ్యంతరం ఉండదు కానీ ఇటు నుంచి మాట్లాడుతుంటే వస్తుంది·

శ్రీ ఎస్· రాఘవ రెడ్డి:– మనది ఆంధ్ర దేశం· అటు ఇష్టం· ఇటు ఇష్టం అని కాదు· ఇక్కడ ఇష్టా ఇష్టాల ప్రశ్న లేదు· ఏదయినే మీరు ఆర్డరు వేశారో దానిని మీరే పాటించకపోతే ఎలా?

శ్రీ సివిఎస్· విద్యాసాగర రావు:–రాఘవ రెడ్డి గారు ప్రతిసారి అభ్యంతరం తెలియ చేస్తున్నారు· మీరు కూడా తెలుగులోకి మారండి· లేకపోతే వారికి ఇంగ్లీషు నేర్పండి·

శ్రీ ఎ· ధర్మారావు:– వారికి ఇంగ్లీషు బాగా వచ్చు· రాదని కాదు· రాఘవ రెడ్డి గారు నిన్న అశోకగజపతి రాజు ఇంగ్లీషు మాట్లాడుతుంటే అభ్యంతరం చెప్పలేదే?

శ్రీ ఎస్· రాఘవ రెడ్డి:– వారికి తెలుగు రాదు· అయినా అప్పుడప్పుడూ మాట్లాడుతూనే ఉంటారు· మేరు తెలుగు వారు· మేరెందుకు మాట్లాడ్డం? మస్కతి గారు మాట్లాడితే అర్థం ఉంది· ఆయనను తప్పు పట్టం· మేరెందుకు?

శ్రీ ఎ· ధర్మారావు:–ఇందులో కొన్ని టెక్నికల్ వర్డ్స్ ఉన్నాయి· కనుక చదవు తున్నాను·

Short Notice Question

National Promotions in Police Department.

70-A.

S.N.Q.No: 9164-K Sarvasri P. Nageswara Rao and C. Vittal Reddy:- Will the Minister for Home, Jails and Fire Services be pleased to State:

a) why Mr. A Gopala Reddy was given privilege of notional date by Dy. Inspector General concerned including his name in the 'C' list with notional date of 20.1.77, when the Government has rejected vide G.O.Ms.No. 538/84. Subsequently why his batchmates and seniors have allowed to claim lakhs of rupees monetary benefits as Inspectors and SDPOs. How many G.Os were issued in favour of them and why;

b) how much public money were drawn by how many police officers out of the impugned G.Os issued by the Government who is responsbile to invoke such G.Os. Is the Officer rank of DIG is competent to issue orders for drawal of monetary benefits and assigning notional seniority date;

c) what action is proposed on the judgement and directions given on 5.3.1993 by A.P.A.T. about the impugned G.O.MS No. 323/610/90, 579/91, 295/93 and 18/92. Steps taken after quashing the said G.Os by APAT. Why the directions of APAT were not implemented and seniors were not promoted;

d) after receiving stay order on promotions from the APAT how many Inspectors were promoted by the Government who were rejected by the D.P.C. When D.P.C. rejected their cases on what basis they were promoted as D.Ss.P.?

Sri A. Dharma Rao:-

a) Sri A. Gopala Reddy, Sub-Inspector of Police of 1968 batch was originally allotted to Warangal Range. He was included in the 'C' list of Sub-Inspectors of Police fit to act as Inspectors of Police of the year 1975 of Warangal Range and he was working as a Circle Inspector of Police in Nalgonda, Dist. of Warangal Range, As per the Presidential Order 1975, due to introduction of Six Point Formula, Nalgonda District was detached from Warangal Range and was tagged on to Hyderabad Range. The batchmates and seniors of Sri Gopala Reddy were not promoted as Inspectors of Police in Hyderabad Range. Since Sri A. Gopala Reddy, being a junior, continued to function as Circle Inspector in Hyderabad Range, his seniors and batchmates represented to the Government alleging discrimination and requested to give them seniority over Sri A. Gopala Reddy. Accordingly, the representations were considered by the Government and issue Orders in G.O.Ms.No.323, Home (Pol.E) Dept. dt. 9.5.1990 approving fresh 'C' lists for the years 1977, 1978 and 1979 (containing 96 persons) showing the name of Sri Gopal Reddy at Sl.No. 90 below his seniors. Thus while regularising the services of Inspectors, the date of promotion of Sri A. Gopal Reddy, i.e.

20.1.1977 was maintained. Therefore, he was not given any notional date of promotion. Since Sri A. Gopala Reddy was allowed to retain the original date of promotion 20.1.1977, 58 of his seniors were given the same date of seniority notionally and remained senior to him and the remaining 31 officers who were already promoted remained senior to Sri A. Gopala Reddy, Subsequently, the following G.Os. were issued:

1. G.O. Ms.No. 579, Home (Pol.E) Deptt. dt. 3.10.1991 containing 20 members.

2. G.O.Ms. No. 18, Home (Pol.E) Deptt. dt. 7.1.92, containing 31 members.

b) Based on Government orders, the Deputy Inspector General of Police, Hyderabad Range, fixed the notional dates of seniority. He is the appointing authority to the post of Inspector of Police. The monetary benefits were drawn and paid to the officers by the concerned Superintendent of Police, under Fundemental Rule 26. An amount of Rs.7,44,744-/ was drawn by 19 officers out of 78. The particulars regarding the arrears drawn by the remaining 59 officers are awaited from the Superintendents of Police concerned.

c) As per the directions of the Andhra Pradesh Administrative Tribunal dated 5.3.1993, seniority lists were prepared for the six zones of the State and communicated to the individuals for objections if any from them and they are awaited, The A.P.A.T. has also granted time upto the end of - January, 1994 to complete the process and publish the final seniority list of Inspectors of Police.

d) After receipt of stay orders of the Andhra Pradesh Administrative Tribunal dated 20.2.1992, no Departmental Promotion Committee met for preparation of panel for Deputy Superintendents of Police. However, six Inspectors of Police who were overlooked for inclusion in the earliar panel of 1990 were promoted by the Government as the Government are competent to do so. These Inspectors are far seniors to the petitioners in O.A. No. 1009/92 and belong to the earlier panels.

లేదండి శ్రీ పి. నాగేశ్వర రావు: అధ్యక్షా నేనేమి సి.ఎం. రావాలని డిమాండ్ చేయడం లేదండి. కాని ధర్మారావు గారినే డిమాండ్ చేస్తున్నాను ఎందుకుంటే ప్రమోషన్ విషయంలో. అందులోనూ హోమ్ డిపార్ట్‌మెంట్‌లో ఇర్‌గ్యులారిటీస్ జరిగాయి. తద్వారా ప్రభుత్వ ఫండ్స్‌ను మిస్‌యూజ్ చేశారు. ఈ రెండు విషయాలు ఇందులో ఉన్నాయి. స్పెట్ ఎక్స్‌చెకర్‌కు ఇందులో నష్టం వచ్చింది. ఒక తప్పు చేసిన తరువాత అనేక తప్పులు వారు చేస్తూ వచ్చారు. ఫస్ట్ మిస్టేక్ వాజ్ కమిటెడ్. గోపాల్‌రెడ్డికి మేము ఏమి నోషనల్ ప్రమోషన్ ఇవ్వలేదని వారు అంటున్నారు. నల్గొండ జిల్లాకు వచ్చాడు అని, ఇప్పుడు వరంగల్ జోన్ అని అంటున్నారు. ఆయన ఆప్షన్ తీసుకొన్నాడు. వరంగల్ జోన్ నుండి ఈ జోన్‌కు ఆప్షన్ తీసుకొన్నాడు. ఆప్షన్ తీసుకొన్న వాళ్ళు సీనియార్టీ లిస్టులో లాస్ట్‌లో

ఉంటారు..... నేను చట్టం ప్రకారంగానే చెప్పుతున్నాను. చట్టం విరుద్ధంగా ఏమి మాట్లాడినా మీరు రూలింగ్ ఇవ్వండి బయటకు పోతాం. సీనియారిటీ మేయిన్‌టేయిన్ చేయడంలో విఫలంకావడం వల్ల, ఈ తప్పులు అన్నీ చేస్తూ వచ్చారు. ఆయన అప్లికేషన్ పెట్టుకొంటే, దానికి ప్రభుత్వం ఒక జీ.వో. ఎం.ఎస్. నంబరు 538/84 ఇచ్చింది. తద్వారా, They have rejected the apllication of that particular gentleman. నా క్వశ్చన్‌లోనే ఉంది. దానికి ఆన్సర్ ఇవ్వలేదు. ఒక జీ.వో. ఇస్తూ ఆయన రిక్వాస్ట్‌ను టర్న్ అవుట్ చేసిన తరువాత Who are they to give promotion, Sir? అందుకనే వారి ఆన్సర్‌లో ఎమన్నారండి. Since A. Gopal Reddy, being a junior, continued to function as C.I. in Hyderabad Range his seniors and batchmates represented, to the Government alleging discrimination and requested to give them seniority over Mr. Gopal Reddy. Sir, this is the request Accordingly the representations wee considered by the Government and issued orders in G.O.Ms. 323.. అంటే సార్, జూనియర్ అయిన వానికి ప్రమోషన్ ఇవ్వడం వల్ల సీనియర్స్ అంతా ఇబ్బంది పడి రిప్రజాంటీ చేయడం వల్ల మళ్లీ వారందర్నీ కన్సిడర్ చేయవలసి వచ్చింది.

Mr. Speaker: The matter is very much concerned to services..

శ్రీ పి. నాగేశ్వర రావు: వెరీ పర్టినెంటీ సార్. అవసరమయితే ఇందులో సభా సంఘాన్ని వేయాలండి. కోటి రూపాయిలు దుర్వినియోగం వరిగింది.... Let me complete it, Sir.. I am not yielding..*My attention should not be disturbed at this point.

(Interruption)

నేను వదిలిన తరువాత వారిని ఇంటర్‌వీన్ కానివ్వండి. This is a very very pertinent question to be answered by the Government. I do'nt want to be diverted..

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి: సార్ నా మాట వింటే భువ్వాడగారు, కూడ ఒప్పుకొంటారు. శాసనసభలో ఏ అంశం చర్చించవచ్చునో, ఏది చర్చించకూడదో అనే విషయం వారందరికీ బాగా తెలుసు. ఒక సబ్జక్ట్ ఇన్‌స్పెక్టరు ప్రమోషన్ విషం గాని, సీనియారిటీ విషయంగాని, అవి అన్నీ అడ్మిన్‌స్ట్రేటివ్ మ్యాటర్స్. Can these be discussed on the floor of the House? Where are we going? Let us not reduced this Assembly to a mockery...

మిస్టర్ స్పీకర్: అవి అన్నీ సర్వీసు మ్యాటర్స్· ఏమైన వారికి నోటీసుకు తీసుకొని వచ్చి, యాక్షన్ తీసుకోమని చెప్పండి· సమరసింహారెడ్డి చెప్పింది నూటికి నూటపది శాతం కరక్టు .

శ్రీ పి· నాగేశ్వర రావు: నేను ఆఫీసరు పేరు ఎత్తకుండా చెప్పుతానండి· An amount of Rs. 7,44,744/-... Sir, irregular promotions were issued thereby financial implications to a tune of Rs. 1 crores were involved.

మిస్టర్ స్పీకర్: కోర్స్ ఆఫ్ లా ఈ డ్ దేర్· I have noted it..

శ్రీ పి· నాగేశ్వర రావు:–వారి రిప్లయి చూడండి··· An amount of Rs. 7,44,444/- was drawn by 19 officers out of 78. The particulars regarding the arrears drawn by the remaining 59 officers are awaited from the Superintendents of Police.

మిస్టర్ స్పీకర్:–కాని సర్వీస్ మ్యాటర్స్‌ను ఈ విధంగా కాకుండా, ఏమి యాక్షన్ తీసుకోవాలో చెప్పండి·

శ్రీ పి· నాగేశ్వర రావు: మేము చెప్పుతున్నాం· ప్రమోషన్ విషయంలో ఇర్రిగ్యులరిటీ జరిగింది· They have drawn the amount to tune of Rs. 1 crores.. ఎక్సెస్ డ్రా జరిగింది· వారు కాదంటే, నేను రుజువు చేయడానికి సిద్ధంగా ఉన్నాను· సభా సంఘాన్ని వేయమని కోరుతున్నాను·

Sri D.K. Samarasimha Reddy:–Sir, I am on a point of order..

Sri P. Nageswara Rao: Let me complete....

12·10 మ· మిస్టర్ స్పీకర్:–సర్వీస్ మేటర్ ఇంతకన్నా డిస్కస్ చేయకండి· This should not have been admitted in short notice. You wanted to high light some grievance. Now I have followed it.

శ్రీ పి· నాగేశ్వర రావు:–ట్రిబ్యునల్ సే యిస్తే ఆ తర్వాత 6గురు పోలీసు అధికార్లకు ప్రమోషన్ యిచ్చారు· Is it not irregular.

శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు:–చాలా మినిస్టరు గారు మాకు జవాబు యిచ్చారు· ఆ జవాబు ఆధారంగానే మాట్లాడుతున్నాం·

(అంతరాయం)

Sri D.K. Samarasimha Reddy:-Sir, I wanted to place before you my point of view. The discussions in this House are the collective responsibility of every one of us. Sir, now they are reducing it to a mockery...

You cannot discuss everything here.

Sri P. Nageswara Rao:- Sir, he has to withdraw it. I am very particular about it.

Sri D.K. Samarasimha Reddy:- I am not going to withdraw. You are reducing it to a mockery...

Sri P. Nageswara Rao :- Sir, he has no business to interfere. He is not the Home Minister.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:- ప్రతి గుమాస్తా ప్రమోషను గురించి అసెంబ్లీలో పర్చిస్తారా?

మిస్టర్ స్పీకర్:- మీరు జవాబును ఎట్లా తీసుకోవాలో అట్లా తీసుకోండి. మీరు అర్థం చేసుకుంటారని వారలా జవాదీచ్చారు.

శ్రీ పి. నాగేశ్వర రావు: ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తెలియాలి. ఇర్రెగ్యులర్ ప్రమోషన్లు జరిగాయా లేదా? మన ఎక్స్‌చెకర్ దుర్వినియోగం అయిందా?

మిస్టర్ స్పీకర్:- దీని మీద డిస్కషన్ మంచిది కాదు.

Sri P. Nageswara Rao: Everything is being awaited. When Police wireless sets are being operated to get information within 24 hours. But the Seniority List was awaited for 9 months. Is it an answer to be given by the Police Department? ధర్మారావు గారంటే నాకు అత్యంత గౌరవం వుంది. You have to protect my rights Sir.

మిస్టర్ స్పీకర్:- ఇల్లీగల్ ప్రమోషన్లు యిచ్చారంటారు. దానికి ఎంత పెద్ద సమాధానం కావాలి?

శ్రీ పి. నాగేశ్వర రావు:- ఇల్లీగల్‌గా వున్నాయని వారే అంగీకరిస్తున్నారు.

శ్రీ ఏ· ధర్మారావు:– అధ్యక్షా, నన్ను సమాధానం చెప్పనివ్వండి· టెక్నికాలిటీస్ మీద మేము 'సప్రెస్' చేయాల్సిన అవసరం లేదు· ఈ క్వశ్చను అసలు టెక్నికల్‌గా అడ్మిట్ చేయాల్సింది కాదు· ఆఫీసులో మూడకుండా పెట్టినట్టు వుంది· అడ్మిట్ చేశారు కనుక సమాధానం యిస్తున్నాం· లేకపోతే అభ్యంతరాలకు అభ్యంతరాలకు అవకాశం వుంది· డౌట్స్ క్లియర్ చేస్తాను·

శ్రీ పి· నాగేశ్వరరావు:– ట్రిబ్యునల్ నుంచి యిచ్చాక 5 గురిని ప్రమోట్ చేశామన్నారు· సీనియారిటీ లిస్టు తయారుచేయమని తేదీ 5·3·93న ట్రిబ్యునల్ ఆర్డరు యిస్తే ఈ రోజు 29·12·93· అంటే 9 నెలలు అయినా సీనియారిటీ లిస్టు తయారుచేయలేదు· జూనియర్స్‌కి ప్రమోషన్ యివ్వడంవల్ల 15 మందికి రూ· 7 లక్షలు ఖర్చయింది· ఇంకా 58 మంది బిల్లు సబ్మిట్ కాలేదన్నారు· అవన్నీ కలిసి ఎన్ని రూపాయలు ఖర్చయ్యాయి? నోషనల్ ప్రమోషన్స్, అడ్వాన్సు జీతాలు డ్రా చేయడానికి అవకాశం వుందా?

శ్రీ సివాన్· విద్యాసాగరరావు:– సమరసింహారెడ్డిగారు చెప్పినట్టు దానిని విస్తృతంగా చర్చించాలని అనడం లేదు· ఒకసారి అడ్మిట్ అయింది· ఫ్యాక్టు వచ్చాయి· ఇటువంటివి పోలీసు డిపార్టుమెంటులో వుండటానికి వీలులేదు· నాకు బాధ అనిపించిందేమిటంటే శాసన సభలోనే ట్రైబ్యునల్ కోర్టులోను, సుప్రీం కోర్టులోను ఎక్కడా తీర్పు అమలుకాకపోతే చివరకు మేము దీనిని బెటపెడతామనే స్థితికి కొంతమంది ఆఫీసర్లు దిగజారేరంటే, ఆ పరిస్థితికి మనందరం బాధ్యతవహించాలి· ఆ డిపార్టుమెంటును రక్షించాలి· అందులో కొందరు ఎక్సప్లాయిట్ కాబోతున్నారు· అధికార్లలో అసంతృప్తి వుందని మీ దృష్టికి తేవాల్సిన అవసరం వుంది· గోపాలరెడ్డిగారి పేరు పేపర్లలో వచ్చింది· అసలు మీరీ విషయాలు ప్రెస్‌లోకి పోనివ్వకపోయినా నాకు అభ్యంతరం లేదు· రేపు ఆయన పోలీసు డిపార్టుమెంటు విడిచి పెట్టి రేపు రాజకీయాలలోకి వచ్చినా రాగలడు· అంత పబ్లిసిటీ వస్తోంది ఈవేళ· ఆ విషయంలో చేసింది ఇర్రెగ్యులర్ అని ట్రిబ్యునల్, ట్రైకోర్టు, సుప్రీం కోర్టులనుంచి వచ్చింది· దానిని ఆధారంగా తీసుకుని యింకా ఎన్నో తప్పులు చేశారు·

(అంతరాయం)

శ్రీ ఏ· ధర్మారావు:– నన్ను సమాధానం చెప్పనిస్తే అపోహలు వుండవు·

శ్రీ సివాన్· విద్యాసాగరరావు:– ట్రిబ్యునల్ నుంచి ట్రైకోర్టునుంచి సుప్రీం కోర్టు నుంచి ఆర్డర్సు వున్నాయి· వాటన్నిటినీ యిక్కడ మెన్షన్ చేయడం లేదు· భ్రష్టు పట్టి పోయిన డిపార్టుమెంటు గురించి మాట్లాడుతున్నాం·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– విద్యాసాగరరావుగారన్న దానిలో నాకు విశ్వాసం వుంది· సర్వీసులో కోర్టు తీర్పును ప్రభుత్వం ఎక్కడైనా ఉల్లంఘిస్తే షార్టు నోటీసులో ఒడగవచ్చు· కోర్టు యిచ్చినవి ప్రభుత్వం ఎన్ని అమలుపరిచింది, తీర్పు యిచ్చినవెన్ని?

ఎన్ని సుప్రీం కోర్టుకు పోయాయి యిటువంటికి అడగటం మంచిది· అంతేకాని ఎన్ని ఇండివిడ్యువల్ కేసుల్లో కానిస్టేబుల్స్‌కి ప్రమోషన్లు యిచ్చారు యిలాంటివి అడుగుతారా? ఇదా హౌస్‌లో డిస్కస్ చేసేది?

శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు:– సమరసింహారెడ్డి గారు హోం మినిస్టరు కావడానికి ఉబలాట పడుతున్నారులా వుంది· హాండ్లూమ్ వుండాం·

శ్రీ ఎ· ధర్మారావు:– నా రిప్లై వినండి· విన్నాక యింకా అనుమానాలు వుంటే అడగండి· You have raised very pertinent supplementeries. I have got the duty and responsibility and a right to reply.

శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు:– దీనిలో ఆర్డరు మేము చెప్పాం· ప్రమోషన్ల విషయంలో ఎంతోమంది సీనియర్సుకు అలస్యం చేశారు· డి·ఎస్·పి· ప్రమోషన్లు దీనివలన రాలేదు కొంత మందికి· వారిని అణగదొక్కారు· వాళ్లు తమ జూనియర్లకు 'శాల్యూట్' కొట్టే పరిస్థితి వుంటే శాంతిభద్రతలు ఎట్లా పరిరక్షిస్తారు? అనే బాధ కొంతమందికి వుంది· వాళ్లను మీరు అదుకోవాలి· రెండవది, శాఖపరంగా అరుసూత్రాల పధకాన్ని కానిస్టేబిల్ నుంచి డి·ఎస్·పి· వరకూ సవరించాలి·

ఈ సిక్స్ పాయింట్స్ ఫార్ములాలో వీలయితే ఏక్ వ్హెక్ ప్రమోషన్స్ మెయిన్‌టెయిన్ చెయాలని కోరుతున్నాను· ఈ సుప్రీంకోర్టులో ట్రాన్స్‌ఫర్ యాక్ట్ 85 ఉంది· దానిని రిట్రాస్పెక్టివ్‌గా సుప్రీంకోర్టు వేపట్టడం జరిగింది· దానికి లెజిస్లేషన్ కావలసి ఉంది· దానిని గురించి ప్రయత్నం చేయండి· మూడవది ఒక కోటి రూపాయల ఎరియర్స్, ఇప్పుడు వున్న ట్రిబ్యునల్ జడ్జిమెంట్ క్లియర్ చేస్తే ఈ ఎరియర్స్ వీరంతా తీసుకోవడం జరిగింది· ప్రమోషన్‌తో పాటు 50 వేలు, 70 వేలు తీసుకున్నారు· అది తప్పు అని చెప్పింది ట్రిబ్యునల్· మరి ఇదంతా వడ్డితో సహా రికవరీ చెయాలని నా సబ్మిషన్· ఇకహోం హౌస్ కమిటీ అని మిత్రులు నాగేశ్వర రావు గారు సూచించారు· హౌస్‌కమిటీలో రాజకీయ నాయకులు వెళ్లి పోలీసు డిపార్ట్‌మెంట్‌ను ఎంక్వయిరీ చేయడం మంచిపద్ధతి కాదు· ఉన్నతస్థాయి సంఘం ప్రమోషన్లలో అభిప్రాయభేదాలు ఏర్పడినందున రాష్ట్రప్రభుత్వానికి పోలీసు శాఖకు మధ్య అఘాతం ఏర్పడి అది శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో వ్హెఫల్యం చెందడానికి అవకాశం ఏర్పడినట్లవుతుంది· వ్హాలెవెల్ కమిటీ కానిస్టిట్యూట్ చేసి వచ్చిన భేదాలు తొలగిస్తే పోలీసు డిపార్ట్‌మెంట్‌ను పరిరక్షించిన వారవుతారు·

మిస్టర్ స్పీకర్:–ఉన్నతస్థాయి సంఘం అడిగారు చివరకు·

శ్రీ ఎ· ధర్మారావు:– ఉన్నతస్థాయి సంఘం అంటే డి·పి·సి· ఉంటుంది· అది తప్పుచేసిందనే ఈ ప్రశ్న వచ్చింది·

(అంతరాయం)

డిబేట్ రిప్లయి కాదు. ప్రశ్నకు సప్లిమెంటరీ అడగాలి కానీ డిబేట్ చేస్తే ఎట్లా?

శ్రీ జె.కె. రెడ్డి: అధ్యక్షా, జూనియర్స్‌కు ప్రమోషన్ యిచ్చినందువలన సీనియర్స్‌కు ఎఫెక్ట్ అయింది హైదరాబాదు రీజియన్‌లోనే కాదు. కర్నూలు రీజియన్‌లో కూడా ఇదేవిధంగా జరిగింది. ఇంకా రాష్ట్రంలో ఎక్కడెక్కడ జరిగాయో తెలీయదు. హైపవర్ కామిటీ వేయండి. విచారణ చేయండి. ప్రమోషన్లలో అన్యాయం జరుగుతోంది. దానిని అరికట్టండి.

మిస్టర్ స్పీకర్: ఈ సబ్జక్టు మీద డిస్కషన్ పనికిరాదు అనే విజ్ఞత మీకుండాలి. మాకు లేదు మేము డిస్కస్ చేస్తాము అని అంటే ఎవరూ చెప్పలేరు. ఇక ఇది మీకే వదిలిపెడుతున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు: ఇదేమీ డిబేట్ కాదు. లేనిది ఊహించుకొని డిస్కస్ చేస్తున్నారు. సమాధానం చెప్పనివ్వరు.

శ్రీ పి. నాగేశ్వర రావు: వారి అన్సర్‌ను దృష్టిలో పెట్టుకొని నేను మాట్లాడడం జరిగింది.

మిస్టర్ స్పీకర్: నాగేశ్వర రావు గారు అడిగారు. దానికి సమాధానం చెప్పనివ్వండి.

శ్రీ ఎ. ధర్మారావు: అన్సర్ కాదు. సప్లిమెంటరీ అడాగారు. దానికి సమాధానం చెప్పాలి.

Mr. Speaker : It should not be discussed like this Reddy Garu.

శ్రీ ఎ. ధర్మారావు: అధ్యక్షా, ఈ ప్రాబ్లం అంతా వరంగల్ రేంజ్‌లో వున్న గోపాల్ రెడ్డి అనే సబ్ ఇనస్పెక్టరు సిక్స్ పాయింట్స్ ఫార్ములా వచ్చిన తరువాత – నల్గొండ జిల్లా వరంగల్ రేంజ్‌లో వుంది. అయన సర్కిల్ ఇనస్పెక్టర్ లిస్ట్‌లో వున్నారు. వరంగల్ నుండి వచ్చినారు. ఇప్పుడు వున్న పోలీసు రేంజ్‌లేరు. సిక్స్ పాయింట్స్ ఫార్ములా వచ్చిన తరువాత వరంగల్ డిస్ట్రిక్ట్ హైదరాబాదు రేంజ్‌లో కలిపారు. అక్కడ వున్న సర్కిల్ ఇనస్పెక్టర్ పోస్టు రద్దు చేయకుండా ఆ పోస్టులో నల్గొండ జిల్లాకు వేయడం జరిగింది. నల్గొండ జిల్లాలో అయనకంటే సీనియర్స్ సబ్ ఇనస్పెక్టర్లుగా వుంటే మరి ఈయన ఆ రేంజ్‌లో సీనియరు ఈ రేంజ్‌లో జూనియరు. ఆయనకు అక్కడ సర్కిల్ ఇనస్పెక్టుకుగా ఇచ్చారు. ఆ రేంజ్‌లో జూనియర్స్ అయినందున ఆయనకంటే సీనియర్లు సబ్ ఇన్‌స్పెక్టర్లుగావుండిపోయారు ఆయన సర్కిల్ ఇనస్పెక్టరుగా వున్నారు. దానిమీద యాజిటేషన్ వచ్చింది. మమ్మలను కూడా సర్కిల్ ఇనస్పెక్టర్లుగా ప్రమోట్ చేయాలని యాజిటేట్ చేస్తున్నారు. ఈ గొడవ ఎందుకని అతను కూడా 1984 లో గవర్నమెంట్ రిజెక్ట్ చేసిన జి.వో 538, 1978 అని అంటున్నారు

నాగేశ్వర రావు గారు. అయితే, అయన ప్రమోషన్‌ను రిజెక్ట్ చేసూ, నన్ను వరంగల్ రేంజ్‌కి పంపండి. నాకు గొడవ ఎందుకు, నేను సర్కిల్ ఇనస్పెక్టరుగా మెయిన్‌టెయిన్ అవుతాను. ఆరేంజ్‌కి వెళితే డి.ఎస్.పి గా కూడా ప్రమోషన్ రావడానికి అవకాశాలున్నాయని అని ఆయన రెక్వెస్టుచేసూ, ప్రభుత్వానికి రాశారు. That request was turned down by the Government vide G.O.Ms. No. 538 of 1984. అందచేత తప్పనిసరిగా, నల్గొండ జిల్లాలో, హైదరాబాదు రేంజ్‌లోనే వుండవలసి వచ్చింది. అక్కడ సీనియారిటీ దెబ్బతిందని అందోళన చేస్తున్నందున గవర్నమెంట్ 1991 లో జి.వో. ఇస్యూచేసూ, అతనికంటే సీనియర్స్‌గా వున్నవాళ్ళకు సర్కిల్ ఇనస్పెక్టరు పోస్టులు యిసూ, అతని పొజీషన్‌ను కదిలించలేదు. అతనికంటే సీనియర్‌గా వున్న వాళ్ళందరికీ నోషనల్ ప్రమోషన్ ఇచ్చి, 1977, 78, 79 నుండి వర్తించేటట్లుగా ఆర్డర్స్ ఇంప్లిమెంట్ చేయడం, ఎరియర్స్ పే చేయడం జరిగింది. ఇది ట్రిబ్యునల్‌కు పోవడం వలన ఫర్థర్ ప్రొసీడింగ్స్‌కు అల్టిమేట్‌గా జి. వో. కూడా వేశారు. దానిని రద్దుచేసూ, సీనియారిటీ ప్రెష్‌గా ఫిక్స్‌చేయాలి, సేట్‌ట్వెడ్ చెయాలని ట్రిబ్యునల్ డైరెక్షన్స్ యిచ్చింది. డైరెక్షన్ కంప్లయి కావడానికి 1994 జనవరి 31 వరకు టైమ్ యిచ్చారు. దానిప్రకారం నోటీసులు ఇవ్వడం జరిగింది. ఇండివిడ్యువల్ అబ్జక్షన్స్ కాల్‌ఫర్ చేశారు. కొన్ని వచ్చాయి, కొన్ని రాలేదు. జనవరి 31 లోపల తప్పనిసరిగా కోర్టు డైరెక్షన్స్ ప్రకారం చేయడం జరుగుతుంది. ఒక కోటి రూపాయల ఎరియర్స్ అని అంటున్నారు గానీ కాదు. దీనిని నాకు నిన్ననే ఇచ్చారు ఈ ప్రశ్న. పర్ఫెక్యులర్స్ రాలేదు. 25 లక్షల రూపాయల వరకు ఎరియర్స్ ఇచ్చివుంటారని అంచనా వుంది. వివరాలు ఉన్నంత వరకు నేను తెలియజేశాను. 1 కోటి రూపాయలు కాదు.

అన్ని రెండర్స్‌కు కలిపి కోర్టు కొన్ని గ్రెడ్‌లెన్సు యిచ్చింది. దానిప్రకారం నోటీసులు ఇస్యూచేశాము. అబ్జక్షన్స్ కాల్‌ఫర్ చేశాము. రేపు 31 జనవరిలోపల లిస్ట్ ప్రిపేర్ అవుతుంది. ప్రిపేర్ చేసిన లిస్ట్ మళ్ళీ తమకు పంపాలని కోర్టువారు కోరారు. కోర్టులో ఈ మ్యాటర్ పెండింగ్‌లో వుంది కాబట్టి ఒక రకంగా సబ్ జుడీస్ కూడానూ. కాబట్టి ఇందులో గవర్నమెంట్ దురుద్దేశ్యంతో చేసింది లేదు. కోర్టు ఫ్రాడ్ చేసింది లేదు. లేకపోతే గోపాలరెడ్డి ఇన్‌ఫ్లుయెన్స్ చేయడం జరగలేదు. అక్కడ వున్న సర్కిల్ ఇనస్పెక్టర్లకు జూనియర్ అయివుండి, ఈ రేంజ్‌లోకి రావడం వలన ఆ సమస్యను పరిష్కరించడానికి ఈ విధంగా చేయడం జరిగింది. అది కరక్టు కాదని కోర్టు చెప్పింది. The Government is following the orders of the Court with all the sincerity. ఎరియర్స్ రికవర్ చేయడం కూడా జరుగుతుంది.

Mr. Speaker:- The matter is come to the stay order which you have asked. ఈ మ్యాటర్ సర్వీస్ మ్యాటరు. ఇటువంటిపి ఒక్కొసారి సరిగా మూడకపోవడం వలన ఎడ్మిట్ కావచ్చు. మరి పేరుతోనే కొన్ని ప్రమోషన్లు అన్నప్పుడు, దీనిమీద మరికొంత సమాచారం తెలుసుకొని మాట్లాడండి.

శ్రీ పి. నాగేశ్వర రావు :–వారు యిచ్చిన రిష్కయిల్‌లోనే..... After receipt of Stay Orders of the A.P. Administrative Tribunal in 1992, 6 Inspectors of Police were promoted. How can they do it Sir?

Sri A. Dharma Rao: I can submit a reply to his question also.

Sri P. Nageswara Rao: An amount of 71 lakhs and 44 thousand was drawn by 19 officers out of the total 78 Officers. You can imagine the amount drawn by the remaining 59 Officers. It is a 1.00 crore demage to Government Exchequer Sir.

శ్రీ ఎ· ధర్మారావు: అది కూడా చెబుతాను·

మిస్టర్ స్పీకర్: చెప్పనివ్వండి·

శ్రీ పి· నాగేశ్వర రావు: దీనికి అన్సర్ కావాలి సార్· అట్లాగే రిమెయినింగ్ 58 మంది ఆఫీసర్ల వివరాలు రాకుండా ఎంత అని చెబుతారు?

శ్రీ ఎ· ధర్మారావు: కరక్టుగా చెప్పలేము· సుమారుగా చెబుతాము గానీ కరక్టు వివరాలు ప్రస్తుతం లేవు·

శ్రీ పి· నాగేశ్వర రావు: సుమారు అనడం కుదరదు· కావాలంటే హైలెవెల్ కమిటీ వేయండి· ఎంక్వయిరీ వేయండి·

శ్రీ ఎ· ధర్మారావు: క్యాలిక్యులేషన్ వేస్తే సరిపోతుంది· దానికి ఎంక్వయిరీ ఎందుకండీ?

శ్రీ పి· నాగేశ్వర రావు: హౌస్ కమిటీ వేస్తే రాజకీయం అవుతుంది అనుకొంటే హయ్యర్ ఆఫీసర్‌తో ఎంక్వయిరీ వేయించండి· వరంగల్ నుండి వచ్చినతన్ని వెనక్కు పోతాను అంటే పోనివ్వడంలేదు·

మిస్టర్ స్పీకర్: నాగేశ్వర రావు గారూ, సబ్ జుడీస్ కానిదాని మీద, డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ అని మీరు అనేదాని మీద ఒప్పుకోవచ్చు·

శ్రీ పి· నాగేశ్వర రావు: ఆ డబ్బులు ఎట్లా రికవరీ చేస్తారో చెప్పండి·

Mr. Speaker: This question should not be taken much more.

శ్రీ పి· నాగేశ్వర రావు: వరంగల్ రేంజ్‌లో ఆయనకు ప్రమోషన్ వచ్చింది· వరంగల్ అదిలాబాద్, ఖమ్మం రేంజీలలో అయనకంటే సీనియర్‌గా వున్నవాళ్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లుగా వున్నారు· How he will be DSP.

మిసర్ స్పీకర్:- మీరు వినకుంటే ఎట్లా నాగేశ్వర రావు గారూ, మీరు అడిగిన అయన సమాధానం ఇచ్చారు కదా? 12·30 మ·

శ్రీ పి· నాగేశ్వర రావు:- నేను అందుకనే అడగుతున్నాను· చాలా ఇర్రెగ్యులారిటీస్ జరిగాయి·

మిస్టర్ స్పీకర్:- దాని మీద ఎంక్వరీ డిపార్ట్‌మెంట్ వారు చేస్తున్నారు కదా? దాన్ని మనం కమిటీ వేయాలంటే ఎట్లా?

శ్రీ పి· నాగేశ్వరరావు:-వారి నుంచి ఎమౌంట్ ఎట్లా రికవరీ చేస్తారో చెప్పమనండి· ప్రొవిజనల్ కమిటీ వేస్తారేమో చెప్పమనండి?

శ్రీ ఎ· ధర్మారావు: అధ్యక్షా, నాగేశ్వర రావు గారు పర్సిక్యూటరీగా ఒక ఇస్యూ రెయిజ్ చేశారు· కోర్టు స్టే ఇచ్చి, ప్రమోషన్లు ఆపమన్న తరువాత కూడా ఒక ఆరుగురిని ప్రమోట్ చేశారని· డిపార్ట్‌మెంట్ కమిటీని సెలక్షన్లు చేయనివ్వద్దని అన్నారు· వారు సెలక్టు చేసింది కాదు· ఈ డి·పి·సి· వారు లోగడ కోర్టు స్టే రాకముందు సెలక్షన్స్ చేసినదాంట్లో ఆరుగురికి టెక్నికల్ అబ్జెక్షన్స్ పెట్టారు· వారి సర్వీసెస్ క్లియర్ లేవనీ, ఇదనీ, ఏవో అబ్జెక్షన్స్ ఆరుగురి విషయంలో పెట్టి రిజక్టు చేశారు· ఆ రిజక్టు చేయబడిన ఆరుగురు గవర్నమెంటుకు అప్పీలు చేసుకున్నారు· లోగడ వీరి ప్రమోషన్లు డి·పి·సి· రిజక్టు చేయడం అన్యాయం, రీ-కన్‌సిడర్ చేయమని ప్రభుత్వానికి అప్పీలు పెట్టుకున్నారు· ఆ అప్పీలును గవర్నమెంటు ఎలా చేసింది· అంతే తప్ప, ఇది కోర్టు ఆర్డరును కాదని ప్రమోట్ చేసింది కాదు, గవర్నమెంటు పొరపాటు చేసింది కాదు·

(శ్రీ పి· నాగేశ్వర రావు లేచి మాట్లాడబోయారు)

మిస్టర్ స్పీకర్:- మీరు ఎప్పుడూ రెస్పెక్టు రారు· మీరు చెప్పిందే వినాలి అంటే సరి కాదు·

శ్రీ పి· నాగేశ్వర రావు:- మీరు క్లాలెవెల్ ఎంక్వైరీ వేస్తారా?

శ్రీ ఎ· ధర్మారావు:- ఆఫీసర్లకు ఇచ్చిన డబ్బు అది ఏదో చాటుగా ఇచ్చింది కాదు· It is under a G.O. --- after the calculation of the seniority. Now, according to the Court Order, it is found to be irregular.

మిస్టర్ స్పీకర్:– మీరు ఏ సబ్జక్టు మాటడ్డాలో మీకు తెలియదు విద్యాసాగర రావు గారూ· రేపు ఒక కాన్సెంబుల్ ప్రమోషన్‌కు నేను తెస్తే మీరు ఒప్పుకోవలసి ఉంటుంది· ఈ సభ ఎంతో ముందాగా పోతాకి· కాని అలా పోవడం లేదు· మీరు వారిని ఏడ్నైనా తప్పు జరిగితే ఎంక్వైరీ వేయమన్నారు కాని .....

శ్రీ ఎ· ధర్మారావు:– వారి పే నుంచీ రికవరీ చేస్తాము· లమ్‌సమ్ గా కాకపోయినా, వారి పే నుంచి రికవర్ చేస్తాము·

శ్రీ పి· నాగేశ్వర రావు:– ఇల్లీగల్ గా ఏడ్నైనా జరిగితే ఎంక్వైరీ చేయించ మనండి·

మిస్టర్ స్పీకర్:– ఈ సబ్జక్టు ఈ విధంగా రాకూడదు· ఒకవేళ ఏడ్నైనా ఇల్లీగల్‌గా జరిగితే, వారు ఎంక్వైరీ వేస్తారు·

శ్రీ ఎ· ధర్మారావు:– ఇల్లీగల్‌గా ఏమీ చెయ్యలేదు· అప్పటి జి·ఓ· ప్రకారమే చేశారు· కోర్టు అది కరెక్టు కాదని అన్నది కాబట్టి రికవర్ చేస్తారు·

దానికి క్లియర్ ఏమిటండీ? దాంట్లో అలోచించవలసింది ఇంకా ఏముంది? It is quite crystal clear.

మిస్టర్ స్పీకర్:– (శ్రీ పి· నాగేశ్వర రావు వైపు చూస్తూ) ఇందులో ఇల్లీగలిటీ ఏమిలేదు· The question of illegality is not there. The question of fraud is not there. On technical ground, the Court struck down the order. Action will follow. Where is the necessity for further enquiry?

శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు:– అధ్యక్షా, ఇర్రెగ్యులారిటీ ఉంటే ఎంక్వైరీ చేయాలి అన్నారు· ఇపుడు ధర్మారావు గారు జి·ఓ· ప్రకారమే డబ్బులు ఇచ్చారు అన్నారు· జి·ఓ·ని ఫెనాన్సు కాన్‌కరెన్సు ఉందా అని అడుగుతున్నాను· మీరు ఇర్రెస్పాన్సిబుల్‌గా ఒక జి·ఓ· ఇస్తే, కోర్టు దానిని కొట్టివేస్తే.....

(అంతరాయం)

ధర్మారావు గారు సమర్థవంతంగా నిర్వహించాలి· అంటే, ఇవి అన్నీ అలోచించాలి· మీరు మా మీద లాఠీ ఛార్జి చేస్తే ఎట్లా? దీనినీ బేస్ చేసుకుని కర్నూలులో ఒకడికి ఇస్తే, 50 మంది వెనుకబడి ఉన్నారు· దీనివల్ల చిన్నాభిన్నం అవుతుంది· డిసిప్లిన్ లేకుండా పోతుంది· ప్లానింగ్ కమిటీ మీ అధ్యక్షతన వేయండి· మీరు పరిశీలించండి, పరిష్కారం చేయండి అంటున్నాము· పొలిటికల్ పార్టీలను పెట్టకండి·

శ్రీ ఎ· ధర్మారావు:– అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఒక స్కీము ఫ్రేమ్ చేసినప్పుడు కొన్ని క్లియరెన్స్ ఇచ్చింది· కేవలం వీటికే కన్ఫైన్ చేయకుండా, రాష్ట్రం మొత్తం మీద అన్ని కోన్లకు సంబంధించి కొన్ని క్లియరెన్స్ ఇచ్చింది· దాని ప్రకారంగా అందరికీ న్యాయం జరుగుతుంది· మీరు అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ను కాదని అంటే నేను చెప్పలేను· ట్రిబ్యునల్ ఇచ్చిన ప్రకారమే చర్యలు తీసుకుంటాము·

శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు:– డిస్క్రిమినేషన్ లేకుండా చేయండి· ట్రిబ్యునల్‌కు సంబంధం ఉంది అంటారు, రికవరీ అంటారు, అన్నీ ఒప్పుకుంటాం అంటారు·····ఎట్లా?

శ్రీ ఎ· ధర్మారావు:– రాష్ట్రం మొత్తంలో అందరికీ కూడా అప్లై అవాలని ట్రిబ్యునల్ క్లియరెన్స్ ఇచ్చింది·····

శ్రీ పి· నాగేశ్వర రావు:– అధ్యక్షా అల్టిమేట్‌గా ఏమీ చెబుతారో చెప్పమనండి· కోరమ్ నడవడం కోసం మేము ప్రయత్నం చేస్తూన్నాము· మీరైనా చెప్పండి, వారినైనా చెప్పమనండి· ఇర్రెగ్యులారిటీస్‌ను ఏ విధంగా సరి చేస్తారు? ఇర్రెగ్యులర్ ప్రమోషన్లు ఉంటే, ఎవరికైనా అన్యాయం జరిగితే అతనిని ఏమీ చేస్తారు? ఒకవేళ రికవర్ చేయవలసి వస్తే ఎట్లా చేస్తారు? డిపార్ట్‌మెంటల్ హైలెవెల్ కమిటీ వేస్తారా: చెప్పమనండి·

శ్రీ ఎ· ధర్మారావు :– ప్రమోషన్లు అన్నీ రెగ్యులర్‌గా చేసే నిమిత్తం, ఇర్రెగ్యులారిటీలను సెటిల్మెంట్ చేసి, రెగ్యులర్‌గా ఏ మెథడ్‌లో చెయ్యాలో ఆ క్లియరెన్స్ కోర్టు క్లియర్‌గా ఇచ్చింది· ఆ క్లియరెన్స్ అనుసరించి ఇప్పటికే స్పెషల్ డ్రైవ్ తీసుకోవడం జరిగింది· జనవరి చివరినాటికి అవి పూర్తి అయిపోతాయి· ఆ లిస్టు కూడా కోర్టుకు ఇవ్వబోతున్నాం· ఇందులో మళ్లీ కమిటీ అంటే, అసలు అందుకు అస్కారమే లేదు· ఈ గవర్నమెంట్ అంతా అసలు ఎలా వచ్చిందంటే, ఒక రీజియన్‌లో ఉన్న అతనికి సర్టిఫికేట్ ఇవ్వకపోవడం వల్ల·····

శ్రీ పి· నాగేశ్వర రావు:– ఎవరికైనా అన్యాయం ఏదైనా జరిగితే దానిని ఎట్లా సరిచేస్తారు?

శ్రీ ఎ· ధర్మారావు:– ఇంతకంటే కూలంకషంగా కోర్టు ఆలోచించే తీర్పు ఇవ్వలేదు·

మిస్టర్ స్పీకర్:– ఒకవేళ అటువంటిది జరిగితే యాక్షన్ తీసుకుంటారు· అంతా మనది·ఒ· ప్రకారమే జరిగింది· ఇల్లీగల్‌గా జరిగితే కమిటీ వారు తప్పకుండా వేస్తారు·

శ్రీ ఎ· ధర్మారావు:– ఎటువంటి అన్యాయం లేకుండా కోర్టు తీర్పును సక్రమంగా అమలు పరచడం జరిగింది· ఈ రికవరీ కూడా వారి నుంచి ఎంత రికవరీ చెయ్యాలో మాని, ఎక్కువ పే చేసిన మొత్తాన్ని వారి పే నుండి రాబడతాం· డబ్బు ఎక్కడకూ పోయే ప్రశ్న లేదు· వారు గవర్నమెంటు ఎంప్లాయీస్·

శ్రీ వి· నాగేశ్వర రావు:– అధ్యక్ష్యా, మీ ఛెయిర్ డైరక్షన్ ప్రకారం మేము కూర్చుంటాము· మీ ఆర్డరు ప్రకారం అమలు జరుగ నివ్వండి·

మిస్టర్ స్పీకర్ :– ఏడ్చినా ఇల్లోగల్లోగా జరిగితే అయన అన్యాయం భరించే వారు కాదు·

శ్రీ ఎ· ధర్మారావు:– అధ్యక్ష్యా, గోపాల్ అనే అతనిని 1984 లో అతని నేటివ్ జోన్‌కు వేసినట్టయితే, ఈ సమస్య అంతా అసలు ఉండకపోవును· ఇపుడు ఈ సమస్య వచ్చిన మాట వాస్తవం· కోర్టు ఆదేశాలను ప్రభుత్వం సక్రమంగా అమలు జరపడం జరుగుతుంది·

ప్రకటనలు:

(1) సభా సమక్షములో పెట్టిన నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు, నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు గురించి·

(2) అనుమతించబడిన స్వల్పవ్యవధి ప్రశ్నలు గురించి,

(3) రూల్–74, 304 క్రింద అనుమతించబడిన విషయముల గురించి·

Mr. Speaker:– I am to announce to the House that as per the proviso to Rule 41 of the Rules of procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly answers to 16 Starred Questions, 3 Unstarred Questions not included in the lists till 29.12.1993 are placed on the Table of the House. They shall form part of the Proceedings of the House.

I am also to announce to the House that such of the admitted S.N.Qs. which have not been taken up for answer will be treated as Ordinary Starred Questions. The Ministers concerned will be requested to furnish replies direct to the Members in respect of notices under rule 74 and 304 which were admitted and sent to them earlier and not included in the Agenda.

(The House then adjourned at 12.38 p.m.)

సభ తిరిగి మధ్యాహ్నం 12·57 గంటలకు సమావేశమైనది·

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు·)

సభా కార్యక్రమము·

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– 304 మాత్రమే···

(అంతరాయం)

(ప్రతిపక్ష పార్టీసభ్యులు చాలామంది నేవి 'జీరో అవర్' 'జీరో అవర్' అని కోరసాగారు)

శ్రీ కె· ఎర్రన్నాయుడు:– పాయింట్ ఆఫ్ ఆర్డర్, పాయింట్ ఆఫ్ ఆర్డర్·····

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– 304 తీసుకుందాము. అందరూ సీట్లలో కూర్చోండి.

(అంతరాయం)

దయచేసి కూర్చోండి. మోహన్‌రెడ్డి గారూ మీరు 304 మీద మాట్లాడండి.

(గందరగోళం)

శ్రీ ఎ. మోహన్‌రెడ్డి :– అధ్యక్షా, ఈ పట్టు గుట్టు తయారు చేసే మల్చార్ 1. రైతులు దాదాపు 11 వేల మంది ఉన్నారు, రెండు లక్షల పైచిలుకు ఎకరాలలో సాగు మ. చేస్తున్నారు, రైతులందరూ ఈ రోజు రాష్ట్రంలో 58 కోట్ల రూపాయల విలువైన కోకూన్స్ తయారు చేస్తున్నారు.

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు:– పాయింట్ ఇజ్ ఆర్డర్....

(గందరగోళం)

తెలుగు దేశం గౌ. సభ్యులు లేచి నిలబడ్డారు)

(Repeated Interruptions)

Mr. Dy. Speaker: This will not go on record.

శ్రీ ఎ. మొహన్ రెడ్డి:– అధ్యక్షా, ఈ ప్రతి పక్షాలకు నేను చెపుతున్నాను, రైతుల సమస్యపై మాట్లాడే ఉద్దేశ్యం లేదు..... ఏమి పాయింట్ ఆఫ్ ఆర్డర్ అండీ.....

శ్రీ ఎ. ధర్మారావు:– ఈ రోజు ఈ సెషన్ చివరి రోజు చాలా ముఖ్యమైన విషయాలు చర్చించ వలసి ఉంది. జీరో అవర్ అని చెప్పి సమయం వ్యర్థం చేయకండీ, దయచేసి సభ్యులు వర్క్ జరగడానికి సహకరించమని కోరుతున్నాను. ప్రజా శ్రేయస్సు దృష్ట్యా చర్చించ వలసిన సమస్యలు చాలా ఉన్నాయి, ఈ రోజు అయినా పని జరగనీయండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:– ఈ టర్నోవర్ టాక్స్ పైన రాష్ట్రమంతటా ఆజిటేషన్ చేస్తున్నది. ఈ రోజు ప్రభుత్వం 200 కోట్ల రూపాయల వరకు వేశాం అన్నారు, బ్రోడర్స్ నాలుగు వందల కోట్లు ఇస్తామని అన్నారు. ఈ టాక్స్ వద్దని అందోళన చేస్తున్నారు. దీని వల్ల ప్రజలకు అంతా వెయ్యి కోట్ల రూపాయలు అదనంగా పడుతోంది. సామాన్య మానవుడు బ్రతకలేకుండా పోతోంది.

(అంతరాయం)

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:– మైక్ ఇవ్వమనండి అధ్యక్షా....

(Repeated Interruptions)

శ్రీ కె· రోశయ్య:– ఇక్కడ ఏమీ జరుగుతోందో నాకు అర్థము కావడం లేదు· కాని సభ నీయమ నిబంధనలకమగుణంగా సభ నడుపు కొందామన్న వాతావరణం లేకపోతే స్పీకర్ గారిని అలా దబాయించడం కాదు· ఏ రూల్ ప్రకారంగా వారు ప్రస్తావన చేస్తున్నారు·

(సభాపతి అధ్యక్ష, స్థానములోవున్నారు)

మిస్టర్ స్పీకర్:– అందరూ కూర్చోండి· నాకు అర్థము కావడం లేదు మిగతా బిజినెస్ కాకుండా ఉంటే··· నేను కూర్చోమన్నాను కూర్చోండి ····· బిజినెస్ నడవాలని మన ముంతా తేసుకొన్న నిర్ణయం··· నిన్న జరిగినదానిమీద మీకు రూల్స్ అడ్వయిజ్ చెప్పే బాబా పెద్దమనషులు···· మిమ్ములను నేను ఏమీ అనలేను, ఇవన్నీ చెప్పుకొంటూ మిగతా వాళ్ళ బిజినెస్ అవసరం లేదని నిన్న జరిగిన దానిపై మళ్ళీ తెచ్చి మిగతా వాళ్ళ మీద యాక్షన్ తీసుకోవడం అన్నది మంచిది కాదు, మీరు చేసేది అంతా పబ్లిక్ చూస్తున్నారు, ఈ ఇస్యూలన్నీ చూస్తే శాసనసభకి గౌరవం కనపడటం లేదు· I am not allowing anybody. Please sit down. Otherwise I will have to name all of you (TDP Members).

శ్రీ జి· ముద్దుకృష్ణమ నాయుడు:– అధ్యక్షా, మైక్ ఇవ్వమనండి·

Mr. Speaker: It is not good on your part to obstruct the Proceedings. I am not going to take up the Turn over Tax. ఈ రోజు టర్నోవర్ టాక్స్ సబ్జెక్ట్ కాదు, పాయింట్ ఆఫ్ ఆర్డర్ 20 మంది లేచి అడిగేది రూల్స్‌లో ఉందా? మీరందరూ నిల్చుంటే పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఇవ్వను·

(గందరగోళం)

మిస్టర్ స్పీకర్:– దేన్ని గురించి పాయింట్ ఆఫ్ ఆర్డర్, ఏ రూల్····

శ్రీ జి· ముద్దుకృష్ణమ నాయుడు:– ఈ రోజు మా శాసనసభ్యులు 40 మందిని ప్రజా సమస్యను ఈ సభదృష్టికి తెచ్చినందుకు ఈ సభ వారు సస్పెండ్ చేశారు· మేము ముప్పై మందిమి ఇక్కడ ఉన్నాము, మా పార్టీ సిద్ధాంతం కానీ లేదా నిన్ని జరిగిన విషయాలను చెప్పవలసిన బాధ్యత మాపై ఉంది·

మిస్టర్ స్పీకర్:– అది ఎలా చేయడం లేదు·····

శ్రీ జి· ముద్దుకృష్ణమ నాయుడు:– జీగో అనగిలో మ మాగోపాస్ టాక్స్ మీద వల్లయ్య కమీషన్ వేశారు అప్పటి దాకా టర్నో

Mr. Speaker: I am not allowing. I do not allow these things. This will not go in Proceedings. It does not look nice.

The concerned Legislature Minister will have to name all of you - the Members standing.

The concerned Minister may move:

తీర్మానము:
తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యుల సస్పెన్షన్ గురించి.
(Interruptions)

Sri K. Rosaiah: It is not a pleasure for me పరిస్థితులు చూస్తూ ఉంటే వత్తిడి చేసి ఈ తీర్మానాన్ని నా చేత మూవ్ చేయిస్తున్నారు.

Mr. Speaker Sir, Under Rule 300 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I beg to move:

"That the Telugu Desham Party Members, named below who are obstructing the Proceedings and defying the Chair, be suspended for the rest of the Session:

1. Sri A. Chandrasekhar.
2. Sri K. Chandrasekhara Rao.
3. Sri N. Gopal Rao.
4. Sri P. Indra Reddy.
5. Sri B. Janardhan.
6. Sri A. Madhava Reddy.
7. Sri K. Mohan Rao.
8. Sri G. Muddukrishnama Naidu.
9. Sri M. Peda Rattaiah.
10. Sri N. Raghuram.
11. Sri Devineni Rajasekhar.
12. Sri K. Ramakanth.
13. Sri G. Rama Rao.
14. Sri Reddy Satyanarayana
15. Sri T. Seetharam
16. Dr. K. Sivaprasada Rao.
17. Sri D. Veerabhadra Rao.
18. Sri T. Penchaliah.

The following three Independent Members also be suspended:

1. Sri M. Narsimulu.
2. Sri K. Yerram Naidu.
3. Sri G.S.S. Sivaji.

Mr. Speaker: Motion moved. The question is:

"That the Telugu Desham Party Members, named below who are obstructing the Proceedings and defying the Chair, be suspended for the rest of the Session:

1. Sri A. Chandrashekar.
2. Sri K. Chandrashekara Reddy.
3. Sri N. Gopala Rao.
4. Sri P. Indra Reddy
5. Sri P. Janardhan
6. A. Madhava Reddy.
7. Sri K. Mohan Rao
8. Sri G. Muddukrishnama Naidu.
9. Sri M. Peda Rattaiah.
10. Sri M. Raghuram.
11. Sri Devineni Rajasekhar.
12. Sri K. Ramakanth.
13. Sri G. Rama Rao.
14. Sri Reddy Satyanarayana.
15. Sri T. Seetharam.
16. Sri K. Sivaprasada Rao.
17. Sri D. Veerabhadra Rao.
18. Sri T. Panchaliah.

The following three Independent Members also be suspended.

1. Sri M. Narsimulu
2. Sri K. Yerram Naidu.
3. Sri G.S.S. Sivaji.

(Pause)

The Motion was adopted and the Members were suspended for the rest of the Session.

(The Marshals bodily lifted some of the suspended Members, and the other suspended Members were tropped out of the House by Marshals).

(ఇంటరప్షన్)

శ్రీ పి. రామ చంద్రా రెడ్డి (అదిలాబాద్):– అసెంబ్లీ యిది. ఇందులో మోషన్ మూవ్ 1·10
చేశారా? వాయిస్ వోట్ తీసుకున్నారా? అలాంటివి జరుగకుండా యిలా పేర్లు చెప్పకుండా, మా. వాళ్లను వెకేట్ చయమనకుండా మార్షల్స్‌ను పిలవకుండా స్పెన్షన్ని పిలవకూడదు. ఇలా చేయడం పద్ధతి కాదు. ముందు పేర్లు వదిపి తరువాతనే చేయాలి. ఇది ఇర్రెగ్యులారిటీ అవుతుంది. దానిని మీరు కర్మకు వేసుకోండి. మోషన్ మూవ్ చేసిన తరువాతనే యిలా చేయాలి. అధికారం మీకూ మాకూ లేదు. హౌస్‌కే వుంది. మాకన్నీ తెలుసంటే మేము ఏమీ చేయలేము. రేపు మాకు కూడా జరగవచ్చు. ముందే మార్షల్స్‌ను పిలవ కూడదు. మీరు చాలా దూరదృష్టితో చేయండి.

మిస్టర్ స్పీకర్:– మీరు వినడం లేదు. నేను అడి చేశాను. నేను పేర్లు చదివాను. హడావిడిలో మీరు వినలేదు. మార్షల్స్‌ను నేను పిలిచాను. వాయిస్ ఓటు తీసుకున్నాను. తరువాతనే వాళ్లను వెకేట్ చేయమన్నాను. వాళ్ల పేర్లను చదివాను. మార్షల్స్‌ను పిలిచాను.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, నిన్న కొంత వుంది, ఈ రోజు కొంత వుంది ప్రధాన ప్రతిపక్షపార్టీకి చెందిన టి.డి.పి. పార్టీ వారిని బయటకు పంపించవలసినటువంటి వాతావరణం యిక్కడ ఏర్పడింది. ఇది చాలా బాధాకరం అయినటువంటిది. ప్రభుత్వం షెడ్డు నుంచి ఎంత సహసంగా వుండాలో అంతకన్నా ఎన్నో రెట్లు ఎక్కువ సహనం ప్రకటించాము. అవసరం అయితే పట్టుదలలకు పోకుండా మేము సర్దుబాట్లకు పోతూ మంచికి, చెడుకూ చూసుకుంటూ సభను నడుపుతున్నాం. ప్రపంచం అంతా మనవైపు చూస్తోంది.

ప్రత్యేకంగా ఈరాష్ట్రంలో ప్రజలు కూడా ప్రజాసమస్యల పరిష్కారం శాసనసభలో చేస్తారని ఆశతో వుంటారు. ఆ వుద్దేశ్యంతో అన్నిటికీ తలవంచుకుని ఎన్నో సందర్భాలలో సర్దుబాటు చేసుకుంటున్నాం కూడా. దానికీ హద్దు వుంటుంది. యిప్పుడు మరీ హద్దు లేకుండా పోయింది. ఓట్లేవరు టాక్స్ ఎత్తివేయాలంటూ కేకలు వేస్తే వ్యాపారస్తులు నమ్మి వాళ్లకు ఓట్లు వేస్తారని అనుకోవడం పొరపాటు. రామచంద్రా రెడ్డిగారు .....

మిస్టర్ స్పీకర్:– వారు అడిగింది వాయిస్ ఆఫ్ ఓట్ గురించి. మేస్ ప్రొసీజర్ గూర్చి.

శ్రీ కె· రోశయ్య:– నేను రామచంద్రా రెడ్డి గారి గూర్చి చెప్పడం లేదు· సభలో మీరు మామూలుగా వారిని పంపించడానికి తీర్మానం మూవ్ చేసి, మేమ్ చేసిన తరువాతనే పంపించవలసిన పరిస్థితిలోనే పంపించామని, టర్నోవరు టాక్స్ ఈ ప్రభుత్వం వ్యాపారస్థులను ఇబ్బంది పెడుతుందనే·.....

(ఇంటరప్షన్స్)

వాకౌట్ చేసి అక్కడ వారి వాదన ఏదో చెప్పి వెళితే జవాబు చెప్పుకునే అవకాశం వుండదా? ఏ వ్యాపార వర్గాల మీద ఏద్దామైతే ఎంటో టాక్స్ వేసి మూడేళ్ళ పాటు ముప్పతిప్పలు పెట్టారో, అక్షా 50 వేల మంది వీధిలో తిరుగుతూ అయ్యా దరఖాస్తు యిస్తాం అంటే సిరాకరించారు· అలాంటి మహానుభావులు యిప్పుడు ఏమీ ప్రేమ ఒలకబోస్తున్నారు? వంకలోకి ఎక్కించుకుంటున్నారు· మీరే మాకు అంటున్నారు· ఈ విషయం కూడా వాళ్ళు అర్థం చేసుకుంటారు· ప్రజలూ అర్థం చేసుకుంటారు· నా మనవి వాళ్ళను బయటకు పంపడం ప్రభుత్వానికి ఏమీ సంతోషం కాదు· తప్పనిసరి పరిస్థితుల్లో గత్యంతరం లేక తప్పక చేయవలసి వచ్చింది· పాలక పక్షాన్ని కంపెల్ చేసి వాళ్ళు ఉదయం నుంచీ మమ్మల్ని బయటకు పంపండి, మా వాళ్ళంతా బయట వున్నారు· మమ్మలను లోపల వుంటే తీడుతున్నారు· బయటకు పంపండి అంటా ధరఖాస్తులు పెట్టుకోవడం ఇదివరకు ఎప్పుడూ తెలియదు· ప్రభుత్వానికి యిది సంతోషకరమైంది కాదు· భాధతో తప్పని పరిస్థితుల్లో సభా కార్యక్రమాలను నిర్వహించుకొనేదానికి మాత్రమే మేము దీనికి పాల్పడడం జరిగింది·

శ్రీ పి· నాగేశ్వర రావు:– దురదృష్ట కరమైన ఘట్టం మన కళ్ళ ముందు జరిగి పోయింది·

మిస్టర్ స్పీకర్:– మైకులు విరగగొట్టడం, పుస్తకాలు విసరడం మంచిదా?

శ్రీ పి· నాగేశ్వర రావు:– బాధ మాకూ వుంది· వారు అందరూ బయటకు వెళ్ళడం బాధకరం· చర్చనీయాంశం· మొత్తం మీద బయటకు పంపించబడ్డారు· తీర్మానం చదివి బద్ధంగా వేశారు· ఓవర్ లాప్ జరిగి వుండవచ్చు· కరెక్టు చేసుకోవచ్చు· ఈ స్థాయిని దిగజార్చుకుంటే పాలక పక్షం, ప్రభుత్వ పక్షం గానీ, ప్రతిపక్షాలు గానీ దానివల్ల నష్టాలు కష్టాలు పొందుతాయి· వారు టర్నోవర్ టాక్స్ ఎలా పడుతుందన్నారు· ముఖ్యమంత్రి రాజా వల్లభయ్య కమిటీ వేశారు· నిన్న అది రికార్డుల్లోకి పోయింది· వాల్యూయాడెడ్ టాక్స్ గూర్చి కమింగ్ మంత్లో ఇంటిరిం రిపోర్టు సబ్మిట్ చేస్తాం అన్నారు· ధరలు పెరుగుతాయని అందోళన వారిది· వారి భావం వారిది· వారి విశ్వాసం వారిది· యు·పిలో ప్రజలు ఏమనుకున్నారు? ఎవరికీ తెలియదు బియాండ్ our expectations people have given their verdict, which we have to accept. యిక్కడ కూడా మనం యాక్సెప్ట్ చేయాలి· ఈ రోజు జరిగిన దానికి దురదృష్టకర సంఘటనకు నా విచారాన్ని వ్యక్తం చేస్తూ ప్రొసీడింగ్స్‌లో పాల్గొన డానికి ఒప్పుకుంటున్నాం·

మిస్టర్ స్పీకర్:– మోహన రెడ్డి గారూ 304 తీసుకోండి. ఫాలోకండి.

శ్రీ కె. విజయ భాస్కర రెడ్డి:– దయచేసి మీరు చెప్పినది వాస్తవం కాదని రోశయ్య గారు చెప్పినది మళ్ళీ నేను చెప్పవలసిన అవసరం లేదనే , ఏదైనా వ్యాపారస్థులకు చేస్తే మా ప్రభుత్వమే ధైర్యము తప్ప యితర ఏ పార్టీల వారూ చేయలేరు. దాని పైన Don't presume that something is going to come. కొంచెం వినండి.

(అంతరాయం)

రాజా చల్లయ్య గారు యిక్కడ వున్నారు. ఆయన ఆయనతోబాటు సభ్యులూ యిక్కడ వున్నారు. వాళ్లందరూ వ్యాపారస్థులతో కూర్చుని మాట్లాడుతున్నారు. వ్యాపారస్థులను వారినీ కలుసుకుని ఒక పరిస్థితికి రావడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఆ వుద్దేశ్యంతో ఆయన అక్కడ వుండి అసోసియేషన్ వారితో కలిసి మాట్లాడిన తరువాత ఒక పద్ధతి వస్తుంది. కనుక మీరు ముందే మీ పద్ధతిలో ఇమాజిన్ చేయడం మంచిదికాదు. మేము వ్యాపారస్థుల అభిప్రాయాలు తీసుకుని వారిని ఒప్పించుకుని పోవాలని ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు:– వెంటనే 304 తీసుకోండి. ఇప్పుడు మీరు మీ స్థానాన్ని దాని గౌరవాన్ని కాపాడాలని... రామచంద్రారెడ్డి గారు ఒక విషయం చెప్పారు. సప్పెండు సక్రమంగా జరగలేదని వారు చేసిన దానిని మేము ఒప్పుకోవడం లేదు. మ్మెకులు పిరగ్గొట్టడం, పేపర్లు పడవేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. అది అందరకూ, సభకూ సంబంధించినంతవరకూ సప్పెండు చేయడం పద్ధతి సరైంది కాదని రామచంద్రా రెడ్డి గారు అన్నారు. అయితే సస్పెండు చేసిన పద్ధతి సక్రమంగనే వుంది.

మిస్టర్ స్పీకర్:– నేను ముందే చెప్పాను. వీళ్లకి వెకేటీ చేయమని. హౌస్ నుంచి వెళ్లమని. మోషన్ మూవ్ చేయమని. వాయిస్ ఆఫ్ ఓటీ ప్రకారమే మోషన్ మూవ్ చేశాను. పేర్లు చెప్పాను. హడావిడిలో మీకు వినిపించక పోవచ్చు. సక్రమంగనే చేశాము. పొరపాటు వుంటే సరిదిద్దుకుంటాం.

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన
విషయములు:
1) పట్టు గూళ్ల ధరల్లు తగ్గుదలను గూర్చి,
2) మల్బరీ రైతుల కష్టాలను గూర్చి.

శ్రీ ఎ. మోహన రెడ్డి:– ఈ రాష్ట్రంలో దాదాపు 34 వేల టన్నుల కకూన్, పట్టుగుడ్లు ఉత్పత్తి చేస్తున్నారు. 10 లక్షల పిన్న, సన్నకారు రైతులు ఈ సెరికల్చర్, మల్బరీ వ్యవసాయం చేస్తూన్నారు. అంటే యిప్పుడు 34 వేల టన్నుల ఉత్పత్తి

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: 1) పట్టు గూళ్ల ధరలు తగ్గుదలను గూర్చి, 2) మల్బరీ రైతుల కష్టాలను గూర్చి.

చేస్తున్నారు. ఈ కకూన్లు ఈ రోజు 60 కోట్ల రూపాయల విలువ కలిగి వున్నాయి. రెండు లక్షల కేవీలకు కార్మికులు దీనే మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. ఈ రోజు దీని రేటు కే.జీ. 50 రూపాయలు. ఇదివరకు ఇది కే.జీ. 130 రూపాయలనుంచీ 150 1.20 దాకా వుండేది. ఇది ఒకసారిగా సడన్‌గా ఈ కకూనలధేటు కిలో 100 రూపాయలకు పడిను. పోయింది. కేవలం మెట్ట ప్రాంతాలో ఈ రాష్ట్రంలో మల్బరీ సాగు మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. దీనిని వ్యాపారపంటగా చేసుకొనే బ్రతికే రైతులు ఉన్నారు. ఒకసారిగా ఇది రేటు పడిన దానివల్ల ఈ రోజు రాష్ట్రంలో ఉన్న రైతులు లక్షలాది మంది రైతులు వీళ్ళు రైతులు అందరూ కూడా మల్బరీ సాగుని వదలి పెట్టివేసి వేరే సాగు చేసుకోవాలి లేదా దిక్కులేని పరిస్థితి దిక్కు తోచని పరిస్థితుల్లో రైతులు ఉన్నారు. ముఖ్యమంత్రి గారికి విన్నవించాం. ముఖ్యమంత్రిగారు దయతో అంగీకరించి ఈ విషయాన్ని ప్రధానమంత్రి గారికి ఉత్తరం వ్రాయడం జరిగింది. కేంద్రంలో టెక్స్‌టైల్స్ మినిస్టరుగారికి ఉత్తరం వ్రాయడం జరిగింది. దీంట్లో, కొనుగులు ఏమి ఉన్నాయో అంటే ఇంపోర్టెడ్ పాలసీలో జపాన్, సింగపూర్, చైనా నుంచి ఈ సిల్కు యారన్ ఇంపోర్టు చేసుకొంటున్నారు. ఈ ఇంపోర్టు చేసుకొనే దాంట్లో ఏమి అవుతుంది అంటే ఎక్కువగా ఇంపోర్టు చేసుకున్నాము. ఒక వీళ్ళకు సరిపోయో యారన్ ఇంపోర్టు చేసుకోమంటే ఈ రోజు అంతకన్నా ఎక్కువగా రెండును ఇంపోర్టుచేసుకొని దాని వల్ల ఇక్కడ ఎక్కువ ఇంపోర్టు అయిపోతుంది. విదేశీ యారన్ ఎక్కువ వచ్చేసి ఇక్కడ మన దగ్గర సిల్కు యారన్‌కు పిలువ పూర్తిగా పడిపోతుంది. అదే రకంగా విదేశాలనుంచి కూడా స్మగులు అవుతుంది. ముఖ్యమంత్రి గారు ప్రధాన మంత్రికి లేఖ రాస్తే ఇప్పుడు కొంత మెరుగైనది. ఇప్పుడు 50 రూపాయల నుంచి 60, 70/– రూపాయల దాకా రేటు పలుకుతుంది. దీనిని సక్రమంగా ఇంకా కొంచెము పగడ్బందిగా చేస్తే యారన్‌రేటు కకూన్ రేటు పెరిగే అవకాశం ఉంది. మల్బరీసాగు మీద బ్రతికే రైతులు అందరూ కూడా లక్షలాది మందికి లాభం చేకూరుతుంది. ఈ రాష్ట్రంలో ఉన్న గవర్నమెంటు సిల్కు రీలింగు యూనిట్లు అన్నీ మూతపడినాయి. సిల్కు రీలింగు యూనిట్లను అన్నీ తెరిపించి వాటి ద్వారా యారన్ తీసే చర్యలు చేపట్టాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే రకంగా ఇక్కడ సిల్కు మార్కెటింగు అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. మన రాష్ట్రంలో సిల్కు రేటు తక్కువగా ఉంది. ఇదే సిల్కు రేటు ప్రక్కన ఉన్న కర్నాటక రాష్ట్రంలో ఎక్కువగా ఉంది. ఎక్కువ రేటుకి ఇక్కడ నుంచి తక్కడకు పోయి అమ్ముకొనే పరిస్థితి ఏర్పడింది. మన దగ్గర సిల్కు మార్కెటును పగడ్బందిచేసి ఇక్కడనే పట్టు ధారాన్ని తయారుచేసి ఇక్కడనే వస్త్రాన్ని ఉత్పత్తిచేసి మన రైతులు సిల్కు రీలింగు చేసి దారంచేసే వ్యాపారస్థులను ఆదుకోవాలని మిమ్ములను కోరుతున్నాను. ఈ ఇంపోర్టు పాలసీని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి ఈ పాలసీ ద్వారా మనకు సిల్కు యార్న రాకుండా లొసుగులు ఏమైనా ఉంటే ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని మీద్వారా కోరుతున్నాను. కోట్లాది రూపాయలు దాదాపు 118 కోట్ల రూపాయలు ప్రపంచ బ్యాంకు మన రాష్ట్రానికి ఆర్థిక సహాయం అందిస్తుంది. ఇంత పెట్టుబడి ప్రపంచ బ్యాంకు నుంచి తీసుకొంటూ ఉంటే లోనుగా మనం ఈ రోజు అలవాటు పడ్డ రైతులు ఈ మల్బరీ సాగుచేసుకొనే రైతులు మన ప్రపంచ బ్యాంకు రుణం కూడా వృధా అయిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. దీని మీద తక్షణమే చర్యతీసుకోమని మీద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

తీసుకువచ్చిన విషయములు: 1) పట్టు
గూళ్ల రేట్లు తగ్గుదలను గూర్చి.
2) మల్బరీ రైతుల కష్టాలను గూర్చి;

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములోవున్నారు)

శ్రీ సి. జగన్నాయక్ (పట్టు పరిశ్రమ శాఖ మంత్రి):– 1993 సంవత్సరం అక్టోబర్ మాసంలో పట్టుగూళ్ల ధరలు కేజీ ఒక్కింటికి 50 రూపాయిలకు తగ్గిపోయిన విషయం వాస్తవమే. చైనా, వియత్నాం తదితర దేశాల నుండి పట్టుదారం అధికమని మణంలో దిగుమతి కావడమే కాక మన దేశంలో అక్రమంగా రవాణా అవుతున్న కారణంగా మన రాష్ట్రంలో పట్టుగూళ్లు పట్టుదారం ధరలు బాగా పడిపోతున్నట్లు ఏప్రిల్ 1993 లోనే గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు గౌరవనీయులైన ప్రధానమంత్రి గారి దృష్టికి తేవడం జరిగింది. ఈ సమస్యను దక్షిణ భారత దేశంలోని అన్ని రాష్ట్రాలు అంటే కర్నాటక, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలు ఎదుర్కొంటున్నాయి. మన ప్రభుత్వం పేనిన విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వ వాణిజ్యశాఖ ఈ క్రింది నిర్ణయాలు ప్రకటించడం అమలు పరచేందుకు ఇప్పటికే చర్యలను తీసుకొన్నది.

1. అడ్వాన్సు లైసెన్సింగ్ పథకము క్రింద ముడిపట్టు అవసరాలు, ఉత్పత్తి అధిక ధరలు పొందే విధానం గురించి సమీక్షించడం.

2. నాణ్యమైన పట్టును మాత్రమే దిగుమతి చేసుకోవడానికి అనుమతిస్తూ అడ్వాన్సు లైసెన్సింగ్ పథకంపై నిర్బంధాలను విధించడం.

3. అడ్వాన్సు లైసెన్సింగ్ పథకం ద్వారా దిగుమతి అయ్యే పట్టును దేశీయ వినియోగదారులకు మార్పిడి చేసే విధానాన్ని సులుపుదల చేయడం.

4. ఎగుమతి చేసే పట్టు వస్త్రాలలో దిగుమతి చేసుకొన్న ఫూర్తి పట్టు పరిమాణాన్ని వాస్తవంగా వినియోగించేలా చూసేందుకు స్థానిక మార్కెట్లలోకి పట్టుదారము మళ్లించకుండా చూసేందుకు ప్రోసిస్‌మెంట్ తనిఖీ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టడం.

5. దొంగరవాణా అవుతున్న పట్టును కట్టుదిట్టంగా అరికట్టడానికి నిఘాను పటిష్టం చేయడం.

శ్రీ ఎ. వీరప్ప (నల్లమడ):– అధ్యక్షా! ఈ కరువుసీమలో ఈ సెరీకల్చర్ ముఖ్యంగా కకూన్ రేటు పడిపోవడంతో కరువుసీమలో యూనిట్లుకు డైనీయ పరిస్థితి ఏర్పడింది. రైతులు అందరూ కూడా దీనిపైనే ఎక్కువ ఆందోళన జరుపుతున్నారు. ఎప్పుడు కూడా కరువుసీమలో ప్రధానంగా ఉన్నటువంటి పంట సెరీకల్చర్ దానిపైనే నీరు తక్కువగా ఉన్నప్పటికి ఎంతో కొంత పండించుకొనే పరిస్థితి ఉన్నది. అటువంటి పరిస్థితులలో రేట్లు ఫూర్తిగా పడిపోవడంతో ఇంతకుముందు నుంచే రిప్రజంటేషన్ వేస్తు

ప్రస్తుతం పట్టుగూళ్ల సగటు ధర కేజీ ఒక్కింటికి 83 రూపాయలకు పెరిగింది. రాష్ట్రంలోని ముఖ్య మార్కెట్లలో గత వీరంలో (16–12–93 నుండి 22–12–93) పట్టు గూళ్ల సగటు ధర క్రింద తెలుపబడినది.

వరుస సంఖ్య	మార్కెట్టు పేరు	పట్టుగూళ్ల సగటు ధర (కేజీ ఒక్కింటికి)(రూలలో)
1.	హిందూపురం	రూ. 84.33 పై
2.	మదనపల్లి	రూ. 79.09 పై
3.	ధర్మవరం	రూ. 83.59 పై

పట్టుగూళ్ల ధరల విషయంలో నిరంతర నిఘాను కొనసాగించడమవుతున్నది. రైతుల ప్రయోజనాల పట్ల ప్రభుత్వం అత్యంత శ్రద్ధ వహిస్తున్నది.

నమస్కారాము· ముఖ్యమంత్రి గారు మొన్న పుటపర్తి వచ్చినప్పుడు మనవి చేసుకొన్నాము· రాయలసీమలో ఉన్నటువంటి పంటలలో ప్రధానమైన గ్రౌండునెట్, అదేరకంగా సన్‌ఫ్లవర్ విత్తిరేటు చాలా పడిపోయింది· పరీక్షల్చర్‌కు సహకారంగు ప్రైజ్ ఇవ్వవలసిందిగా మనవిచేస్తున్నాను· ముఖ్యమంత్రిగారు స్పందించి తప్పకుండా సహకారం ప్రైజ్ ఎనేన్స్ చేయాలనీ ఆదేశాలు కొనడానికి సీడ్స్ కార్పొరేషన్ లేదా ఇతర కార్పొరేషన్ల ద్వారా వారిని రక్షించాలని అంతే కాకుండా ఈ కరువు పరిస్థితులో ఈ రైతులను ఆదు కోవాలని రేట్లు పెంచాలని వారికి సహకారం ప్రైజ్ ఇవ్వాలని మనవిచేసుకొంటూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ జె·కె· రెడ్డి:– అధ్యక్షా, ఈ యొక్క మల్బరీ మెట్ట సాగు ప్రాంతాలు ఏది అయితే కరువువాత పడి కలకాలంగా క్షామానికి నోచుకొంటున్నాయో అటువంటి ప్రాంతాల్లో రైతుల పాలిట వరప్రసాదంగా ఈ యొక్క మల్బరీ సాగు చేపట్టడం జరిగింది· కాని ఆశలు అంతరించిపోయారూ అన్నట్లు నివిస్తున్నాయి· కాబట్టి ఈ యొక్క మల్బరీ సాగుచేసే రైతుల గురించి ముఖ్యమంత్రి గారు దయతో ఆలోచనచేయాలి· నెల్లూరు జిల్లా మెట్ట ప్రాంతాల్లో కూడా ఈ మల్బరీ సాగు ప్రత్యేకంగా ఈ నాడు చేస్తున్నారు· ఇంతలోనే రేట్లు సరిపడరావడంలేదు· మరల రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది· ఈ మెట్ట ప్రాంతంలోని రైతులకు వేరు ఆధారంలేదు· ఈ మల్బరీ సాగు మీదనే ఆధారపడి కొన్ని లక్షల కుటుంబాలు జీవిస్తున్నారు· వారి మీద ప్రత్యేకమైన శ్రద్ధతో తెలంగాణ ప్రాంతం కానీయండి అన్ని మెట్ట ప్రాంతాల్లో హంద్రీనీవా ప్రాంతం మెట్ట ప్రాంతాల వరప్రసాదం ఈ మల్బరీ సాగు ఈ రైతులను ముఖ్య మంత్రి గారు కాపాడాలని నేను మనవిచేస్తున్నాను·

శ్రీ కె· విజయభాస్కర రెడ్డి:– అధ్యక్షా, సేరీ కల్చర్ గురించి, వేరు సెనగ గురించి కొంతమంది సభ్యులు మాట్లాడారు· సేరీ కల్చర్ పోయిన సంవత్సరమువరకు చాలా బాగానే వుండినది· ప్రతి జిల్లాలో బాగా పెరుగుతుందని చాలా సంతోషం వుండినది· పోయిన సంవత్సరము చైనా నుండి మన దేశములోకి సిల్కుగాని లేక పట్టుగాని స్మగ్ల్ అయిన దానివల్ల రైతులకు చాలా యిబ్బంది కలిగింది· జె·కె· రెడ్డిగారు చెప్పినట్లుగా చాలా నిరుత్సాహం వచ్చింది· దానిమీద కేంద్రములో నేను ప్రధానమంత్రిగారితోనే కాదు సంబంధిత మంత్రిగారితో మాట్లాడి ఒక సమావేశము కూడ ఏర్పాటు చేశాము· మన దేశానికి నేపాల్‌నుండి వస్తుంది· అక్కడ కట్టుదిట్టాలు చేయడానికి కూడ ఏర్పాటు చేశాము· దాని ప్రభావము నెల రోజులు బాగానే వుందిగాని మళ్లీ అది ప్రవేశం అయింది· దానివల్ల కొంత నిరుత్సాహం రైతులలో వుంది· దాని గురించి నేను తప్పకుండా మళ్లీ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తీవ్రముగా ప్రయత్నంచేసి పట్టు పరిశ్రమలో వుండే రైతులకు వుపయోగపడే విధంగా కార్యక్రమము నిర్వహించడానికి ప్రయత్నం చేస్తాను· అంతేగాకుండా మన కంటే కర్నాటకలో ధర ఎక్కువగా వుందనే విషయం చెప్పారు· ఇప్పుడు

అనంతపురంలో మనకు ఒక మార్కెటు వుంది. ఇంకేడ్నైనా అవసరం వుంటే వేరే చోటు చేసుకోవమ్మ. రైతులకు ఉపయోగపడేట్లు వుంటే దానికి కూడ నాకు ఏమీ అభ్యంతరము లేదు. వేరు సెనగకు గాని సన్ ఫ్లవర్‌కు గాని యీ రెండింటికి సెపరేట్ ప్రాసెస్ ఎనౌన్స్ చేశారు ప్రభుత్వం వారు. పోయిన సంవత్సరం కూడ రైతులకు బాగా పంటలు పోయినవి, కొన్ని చోట్ల కరువు వుండినది. అయినా పండించిన పంటలకు న్యాయమైన ధరలు లేకపోతే పోయినసారి అయిల్ ఫెడ్‌ను మార్క్ ఫెడ్‌ను మార్కెటులోకి దింపి రైతులకు కొంత న్యాయమైనటువంటి ధరలు ఇప్పించడానికి ప్రయత్నం చేశాను. ఇప్పుడు కూడ అటువంటి పరిస్థితి వస్తే తప్పకుండా అయిల్ ఫెడ్‌ను మార్క్ ఫెడ్‌ను మార్కెటులోకి దింపి వేరు సెనగకు, సన్ ఫ్లవర్‌కు ధరలు పెంచడానికి ప్రయత్నం చేస్తాను. పోయినసారి పత్తి ఒక రకంగా బాగానే వుంది. అయినా సి.సి.ఐ. వారు మార్కెట్ లోకి ఎంటర్ అయినారు – ఇప్పుడు దానికి కూడ అదే పరిస్థితి వస్తే, ప్రభుత్వం ఎలర్ట్‌గా వుంది – యీ ప్రాసెస్ గురించి – తప్పకుండా రైతులకు అదనంగా యిచ్చే దానికి ప్రయత్నం చేస్తుంది. అయిల్ ఫెడ్‌ను, మార్క్ ఫెడ్‌ను కూడ అవసరం వున్నాడు తప్పకుండా ప్రభుత్వం మార్కెటులోకి దింపుతుంది.

(2) నాగార్జున సాగర్ కుడి, ఎడమ కాలువల మరమ్మతులను గూర్చి

శ్రీ బి. వెంకటేశ్వర రావు: అధ్యక్షా, నాగార్జున సాగర్ ప్రాజ్టుకు కుడి, ఎడమ కాలవల పరిస్థితి అధ్వాన్నంగా వున్నది. మేంటేనెన్స్ లేదు. 1969 వ సంవత్సరములో యీ ప్రాజక్ట్‌ను పూర్తి చెసి నీళ్ళు వదిలారు. ఈ రెండు కాలవల క్రింద – ఎడమ కాలువ దాదాపు 178 మీటర్లు పోతుంది. దానికి 11 వేల క్యూసెక్స్ నీరు అవుతుంది – కుడి కాలువ 203 మీటర్ల దూరం వుంది – తరుచుగా ప్రధానమైనటువంటి కాలువలకే నీరు వదిలిన 23 సంవత్సరాల లోపునే ప్రతి సంవత్సరము గండ్లు పీర్చడి లక్షలాది ఎకరాలలో పంట నష్టం జరుగుతున్నది. ఒక చిన్న విజ్ఞప్తి. కుడి కాలువ క్రింద గుంటూరు, ప్రకాశం జిల్లాలలో 11.74 లక్షల ఎకరాలు, ఎడమ కాలవ క్రింద ఖమ్మం, కృష్ణా పశ్చిమ గోదవరి జిల్లాలలో 10.50 లక్షల ఎకరాలు సేధ్యం కొరకు అని నిర్ధారించారు. కుడి కాలవ క్రింద 4.89 లక్షల ఎకరాల మాగాణి, దానితోపాటు 5.35 లక్షల ఎకరాలు ఆరుదడి పంటలు, అదే విధంగా ఎడమ కాలవ పరిస్థితి కూడ దాదాపు అదే పద్ధతులలో 10.50 లక్షల ఎకరాల నిర్ధయం చేశారు. కాని తరమ కాలవలు తెగిపోయి రైతాంగం నష్టపడుతూ వుంటే 1979 లో ఒక కమిటీని 84 లో ఒక కమిటీని వేశారు. 79 లో శ్రీనివాస రావు కమిటీని, 84 లో మీర్జాజు కమిటీని వేశారు. వీరిద్దరు కూడ కొన్ని కీలకమైనటు వంటి సూచనలు చేశారు. తరచుగా ప్రధానమైనటువంటి కాలవలు గండ్లు పడడానికి కారణం ఈ కాలవల నిర్మాణములో వున్నటువంటి లోపం. దాని ఫలితంగానే గండ్లు పడుతున్నాయని ఇంకా పూర్తిగా సవ్యంగా పరిష్కారం కావాలంటే ఒక కమిటీవారు వంద కోట్లు, మరొక కమిటీ వారు వంద యాభై కోట్లు ఖర్చు పెట్టాలని సిఫారసు చేశారు. గత సంవత్సరము బడ్జెటు సమావేశాల సమయములో చర్చ జరిగినప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు అయిన

[illegible]భాస్కరరెడ్డిగారు శ్లోకం కలగజేసుకొని మళ్లీ ఒక ఎక్స్‌పెర్ట్ కమిటీని వేశారు. ఈ [illegible]ను కాలవల గురించి ప్రభుత్వం ఇచ్చినటువంటి నోటులోనే 236 కోట్ల రూపాయలు అయితే తప్ప యింకా సేద్యం కావలసిన పొలాలకు నీరు రావడానికి వీలు లేని పరిస్థితి వుంది. యీ కాలవలు మరమత్తుకావు, అందువల్ల ఆ 236 కోట్లు యివ్వాలని చెప్పారు. ముఖ్యమంత్రిగారు సావధానంగా వింటున్నారు. అందుకు సంతోషం. ఇప్పుడు మనవి చేసేదేమంటే – కుడి కాలవల క్రింద ఎక్స్‌పెర్ట్ కమిటీ వారు కొన్ని సప్లిమెంటేషను స్కీములను ప్రతిపాదించారు. గుంటూరు, ప్రకాశం జిల్లాలలో 141 స్కీములు అని చెబితే అందులో 65 మాత్రము పూర్తి చేశారు. అదే విధంగా కృష్ణా, పశ్చిమ, గోదావరి, ఖమ్మం జిల్లాలలో 230– అని చెప్పినా– యింకా ఏదీ పూర్తి చేయలేదు. 128 ఒక్క నల్లగొండ జిల్లాలో–ఖమ్మం, కృష్ణా జిల్లాలలో ఒక్క సప్లిమెంటేషను స్కీము చెపట్టలేదు. అందువల్ల తరచుగా యీ కాలవలకు గండ్లు పడడం వలన అక్షలాది ఎకరాలలో పంట నష్టం జరుగుతున్నది. చిన్న ఉదాహరణ చెబుతాను. 90–91లో ఎడమ కాలవకు రెండు సార్లు గండ్లు పడితే, వాటిని పూడ్చడానికి లక్షా 23 వేల రూపాయలు ఖర్చు పెట్టారు. 21 మేయిన్ బ్రాంచ్ కెనాల్‌కు అయిదుసార్లు గండ్లు పడితే దాని రిపేర్లు కొరకు 11 లక్షల ఖర్చు అయింది. అదే విధంగా ఒక్కొక్క సంవత్సరంలో 91–92లో మేయిన్ కెనాల్‌కు అయిదుసార్లు, 21 –మేయిన్ బ్రాంచ్ కెనాల్‌కు రెండు సార్లు పంటలు వేసిన తరుణంలో గండ్లు పడినవి. కుడి కాలవ క్రింద యీ సంవత్సరముతో సహా కలుపుకుంటే – యీ సంవత్సరమే నాలుగు సార్లు గండ్లు పడింది – ఎన్నో సార్లు గండ్లు పడి యిప్పటికే దిగువకు నీరు పోయే పరిస్థితి లేదు. పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుంది. మేంటేనెన్స్‌కు డబ్బు లేదు. పరిస్థితి ఎంత దయనీయంగా వుందో చిన్న ఉదాహరణ చెబుతాను. బెల్...: అధ్యక్షా, ఇది ఎంతో ఆందోళనకరమైనటువంటి విషయం – అయిదు జిల్లాల రైతులకు సంబంధించిన విషయం. పండిత నెహ్రూ గారు దీనిని ఒక జాతీయ ప్రాజెక్టుగా అభివర్ణించారు. 1955వ సంవత్సరములో దీనికి శంఖుస్థాపన చేస్తూ వారు దీనిని ఆధునిక దేవాలయం అని అభివర్ణించారు. అది వాస్తవమైనటివంటి వషయం. నిజంగా ఆధునికమైన దేవాలయం. ఎందుకంటే ప్రజలకు యింత తిండి పెట్టే ప్రాజెక్టు. కాని దురదృష్టం ఏమంటూ – ఈ ప్రాజెక్టు నీళ్లు పడిలిన 23 సంవత్సరాలలోనే తరచుగా మేయిన్ కాలవకు గండ్లు పడి లక్షలాది ఎకరాలలో కోట్లాది రూపాయల పంట సర్వ నాశనం అవుతూ వుంటే రైతుల కండ్ల నుండి నీళ్లు రావడం లేదు–రక్తం చుక్కలు తప్ప–ఇది ఎగ్జాజిరేషన్ కాదు, విచారణ చేయించండి, రుజువు అవుతుంది. మేము దీనిలో కోరింది ఒకటి. భావనరుషి ప్రాజెక్టు అని – ప్రకాశం జిల్లాలో సప్లిమెంటేషన్ స్కీము – మూడు నేల 800 ఎకరాలకు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం – 95 లక్షల ఖర్చు పెట్టి చేశారు. అయితే కేవలం రెండు మూడు లక్షలతో పూర్తి అయ్యే పరిస్థితి వుంటే ఆ రెండు మూడు లక్షలు ఖర్చు పెట్టకుండా వుండడం వల్ల అది మూడు సంవత్సరాల నుండి వృధాగా పడి వుంది. అట్లా అనేక లిఫ్ట్ స్కీమ్సును మూడు వంతుల పని పూర్తి చేసి ఒక వంతు పూర్తి చేయకుండా వుంచారు. ఇలాంటి లెక్కలు అనేకం చెప్పవచ్చు. నేను మనవి చేసేది – ప్రభుత్వం సరైన పద్ధతిలో స్పందించి చర్య తీసుకోవాలి – రైతులు యిందాక ముఖ్యమంత్రిగారిని కలుసుకున్నారు.

ముఖ్యమంత్రిగారికి మనవి చేసేది – మీరు నిర్ణయించిన కమిటీ 236 కోట్లు కావాలని సూచించింది. మీరు ఒకేసారి ఇవ్వలేరు. ఈ కాలువకు ఆ కాలువకు 20 కోట్లు చొప్పున కేటాయించి మూడు సంవత్సరాలలో పూర్తి చేయించండి. మధ్యే వల్నరబుల్ రీచెస్ ఎవ్వెతే వున్నవో, తరుగా గండ్లు పడేవి ఫీవ్వెతే వున్నవో వాటిని పూడ్చడం ద్వారా రైతాంగాన్ని ఆదుకోవాలని మనవి చేస్తున్నాను. ఇంకా మూడు లక్షల ఎకరాలు నీర్దేశించిన ఆయకట్టు క్రింద సేద్యంలోకి రాలేదు. 22 లక్షల ఎకరాల సేద్యం కొరకు నిర్దేశించబడిన జాతీయ ప్రాజెక్టు, ఎంతో కీలకమ్మైనటువంటి ప్రాజెక్టు, నీళ్లు వదిలిన 23 సంవత్సరాలలో ప్రతి సంవత్సరం గండ్లు పడుతూ లక్షలాది ఎకరాలలో పంట దెబ్బ తినడం ఘోరాతి ఘోరమ్మైన విషయం. అందుకని వెంటనే ప్రభుత్వం స్పందించి సరైన నిధులు కేటాయించి దీనిని ఆదుకోవాలని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారిని యీ హౌస్‌లో నేను కోరేది 20 కోట్లు – 236 కోట్లు మీరు ఒకేసారి ఇచ్చి ఆదుకోలేరు. 20 కోట్లు చొప్పున రెండు కాలవలు క్రింద కేటాయించి – ఆ రకంగా మూడు సంవత్సరాలు కేటాయించి – రైతాంగాన్ని ఆదుకోవాలని మనవిచేస్తున్నాను. వల్నరబుల్ రీచెస్‌లో గండ్లు పడితే వాటిని వెంటనే పూడ్చుకపోతే ఏ రకంగాను ఉపయోగం లేదు. దానిని ఆధునిక దేవాలయం అన్నారు. ఆ దేవాలయం శిధిలావస్థకు చేరుకుంది యిప్పటికే – ఇంకా దిగజారిపోనీయకండి అని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

Mr. Deputy Speaker:- The House will be adjourned at 1-45 P.M. 1.40 non to-day and it will again meet at 4-00 P.M., to-day.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా. Sir, Nagarjunasagar project is a national project. ఆంధ్రదేశంలో ఉన్న ఏక్కెక పెద్ద ప్రాజెక్టు అది. దీని దశ కొన్ని సంవత్సరాల తరువాత మ్యూజియంలో పెట్టడానికి కూడా పనికి రాని పరిస్థితి ఏర్పడుతున్నది. వారు వేసిన ఎక్స్‌పర్టు కమిటీ చెప్పింది. బ్యాంక్సులో హెవీ సీపేజెస్ వస్తున్నాయి, భుంగ ఫార్మేషన్సు వస్తున్నాయి, పైపింగు యాక్షన్సు వస్తున్నాయి. బీచెస్ వస్తున్నాయి. స్పిక్వర్సులో డేమేజెస్ వస్తున్నాయి. ఈమధ్య ఖమ్మం జిల్లాలో పోయిన నెలలో రెండు ప్రాజెక్టులు పడిపోయాయి. అంటే ఇది చాలా క్లిష్టమ్మైన పరిస్థితి వస్తున్నది. ఇంకా కాలువ చివర భూములకు త్రాగుకం కాలేదు. కృష్ణా జిల్లాలోని నూజీవీడు, ఇతర ఏరియాలలో కాలేదు. ర్నెట్, లెఫ్ట్ కెనాల్సులో భేలాండ్సుకు ఇంకా నీరు సప్లయి చేయలేదు. వారు ఇతర ప్రాజెక్టులమీద ఎట్లాగ స్పందిస్తున్నారో అట్లాగే నాగార్జునసాగర్ ప్రాజెక్టు మీద కూడ స్పందన కలిగి ప్రతి సంవత్సరం ఇంత డబ్బు అని కేటాయించి ర్నెట్, లెఫ్ట్ కెనాల్సు బాగు చేయకపోతే రాబోయే కాలంలో ఈ పంటలు పండే పరిస్థితి కూడా ఉండదు. రైతుల చేతికి వచ్చినటువంటి పంటను అనుభవించే దిక్కు లేని పరిస్థితి ఉంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకొనే పరిస్థితి ఉంటే దీనివల్ల పర్యవసానం ఏమిటో మీకు తెలుసు.

ప్రజలలో పలు రకాల అభిప్రాయాలు కలుగుతున్నాయి· రైతులంతా వ్యతిరేకమైనటువంటి పరిస్థితులలో ఈవేళ ఉన్నారు· అందుకని ప్రభుత్వానికి ఇప్పటికైనా స్పందన ఏమైనా ఉంటే ఏ సంవత్సరం ఎంత పెడతారో, ఎప్పటిలోగా దీనిని పూర్తి చేస్తారు, రిపేర్సు చేస్తారు అని విషయం తెలియజేయాలని కోరుతున్నాను·

శ్రీ ఎన్·వి· కృష్ణయ్య:– అధ్యక్ష, మధ్యాహ్నం షార్ట్ నోటీసు క్వశ్చన్సు తీసుకొంటున్నారా లేదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– టైము ఉంటే చూస్తాము·

శ్రీ ఎన్·వి·కృష్ణయ్య:– షార్ట్ నోటీసు క్వశ్చన్సు తీసుకున్న తరువాత గవర్నమెంటు బిల్సు తీసుకోండి·

శ్రీ మహమ్మద్ జాని:– అధ్యక్ష, ఇది చాలా ప్రధానమైన సమస్య· దాదాపు 4,5 జిల్లాలలోని రైతాంగానికి సంబంధించిన సమస్య· దాదాపుగా 23 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వవలసింది· దురదృష్టవశాత్తు 3500 కోట్ల ఖర్చు చేసిన తరువాత కూడా ఈ ప్రాజెక్టుకు 60? ఎకరాలకు నీళ్ళు రాని పరిస్థితి ఉంది· ఇది చాలా ఆందోళనకరమైన విషయం· నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి ఒక విషయం తీసుకొని వస్తున్నాను· రైతుల ఆపద్బాంధవుడు, రైతులను అదుకునే ముఖ్యమంత్రి ఉన్నాడని నానుండి ఈవేళ ఆంధ్ర రాష్ట్రంలో ఉంది· ముఖ్యమంత్రిగారు దీనికి రియాక్టు అయి వెంటనే దీనికి డబ్బు 8 కోట్ల రూపాయలు కేటాయించి –దానిలో 4 కోట్ల చొప్పున రైట్ కెనాలుకు, లెఫ్ట్ కెనాలుకు కేటాయించి దయచేసి రైతులను అదుకోవాలని కోరుతున్నాను· ఆ విధంగా దానికి ఎక్కువ డబ్బు కేటాయించి రైతులమ అదుకోవడం కోసం ముఖ్యమంత్రిగారు చర్యలు తీసుకుంటారనే సంపూర్ణమైన విశ్వాసం నాకు ఉంది· ముఖ్యమంత్రిగారిని నేను రిక్వెస్టు చేస్తున్నాను· దీనిమీద రియాక్టు అయి సమాధానం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ కె· విజయభాస్కరరెడ్డి:–అధ్యక్ష, ఈ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రత్యేకత అంత ఇంత కాదని అందరికీ తెలుసు· 1957లో నెహ్రూగారు శంఖుస్థాపన చేసారు· ముఖ్య పట్టణం కర్నూలు నుంచి మేము కారులో బయలుదేరితే నల్లమల్ల కొండలోకారు చెడిపోయి వినుకొండ వెళ్లి అక్కడినుంచి వెళ్లి చూసాము అది మరవిపోలేము·

శ్రీ పి· నాగేశ్వరరావు:– మేము విద్యార్థులుగా వుసాము· వారు రాజకీయ నాయకులుగావుస్తే మేము విద్యార్థులుగా వుసాము·

శ్రీ కె· విజయభాస్కరరెడ్డి:– అదేకాకుండా శ్రీమతి ఇందిరాగాంధీగారు నీళ్ళు వదలిన రోజు ఆ ప్రాజెక్టుకు నేను మంత్రి అయినాను· బాహుశ నల్గొండ, గుంటూరు జిల్లాలలో ఆనాటి శాసనసభ్యులు లేరేమో కాని మిరియాల గూడ– అమరావతి వరకు ఉన్నటువంటి గ్రామాలు ఒకసారి కాదు, 4,5 సార్లు నేను పోయాను· ప్రాజెక్టు దగ్గరకు పోయి, పొలం దగ్గరకు పోయి రైతులతో కూర్చొని ఆ కాలువల ఇబ్బందులు ఏమి ఉన్నాయో, మిగిలిన ఇబ్బందులు ఏమి ఉన్నాయో విచారించి దిట్టం బొండు ప్రొగ్రాం పెట్టి పోసాము· అప్పుడు అవిధంగా 5, 6 మాసాలు నేను గ్రామాలలో తిరిగాను· నీరు వదలిన మొట్టమొదటి సంవత్సరం 87 1/2 యుటిలైజేషను చేసి వరల్డులో రికార్డు సృష్టించారు· అది వరల్డు రికార్డు· ఆనాటి చీఫ్ ఇంజనీరు శ్రీ వాసిరెడ్డి సూర్యనారాయణ గారిని యుఎన్ఓ హోనర్ చేసింది· మన రాష్ట్రానికి నేను మంత్రిగా ఉన్నప్పుడు గౌరవం తెచ్చి పెట్టిన రైతులను నేను మరచిపోవడం కష్టం· ఆ ప్రాజెక్టు మొదటి నుండి తెలుసు కనుక మొట్టమొదటినుంచి కాలువల డిజైన్‌లో పొరపాటు ఉందన్న విషయం కూడా నాకు తెలుసు· మాచర్ల దగ్గర నుంచి కానీ, చిలకుర్తి దగ్గరనుంచీ కాని – ఫసు డిస్ట్రిబ్యూటరీ దగ్గరనుంచీ లేలాండు ప్రాబ్లమ్సు ఉన్నాయి· కృష్ణా నది ఒడ్డు అటు కాని ఇటు కాని ప్రాజెక్టు నీళ్ళు వదలినప్పటినుంచి ఇబ్బందులు ఉన్నాయి· శ్రీ వెంకటేశ్వరరావుగారు చెప్పినట్లు కాలువలలో కొంత డిఫెక్టు ఉన్న మాట వాస్తవం· అది కాక మొన్న వేసవికాలం నుూటీవేడు ఆ ప్రాంతంలో మంచివేశ్లకు చాలా ఇబ్బంది వస్తే మంచినీళ్ళు వదలమని ఒక చీఫ్ ఇంజనీరును అక్కడ కూర్చోబెట్టి 4, 5 రోజులు అక్కడ చెరువులు నింపాలని ప్రయత్నం చేసాను, నీళ్ళు పోలేదు, ఇబ్బందులు వస్తున్నాయి· దీనికన్నా ముఖ్యంగా – కుడి, ఎడమ కాలువలు తెగిపోవడం ప్రారంభించాయి· దీనిని మొదట కట్టినప్పుడు బాగా కన్‌సాలిడేట్ చేయలేదా లేక తరువాత ఏమి వచ్చిందో తెలియదు కాని ఈ పిక్నిక్ మాత్రం కాలువలలో ఉన్నాయి· నీళ్ళు సరిగా పోవడం లేదు· ఇటు కాని అటు కాని కాలువలు తెగిపోతున్నాయి· దీనిని గురించి, 2, 3 టెక్నికల్ కమీటీలు వేసిన మాట కూడా వాస్తవం· నేను వచ్చిన తరువాత పోయిన సంవత్సరం దీనిని గురించి ఆలోచన చేసాము· ఇది మొత్తం హూర్తి కావడానికి కొన్ని ఈ కాలువల డిఫెక్ట్సు తీసివేయడానికి కాని టెక్నికల్ రిపోర్టు ప్రకారం 300 కోట్లు· ఇప్పుడు 150 కోట్లు ఒకటి, 150 కోట్లు ఒకటి· 300 కోట్లు అవుతుంది· ఇప్పుడున్నటువంటి పరిస్థితులలో 300 కోట్లు నేను ఒకేసారి ఇస్తానని చెప్పలేను కాని వరల్డు బ్యాంకుకు ఫోజ్ చేయాలనే ప్రయత్నం చేస్తున్నాము· కాని వరల్డు బ్యాంకు లోను ఎప్పుడు వస్తుందో లేదో తెలియదు· రైతులు ఈ పంటలు నష్టపోతున్నారు· ఈ ఆందోళన అన్ని పార్టీలలోను ఉంది· ఇది ఒక పార్టీ సమస్య కాదు, అందరి రైతుల సమస్య· మా వాళ్ళు కూడా చాలా ఒత్తిడి తెచ్చారు నామీద· అన్ని పార్టీలకు సంబంధించిన రైతులు వచ్చి కలిసారు· ఇది అందరి సమస్య కనుక ప్రభుత్వం స్పందించక తప్పదు· మాకు ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఉన్నాయి· ఏవో ఉద్యమాలు తెచ్చారు· కాదనలేక పోయాము సారా ఉద్యమం· పి·ఆర్·సి ఉంది· రైస్ ఇస్యూ ప్రాయిస్ రెండు సార్లు పెంచడంతో అది కూడా పెరిగింది· ఏమి పెరిగినా రైతుల సమస్య కనుక వరల్డు బ్యాంకు లోను వచ్చేవరకు

రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: 1) పట్టు గూళ్ల ధరల్లు తగ్గుదలను గూర్చి, 2) మల్బరీ రైతుల కష్టాలను గూర్చి.

కాకుకోకుండా రేపు పిబ్రవరిలో ప్రవేశ పెట్టే బడ్జెటులో మా ఇబ్బందులు ఏమీ ఉన్నాసరే ఎంత వెల్లైతే అంత డబ్బు ఖర్చుపెసి తేగే వేక్ పాయింట్సును మాత్రం రిపేరు చేయించడానికి ప్రభుత్వం మీమీ ఇస్తుంది. పంట పోకుండా, రైతుల పంటను రక్షించడానికి ప్రభుత్వం ఏమ్మైనా చర్య తీసుకొంటుంది. అంచనాపెసి ఈవేళ చెప్పలేను కాని ఈ తెగిపోయే వేక్ పాయింట్సును రిపేరు చేసేదానికి మాత్రం డబ్బు ఈ బడ్జెటులో అంటే పిబ్రవరిలో ప్రెజంటు చేసే బడ్జెటులో తప్పకుండా పెడతాను.

(చప్పట్లు)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్ష, ఒక క్లారిఫికేషను.

మిస్సరు డెప్యూటీ స్పీకరు:- క్లియర్‌గా ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పేసారు. ఇక క్లారిఫికేషన్సు లేవు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- నాకు అవకాశం యిచ్చినారు. ముఖ్యమంత్రిగారు నాకు అవకాశం యిచ్చినారు. నన్ను ఒక క్లారిఫికేషను అడగనివ్వండి.

1.51 మ. Mr. Deputy Speaker:- Now the House is adjourned to meet again at 4-00 P.M. to-day.

(The House then adjourned at 1-50 P.M. to meet again at 4-00 p.m.)

సభ తిరిగి సాయంత్రం 4-00 గంటలకు సమావేశమ్మైనది
(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

సభాసమక్షములో వుంచిన పత్రాలు

Mr. Speaker: All Papers are deemed to have been laid.

Papers Laid on the Table of the House:

1. Commission of Inquiry on the death of Mondi Venkatesu in Dharmavarm Police Station:

" A copy of the Report of the Commission of Inquiry to enquire into the death of Mondi Venkatesu in Dharmavaram Police Station and Death of three persons in the Police Firing in Dharmavaram Town of Ananthapur District on 31.8.92 together with memorandum of action taken thereon, in accordance with Section 3 of sub-section (4) of the Commissions of Inquiry Act, 1952."

2. 19th Annual Report of A.P. State Agro Industries Development Corporation, for the year ended 31.3.1988:

" A Copy of the 19th Annual Report and Accounts for the year ended 31.3.1988 of Andhra Pradesh State Agro Industries Development Corporation Limited together with the Auditors' Report and the report of the COmptroller & Auditor - General of India in pursuance of Section 619-A of the Companies Act, 1956."

3. Annual Accounts of the APSRTC for 1990-91 and 1991-92:

"A copy of the Annual Accounts of the Andhra Pradesh State Road Transport Corporation for the year 1990-91 and 1991-92 together with the Audit Report thereon, as required under Section 33 (4) of Road Transport Corporation Act, 1950."

4. Board of Secondary Education Rules issued in G.O. Ms. No. 393, Education, dated28.11.1992:

" A copy of the amendments to the Constitution of Board of Secondary Education Rules issued in G.O. Ms. No. 393, Education dt. 28.11.1992, as required under sub-section (3) of Section 99 of the Andhra Pradesh Education Act, 1992."

5. 14th Annual Report and Accounts of A.P. Fisheries Corporation Limited, for the period ended 30.6.1988:

" A copy of the 14th Annual Report and Accounts on the working of the Andhra Pradesh Fisheries Corporation Limited, Hyderabad, together with the Audit Report for the period ended 30.6.1988, as required under Section 619-A of the Companies Act, 1956."

6. Amendments issued to the A.P. Excise Act, 1968:

" Copies of amendments issued in G.O.Ms.No. 839, Rev. (Ex.III) Dept., dt. 28.8.93, G.O.Ms. No. 840, Rev. (Ex.III) Dept., dated 28-8-93, G.O.Ms.No. 948, Rev.(Ex-III) Dept., dt. 30.9.93 and G.O.Ms.No. 1093, Rev. (Ex.III) Department., dated 8.11.93 as required under sub-section (4) of Section 72 of the Andhra Pradesh Excise Act, 1968."

7. Copies of G.Os issued for the A.P. Excise Act, 1968:

"Copies of the G.O.Ms.No. 703, Rev. (Ex.II) Dept., dt. 26.7.93, G.O. Ms.No. 953, Rev. (Ex.II) Dept., dt. 30.9.93, G.O.Ms.No. 954, Rev. (Ex.II) Dept., dt. 30.9.93, G.O.Ms. No. 1213, Rev. (Ex.II) Dept., dt. 1.12.93 and G.O.Ms. No. 1214, Rev. (Ex.II) Dept., dt. 1.12.93 as required under sub-section (4) of Section 72 of the Andhra Pradesh Excise Act, 1968."

PRESENTATION OF THE REPORTS OF THE COMMITTEE OF PRIVILEGES
SRI AGISAM VEERAPPA :

Sir, I beg to move:

"That leave be granted to present the following of the Committee of Privileges:

I. 8th Report of the Committee of Privileges on the case relating to the question of breach of Privilege against Sri R.L.N. Patro, MRO (Retd.) Amadalavalasa.

II. 9th Report of the Committee of Privileges on the case relating to the question of breach of Privilege against Sri B.V. Prakash, Administrative Officer, ITDA, Parvatipuram, Vizianagaram District.

III. 10th Report of the Committee of Privileges on the case relating to the question of breach of Privilege against Sri C. Narasimha Raju, SDPO, Guntur.

Mr. Speaker: Motion moved. Now, the question is:

"That leave be granted to present the following Reports of the Committee of Privileges:

I. 8th Repdort of the Committee of Privileges on the case relating to the question of breach of Privilege against Sri R.L.N. Patro, MRO (Retd.) Amadalavalasa.

II. 9th Report of the Committee of Privileges on the case relating to the question of breach of Privilege against Sri B.V. Prakash, Administrative Officer, ITDA, Parvatipuram, Vizinagaram District.

III. 10th Report of the Committee of Privileges on the case relating to the question of breach of Privilege against Sri C. Narasimha Raju, SDPO, Guntur.

(Pause)

The mction was adopted and the Reports were presented.

SRI AGISAM VEERAPPA :
Sir I beg to move :

"That the recommendations contained in the Eigth, Ninth and Tenth Reports of the Committee of Privileges presented to the House today, be adopted."

Mr. Speaker : Motion moved. Now, the question is:

"That the recommendations contained in the Eighth, Ninth and Tenth Reports of the Committee of Privileges presented to the House today, be adopted."

(Pause)

The motion was adopted and the recommendations contained in the Eighth, Ninth and Tenth Reports of the Committee of Privileges were adopted.

శ్రీ యం· ఓంకార్: అధ్యక్షా, మేము అంగీకరించాం. కాని ఒక విషయం· మన సాంప్రదాయం ఏమిటంటే ప్రివిలేజెస్ కమిటీ రెకమండేషన్స్ గాని, ఇతర హౌస్ కమిటీల రెకమండేషన్స్ గాని హౌస్‌లో పెడుతున్నాం కాని ఎన్నడూ వాటిగురించి చర్చించిన పాపాన

పోలేదు. రెండవది వాటి కంపెనీస్ రిపోర్ట్‌ను కమిటీలలో కూడా రావడంలేదు. పెగా కమిటీలయొక్క రిపోర్ట్‌ను అంటే ఎవరికీ పిలువలేని పరిస్థితి ఏర్పడింది, ఈ పరిస్థితిని దూరంచేయండి.

సభాకార్యక్రమము

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు:- అధ్యక్షా, నా రిక్వెస్ట్ ఏమింటంటే సెషన్ ఈ రోజువరకే అని నిర్ణయించారు. కాని మీరు రెండు అంశాలకు సంబంధించిన రూలింగ్స్ ఇవ్వవలసి ఉంది. అందులో ఒకటి బెర్నెట్స్‌కు సంబంధించిన హౌస్ కమిటీ రిపోర్ట్‌పై చేసిన వ్యాఖ్యలకు సంబంధించింది. మొత్తం మీ దగ్గర రెండు ప్రివిలేజ్ మోషన్స్ ఉన్నాయి. అదేవిధంగా ఎన్.టి. రామారావుగారికి సంబంధించి కూడా ఇస్తామన్నారు. మంగంపేట బెర్నెట్స్ మీద - there is a clear direction to the Government that they have to collect lakhs of rupees. But they have not collected. It is a breach of privilege. రాజశేఖర్ రెడ్డి గారు గాని, రవీంద్రారెడ్డి గారు గాని, దివాకర్‌రెడ్డి గారు గాని వీటితో మీకు సంబంధంలేదు, మేము సర్దుబాటు చేసుకొంటామంటే చేసుకొమ్మనండి. అది వారి ఇంటర్నల్ ఇష్యూ అని వారు అనవచ్చు కాని కోట్లాది రూపాయల విషయం ఏమిటి? అక్కడ మానుమెంట్‌ను నాశనం చేశారు. ఈ రెండింటిమీద ఎప్పుడు రూలింగ్స్‌ఇస్తారు? I want a final ruling from the chair.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు మీరు కూర్చుంటేనే రూలింగ్.

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము:
హైదరాబాదు ఆల్విన్ కార్మికులకు జీతాలను, బోనస్‌ను చెల్లించుటను గూర్చి.

శ్రీ ఎ. నరేంద్ర:- అధ్యక్షా, మంత్రిగారు ఈ డిపార్ట్‌మెంట్‌కు కొత్తగా వచ్చారు, వారికి ఈ అంశంపై పూర్తి అవగాహన లేదు, ముఖ్యమంత్రిగారేమో పథలో లేరు.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు మీరు చెప్పేది చెప్పండి. జవాబు తరువాత రెస్టింగ్‌లో వస్తుంది.

శ్రీ ఎ. నరేంద్ర:- ఇప్పుడు సమాధానం లేకుంటే మాట్లాడేది ఎందుకు? మంత్రిగారు ప్రిపేర్ అయి లేరు.

మిస్టర్ స్పీకర్:- నేనేం చేయాలి? ముందు మీరు మాట్లాడవలసింది మాట్లాడితే వారు మాట్లాడతారో లేక రిటన్‌లో పంపుతారో చూద్దాం.

Sri V. Rambhupal Chowdary:- Sir, Let me make my stand very clear. నేను కొత్తగా ఈ శాఖకు వచ్చినా అవగాహన చేసుకొని రిప్లయి ఇస్తే

[illegible] నాకు ఉంది· దానిగురించి కాదు· కాని ఉదయం డిప్యూటీ స్పీకర్‌గారు వున్నప్పుడు [illegible] కేవలం బిల్స్‌ను మాత్రమే తీసుకోవడం జరుగుతుందని చెప్పడంవల్ల ఇప్పుడు నేను ఆ క్వెశ్చన్‌ను వేలేదు· జస్ట్ కోరం కోసం వచ్చాను· అన్నింటికీ సమాధానాలు చెప్పడానికి ఉదయం వచ్చి చివరిదాకా వుండిపోయాను· అప్పుడు ఇది రాలేదు, మధ్యాహ్నం కేవలం బిల్స్ తీసుకొంటామని డిప్యూటీ స్పీకర్‌గారు చెప్పారు····

శ్రీ ఎ· నరేంద్ర:– సమయం ఉంటే తప్పక షార్ట్ నోటీసు క్వశ్చన్స్ కూడా తీసుకొంటామని డిప్యూటీ స్పీకర్‌గారు స్పష్టంగా చెప్పారు···· ఇప్పుడు మంత్రిగారు ప్రిపేర్ అయిలేనని అంటున్నారు····

మిస్టర్ స్పీకర్:– నేను సమాధానం చెప్పేమటుకు చెపుతాను అన్నారు· మీరు ప్రారంభించండి·····

శ్రీ ఎ· నరేంద్ర:– అధ్యక్షా, ఈ రాష్ట్రానికి ఆల్విన్స్ అనేది ఒక చారిత్రాత్మక మైన, ఒక ప్రతిష్టాత్మకమైనటువంటి సంస్థ· ఇది రాష్ట్ర ప్రభుత్వానికి ఒక సవాలు లాంటిది· అయితే ఇప్పుడు దాని పరిస్థితి విషమించిపోయిన కారణంగా ఎవరూ ఏమీ చెప్పే పరిస్థితిలో లేరు· 1985వ సంవత్సరం దాకా అది లాభాలలో నడిపింది; డివిడెండ్స్ పంచి పెట్టారు· ఆ తరువాత డివిడెండ్స్ లేకుండా, అప్పులు లేకుండా ఆ కంపెనీ రన్‌కావడం జరిగింది· తరువాత అది మెల్లమెల్లగా నష్టాల ఊబిలోకి వస్తోందని, 1991 నాటికి అది పూర్తిగా నష్టమైపోయిందని దానిని ఎత్తివేయాలనో లేక దానిగురించి పూర్తిగా పట్టించుకోకూడదని ప్రభుత్వం అనుకొందేమో నాకు తెలీయదు కాని అది మాత్రం వాస్తవమైన విషయం· ప్రభుత్వపరంగా వుండేటటువంటి ఈ సంస్థను అదే మేనేజ్‌మెంటుతో నడుపుతామనీ, కనీసం 30, 40 కోట్లు ఇస్తే ఈ కంపెనీ నడుస్తుందని ఆనాడు గట్టిగా వాదించడం జరిగింది· అయినా ప్రభుత్వం పట్టించుకోలేదు, 40 కోట్లు ఇవ్వలేదు· అయితే 22 మాసాలుగా ప్రతి నెలా మూడు కోట్ల రూపాయలచొప్పున ఈ రోజువరకూ జీతాలు చెల్లిస్తూ వస్తూన్నారు· పనిలేకపోయినా జీతాలు ఇస్తున్నందుకు నేను ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలపడానికి సిద్ధంగా వున్నప్పటికీ పనిలేకుండా డబ్బు తీసుకోవడం అనేది సబబైన విషయం కాదు· అదే సాంప్రదాయం అంధ్ర రాష్ట్రంలో వున్న పరిశ్రమలలో గనక కొనసాగిస్తే ఉత్పత్తి లేకుండా జీతాలు ఇవ్వడం అనేది నేరం క్రిందికి కూడా వస్తుంది· అది సరైన విధానం కూడా కాదని నేను మనవిచేస్తున్నాను· ఆ యూనిట్స్‌ను రన్ చేయడానికి 30, 40 కోట్ల రూపాయలు ఇవ్వడానికి వెనుకాడిన ప్రభుత్వం 140 కోట్లు ఈ విధంగా ఖర్చుపెట్టడం జరిగింది· ఇది దురదృష్టకరమైన విషయం· ఎందుకు ప్రభుత్వం ఈ విధంగా నిర్ణయించిందో నాకు అర్థంకాని పరిస్థితి ఏర్పడింది· అయితే ఈ మధ్య కాలంలో దీనిని బి·ఐ·ఎఫ్·ఆర్·కు రెఫర్ చేశారు· దానిగురించి సిన్నకాక మొన్న ఒక నిర్ణయానికి వచ్చారు, అది కూడా పూర్తిగా నిర్ణయం జరగలేదు· ఆ కంపెనీని ఓల్టాస్ తీసుకోవాలన్న అంశం వుండింది· అయితే ఓల్టాస్ కంపెనీవారు వచ్చి బేరమాడి ప్రభుత్వంతో డబ్బు

ఇవ్వించవలసి దానిని నడుపుతున్నారు కాని ఓల్టాస్‌వారు నయాపైసా కూడా పెట్టలేదు· 40 కోట్లు ఇవ్వమని ప్రభుత్వాన్ని మేనేజ్‌మెంట్ అడిగినప్పుడు ఇవ్వకుండా మిగతా రాయితీలన్నీ ఇచ్చి ఓల్టాస్ కంపెనీని నడపమని చెప్పారు· ఇది వివిత్రంగా ఉంది· అందులో తొమ్మిదిన్నర వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు· అయినా దీనిలో ఒక భాగం మాత్రమే ఓల్టాస్‌కు ఇస్తున్నారు, దీనిలో ఇంకో రెండు డివిజన్స్ ఉన్నాయి· ఆటో డివిజన్ అని, వాచ్ యూనిట్ అని రెండు విభాగాలు వున్నాయి· ఆ యూనిట్స్‌లో ఉన్న కార్మికుల భవిష్యత్తు ఏమిటనేది తెలియజేయకుండా ఈ రోజున రిఫ్రిజిరేషన్ యూనిట్‌ను మాత్రమే ఓల్టాస్‌కు ఇవ్వడం జరిగింది· ఆటో డివిజన్, వాచ్ యూనిట్ ఈ రెండూ మిగిలిపోయాయి· ఈ రెండింటి సంగతి కూడా తేల్చవలసిన అవసరం ఉంది· ప్రభుత్వం తరఫున మొన్న బి·ఐ·ఎఫ్·ఆర్· ముందు ఈ రెండింటినీ ప్రభుత్వమే నడిపించే ఆలోచన వున్నట్టు చెప్పడం జరిగింది· అయితే ఒక వైపు వాచ్ యూనిట్‌వల్ల నష్టం వచ్చిందని ప్రభుత్వమే చెప్పి మరోవైపు దానిని తామే నడుపుతామని ప్రభుత్వం చెప్పడం చాలా శోచనీయంగా ఉంది· ఇది ఆశ్చర్యకరంగా కూడా కనపడుతున్నది· అసలు ఈ రెండు యూనిట్స్‌లో వున్న వర్కర్స్ యొక్క భవిష్యత్తు ఏమిటని అడుగుతున్నాను· అదేవిధంగా ఆటోయూనిట్‌లో ఎక్సెస్‌గా వున్న వర్కర్స్‌ను ఎడ్జస్ట్ చేయాలన్న విషయం ఎవరు పట్టించుకొంటారు? ఈ వర్కర్స్‌ను కూడా ఇదివరకు 1400 మందిని వివిధ ప్రభుత్వ డిపార్ట్‌మెంట్లకు పంపించిన విధంగా వీరిని కూడా పంపించడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా? ఈ ఆటో యూనిట్‌ను నడపడానికి ప్రభుత్వం దగ్గర పైసా లేదు· లేక దీనిని నడపడానికి ఇతర రాష్ట్రంనుంచి ఏమైనా ఆర్డర్స్ ఉన్నాయా లేదా అన్నది ఇంకా తెలియనటువంటి పరిస్థితి ఉంది· అయితే నేను అడిగేది ఏమిటంటే ఆటో యూనిట్‌ను నడపడానికి కావలసిన ఆర్డర్స్‌ను తెచ్చి ప్రభుత్వమే నడపడానికి సిద్ధంగా ఉందా? వాచ్ యూనిట్‌ను ప్రభుత్వమే నడపడానికి సిద్ధంగా ఉందా? ఈ రెండు విషయాలను గురించి స్పష్టంగా సభలో మంత్రిగారు చెప్పవలసిన అవసరం ఉంది· అయితే ఈపాటికి వర్కర్స్‌కు ఎక్స్·టి·సి· ఇవ్వవలసి వుండింది, కాని ఇప్పటిదాకా ఇవ్వలేదు· అదేవిధంగా నవంబర్ 30వ తేదీలోగా బోనస్ ఇవ్వవలసి వుండింది, కాని బోనస్ కూడా ఇవ్వలేదు· ఎల్·టి·సి· రాలేదు, బోనస్ రాలేదు, పైగా ఎగ్రిమెంట్‌ను మూడు సంవత్సరాలవరకు అడగకూడదని వర్కర్స్ యూనియన్‌కు, మేనేజ్‌మెంట్‌కు మధ్య ఒప్పందం చేసుకొనే విధంగా ఒక సబ్–కమిటీ ఏర్పాటై ఉంది· అందులో గౌరవనీయులు ధర్మారావుగారు, గౌరవనీయులు జనార్ధన్‌రెడ్డిగారు అనాడు ఇండస్ట్రీస్ మినిస్టరుగా వున్న గౌరవనీయులు సంతోష్‌రెడ్డిగారు, గౌరవనీయులు రోశయ్యగారు – ఈ నలుగురూ ఆ సబ్–కమిటీలో మెంబర్స్‌గా ఉన్నారు· వారు నాలుగైదు సార్లు సమావేశమై యూనియన్ నాయకులతో చర్చలు జరిపి వారితో ఒక ఒప్పందం చేయించారు· దీనిని ఓల్టాస్‌కు ఇవ్వడం జరుగుతోంది కాబట్టి ఎగ్రిమెంట్ అనేది ఈ సంవత్సరం మీరు అడగకూడదు, ఈ ఎగ్రిమెంట్‌కు బదులుగా ప్రభుత్వపరంగా నాలుగు కోట్ల రూపాయలు వర్కర్స్‌కు లక్‌సమ్‌గా ఇవ్వడం జరుగుతుందని రిటన్ ఎగ్రిమెంట్ కూడా ఎంటర్ అయ్యారు· 1992, మార్చ్ 12న ఆ ఎగ్రిమెంట్ జరిగింది· ఎగ్రిమెంట్ అయిన తరువాత రెండు మాసాలలోగా ఈ డబ్బును చెల్లిస్తామని స్పష్టంగా వున్నప్పటికీ దానికి

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చి
విషయము : (1) హైదరాబాదు ఆల్విన్ కార్మికుల
క్షేతాలను, బోనస్‌ను చెల్లించుటను గూర్చి.

పిలువలేనటువంటి పరిస్థితి ఏర్పడింది. రెండు మాసాలనేది పోయినా, ఇప్పటికి ఒకటిన్న సంవత్సరం కావస్తున్నా ఆ ఎగ్రిమెంట్‌ను ఇంప్లిమెంట్ చేయడానికి ఇంతవరకూ ఎలాం చర్యలూ తీసుకులేకపోవడం గమనించవలసిన విషయం. సబ్-కమిటీలో మంత్రివర్యులు వుండి నాలుగు కోట్ల రూపాయలు ఇస్తామని ఎగ్రిమెంట్ చేయించారు. వర్కర్స్‌కు నాలుగు కోట్ల రూపాయలు ఎప్పుడు పే చేస్తారని అడుగుతున్నాను. వర్కర్స్‌కు ఎగ్రిమెం ప్రకారం నాలుగు కోట్ల రూపాయలు ఇవ్వవలసిన నైతిక బాధ్యత మీ పైన ఉంది. రెండు మాసాలలోనే డబ్బు చెల్లిస్తామని చెప్పి, ఇప్పటికి 29 మాసాలు గడిచిపోయినా డబ్బు ఇవ్వ పోవడం శోచనీయం. మంత్రులే వుండి మాట నిలుపుకోకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది అందువల్ల బోనస్ ఎప్పుడు ఇస్తారు, ఎల్.టి.సి. ఎప్పుడు ఇస్తారు, వర్కర్స్‌కి లక్షసమ్‌గా ఇస్తామన్న నాలుగు కోట్ల రూపాయలు ఎప్పుడు చెల్లిస్తారు? అలాగే ఆటో డివిజన్, వాచ్ యూనిట్లలోని వర్కర్స్ యొక్క భవిష్యత్తు ఏమిటి? ఆటో యూనిట్‌లో ఎక్సె వర్కర్స్ ఉన్నారంటున్నారు, వారి భవిష్యత్తు ఏమిటి? వారిని ఏమిచేయబోతున్నారు? ఈ 5.6 ప్రశ్నలకు సమాధానం ఇవ్వవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను

Sri V. Rambhupal Chowdary:- Sir, before I give my reply let me read the Statement first.

STATEMENT

Hyderabad Allwyn Limited is a State Government Under taking with an equity base of Rs. 28 crores and employ nearly 11,000 personnel. Having become sick under the provisions of the Sick Industries Amendment Act, the Company ha been registered with the Board for Industrial & Financia Reconstruction (BIFR). IDBI is the Operating Agency.

2. The BIFR in their hearing on 24th December, 1993 directe the Operating Agency to re-examine the viability and othe aspects of the Rehabilitation Scheme including the Watch Auto divisions and submit a report to BIFR for their consideration on or before 14th january, '94. Necessary information to facilitate action by the IDBI is being furnishe to IDBI.

3. The issue of payment of bonus/ex-gratia by State Leve Public Enterprises has been considered by the Government and

a policy decision has been taken not to sanction bonus until further orders. Speaker Sir, As the Union leader, Sri Narendra 4.20
is much aware of the problems. ఇది ఎందుకు సిక్ అయిందన్న కారణాల సం-
కోలికి నేను పోదలచుకోలేదు. అందుకు అనేక కారణాలు ఉన్నాయి. దానిని ఏ విధంగా
రివైవ్ చేయాలన్నదే ప్రభుత్వ తపన. దీనిని బి.ఐ.ఎఫ్.ఆర్.కు ఎందుకు రెఫర్
చేశారంటే బి.ఐ.ఎఫ్.ఆర్. అకుం క్రింద ఇది ఎట్రాక్ట్ అయింది కాబట్టి తప్పకుండా
బి.ఐ.ఎఫ్.ఆర్.కు వెళ్లవలసిన అవశ్యకత ఏర్పడింది. పేపర్ టెన్‌లో పేపర్ డిసిషన్
తీసుకొని ఉంటే అది సిక్ అయ్యే ఇండస్ట్రీ మాత్రం కాదు. పేపర్ టెన్‌లో పేపర్
డిసిషన్స్ తీసుకోకపోవడంవల్ల ఇది జరిగింది. నాలుగు సంవత్సరాలలో అఫ్‌నార్మల్‌గా
ఎంప్లాయీస్ మెంట్ కూడా పెరిగింది. అదొక్కటే సిక్ కావడానికి కారణమని నేను చెప్పను కాని
అనేక కారణాలలో అది కూడా ఒకటి. బి.ఐ.ఎఫ్.ఆర్.లో వున్న ఆల్విన్‌ను ఏవిధంగానైనా
రివైవ్ చేయాలన్న ఉద్దేశంతో క్షేబినెట్ ఒక నలుగురు మంత్రులతో ఒక సబ్‌కమిటీని కూడా
కానిస్టిట్యూట్ చేసి యూనియన్ లీడర్స్‌తో కూడా క్షుణ్ణంగా డిస్కస్‌చేసి రివైవ్ చేయడానికి
ప్రయత్నంచేసిన సంగతి మీ అందరికీ తెలుసు. ముఖ్యంగా హైదరాబాద్ ఆల్విన్‌లో ఆటో
డివిజన్ సంగతి, వాచ్ డివిజన్ సంగతి నరేంద్రగారు చెప్పారు. ఓల్టాస్‌వారు 11 వేల
మందిలో 5 వేల మందిని తీసుకొంటామన్నారు. అందుకు సబ్‌కమిటీ కూడా రెకమండ్
చేసింది. ఇక ఆటో డివిజన్, వాచ్ డివిజన్లలో మిగిలివోయిన ఎక్సెస్ స్టాఫ్‌ను
గవర్నమెంట్‌లో ఏదో విధంగా ఎడ్జస్ట్‌మెంట్ చేయాలన్న ఉద్దేశంతో కొందరిని వేరే
డిపార్ట్‌మెంట్లలోకి తీసుకోవడం కూడా జరిగింది. ముఖ్యంగా నరేంద్ర గారు ఆటో డివిజన్
వాచ్ డివిజన్ అనుకొన్నంత ప్రాఫిట్‌మేకింగ్‌గా లేవు, ప్రభుత్వం ఏవిధంగా వాటిని వయబుల్
చేస్తుందని అడిగారు. రిఫ్రిజిరేషన్ యూనిట్‌ను ఓల్టాస్‌కు ఇవ్వడానికి బి.ఇ.ఎఫ్.ఆర్.లో
క్లియర్ చేయడానికి మిగతా రెండు యూనిట్స్‌ను కూడా వయబుల్‌గా చూపించే బాధ్యతకు
ప్రభుత్వం తీసుకొంటే తప్ప సాధ్యంకాదు కాబట్టి మిగతా రెండు యూనిట్స్‌ను కూడా
వయబుల్‌గా నడపవలసిన అవసరం ఏర్పడింది. మొన్న అంటే 1993, డిసెంబరు 24వ తేదీన
జరిగిన బి.ఐ.ఎఫ్.ఆర్. మీటింగ్‌లో కూడా ప్రధానంగా ఈ రెండు విషయాలను గురించి
అడగడం జరిగింది. వారు అపరేటింగ్ ఏజెన్సీ అయిన ఐ.డి.బి.ఐ. నీ ఈ రెండు యూనిట్ల
వయబిలిటీ గురించి అడగడం జరిగింది. కాబట్టి ప్రభుత్వపరంగా ఆ రెండు యూనిట్ల వయబిలిటీ
గురించి ఐ.డి.బి.ఐ.కి నచ్చచెప్పవలసిన అవసరం ఎంతయినా ఉంది. రిఫ్రిజరేటర్ యూనిట్‌ను
ఓల్టాస్‌కు ఇవ్వాలంటే మిగతా యూనిట్స్‌ను వయబుల్ చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం
చర్య తీసుకొంది. ప్రభుత్వపరంగా అప్పుడు కుదుర్చుకొన్న ఒప్పందం ప్రకారం మూడు
సంవత్సరాలవరకు పెన్షనేషన్ చేస్తున్నాం కాబట్టి ఎంప్లాయీస్‌కు సంబంధించిన పేజెస్‌కు
అదనంగా 4 కోట్లు ఇస్తామని ప్రభుత్వం అంగీకరించిన మాట వాస్తవం. ఇప్పుడు కూడా
దానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రభుత్వం డబ్బు ఇవ్వడానికి అన్ని ప్రయత్నాలు
చేస్తోంది. ఫైనాన్షియల్ కన్‌స్ట్రయింట్స్‌వల్ల కొంత ఆలస్యమయిందేమో కాని తప్పకుండా
ఇస్తుంది. ఇక ఎక్స్‌గ్రేషియా విషయంలో ప్రభుత్వం ఒక పాలసీ డిసిషన్ తీసుకొంది.
భవిష్యత్తులో పబ్లిక్ ఎంటర్‌ప్రైసెస్‌కు సంబంధించిన నష్టాలలో వున్న యూనిట్స్‌కు

 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయము : (1) హ్యాదరాబాదు ఆల్విన్ కార్మికులకు బోనస్‌ను చెల్లించుటను గూర్చి·

సంబధించి బోనస్ ఇవ్వకూడదని పాలసీ డిసిషన్ తేసుకోవడం జరిగింది కాబట్టి అది సాధ్యపడలేదు· ముఖ్యంగా హ్యాదరాబాద్ ఆల్విన్ ప్రతిష్ఠాత్మకమైన యూనిట్· ఏవిధంగానైనా దీనిని రివైస్ చేయాలనీ, అందులో వున్నవారికి ఉపాధి కల్పించాలనేదే ప్రభుత్వ ధ్యేయం· ప్రభుత్వంకూడా దీనిని ఒక ప్రతిష్ఠాత్మకమైన సంస్థగా భావించి అన్ని ప్రయత్నాలు చేస్తోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను·

శ్రీ ఎ· నరేంద్ర: అధ్యక్ష· ఎక్స్‌గ్రేషియా ఎవరూ అడగలేదు, ఇక బోనస్ అసేది స్టాట్యుటరీ· బోనస్ అనేది సిక్ అయినా ఇవ్వాలి· నష్టాలలో ఉన్న కంపెనీలకు బోనస్ ఇవ్వకూడదు, ప్రభుత్వపరంగా నడిపే కంపెనీలకు ఇవ్వకూడదు అంటే అసలు ప్రభుత్వపరంగా వున్న కంపెనీలు ఒక్కటైనా లాభాలలో ఉందనేది మీరు సెలవిస్తారా? ఏ కాంపెనీకూడా లాభాలలో లేదు· అయితే నాలుగుకోట్ల రూపాయలు ఇవ్వాలన్న ఒప్పందానికి ప్రభుత్వం కట్టుబడివుందన్నారు· నేను చెప్పులు అరిగేటట్లుగా ముఖ్యమంత్రి గారి దగ్గరికి, రోశయ్యగారి దగ్గరికి, సి·ఎస్· గారి దగ్గరికి, ప్రతి ఒక్కరి దగ్గరికి వెళ్ళాను· ఆఖరికి కొత్తగా వచ్చిన రాంభూపాల్ చౌదరి దగ్గరికి కూడా నేను తిరగడం జరిగింది· అనేకసార్లు అనేకమంది దగ్గరకు పోయినా ఇచ్చిన సమాధానం ఏమిటి? ఆయన దగ్గరికి పో, అయన దగ్గరకు పో అనే, నన్ను అవిధంగా తిప్పి నిర్ణయం చేయని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని మంత్రిగారు చెపుతోంటే ఏవిధంగా నమ్మమంటారు? మీద్వారా అడిగేది ఒక్కటే· ఎప్పుడు ఇస్తారో ఈ సభలో స్పష్టంగా హామీ ఇవ్వాలి· ఇది 9 వేల మంది కార్మికులకు, అంటే 9 వేల కుటుంబాలకు సంబంధించిన సమస్య· బోనస్ ఎప్పుడు ఇస్తారు? అట్లో యూనిట్‌లోని ఎక్సెస్ వర్కర్స్ భవిష్యత్తు ఏమిటి? వీటికి సంబంధించి ప్రభుత్వ విధానం ఏమిటని అడుగుతున్నాను· మిగతావాటిగురించి తరువాత మాట్లాడవచ్చు· ఈ మూడు అంశాలకు సంబంధించి స్పష్టంగా సమాధానాలు చెప్పించాలని కోరుతున్నాను·

శ్రీ వి· రాంభూపాల్ చౌదరి: స్పీకర్ సర్, ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుందనడానికి ఒక్కటే నిదర్శనం· హ్యాదరాబాద్ ఆల్విన్ లి· పనిచేయకున్నా లేఆఫ్ డిక్లేర్ చేయకుండా 50 కోట్ల రూపాయలు సేలరీస్ రూపంలో ఇచ్చాం· ఎందుకంటే వర్కర్స్‌ను దృష్టిలోపెట్టుకొని దానిని రివైవ్ చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం తప్ప వేరే కాదు· అందువల్లే ప్రభుత్వానికి భారమైనప్పటికీ 50 కోట్ల రూపాయలు సేలరీస్ క్రింద ఇవ్వడం జరిగింది· ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుందనడానికి ఇదొక్కటే నిదర్శనం· ఇక బోనస్ విషయానికవస్తే Government has taken a policy decision not to give bonus. ఇక మూడవ విషయం ఏమిటంటే 4 కోట్లగురించి గౌరవసభ్యులు చాలా సార్లు వచ్చిన మాట వాస్తవమే· ముఖ్యమంత్రి గారు, చీఫ్ సెక్రటరీ గారు – వీరందరి సమక్షంలో హ్యాలెవెల్లో దీనిగురించి మీటింగ్ జరిగింది కొంతవరకైనా ఇవ్వాలని నిర్ణయించుకొన్నారు· మనకు వున్న ఆర్థిక ఇబ్బందులవల్లే జాప్యం జరుగుతోంది· తప్పకుండా – Government will fulfil its commitment. I request Mr. Narendra not to worry about it. It is a matter of time. అయినా కొద్దిగా లేట్ అయినా ప్రతి నెలా సేలరీస్

ఇస్తున్నారు· ముఖ్యంగా ఆటో డివిజన్ మరియు వాచ్ డివిజన్‌లలోని ఎక్సెస్ ఎంప్లాయీస్, 4·: అంటే 5,000 మందిని గురించి ముందుగా ఆలోచన చేద్దాము· ఆ యూనిట్‌ను వోల్టాస్‌కు సా· యిచ్చిన తరువాత 5 వేల మందికి అక్కడ ఉపాధికల్పించడం జరిగింది· మిగతా వారిని గురించి ప్రభుత్వం తప్పక ఆలోచన చేస్తుంది· యూనిట్ వయబుల్ కావడానికి ప్రయత్నాలు చేసి, సక్రమంగా నడపడానికి ప్రయత్నం చేసి ఉపాధిని కల్పించడానికి అన్ని ప్రయత్నాలు ప్రభుత్వం చేస్తుంది·

శ్రీ ఎ· నరేందర్:– అధ్యక్షా, క్లిన్నక్లారిఫికేషన్· సమయం ఎక్కువ తీసుకోను·

మిస్టర్ స్పీకర్:– 5 నిముషాల్లో దీన్ని ముగించాలి·

శ్రీ ఎ· నరేందర్:– ప్రభుత్వం బోనస్ యివ్వకుండా వుండడానికి నిర్ణయించినట్లు మంత్రిగారు చెప్పారు· అది స్టాట్యుటరీ రైట్· ప్రభుత్వం ఎన్ని జీవోలు చేసినా, మేము కోర్టుకు వెళ్లినుంటే వచ్చేది· మీ మీద నమ్మకంతో యాజిటేషన్, ఉద్యమం చేయకుండా సహకరిస్తూ వచ్చాము· మేము ఫర్‌దర్ యాక్షన్ తీసుకోకుండా వుండాలని ప్రభుత్వం భావిస్తే ప్రభుత్వం వెంటనే బోనస్ యివ్వడానికి ఒప్పుకోవాలి· కోర్టుకు వెడితే ఆ యొక్క జీవో స్క్వాష్ అయి 24 గంటల్లో మాకు అనుకూలంగా వస్తుంది· ప్రభుత్వం రూ·4 కోట్లు వెంటనే యివ్వాలి· రెండు మాసాలలో యిస్తామని రిబెన్ ఎగ్రిమెంట్ ఒకటి వుంది· కాని తొమ్మిది మాసాలు గడిచిపోయింది· ఇంకా సమయం కావాలని ప్రభుత్వం మొండిగా వాదించడంలో చిత్తశుద్ధి లేదు· జీతాలు యిస్తున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపు కుంటున్నాను· ప్రభుత్వం జీతాలు యివ్వడం, పని లేకుండా జీతాలు తీసుకోవడం పొరబాటని నేను స్వయంగా అంటున్నాను· రూ· 4 కోట్లు రెండు మూడు రోజుల్లో లేదా జనవరి 5వ తేదీ లోగా, ఎప్పటి వరకు యిస్తారనేది స్పష్టంగా చెప్పించవలసిన అవసరం వుంది· అందోళన చేయాలని అనుకుంటే అనేక విధాలుగా ఈపాటికి జరిగి వుండేదనే విషయం సభాముఖంగా తెలియజేస్తున్నాను· శాంతియుతంగా బాధ్యతాయుతమైన వ్యక్తిగా ప్రభుత్వానికి సహకరిస్తున్నందుకు, ప్రభుత్వం లీనియెంట్ స్టెప్ తీసుకోవడం ఉచితం కాదు· రూ· 4 కోట్లు యిప్పించే బాధ్యతను తమదే తీసుకోవాలని కోరుతున్నాను·

శ్రీ వి· రాంభూపాల్ చౌదరి:– అధ్యక్షా, సభ్యుని అందోళనను దృష్టిలో వుంచుకొని పరిశీలన చేస్తాము·

ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యత గల విషయములు

(1) ఆంధ్రప్రదేశ్ స్టేట్స్, ఆంధ్రప్రదేశ్ స్కూటర్స్ మూసివేత గురించి

శ్రీ వి· నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఎపిఐడిసి ద్వారా స్థాపించిన ఎపి స్టేట్స్, పాల్వంచి, ఎపి స్కూటర్స్, వ్యాదరాబాదు, వీటి విషయంలో ఎపి స్కూటర్స్‌ను 1974 లోను

ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యత గల విషయములు (1) ఆంధ్ర ప్రదేశ్ స్టీల్స్, ఆంధ్రప్రదేశ్ స్కూటర్స్ మూసివేత గురించి·

ఎపి స్టీల్స్‌ను 1976 లోను స్థాపించడం జరిగింది· వీటిని పిస్మీయస్ యూనిట్స్‌గా చాలా కాలం నడిపారు· ఎపి స్టీల్స్, పాల్వంచకు సంబంధించి నాకు చాలా విషయాలు తెలుసు· ఈ ఫ్యాక్టరీ విషయంలో రా మెటీరియల్ సప్లయ్‌లో ప్రభుత్వం సహకరించలేదు; ఫినిష్డ్ గూడ్స్ ప్రభుత్వం తరఫున కొనే సంస్థలతో కొనిపిస్తే నష్టాలు వచ్చేవే కాదు· ఏది ఏమీ అయినప్పటికీ 18 సంవత్సరాల తరువాత ఆ సంస్థలు నష్టాల ఊబిలో కూరుకుపోయాయి· దీన్ని ప్రభుత్వరంగ సంస్థగా నడపడం సాధ్యం కాదు అనే నిర్ణయం 1990 లో తీసుకున్నారు· ఇప్పటికి 3 సంవత్సరాలు అయిపోయింది· క్లోజ్ అయి దాదాపు సంవత్సరం అయింది· వర్కర్స్‌కు మూడు నెలలుగా జీతాలు లేవు· క్రొత్త సంవత్సరంలో అభినందించవలసిన సమయంలో ఆ కార్మికులు ఆకలితో అలమటించేటట్లు చేయడం న్యాయం కాదు· జీత భత్యాలు యిప్పించడానికి ప్రయత్నించవలసిందిగా కోరుతున్నాను· మీరు ఎడ్వర్టైజ్ చేయగా 8 కంపెనీలు ముందుకు వచ్చాయి· అందులో రెండింటిని సెలెక్ట్ చేసి ఒక దానికి యివ్వడానికి నిర్ణయం తీసుకొని ఎందుకు వెనుక్కు పోతున్నారో తెలియడం లేదు· ప్రభుత్వరంగ సంస్థలో ఆఫీజార్ప్ చేసుకొని జీతాలు యిచ్చే అవకాశం వున్న సందర్భంలో ఆ విధంగా చేయవలసిందిగా కోరుతున్నాను· మీదేదో గోల్డెన్ షెక్‌హ్యాండ్ అని అంటున్నారు· వర్కర్స్ కూడా చాలా విసిగిపోయి ఎంతో కొంత యివ్వమని, ఒకటి రెండు లక్షల రూపాయలు యిస్తే బయటకు పోతాము అనే ధోరణిలోకి వచ్చారు· ఆ మార్గానికి వారు తీసుకువచ్చారు· కార్మికులు మానసింగా ఒత్తిడి చెందే పరిస్థితులకు గురి చేశారు· జీత భత్యాలు లేవు· మీ ద్వారా పరిశ్రమల శాఖామంత్రిగారిని కోరేది ఏమంటే, ఎపి స్టీల్స్‌లో మూడు నెలల జీతాలు యిప్పించి, క్రొత్త సంవత్సరంలో ఆకలితో అలమటించకుండా చూడండని కోరుతున్నాను· ఎపి స్కూటర్స్ విషయంలో ఎడ్వర్టైజ్ చేస్తే ఎవరూ ముందుకు రాలేదని చెప్పారు· ఆ వ్యవహారంలో కార్మిక వర్గ ప్రయోజనాలను కాపాడతామని చెప్పారు· ఏ పరిస్థితుల్లోను ఆ సంస్థల్లో పని చేసే కార్మికుల ప్రయోజనాలకు నష్టం కలుగ జేయము అని హామీ యిచ్చారు· ఆ రకంగా 1990 లో నిర్ణయం తీసుకున్నారు· ఆ కార్మిక వర్గానికి జీతభత్యాలు ఎప్పటి లోపల చెల్లిస్తారు? ఎప్పటి లోగా పెనల్ క్లెండింగ్స్ చెబుతారు· తమ ద్వారా మంత్రిగారిని తెలుపవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ వి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ఎ·పి· స్టీల్స్ ఫ్యాక్టరీ నా నియోజకవర్గం లోని పాల్వంచలో వుంది· అది చాలా బ్రహ్మాండంగా నడిచింది· దానికి అవార్డు కూడా యివ్వడం జరిగింది· కార్మికులు కష్టపడి పని చేశారు· రాష్ట్రంలో ఒక మంచి యిండస్ట్రీగా ఎపి స్టీల్స్ అభివృద్ధి చెందడం జరిగింది· యాజమాన్యం వైఫల్యం, యం·డి·, ఇతర ఆఫీసర్స్ వైఫల్యం వల్ల వారి కార్యక్రమాల వల్ల నష్టం వచ్చి, ఒక సంవత్సర కాలంగా మూసివేయడం జరిగింది· ఇది చాలా అన్యాయం· అక్కడ ముడిసరుకు వుంది· కార్మికులు కష్టపడి పనిచేశారు· అవార్డు కూడా వచ్చింది· అయినప్పటికి నష్టం వస్తోందని సంవత్సరం క్రితం మూసివేయడం జరిగింది· బాలాజీ యిండస్ట్రీస్ వారు

కార్మికులు అంగీకరించినా ప్రభుత్వం ఒప్పుకున్నా యింకా హ్యాండ్‌ఓవర్ చేసుకోలేదు. మూడు నెలల నుండి కార్మికులకు జీతాలు యివ్వడం లేదు. అన్నీ పార్టీల యూనియన్ నాయకులు నెల రోజులుగా యిక్కడే వున్నారు. నేను ముఖ్యమంత్రికి, పరిశ్రమల శాఖ మంత్రిగారికి కూడా మనవిచేశాను. కార్మికుల బాధ్యత వల్ల నష్టాలు రాలేదు, తప్పు యాజమాన్యం వారిది తప్పు కార్మికులది ఏ మాత్రం కాదు. కార్మికులకు మూడు నెలలుగా జీతాలు యివ్వకపోతే ఎలా? ప్రైవేటు యాజమాన్యానికి అప్పచెప్పడానికి కూడా కార్మికులు ఒప్పుకోవడం జరిగింది. అటువంటప్పుడు, యాజమాన్యం, ప్రభుత్వం, ఐడిసి వారు ఏమనుకొని ఎవరికైనా యివ్వండి. ఆల్విన్ వారికి జీతాల క్రింద 50 కోట్ల రూపాయలు యిచ్చారు. కానీ షీరికి రూ. 17 లక్షలు చాలు. ఇక్కడ 500 మంది వర్కర్స్ వున్నారు. దయచేసి వారికి జీతాలు యివ్వండి. లేదా ఎక్కడైనా మెర్జ్ చేయండి. మా నియోజకవర్గంలో ఎలక్ట్రిసిటీ బోర్డు వుంది, స్పాంజ్ ఐరన్ వుంది. ఎదన్నా గవర్నమెంట్ యిండస్ట్రీలో అబ్‌జార్బ్ చేయండి. మూడు నెలల జీతం యిప్పించి, దీన్ని తెరిపించడానికి ప్రయత్నించ వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– స్పీకర్ సర్, ఎపి స్టీల్స్, ఎపిఐడిసి యొక్క సబ్సిడరీ యూనిట్. ఎపి స్టూబర్స్ ప్రభుత్వానికి సంబంధించిన పార్టిసిపేషన్ వున్న యూనిట్. ఇప్పుడు ప్రధానంగా ఎపి స్టీల్స్ గురించి చర్చ జరుగుతోంది. ఎపి స్టీల్స్ ఐడిసికి సంబంధించిన యూనిట్ కాబట్టి, ప్రభుత్వానికి కొన్ని పరిమితులు వుంటాయి. దాదాపు 489 మంది కార్మికులు వున్న ఎపి స్టీల్స్‌లో యిప్పటికి దాదాపు రూ. 30 కోట్ల లయబిలిటీస్ వున్న విషయం వాస్తవం. ప్రభుత్వపరంగా ప్రభుత్వానికి సంబంధించిన యిండస్ట్రీస్ సిక్ అవుతున్నాయి కాబట్టి ప్రైవేటైజేషన్ చేయాలని ఒక పాలసి డెసిషన్ తీసుకోవడం జరిగింది. ఎపి స్టీల్స్‌ను ప్రైవేటైజ్ చేయాలని ప్రయత్నం చేసినప్పుడు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు వ్యాయగా 8 మంది ప్రమోటర్స్ ముందుకు రావడం జరిగింది. అందులో బాలాజీ స్టీల్స్, కుమార్ ఎమ్యునొలాజికల్స్ అని రెండు సంస్థలను సెలెక్ట్ చేయడం జరిగింది. యిద్దరు ప్రైవేట్ ఎంటర్‌ప్రెన్యూర్స్‌లోను బాలాజీ స్టీల్స్‌కు సంబంధించి రూ. 6 కోట్లు ఈక్విటీ పెడతామని ముందుకు రావడం, ప్రభుత్వపరంగా ఐడిసికి వారి ప్రపోజల్ బాగుండాలనే వుద్దేశంతో ఆ ప్యాకేజీకి అప్రూవ్ చేసి బ్రిమ్‌లో, ఈ యూనిట్ బిఐఎఫ్ఆర్ పరిధ్యా లోకి రావడం జరిగింది. మోమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ ఐడిసితో బాలాజీ స్టీల్స్ వారు చేసుకోవడం జరిగింది. బిఐఎఫ్ఆర్ పరిధిలోకి వచ్చిన తరువాత, ఇండియాలో రెసిషన్ పీరియడ్ వుంది కాబట్టి ప్రభుత్వానికి ఎక్కువ భారం అయ్యే ప్రపోజల్స్ పంపించారు. మొదటి ప్రపోజల్స్ ప్రకారం రూ. 6 కోట్లు ప్రభుత్వానికి భారం అయినప్పటికీ షీటిని రివైవ్ చేయాలనే వుద్దేశంతో అంగీకరించినా, రూ. 18 కోట్లు భారం అయ్యే ప్రపోజల్స్‌ను పంపించారు. షీటన్నింటిని దృష్టిలో వుంచుకున్నప్పుడు ప్రభుత్వానికి అదనంగా భారం అయ్యే ప్రపోజల్స్ పంపినా, ప్రభుత్వం అంగీకరించినా ముందుకు వచ్చే పరిస్థితి

కనిపించడంలేదు· ఏది ఏమయినప్పటికీ బిఐయఫ్ఆర్ బోర్డ్ ఫర్ ఇండస్ట్రియల్ అండ్ ఫైనాన్షియల్ రికన్స్ట్రక్షన్ వుంది కాబట్టి, ఎపిఐడిసికి సంబంధించిన యూనిట్ కాబట్టి అక్కడున్న ఎంప్లాయీస్‌కు జీతాలు యివ్వాలన్నా, ఆ కోరిక ప్రభుత్వానికి వున్నా సాధ్యం కాదు· కానీ నేను ఎపిఐడిసి అధికారులను కార్మికులకు జీతాలు యివ్వవలసిందిగా విజ్ఞప్తి చేశాను· కానీ వారికున్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా తమ సుముఖతను వ్యక్తం చేయలేదు· ఈ యొక్క యూనిట్ బిఐయఫ్ఆర్‌లో వుంది కాబట్టి బిఐయఫ్ఆర్ క్లియర్ చేసే వరకు క్రొత్తగా చేయగలిగింది చాలా తక్కువ· మన రాష్ట్ర ప్రభుత్వం అన్ని పరిశ్రమలకు యిచ్చే శాతం, ఇతర సదుపాయాలు కల్పిస్తుంది· అన్ని యిన్‌సెంటివ్స్ యివ్వడం జరుగుతుంది· ప్రమోటర్స్ ముందుకు వస్తే తప్పకుండా ఆ ప్యాకేజీను బిఐయఫ్ఆర్ ఎపాయింట్ చేసినా, ప్రభుత్వపరంగా రెగ్యులర్‌గా యిచ్చే అన్ని సదుపాయాలు సమకూర్చుతుంది, ముఖ్యంగా జనవరి ఫస్ట్, క్రొత్త సంవత్సరాన్ని దృష్టిలో వుంచుకొని కనీసం ఒక్క నెల జీతం అయినా యివ్వవలసిందిగా ఎపిఐడిసి వారికి డైరెక్షన్ యివ్వదలచుకున్నాము· శ్రీ బి· వెంకటేశ్వర రావుగారు, శ్రీ పి· నాగేశ్వరరావుగారు కూడా అనేక పర్యాయాలు ఈ విషయంలో గుచ్చి గుచ్చి అడగడం జరిగింది· ప్రభుత్వం ఎపిఐడిసికి నచ్చచెప్పి వారి ద్వారా యిప్పించవలసి వుంటుంది· ఎపిఐడిసికి డైరెక్షన్ యిచ్చి ఒక నెల జీతం యిప్పిస్తాము·

శ్రీ వి· వెంకటేశ్వరరావు:– మూడు నెలల నుంచీ శాలరీస్ లేవు· ఫ్యాక్టరీ మూసేసారు· అక్కడ మిగతా ఫ్యాక్టరీస్ నడుస్తున్నాయి· అలీవ్న్ వారికి శాలరీస్ రు· 50 కోట్లు ఇచ్చామన్నారు· దీనికి నెలకు 17 లక్షల రపాయలు· మీరు కూడా వచ్చారు· మూడు నెలల శాలరీస్ రు· 50 లక్షలుంటుంది· మూడు నెలల శాలరీ ఇచ్చేసి, తరువాత డిస్మెడ్ చేయ్యండి· మూసి వేయడమో, కాంపెన్సేషన్ ఇవ్వడమో తరువాత చెయ్యండి, మూడు నెలల జీతం ఇవ్వమని కోరుతున్నాను·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– మంత్రిగారు చాలా వివరాలు చెప్పారు· కొన్ని అనుమానాలున్నాయి· ఒకటి, రెండు ప్రశ్నలు అడుగుతాను· 1992 డిసెంబరు వరకు రు· 6 కోట్ల నష్టం వచ్చిందన్నారు, డిసెంబరుకు ఉత్పత్తి ఆగిపోయింది· ఆనాటికి రు· 6 కోట్ల నష్టం అన్నారు, కానీ నాలుగున్నర కోట్ల రూపాయల నష్టమేనని ఒక కార్మికుడు చాలా ఘనంగా చెబుతున్నాడు· దీనిలో రు· 3 కోట్ల విలువ గల స్క్రాప్ బిలెట్స్ ఉన్నాయని, అవి అమ్మితేనే రు· 3 కోట్లు వస్తుందని చెబుతున్నారు· దానిని అమ్మి రన్నింగ్ క్యాపిటల్ చేస్తే, కార్మికులు పని చేసి, లాభాలు తెస్తామని అంటున్నారు· 1984–85లో రు· 5 కోట్లు ఆ పరిశ్రమకు లాభం వచ్చింది· ఒక విషయం మంత్రిగారు ఆలోచించాలి· మిగతా కంపెనీలు ఏం వచ్చాయో, రాలేదో చెప్పారు· దీని ఉత్పత్తులను 70 శాతం ఎ·పి·స్టీల్స్ ప్రొడక్షన్‌ను ఎ·పి·ఎస్·ఇ·బి· కొనేది, కనుక దీనిని ఎ·పి· ఎస్·ఇ·బి·లో మెర్జ్ చేసే అవకాశం ఉందేమో చూడాలి· దాని స్థలమే రు· 30 కోట్ల విలువ చేస్తుందన్నారు· ఇతర ఉత్పత్తులు కాక స్థలం విలువే ఉంది· ఈ విషయం ఆలోచించి తిరిగి నడపడానికి చర్యలు

క్షేసుకోవాలి. మూడు మాసాల క్షీతం రావలసి ఉంటే ఒక నెల క్షీతం ఇస్తామంటున్నారు. వారిని త్రిశంకు స్వర్గంలో పెట్టడం న్యాయం కాదు. ఆలోచించండి. వేను చెప్పిన సొల్యూషన్ గురించి ఆలోచించండి లేదా మూడు మాసాల క్షీతమయినా ఇప్పించండి. అట్లాగే ఎ.పి. స్టూటర్స్ గురించి కూడా ఏమనుకుంటున్నారో చెప్పండి.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– గౌరవ సభ్యులిద్దరూ చెప్పినట్లు ఎ.పి. స్టీల్స్ టోటల్లీ డిఫరెంట్ ఇది ఐ.డిసి. వారి సబ్సిడరీ యూనిట్. ప్రభుత్వానికి బాధ్యత లేదు. ఎ.పి.ఐ.డి.సి పై ఫైనాన్షియల్ లిక్విడేషన్ చేస్తూ వయబుల్ అవుతుందా అన్నది దానికి వాటా 15 శాతం సేల్ మీద గవర్నమెంట్ ఇచ్చి కొనడానికి సిద్ధమయింది. స్టీల్ అథారిటీ వారు స్టీల్ మీద ధర కంటే 15 శాతం అదనంగా ఇచ్చి కొనడానికి వారు రు. 6 కోట్లు ఈ క్విట్ పెట్టి ముందుకు వస్తే సిద్ధం కావడం జరిగింది. కానీ తిరిగి వారు 25 శాతం ధర ఇవ్వాలనే, మూడు సంవత్సరాలు గవర్నమెంటే కొనాలనీ, ఏవో కండిషన్స్ పెట్టారు. వాటికి కూడా వారు ముందుకు రావడంలేదు. అయినా ప్రభుత్వపరంగా చూస్తున్నాము. బి.ఐ.ఎఫ్.ఆర్ ఉంది కనుక డోర్స్ ఆర్ ఓపెన్. అంత మాత్రం చేత వయబుల్ కాదని చెప్పము. అన్ని ప్రయత్నాలూ చేస్తున్నాము. అల్విన్, ఎ.పి.స్టీల్స్ రెండూ డిఫరెంట్. అల్విన్‌లో గవర్నమెంట్ పాత్ర ఉంది. 11 వేల మంది ఉద్యోగులున్నారు. అల్విన్‌ను, దేనిని వోల్చరాదు. ఎ.పి.స్టీల్స్‌లో మా సమాచారం ప్రకారం 489 మంది ఉన్నారు. అయినా కూడా నిబంధనల మేరకు ప్రభుత్వం ఇవ్వడానికి అవకాశం లేదు. 15 రోజుల కంటే ఎక్కువ ఇవ్వలేమంటే ప్రత్యేకంగా అన్ని పార్టీలవారు అడిగారు కనుక ఒక నెల క్షీతం ఇవ్వమని ఐ.డి.సిని ఖచ్చితంగా అడగడం జరుగుతుంది. వీలయినంత త్వరలో ప్రయత్నాలు చేసి రివైవ్ చేసే ప్రయత్నం చేయడం జరుగుతుంది. ఎ.పి.స్టూటర్స్‌ను బి.ఐ.ఎఫ్.ఆర్ వైండప్ చెయ్యాలని చెప్పింది. అప్పీలుకు వెళ్తే ఎవరూ వోలేదు. మెషినరీ అవుట్‌డేటెడ్ కనుక ముందు నుంచీ లాస్‌లోనే ఉంది. ఏ పరిస్థితిలో కూడా దానిని రివైవ్ చేసే అవకాశం లేదు. ప్రభుత్వం బాధ్యత వహించి వారి శాలరీస్ ఇస్తుంది.

శ్రీ వి. వెంకటేశ్వర రావు : ఎ.పి.స్టీల్స్‌లో 500 మంది వర్కర్స్ ఉన్నారు. నెలకు రు. 17 లక్షలు ఉంటుంది. ప్రభుత్వం తన భాధ్యతను తప్పించుకుంటున్నది. ఐ.డి.సి అంటున్నారు. ఇది అన్యాయం. 500 మంది వర్కర్స్ బజారుపాలు అయితే బాధ్యత లేదని అంటే ఎట్లా? ఎవరు బాధ్యులు? ప్రభుత్వం కానీ ఎవరయినా కానీ వర్కర్స్‌కు పెట్టుబడి పెట్టి చేయ్యండి. వారు నడుపుకుంటే నడుపు కుంటారు. ముందు మూడు నెలల జీతం ఇప్పిన తరువాత చెప్పండి.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి : ఆ ఆప్షన్ ఎప్పుడూ ఓపెన్‌గానే ఉంటుంది. లేబర్‌కు ఎట్లాగయినా అవకాశం వస్తుంది. బి.ఐ.ఎఫ్. ఆర్‌లో అవకాశం వస్తుంది. లాస్ట్ రిసార్ట్ అదే.

(2) విజయనగరం, నెల్లిమర్ల జూట్‌మిల్లు లాకౌట్ గురించి

శ్రీ ఎన్·వి· కృష్ణయ్య : అధ్యక్షా, ఒక్క 5 నిమిషాలు సమయం ఇవ్వండి· నాలుగు సంవత్సరాల తరువాత నిన్ననే మీరు రెండు ప్రశ్నలకు అంగీకరించారు· ఒకటి మాత్రమే వచ్చింది· విజయనగరం జిల్లాలో నెల్లిమర్ల జ్యూట్ మిల్లులో 6 వేల మంది· కార్మికులు పని చేస్తున్నారు· పరిస్థితి ఎట్లా ఉందంటే జ్యూట్ మిల్లు యాజమాన్యం ప్రతి సంవత్సరం లాకవుట్ ప్రకటించడం, కార్మికులకు నష్టం కావడం జరుగుతోంది· 1989వ సంవత్సరంలో 8 నెలలు, 1990లో 2 నెలలు, 1991లో 5 నెలలు, 1992 జూన్ 1 నుంచి 23·7·92 వరకు 53 రోజులు, 5·7·93 నుంచి నేటి వరకూ మొత్తం 177 రోజులు లాకవుట్ చేశారు· మీకు కూడా వారు రిప్రజంటేషన్ ఇచ్చారు· ఈ యాజమాన్యం దాదాపు 6 నెలల పాటు పూర్తిగా లాకవుట్ చేసి, కార్మికులను అకలి బాధలకు గురి చేస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు? ఈ సందర్భంగా ఒక విషయం చెప్పాలి· మొన్ననే పేపర్‌లో వచ్చింది· "ఆర్థిక బాధలు పడలేక ఆత్మహత్య" అని వచ్చింది· 87 అడుగులు ఎత్తు నుండి గొంతుకు ఉరి వేసుకుని ఒక కార్మికుడు చనిపోయాడు· సేరిలింగంపల్లి మండలం, గచ్చిబౌలిలో భారత ప్రభుత్వ సంస్థ అయిన ఇండియన్ ఇమ్యునలాజికల్ సంస్థలో జంగయ్య అనే 28 సంవత్సరాల వ్యక్తి 87 అడుగుల ఎత్తు నుండి ఉరి వేసుకుని చనిపోయాడని వార్త వచ్చింది· నిన్న మరొకటి, కర్నూలు పేపర్ మిల్లులో భార్యాభర్తల ఆత్మహత్య· పేపరు మిల్లు చాలా కారణంగా మూసి వేసిన కారణంగా భార్యాభర్తలు ఆత్మహత్య చేసుకున్నారు· వేజుగోపాల రావు, పార్వతీబాయి అనే భార్యాభర్తలు ఆత్మహత్య చేసుకున్నారు· ఈ అసెంబ్లీ జరుగుతున్న సందర్భంలోనే చేసుకున్నారు· అనేక సందర్భాలలో ఆకలి బాధలకు తట్టుకోలేక ఈ విధంగా తిండి లేకుండా, మల మలా మాడి చనిపోయిన సంఘటనలు ఇదొకటే కాదు చాలా ఉన్నాయి· ఈ రోజు పొద్దరాబాదు చుట్టు ప్రక్కల, రాష్ట్ర వ్యాప్తంగా కనీసం లక్ష పరిశ్రమలున్నాయి· లక్షలాది కార్మికులున్నారు· ఈ విధంగా పరిస్థితి ఉంటే, ఆర్థిక పరిస్థితులు, సాంఘిక పరిస్థితులు అదుపు చెయ్యకపోతే ఏమవుతారు? ఈ రకంగా ప్రభుత్వం యొక్క మాడ్రనైజేషన్ పాలసీ, మెకనైజేషన్ పాలసీ, కంప్యూటరైజేషన్ పాలసీ, పలు కారణాలుగా ఈ దేశంలోనే ఇప్పటి వరకు దాదాపు 2 లక్షల 75 వేల పరిశ్రమలు మూత పడ్డాయి· మూడు కోట్ల మంది ఆకలితో రోడ్డున పడ్డారు· ఆంధ్ర ప్రదేశ్‌లో మెదక్ జిల్లా పటాన్‌చెరులో 470 మంది గత 9 మాసాలుగా తిండి లేక ఆకలితో బాధ పడుతున్నారు· మేనేజిమెంట్ వ్యవహారాల వల్ల ·····

మిస్టర్ స్పీకర్ : 5 నిమిషాలని 6వ నిమిషం కూడా తీసుకుని ఇం మాట్లాడుతుంటే ఎట్లా? కూర్చోండి·

శ్రీ ఎన్· వి· కృష్ణయ్య : అధ్యక్షా, నేను ఒక్క సెంటెన్స్ కూడా రిపీట్ చెయ్యడ లేదు·

మిస్టర్ స్పీకర్ : మిగతా వారికి కూడా సమయం కావాలి కదా? కూర్చోండి ఓంకార్‌గారూ మాట్లాడండి·

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య :–వెంటనే ఈ సమస్య పరిష్కారం చెయ్యకపోతే నెల్లిమర్ల జూట్ మిల్లు కార్మికులు అత్మహత్యలకు సిద్ధమవుతారు. విజయనగరంలో ఉరేగింపు చేశారు. నిన్న కాక మొన్న ఈ నగరానికి సుమారు 6 వేల మంది...

మిస్టర్ స్పీకర్ :–సమయం మెయిన్‌టైన్ చెయ్యాలి. కూర్చోండి.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య :– ఈ సమస్యలన్నీ కూడాలాండ్ అర్డర్ సమస్యలని పోలీసులను, మిలట్రీ వారిని పెట్టి చావగొడితే సమస్యలు పరిష్కారం అవుతాయా? కార్మికులేం చేస్తున్నారు? చస్తున్నారు అత్మహత్యలు చేసుకుని. బ్యాంకులు కొల్లగొడుతున్నారు. డెకాయిటీస్ అవుతున్నారు. కొందరు విద్యావంతులు నక్సలైట్స్‌గా తయారవుతున్నారు. అడవులకు వెడుతున్నారు. ఇది వారి తప్పా? ప్రభుత్వం ఈ విధంగా ఆర్థిక, సాంఘిక పరిస్థితులను మార్చకుండా ఉంటే జరిగేది ఇదే. ప్రతి సంవత్సరం యూనివర్సిటీల నుండి 50 లక్షల మంది విద్యార్థులు బయటకు వస్తుంటే, వారికి ఉద్యోగాలు లేవు. కోట్లాది మంది ఉన్న పరిశ్రమలు మూతపడుతున్నాయి. నిరుద్యోగులు ఇంతమంది ఈ విధంగా బాధపడుతుంటే ఎట్లా? పరిశ్రమలను మూసేస్తున్నారు. యాజమాన్యాల మీద క్రిమినల్ కేసులున్నాయి. ప్రభుత్వం వెంటనే తగిన నిర్ణయం తీసుకోవాలి.

మిస్టర్ స్పీకర్ :–మ్నెకు ఇవ్వకున్నా, మీరు మాట్లాడితే ఎట్లా? ఓంకార్ గారూ మాట్లాడండి.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య :–అధ్యక్షా, ఈ పరిస్థితులలో .....

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ :–దయచేసి కూర్చోండి.

(బెల్ బెల్ బెల్)

ఇట్లాగయితే మొత్తం రికార్డుకు పోదు అని అనవలసి వస్తుంది. ఇక లాభం లేదు. కూర్చోండి. సమయం ఇచ్చింది వాడుకోవాలి. 5 నిమిషాలని 7 నిమిషాలు మాట్లాడారు ఒ.కె. కూర్చోండి.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య :– ఆ తట్టా, ఈ తట్టా వారికయితే గంటల కొద్దీ సమయం ఇస్తారు. వెంటనే ఈ సమస్యలు పరిష్కారం చేయ్యాలని కోరుతున్నాను. లేకపోతే ప్రజలు ఖచ్చితంగా తిరగబడతారు.

మిస్టర్ స్పీకర్ :–కూర్చోండి ఓంకార్ గారూ మాట్లాడండి.

5·00 సా· శ్రీ ఎం· ఓంకార్: అధ్యక్ష్, విజయనగరంలో నెల్లిమర్ల జూట్ మిల్ లాకౌట్ అయింది· కార్మికులు బజారు పాలయ్యారు· ఇందులో కార్మికుల తప్పెంత, యాజమాన్యం తప్పెంత లెక్కపెట్టే సమయం కాదు· మంత్రిగారు సమాధానం ఇచ్చే సందర్భంలో ఈ తప్పులు ఆ తప్పులు ఏకరువు పెట్టి దానిని మూత వేయడం న్యాయం కాదు· ఆ మిల్లును తెరిపించండి· అందరికీ పనులు ఇవ్వాలని దానికి తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను·

మిస్టర్ స్పీకర్:– ఓంకార్‌గారు చాలా చక్కగా టెన్ మెయిన్‌టెయిన్ చేశారు·

శ్రీ పి· నాగేశ్వరరావు:– సర్ 1989 నుంచి ఇప్పటి వరకూ లాకౌట్‌లో ఉంది· ఈ మిల్లు యాజమాన్యం మీద 60 కేసులు పెట్టారు· 300 వారెంట్స్ ఉన్నాయి· మీ ప్రభుత్వమే ఆ లాకౌట్ నిషేధించింది· బట్ యూ ఆర్ నాట్ ఓపెనింగ్ మీరు వారి మీద ఏమి చర్యలు తీసుకున్నారు· పి·ఎఫ్· బకాయి రు· 2 కోట్ల 75 లక్షలు ఉన్నాయి· అంతగా పి·ఎఫ్ బకాయిలు పెరుగుతుంటే ఎట్లా ఊరుకున్నారు· గ్రాట్యుయిటీ ఇంతవరకూ ఇవ్వలేదు· దాదాపు 90 మంది రిటైరయ్యారు· ఎవరికీ ఇవ్వలేదు· కార్మికుల ఎడల గవర్నమెంటుకి ఎంత చిత్తశుద్ధి ఉన్నది కనిపిస్తున్నది· లాకౌట్ నిషేధించిన తరువాత వారి మీద యాక్షన్ తీసుకోవాలి· మీకున్న హక్కులను ఉపయోగించుకోవాలి కదా· ప్రభుత్వానికి చేతగాకపోతే చెప్పండి·ఇ నెల్లూరు జూట్ మిల్ మనకున్న అజాంజాపి జూట్ మిల్ లాటిది· గుంతకల్ స్పిన్నింగ్ మిల్, చిట్టివలస ఇవన్ని ప్రెసిడెన్సీ యూనిట్స్· డికేడ్స్ టుగెదర్ ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలకు వర్కింగ్ క్లాస్‌కు ఎంతో అవినాభావ సంబంధం ఉంది· ప్రభుత్వానికి వర్కింగ్ క్లాస్ పైన ఎలాంటి వైఖరి అవలంభిస్తున్నదో అర్థం అవుతున్నది· ఇప్పటికయినా మిల్ తెరిపిస్తారో లేదో చెప్పమనండి·

శ్రీ సి· నర్సిరెడ్డి:– అధ్యక్ష్, ఈ విషయం 4 రోజుల క్రితం జీరో అవర్‌లో ప్రస్తావించడం జరగింది· ఆరోజు లేబర్ మంత్రిగారు వాగ్దానం చేశారు· విషయం అంతా కనుగొని తగిన చర్య తీసుకుని మిల్ తెరిపించే ప్రయత్నం చేస్తామని చెప్పారు· ఈ మిల్ లాకౌట్ ఇల్లీగల్ అని ప్రభుత్వ జీ·ఓ ద్వారా ప్రకటించింది· అయినా కూడా లాకౌట్ అదే విధంగా కొనసాగుతోంది· ప్రభుత్వం యొక్క జీ·ఓ దానిపై ఏమాత్రం పని చేయడం లేదు· ప్రభుత్వ జీ·ఓ ను లెక్కచేయకుండా ఉన్న మేనేజ్‌మెంట్‌ను ఏమీ పట్టించుకోకపోవడం ఎందుకు జరుగుతోంది? ప్రభుత్వం ఎందుకు నిస్సహాయతగా ఉంది? ఆ మేనేజ్‌మెంట్ కలకత్తాలో ఉంటారట· ఇక్కడికి ఎప్పుడో ఒకప్పుడు వస్తారు, పోతారు· కానీ ఇక్కడున్నటువంటి గవర్నమెంటుని ఇక్కడున్న లేబర్‌ని కాని ఏమాత్రం లెక్క చేయకుండా నడిపిస్తున్నారు· ప్రభుత్వం పట్టించుకోవడం లేదు· లేబర్ డిపార్ట్‌మెంటు అంతకంటే పట్టించుకోవడం లేదు· మీరు లాకౌట్ ఇల్లీగల్ అని డిక్లేర్ తరువాత జీ·ఓ ఇచ్చిన తరువాత తెరవకపోతే కనీసం వారిని అరెస్టు చేయాలి· ప్రాసిక్యూట్ చేయాలి ఏమయినా చర్య

తీసుకోవాలి. కానీ ఏమీ తీసుకోకుండా ఉంటున్నారంటే మీ భావం అర్థం కావడం లేదు. మంత్రిగారు ఇప్పటికయినా చెప్పాలి. ఖచ్చితముయిన చర్య తీసుకుంటారా? లేదా ఫలానా తేదీన మిల్లును తెరిపిస్తారా? యాజమాన్యాన్ని ప్రాసిక్యూట్ చేస్తారా?

శ్రీ కె. లక్ష్మనారాయణ:– గౌరవసభ్యులు చెప్పినట్లు ప్రభుత్వం బాధ్యతా రిహితంగా ప్రవర్తించింది అంటే సత్యదూరం. నెల్లిమర్ల జూట్ మిల్ పై ప్రొసిక్యూషన్ ఆర్డర్సు ఇస్యూ చేశాము. Promotion Order in G.O.Rt. No. 2427, dated 18-9-1993. ఇప్పుడు నాగేశ్వరరావుగారు చెప్పినట్లు.....

శ్రీ ఎన్. వి. కృష్ణయ్య:– ఆపరేషన్ సక్సెస్‌ఫుల్ బట్ పేషెంట్ డెడ్ అన్నట్లుగా ఉంది.

శ్రీ కె. లక్ష్మనారాయణ:– అలా అంటే ఏం చెబుతాం. ప్రతాప్ స్టీల్స్ గురించి కృష్ణయ్యగారు చెప్పారు. నెల్లిమర్ల జూట్ మిల్ కానీ వీటి అన్నిటిలో కూడా నో మెనే ట్నేమ్స్ పెద్దలందినీ కూడా పిలిచి మాట్లాడడం జరగింది. కృష్ణయ్యగారు కో ఆపరేట్ చేస్తే ఈ రాష్ట్రంలో సగం ఇండస్ట్రీస్ తెరవబడతాయి. నిజంగా కృష్ణయ్యగారికి కనుక లేబర్‌ని బాగు చెద్దామన్న ఉద్దేశ్యం ఉంటే వారు కనుక కో ఆపరేట్ చేస్తే ఈ రాష్ట్రంలో ఉండే ఇండస్ట్రీస్ తెరవడానికి అవకాశం ఉంటుంది. మీ ద్వారా కృష్ణయ్యగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ఇండస్ట్రీస్ గురించి ప్రభుత్వం ఏమీ చేయడం లేదంటున్నారు.

మిస్టర్ స్పీకర్:– మినిస్టర్ గారు చెప్పేది ఒక్కటే. ఇక్కడ ఎంతయితే మనం సమయం తీసుకుని మాట్లాడుతున్నామో అట్లాగే కూడా లేబర్‌కు సంబంధించిన విషయాలలో సహకరించమని అంటున్నారు.

శ్రీ కె. లక్ష్మనారాయణ:– కృష్ణయ్యగారు ప్రతాప్ స్టీల్స్‌గానీ, నెల్లిమర్ల జూట్ మిల్ కాని.....

మిస్టర్ స్పీకర్:– సమాధానం చెప్పండి. మీరు డాక్టర్‌గా చేస్తాము అంటే పెషెంట్ గాయబ్.

శ్రీ కె. లక్ష్మనారాయణ:– కృష్ణయ్యగారు కనుక బ్రాడ్ మైండ్‌తో లేబర్‌కి నిజంగా సహాయం చేద్దామనే ఉద్దేశ్యం ఉంటే ముందుకు వస్తే చేస్తాము. పి.ఎఫ్ పెండింగ్ ఉంది. కాని ఇవన్ని గవర్నమెంట్ ఎందుకు లీనియన్స్ తీసుకుంది అంటే ఫర్ ది లేబర్. మనం ఉన్న డ్యూస్ కోసం స్ట్రైర్ చేస్తే ఇంకా పారిపోతే మిల్లు మూత పడితే ఉన్న వర్కర్స్ కూడా రోడ్డున పడతారని తప్ప వారికి లీనియన్స్ ఇచ్చే ఉద్దేశ్యం లేదు. నోమెనే వారెంట్స్ పెండింగ్ ఉన్నాయి. గవర్నమెంటు పరంగా లీగల్‌గా ఎంతవరకూ యాక్షన తీసుకోవాలో అంతవరకూ తీసుకుని ప్రాసిక్యూషన్ కూడా ఆర్డర్స్ ఇస్యూ చేయడం జరిగింది.

గవర్నమెంట్ స్పేర్ చేసే ప్రసక్తి లేదు· మళ్లీ ఫస్ట్ వీక్‌లో పిలిచాము· గౌరవ ప్రతిపక్ష నాయకులను, పెద్దలందరినీ ఆరోజు పిలుస్తాము· అందరమూ కలసి సాధ్యమయినంత వరకూ దానిని సెటిల్ చేయడానికి సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మీటింగ్‌కు బాగా లాభాలు వస్తున్నాయి నష్టం ఏమీ లేదు·

ప్రభుత్వ బిల్లులు: (1) 1993, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ బిల్లు·

Sri D.K. Samarasimha Reddy:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Panchayat Raj Bill, 1993."

Mr. Speaker:- Motion moved.

శ్రీ వి· నాగేశ్వరరావు:- సర్ ఇంట్రడక్షన్‌కు అవకాశం ఇచ్చే ముందు మాకు ఒక మాట చెప్పడానికి అవకాశం ఇవ్వాలి· ఎందుకంటే సమరసింహారెడ్డిగారు చాలా కష్టపడి ఈ బిల్లు తయారు చేశారు దానిలో నాకు సందేహం లేదు· ఎందుకంటే నిన్న క్యాబినెట్ కూర్చుని రాత్రింతా పని చేసుకుంటేనే తప్ప దాదాపు 200 పేజీలు వారు మార్చిన అభిప్రాయంతో - మండలాలు తీసి వేస్తామన్నారు· ముఖ్యమంత్రిగారు మళ్లీ మండలాలు పెడతామన్నారు· మండల్ పంచాయతీ అని కూడ వచ్చింది· ప్రింటెడ్ బిల్‌లో· ఇందులో చాలా విషయాలు చర్చించవలసి ఉన్నాయి· Is it only for introduction or for discussion and for conducting the elections? మీ చిత్త శుద్ధి ఏమిటి అన్నది కావాలి·

Sri D.K. Samarasimha Reddy:- He has raised on issue that "are we interested in it?" I am recapitulating to the menory of the of this House that we have discussed about Endorsing of the Constitutional Amendment of 73 and 74. The entire gamut of this was placed before this House. The Hon'ble Members must have gone through it, must have read it in detail and then alone they have unanimously endorsed the 73rd and 74th Amendment Bill. We had been promising the people of this State that we are going to bring in a comprehensive legislattion. This is the Bill which is in conformity with the 73rd amendment. Besides coming up as a poineer in Panchayat Raj in the entire country, we have framed this Bill.

Mr. Speaker:- Apart from all those things, the Bill has to be introduced.

శ్రీ పి· నాగేశ్వరరావు:- ఇప్పుడు వారు చెప్పింది కరక్టే· 73, 74 ఎమెండ్‌మెంట్ బిల్ మన రాజ్యంగ సవరణ తెచ్చాము· తీసుకు వచ్చి ఈ అసెంబ్లీలో కూడా పాస్ చేశాము· సరిగా నోటీసు చేశామో లేదో, ఏవయినా లొప్పెస్ జరిగాయో తెలియదు· 200 పేజీలు ఇచ్చారు· నిజంగా చర్చించాలన్నా అభిప్రాయంతో ఇచ్చారా? మేము ఎప్పుడు చదవాలి· పొద్దుట నుండి ఇప్పటి దాకా పరస్పరం లాబీ ఛార్జీకి గురవుతున్నాము· ఇప్పుడు చదివి ఇప్పుడు చర్చించి పాస్ చేసి చట్టం చేసి ఎన్నికలు పెట్టాలని మీ అభిప్రాయమా?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- ప్రతిపక్ష సభ్యులందరూ ఏక సంధాగ్రాహులు ఒక్కసారి చూస్తే తీర్మించుకోగల సమర్థులని మా అభిప్రాయం·

శ్రీ పి· నాగేశ్వరరావు:- వారికున్న మధో సంపత్తి అష్టావధానం చేసే శక్తి మాకు లేదు· మేము ఒక దాని మీద మాట్లాడతాము· ఇందులో నామినేషన్స్ పెడుతున్నారా? 73వ ఎమెండ్‌మెంట్ తీసుకువస్తున్నారు·

He has raised a point sir. There are three in the Constitution Amendment. We have brought in all the three tiers. So far as the intermediary and district level is concerned, it has to be in the indirect method of election.

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్ష్, బిల్ యింట్రడ్యూస్ అయి తరువాత బిల్లును గురించిన చర్చ ప్రారంభం అవుతుంది· బిల్లు యింట్రడ్యూస్ కానప్పుడు దేని గురించి చర్చ? గౌరవనీయులైన నాగేశ్వరరావుగారిని కోరేది లేట్ హిం యింట్రడ్యూస్ ది బిల్· గట్టిగా అడగగలరు, వారు గట్టిగా చెప్పగలరు, ముందు యింట్రడ్యూస్ చేయనీయండి·

శ్రీ పి· నాగేశ్వరరావు:- బిల్ యింట్రడక్షన్ వరకేనా, లేక డిస్కస్ చేసి పాస్ చేయబోతున్నారా? I am questioning the very integrity of the Minister, Sir.

Sri D.K. Samarasimha Reddy:- I take serious objection to it. Nobody need question my integrity nor the integrity of the Government. That is the very reason that we have toiled all the day in and day out and we have burn all the midnight oil and brought in this legislation.

మిస్టర్ స్పీకర్:- మీ యిద్దరి నడుమ నేను యిబ్బందిలో పడవలసి వస్తోంది·

శ్రీ యం· ఓంకార్:- అధ్యక్ష్, ఎజండాలో తెలిపిన దాని ప్రకారం బిల్ ఫర్ లీవ్ టు యింట్రడ్యూస్ అంతవరకే, చర్చించడం, ఆమోదించడం అవే అంశం అజెండాలో లేదు· ఇది

చాలా పెద్ద బిల్లు. అనేక విషయాలు వచ్చినప్పుడు మునిసిపాలటీలకు సంబంధించి సెలెక్టు కమిటీకి పంపించాలని అన్నాము. అలాగే దీన్ని కూడా సెలెక్టు కమిటీకి పంపించండి. 15 రోజులో నెల రోజుల్లో టైమ్ పెట్టి సమగ్రంగా దీని పైన రిపోర్టు వచ్చిన తరువాత వచ్చే బడ్జెట్ సెషన్‌లో పాస్ చేసుకుంటే బాగుంటుంది.

మిష్టర్ స్పీకర్:- మీరు వినండి. బిల్ యింట్రడ్యూస్ చేసే సమయంలో సెలెక్టు కమిటీ రాకూడదు. వీన్నాక సమాధానం చెప్పండి. ఇంట్రడ్యూస్ అయిన తరువాత డిస్కస్ చేస్తే the rule has to be amended. బిల్ యింట్రడ్యూస్ అయిన తరువాత ఏమయినా చేయగలుగుతాము. ఇంట్రడ్యూస్ అయిన తరువాత మీరు మాట్లాడండి. దట్ ఈజ్ ది కేస్.

శ్రీ బి. వెంకటేశ్వర రావు:-అధ్యక్షా.

మిష్టర్ స్పీకర్:-బిల్ యింట్రడ్యూస్ అయిన తరువాత మీరు మాట్లాడితే సెలెక్టు కమిటీకి పంపాలా, వద్దా అనేది చూద్దాము.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:-వారికి తెలగు బ్రహ్మాండంగా వస్తుంది కనుక తెలుగులో మాట్లాడమనండి.

Mr. Speaker:-The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Panchayat Raj Bill, 1993".

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, తమ ద్వారా గౌరవసభ్యులతో నామనవి ఏమిటంటే, కాన్‌స్టిట్యూషన్ ప్రకారం There is specific dated fixed ఎందుకు త్వరగా పాస్ చయాలో నేను మనవిచేస్తున్నాను. కాన్‌స్టిట్యూషన్ ప్రకారం There is a deadline fixed for passing this Bill i.e., before April 1994 and the necessary comprehensive legislation that is intended by the State Legislature has to be complied with before that specified date. అని గౌరవసభ్యుల దృష్టికి తమ ద్వారా తీసుకువస్తున్నాను. కాబట్టి యింత అవస్థపడి గౌరవసభ్యులందరితో, యింతకుముందు ప్రతిపక్ష నాయకులను కూడా పిలిచి మాట్లాడాను. సెలెక్ట్ కమిటీలోపల 30 సిట్టింగ్స్ చేశాము. సెలెక్టు కమిటీకి ముందు కూడా కేబినెట్ సబ్‌కమిటీ ముందు కూడా మాట్లాడాము. ఇవన్నీ చేసిన తరువాతనే

అందరి అభిప్రాయాలను దృష్టిలో వుంచుకున్న తరువాతనే కాన్‌స్టిట్యూషనల్ 73 వ ఎమెండ్‌మెంట్‌లో వచ్చిన కొన్ని విప్లవాత్మక మార్పులను దృష్టిలో వుంచుకొని వాటిని ఈ బిల్లులో పొందుపరచాలనే వుద్దేశంతో సమగ్ర పంచాయతీరాజ్ బిల్లును ప్రవేశపెట్టడం జరిగిందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను అంతకుముందు గ్రామ పంచాయతీ యాక్టు అని ఒక చట్టం, పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తుల చట్టాన్ని రీప్లేస్ చేస్తూ మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజాపరిషత్తుల చట్టం, ప్లానింగ్ బోర్డుల చట్టం, యిలా సంబర్ ఆఫ్ చట్టాలతో కొన్ని కాంప్లికేషన్స్ రావడంతో వీటన్నింటినీ పొందుపరచి ఒకటే చట్టంగా తీసుకురావాలని, అనవసరమైనవి చట్టంలో రాకూడదని యిది చేయడం జరిగింది· ఫలితంలో యింత చక్కటి యాక్టు అందరి సహకారంతో తీసుకురావాలనే వుద్దేశంతో సమగ్ర చట్టంగా ప్రవేశపెట్టడం జరిగింది· ప్రధానంగా కాన్‌స్టిట్యూషన్‌లో పొందుపరచిన త్రీ టైర్స్‌ను యిందులో పొందుపరచడం జరిగింది· ఈ మూడు టైర్స్ కాకుండా ఫైనాన్స్ కమిషన్, ఎలక్షన్ కమిషన్ కూడా పొందుపరచడం జరిగింది· ఈ సందర్భంగా ఒక విషయం గౌరవసభ్యులతో మనవి చేయదలచుకున్నాను· 74 వ ఎమెండమెంట్ క్రింద డిస్ట్రిక్ట్ ప్లానింగ్ కమిటీ ఒక దానిని ఏర్పాటు చేయవలసిన అవశ్యకత వుంది· డిస్ట్రిక్ట్ ప్లానింగ్ కమిటీ అనేది మా క్యాబినెట్ సబ్ కమిటీలో ఈ బిల్లు లోపలే పొందుపరచాలనే రికమెండేషన్ యిచ్చినా కొన్ని మార్పులు ఏందుకు చేశామంటే, తదనంతరం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు టాటా రీసెర్చ్ ఫౌండేషన్ వారికి సమగ్ర చట్టం తీసుకురావడానికి గాను రిఫర్ చేయడం జరిగింది· అది పెండింగ్‌లో వుంది కాబట్టి పొందుపరచడం జరగలేదని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నారు· కర్నాటక రాష్ట్రంలో దాన్ని ప్లానింగ్ కమిటీ చట్టంలో పొందుపరచారు· మన రాష్ట్రంలో పొందుపరచలేదు· కేంద్రం యొక్క సవరణలకు అనుగుణంగా పొందుపరచాలనేది మా అభిప్రాయం· 3 టైర్స్ సిస్టంలో ఎన్నికలను గురించి చెప్పడం జరిగింది· గౌరవనీయులు పి· నాగేశ్వర రావు గారు ఒక అంశం ప్రస్తావించారు కనుకచెప్పవల్సి వస్తోంది· 2 టైర్స్‌కు కూడా నేను చేసింది ఏమీ కాదు· అందరూ ఆమోదించిన కాన్‌స్టిట్యూషనల్ ఎమెండ్‌మెంట్స్‌నే ఏకగ్రీవంగా పాస్ చేశాము, దాని ద్వారా యిన్‌డైరెక్ట్ ద్వారా అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక కావాలని వుంది· దాన్ని ఈ చట్టంలో తీర్చిదిద్దడం జరిగింది· గ్రామపంచాయతీల కొరకు కానిస్టిట్యూషన్‌లో వున్న ప్రొవిజన్ ప్రకారం ఆ పరిధిని పేరుగా కొంతవరకు యింటర్‌ప్రెటేషన్ చేయడానికి అవకాశం వుందని చెప్పిన న్యాయ నిపుణుల సలహాను దృష్టిలో వుంచుకొన్న తరువాత, కర్నాటక కూడా యిన్‌డైరెక్ట్ థర్డ్ ఆఫ్ ఎలక్షన్స్ ఫర్ గ్రామ పంచాయత్స్ పెట్టిన దాన్ని కూడా దృష్టిలో వుంచుకొని చేశాము· మన రాష్ట్రంలో యిన్‌డైరెక్ట్ మెథడ్ ఆఫ్ ఎలక్షన్స్ ఫర్ గ్రామపంచాయత్స్ ఆఫ్ వుంటే బాగుంటుదని విత్‌డ్రా కమిటీ వెలిబుచ్చిన అభిప్రాయంతో బాటు క్యాబినెట్ సబ్ కమిటీ కూడా దేశంలో కొన్ని ప్రాంతాలు తిరిగిన తరువాత ఆ అభిప్రాయం యిందులో పొందుపరచడం జరిగింది· మైనారిటీస్, ఫ్లోడం ఫైటర్స్‌కు సంబంధించిన వారు మేము ఎన్నికల్లో నిలబడలేము· మాకు ఏదన్నా యివ్వండి· అనడం జరిగింది· స్త్రీ సంఘాల ప్రతినిధులు వచ్చి తమకు ఏదైనా యివ్వవలసిందిగా రిప్రజెంటేషన్స్ యిచ్చారు· వాటిని కూడా దృష్టిలో వుంచుకొని యిందులో

వేర్పడం జరిగింది. బ్యాక్‌వార్డ్ క్లాసెస్ రిజర్వేషన్ విషయం కూడా మనవి చేయవలసి ఉంది. For the first time in the State of Andhra Pradesh, the credit for giving the reservation to the B.Cs. will come only to this Government. అని మనవి చేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

బ్యాక్‌వార్డ్ క్లాసెస్ రిజర్వేషన్స్‌ను ఈ బిల్లులో పొందుపరచాము. 33 శాతం రిజర్వేషన్ అని వచ్చాల్సిన వచ్చే విధంగా పొందుపరచడం జరిగింది. The main intention of the amendment in the Constitution is to strengthen the Local Bodies, to make the Panchayat Raj System an effective system. దాన్ని దృష్టిలో పుంచుకొని గ్రామ పంచాయతీల ఆర్థిక వనరులు, అధికారాలు పెంచుకోవడానికి చట్టంలో చేర్పడం జరిగింది. Really it is the modernity which we have brought in. భవిష్యత్తులో గ్రామపంచాయతీలు పకడ్బందీ గా, బలమైన వ్యవస్థగా తీర్చిదిద్దడానికి అవకాశం కలిగించే విధంగా పొందు పరచడం జరిగింది. ఉద్యోగస్థుల విషయంలో కూడా జిల్లా పరిషత్ క్రింద ఇంజనీరింగ్ వింగ్ ఎలా పుండాలి. Number of Heads of Departments were called before the Cabinet Sub Committee: we have discussed with them; we have incorporated certain paras. It is the Bill which is in conformity with the Amendment Bill. కాబట్టి మేము 6.20 ఇన్ బ్యాడ్ సేలెంట్ ఫీచర్స్ మీ ద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. ఈ బిల్లును ఎంత త్వరగా ఆమోదిస్తే ప్రభుత్వం అంత దీనికి సంబంధించిన తదుపరి నిర్ణయాలు తీసుకోవడానికి సిద్ధంగా ఉంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఎలక్షను కమీషన్ తెచ్చాం- అయిదు సంవత్సరాల తరువాత ఫైనాన్స్ కమీషన్ పెట్టాం అంటున్నారు అభినందిస్తున్నాం. బ్యాక్‌వర్డ్ క్లాసులకు, మహిళలకు రిజర్వేషన్ పెట్టామంటున్నారు. దానికి మేము అభ్యంతరం చెప్పడం లేదు. కానీ ఎట్ ది ఫాగ్ ఏండ్ ఆఫ్ ది సెషన్‌లో పెట్టి - మాకు తెలుసు ఏప్రిల్ 23వ తేదీవరకు టైము ఉందని - కానీ తెలుగుదేశం పార్టీ వారు ఆరు నెలల ముందే అభ్యర్థులను సెలక్టు చేస్తామంటే, ఈ రోజు మీ హైకమాండ్ వారు మూడు నెలల ముందూ సెలక్షన్లు చేస్తామని అంటున్నారు - ఏప్రిల్ బిల్లు పాస్ చేయించుకొని, గవర్నర్‌తోనూ, ప్రెసిడెంట్‌తోను కన్సెంట్ తీసుకొని, ఆ తరువాత వర్షా కాలం వస్తుంది, ఆ తరువాత అసెంబ్లీ ఎన్నికలు వస్తాయి, వాటి తరువాత పెట్టడమే కోసమే ఉద్దేశించింది కాకపోతే, స్నెన్-యే-డ్రై చేయకుండా, అడ్వర్స్ చేసి, రేపు, ఎల్లుండి పెట్టండి, లేకపోతే వచ్చే నెలలో 15 రోజులు తరువాత పెట్టండి. లెట్ అజ్ గోటు ది పీపుల్, వారికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే.....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఈ రోజు అర్ధరాత్రి ఒంటి గంట అయినా కూర్చొని డిస్కస్ చేద్దాం.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఈ రాత్రికే కూర్చొని చర్చించడం అన్నది సాధ్యమా? మీరు చెప్పండి.

శ్రీ సివెూష్. విద్యాసాగరరావు:- సారీ మంత్రిగారు ఈ రాత్రి చర్చించుదాం అంటున్నారు. మీరు పర్మిషన్ తీసుకొన్నది బిల్లును ఇంటర్‌డ్యూస్ చేసేంత వరకే మీరి అటువంటప్పుడు రాత్రివరకు కూర్చొని పని చేద్దామంటే ఎట్లా? అది పద్ధతేనా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- విద్యాసాగరరావుగారు మా చిత్తశుద్ధిని ప్రశ్నిస్తే నేను చెప్పాను.

శ్రీ సివెూష్. విద్యాసాగరరావు:- అయ్యా మీ చిత్తాన్ని కొద్దిగా శుద్ధి చేయించండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, గౌరవ పంచాయితీరాజ్ శాఖ మంత్రిగారు ఆయనకు ఉన్న భాషా పాండిత్యంతోనూ, ఆయనకు ఉన్న వాక్పటిమతో ఇంత కంటే ఇంకా ఎన్నో గంటలు అయినా అనర్గళంగా అంగ్లంలో, ఆంధ్రలో మాట్లాడగలిగే సమర్థుడు, అయ్యా, నేను ఒకటి మనవి చేస్తాను. ఈ బిల్లును ఈ రూపంలో తేసుకొనిరావడానికి ఎన్ని సార్లు, ఎన్ని సందర్భాలలో పిల్లి మొగ్గలు వేసూ వచ్చిందో మన అందరికీ తెలియనిదీ కాదు. పిల్లి మొగ్గలు వేస్తూ, వేస్తూ ఇప్పుడు ఇక్కడకు వచ్చింది, అసెంబ్లీ సిబ్బంది ప్రకారంగా వెంటనే చర్చించడానికి వీలు లేదు, వారం రోజులైన కావాలని అంటున్నారు. నాక్కైతే తెలియదు కాని మీరు రూలింగ్ ఇవ్వండి. నేను కోరుతున్నాను - ఎన్నికలు జరపాలని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే.... చిత్తశుద్ధ అంటే మేరేమి బాధ పడక్కరలేదు... కాబట్టి చిత్తశుద్ధి ఉంటే అనుకొన్న సద్దతులలో పట్టాన్ని తీసుకొనిరండి. మాది అభివృద్ధికరమైన ప్రభుత్వం అని చెప్పుకొంటున్న మీరు చర్చించి, చర్చించి, మెజార్టీని మైనార్టీగాను, మైనార్టీని మెజార్టీగాను మార్చడానికి కావలసిన అమోఘమైన క్యాబులను చేరవ తీసుకొని వచ్చారు. దీని మీద చర్చించాలంటే మీరు అసెంబ్లీని వారం రోజుల పాటు వాయిదా వేసి చర్చకు తీసుకోండి.

శ్రీ డి.కె. సమరసంహారెడ్డి:- బోడేపూడిగారికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఈ రాత్రి ఎంత సేపు అయినా కూర్చొని డిస్కస్ చేసుకొందాం.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- చర్చించుకొందామంటున్నారు. కాని ఈ రోజు బిల్‌ను ఇంటర్‌డ్యూస్ చేసేంతవరకే.. కాబట్టి వారం రోజులు వాయిదా వేయండి..

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఎందుకండీ వారం రోజులు. ఇప్పుడే ఒక్కొక్క ప్రొవిజన్ తీసి ఎక్స్‌ప్లెన్ చేస్తాను. బ్యాడ్ సెక్షన్ ఫీచర్స్ మీ ముందు చెప్పాను. మీకు అబ్జెక్షన్ ఉన్నదల్లా ఒకటి, రెండు చోట్ల ఉంటుంది. కావాలంటే డిస్కస్ చేద్దాం.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- నా ఒక్కడికే అబ్జెక్షన్ కాదు. మీరు తెచ్చింది అప్రాజాస్వామికం.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- మీరు అప్రజాస్వామికం అనడానికి హక్కు ఉంది. మా చిత్తశుద్ధిని ప్రశ్నించడానికి హక్కు ఉంది. దానికి మేమేమీ అనడం లేదు. మా చిత్తశుద్ధితోబాటు మీ చిత్తశుద్ధిని మేము తీడుగుతున్నాం. మేము అప్రజాస్వామికంగా అడగటం లేదు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ఎస్... కరక్టు మేము సీలబడతాం ఈవేళ కాదు మనం వర్చించేది. సీలింధనల ప్రకారం వారం రోజులు వాయిదా వేయాలి. సెలక్టు కమిటీ అని నేనేమి అనదలచుకోలేదు, ఆ పరిస్థితిలో నేను లేను. దయచేసి వారం రోజులు వాయిదా వేయండి. దీంట్లో అనేక అభిప్రాయ నిరోధక క్లాజులున్నాయి.

శ్రీ ఎ. ధర్మారావు:- పెద్దలు వెంకటేశ్వరరావుగారు బిల్లుపై అబ్జెక్షన్ తీసుకోవడం అభ్యంతరంగా ఉంది. బిల్లులో పెద్దగా మార్పులేవీ లేవు. ఏవైనా మార్పులు ఉంటే, ప్రొసీజరల్‌గా ఉన్న వాటినే ఇక్కడ కూడ పెట్టడం జరిగింది. సబ్-కమిటీ వాళ్లు ట్రిప్-టె లాక్కు వెళ్లి స్టడీ కూడ చేశారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- పెద్దాయనకు నేను చెప్పితే బాధపడతాడు అని నేను చెప్పలేదు. వారి మీద ఉన్న గౌరవంతో చెప్పలేదు, కాని ధర్మారావుగారు చెప్పారు. చెప్పిన తరువాత ఇంకా కాస్త ముందుకు తీసుకొని వెళ్లి మాట్లాడుతున్నారు. విలేజ్ బెనిఫిషర్స్ కమిటీ కూడ ఇందులో పొందుపరచామని చెప్పాను. అదేమీ మా పాండిత్యం కాదు. ఆంధ్రపత్రికలో వెస్ట్ బెంగాల్‌లో పెట్టారు దానిని చేసిన తరువాత, ఛాల చక్కగా కినిపించింది మాకు. ప్రజాస్వామికమా, అప్రజాస్వామికమా అన్నది తరువాత అంశం. దానిని దృష్టిలో పెట్టుకోకుండా వారు అప్రజాస్వామికం అంటున్నారు. విలేజ్ బెనిఫిషర్స్ కమిటీ ప్రజాస్వామికమా, అప్రజాస్వామికమా అన్నది వారి పోలిట్ బ్యూరోలో పెట్టుకొని డిస్కస్ చేసుకొని, మార్చించుకోండి. తరువాత మేము కూడ చూస్తాం.

మిస్టర్ స్పీకర్:- మీరు ఎందుకు ఆర్గు చేస్తున్నారు... అది చెప్పండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- సార్ సిక్స్-యే-డ్ కాకుండా, హౌస్ అడ్జర్న్ చేయండి. మేము చర్చిస్తాము.

శ్రీ సివెచ్. విద్యాసాగరరావు:- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతిపారి వారు ఏమన్నారంటే - ఈ మండలాలన్ని కూడ పనిపాటలు లేని కుండలాలుగా మారాయి కాబట్టి వాటిని మార్చిపారేయాలి అని చెప్పారు. ఈ పంచాయతీ మంత్రిగారేమో మాతో పంచాయతీ పెట్టుకోంటున్నాడు కాని వారికి మనస్ఫూర్తిగా ఇష్టం లేదు.

క్యాబినేట్‌లో ఏదో ఒత్తిడులకు లొంగిపోయి ఈ సమరసింహారెడ్డిగారు ఏదో పైకి మాట్లాడుతూ, గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన మండలాలను ఏదో రకంగా మార్చివేసామన్ చెప్పుకోవడం తప్ప, వారి హృదయాంతరాలలో ఏ మాత్రం ఇష్టం లేదని ఖచ్చితంగా తెలుస్తున్నది· అయన ఒత్తిడులకు లొంగి ఇక్కడేదో గిల గిల కొట్టుకొంటున్నారు మా ముందు·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- అది ఏదో కాదు విద్యాసాగరరావు గారు·· మండల పంచాయతీని తెచ్చాం· మార్పు వచ్చింది· కాస్త చూసుకోండి·

మిస్టర్ స్పీకర్:- శ్రీ సిపెచ్· విద్యాగసారరావు నుద్దేశించి) క్యాబినెట్‌లో ఆయన ఒత్తిళ్లకు లొంగిపోయి మాట్లాడుతున్నాడని మీకు ఎట్లా తెలుసు? ·

శ్రీ సిపెచ్· విద్యాసాగరరావు:- మండల వ్యవస్థ తెచ్చి, మారుమూల గ్రామీణ ప్రాంతాల ముంగిల న్యాయాన్ని తీసుకోసివోవడంలో టి·డి·పి· వారు ఎంతవరకు సక్సస్ అయ్యారో నేను చెప్పలేను కానీ, ఆ వ్యవస్థ ఏదో విఫలం అయివోయింది, దానికి బదులుగా ఒక సరికొత్త చట్టాన్ని అందిస్తామని ఇప్పుడు కాంగ్రెస్ వాళ్లు చెపుతున్నారు· కాని ఇది ఎలా ఉందంటే, కొండను త్రవ్వి ఎలుకను తీసినట్లుగా ఉంది· ఇందులో పెద్ద మార్పు ఏమి లేదు· రాజ్యాంగ సవరణకనుగుణంగా ఎన్నికలు పెట్టాలి కాబట్టి ఈ బిల్‌ను ఇంట్రడ్యూస్ పెడుతున్నామన్నారు· అది ఏదో మొన్నే ఎందుకు ఇంట్రడ్యూస్ చేయలేదు· మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో మళ్లీ సాధారణ ఎన్నికలు జరిపేలోపల ఎలక్షన్లు పెట్టాలి· కానీ మీరు పంచాయతీలకు ఎలక్షన్లు జరిపిస్తే నిధులు తగ్గిపోయి, దివాళా తీసే పరిస్థితి ఉంటుంది, సాధారణ ఎలక్షన్లు పెట్టుకోవడానికి నిధులు ఉండవని భావిస్తూ, ఈ ఎలక్షన్లను నిర్వహించడంలో తాత్సారం చేయడానికి, కేవలం మోసపుచ్చడానికి, ప్రజాస్వామ్య వ్యవస్థను నవ్వులపాలు చేయడానికి ఈ సాయంత్రమే ముహూర్తం దొరికిందా మీకు మంత్రిగారు ఈవేళ చర్చించుదామంటున్నాను· ఏదైనా దీనికి 'శాంక్షిట్' వుందా?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- వారు చిత్తశుద్ధి గురించి ప్రశ్నించారధ్య వారడిగింది ఒప్పుకోవాలిగా·

శ్రీ సిపెచ్· విద్యాసాగరరావు:- వారీనాడు ఆర్ధరాత్రిదాకా చర్చించడానికి సిద్ధంగా వున్నారు· చేసే పరిస్థితి వుందా? ఎజండాలో ఇంట్రడక్షను కోసం టైము తీసుకున్నారు· దీనిని అవమానపరుస్తారా? మీరు చర్చించుదామంటే మేమేదో బయటకు పోయేవారిలా వారు మాట్లాడుతున్నారు· స్పీకరుగా మీరు అధికారాన్ని ఉపయోగించి మంత్రిగారిని, ప్రభుత్వాన్ని ఆదేశించండి· పోడిగించండి అధ్యక్షా· మినిష్టరుగారు స్టేట్‌మెంటు కూడా యిచ్చారు· రికార్డులో కెక్కారు· బి·ఎ·సి· మీటింగు పెట్టండి· మళ్లీ షెడ్యూలు రివైజు చేయండి· రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు జరిపించవలసిన అవసరం వుంది· ఇదేమీ సచివాలయం నుంచి జరుగుతున్న పరిపాలన కాదు అధ్యక్షా· జీతభత్యాలు యివ్వడానికి రాష్ట్రప్రభుత్వం దివాళా తీసిన మాట వాస్తవమే· ఏ ప్రభుత్వానికైనా యిబ్బందులు వుండవచ్చును· ప్రజాస్వామ్యం

అంటే ప్రభుత్వం యిస్తే ప్రజలు అనుభవించాలని లేదు. ప్రజలను భాగస్వాములుగా చేయడానికి ఒక చట్టం చేయాలి. అంతే కాకుండా ప్రజల వద్దనున్న డబ్బును ఏదో విధంగా పంచాయతీల అభివృద్ధికి ఉపయోగించాల్సిన అవసరం వుంది. వాళ్లను నిర్వీర్యులను చేసే పని, దిశ లేకుండా చూడాలి. పార్లమెంటులో చేసిన అమెండుమెంటులో గ్రామ పరిపాలన, గ్రామాలు మండలాలను స్వావలంబనతో తీర్చిదిద్దాల్సిన అంశం వుంది. అదే 'అల్టిమేట్ గోల్'. దానిని మించింది లేదు. ఇది ప్రజాస్వామ్య పద్ధతిలో చాలా ప్రధానమైన అంశం. కాబట్టి దీనిని మీ భాంబరులో బి.ఎ.సి. ఏర్పాటు చేసి పిలిపించండి. మాట్లాడదాం. మంత్రిగారు సిద్ధంగా వున్నారు. రాష్ట్ర ప్రజలు మీ వైపు చూస్తున్నారు. గతప్రభుత్వ పరిపాలన గురించి ఎంతసేపు చెబుతారు? మనం ఏ పరిస్థితుల్లో వచ్చాం ఈ సవరణలు చేయడానికి, బుక్ తయారుకు సమయం తీసుకుని ఏమీ ఆలోచన చేశారు? బ్రహ్మాండమైన కొత్త ఆలోచన ఏదీ కనబడటం లేదు. కేవలం ఎన్నికల కోసం తప్ప మరొకటి కాదు.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, చాలా వెడల్పు, పొడుగు వున్న 200 పేజీల బిల్లు యిది. దీనికోసం దాదాపు 2 సంవత్సరాల నుంచి వేచి చూస్తున్నాం; ఎప్పుడవుతుందా అని. సమావేశాల ముగుస్తున్న ఈ ఆఖరు రోజున దీనిని ప్రవేశపెట్టడం జరిగింది. చిత్తశుద్ధి గురించి మాట్లాడితే వారిని మేము, మమ్మల్ని వారు అనడమే తప్ప, నిజానికి ఎవరికి చిత్తశుద్ధి వుందో ప్రజాలే నిర్ణయించాలి. ఏది ఏమయినా యిది 200 పేజీలతో కూడుకున్న పంచాయతీరాజ్ బిల్లు. పంచాయతీలు, మండలాలు, జిల్లాపరిషత్తులు యివన్నీ యిందులో వున్నాయి. నెహ్రూ గారు ఆ కాలంలో, ప్రజాస్వామ్యబద్ధంగా అధికార వికేంద్రీకరణ చేసి, ఎవరి గ్రామాన్ని వారే పరిపాలించుకునేలా, అప్పుడే స్వాతంత్ర్యం వచ్చినట్లు, అని, మహాత్మాగాంధీ గారి సూచనలను పురస్కరించుకుని వారు 1959లో దీనిని ప్రవేశపెట్టారు. కాని రాను రాను ఈ ప్రజాస్వామ్యం కేంద్రీకృతం అవుతోంది గానీ, వికేంద్రీకరణ కావడం లేదు. మనం యిచ్చిన అధికారాలను రోజు వారించి, మన చేతుల్లో పెట్టుకుని గ్రామాభివృద్ధి జరగాలంటే ఎలా సాధ్యమవుతుంది? వాస్తవంగా ఈ అధికారాలను గ్రామాలకు అప్పగించడానికి మనం సిద్ధంగా వున్నామా? ఈ ప్రశ్న మన ముందు అప్పుడూ వుంది, ఈ రోజూ వుంది. ఈ విధంగా యిందులో పొందుపరచిన క్లాజులను కుణ్ణంగా ఒక్కొక్కటి చర్చించాలంటే మనకు సమయం చాలా అవసరం. అంతే కాకుండా ప్రత్యేకంగా ఈ బిల్లును గురించి చర్చించడానికి అసెంబ్లీని పిలిస్తే తప్పులేదు. మరో నాలుగు రోజులు పొడిగించండి లేదా వారం రోజుల తర్వాత మేమంతా బాగా చదివి వచ్చే అవకాశం కల్పించి, కనీసం మరో 10 రోజుల తర్వాతన్నైనా సమావేశానికిపిలిస్తే అందులో తప్పులేదు. ఏదైనా అవకాశం కల్పించాలి. లేకపోతే సెలక్టు కమిటీ వేసి రిఫర్ చేస్తే కుడా బాగుంటుంది. వారం పదిరోజుల తర్వాత కమిటీలో చర్చించి పాస్ చేసుకోవడానికి అవకాశం వుంటుంది. ప్రభుత్వము, మంత్రిగారు పరిశీలించి తగిన చర్య తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:- మనం ఈ బిల్లు ఇంట్రడక్షను స్టేజిలోనే వున్నాం కానీ, కన్సిడరేషను స్టేజిలోకి రాలేదు. కన్సిడరేషనుకు రావడానికి స్పెషల్ మీటింగ్సు పెట్టాలి లేదా

ఈ సెషనును పొడిగించాలి. పొడిగించాలి. పొడిగించే అవకాశాలు కనిపించడం లేదు. తరువాతి సమావేశాల సమయానికి దీనిని గురించి సమగ్రంగా చర్చించుకునేలా సెలక్ట్ కమిటీకి పంపితే బాగుంటుంది. అప్పుడు చర్చకు సౌలభ్యం ఏర్పడుతుంది. ఇది నా సూచన.

శ్రీ కె. సాయిరెడ్డి:- అధ్యక్షా, నాకు వివిత్రమైన పరిస్థితి కనబడుతోంది. ఈ చర్చ అంతా బిల్లు ఇంట్రడక్షను గురించా లేక చిత్తశుద్ధి గురించా అని. 7 - 8 నూసాలు కష్టపడి సమరసింహారెడ్డి గారు ఈ సమావేశాల చివరి రోజున సాయంత్రం 5 గంటలకు ప్రవేశపెట్టి, చర్చకు సిద్ధం కమ్మంటే ఎలా? ప్రవేశపెట్టి, చర్చకు సిద్ధం కమ్మంటే ఎలా? కనీసం ఓ వారం రోజులన్నా దీని కొరకు కావాలి. కోట్లాది గ్రామీణ ప్రజలను, వారి భవిష్యత్తును దృష్టిలో వుంచుకుని వేసిన బిల్లు అని అన్నారు. ఈనాడు గ్రామాలలో వున్న వ్యవస్థలను సరిదిద్దడానికి, చర్చ లేకుండా చేస్తే ఎట్లా? ఈ రాత్రికి రాత్రే బిల్లు పాస్ చేసే ఉద్దేశంలో మంత్రిగారున్నట్లు కనిపిస్తోంది. ఏప్రిల్ వరకు టైము వుంది కాబట్టి బడ్జెటు సెషనులో చర్చ జరగాలి. లేదా ఏప్రిల్ నెలలో ఎన్నికలు పెడతామని మీమీ యిస్తే ఈ సమావేశాలు 4 రోజులు పొడిగించండి. చర్చించుదాము.

శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతి:- మేరీ గుజారిష్ హై కి యే బిల్ బహుత్ బడా బిల్ హై జో 200 సఫ్హాత్ పర్ మష్తమిల్ హై. ఇస్కో పాస్ కరనే కే లియే వక్త్ చాహియే. ఇస్ బిల్ మేం మాషాఅల్లాహ్ టేక్స్ లియే గయే ప్రావిజన్స్ రఖే హైం. ఇస్ బిల్ కో పూరా దేఖ్నా హై. అగర్ ఆప్ ఇస్ బిల్ కో పాస్ కరానా చాహతే హైం తో 8 యా 10 దిన్ కే బాద్ ఫిర్ అసెంబ్లీ కో రఖేం.

స్పీకర్:- ఆప్ ఏక్ మినిట్ ఔర్ దేదీజియే సాహబ్ ఏక్ మినిట్ వక్త్ లేనే మేం బహుత్ హీ అచ్ఛీ బాత్ హై.

శ్రీ జె.కె.రెడ్డి:- పంచాయతీ రాజ్ కానివ్వండి. మండల ప్రజా పరిషత్ కానివ్వండి. వీటన్నింటి గురించి చర్చ జరగలేదు. మంత్రిగారు బిల్లు ప్రవేశ పెట్టారు గానీ, ఇది సెలక్ట్ కమిటీకి పంపి దాని తరువాత, ఈ సెషన్‌నే ఇంకా పొడిగించడమా, లేక తరువాత బడ్జెట్ సెషన్‌లో చర్చ జరిపితే బాగుంటుంది. దయచేసి సెలక్ట్ కమిటీకి పంపే ఏర్పాటు చేయవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. వెంకట రావు:- ఈ బిల్లు ఇంట్రడ్యూస్ చేసిన తరువాత, సమర సింహా రెడ్డి గారు మాట్లాడుతూ, మాకు అలోచించడానికి టైమ్ లేకుండా ఎనాలిసిస్ చెప్పారు. ఇంట్రడ్యూస్ చేశారు. దీనిని సీరియస్‌గా డిస్కస్ చేయవలసిన అవసరం ఉంది. ఎన్నికలు ఒక భాగం, పరిపాలన ఒక భాగంగా విభజించి అలోచించాల్సి ఉంటుంది. ఓంకార్‌గారు చెప్పినట్లుగా సెలక్ట్ కమిటీకి పంపితే బాగుంటుంది కనుక ఆ విధంగా చేయమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఈ వ్యూస్ అన్ని వింటూ వుంటే. సెలక్ట్ కమిటీకి పంపితే ఇబ్బంది ఏమిటి అంటున్నారు. ఇబ్బంది లేనట్లయితే రూల్ సస్పెండ్ చేసి పంపితే బాగుంటుంది.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:- నిజంగా ఈ బిల్లులేవడంలో ఎన్నో ఇబ్బందులు ఉన్నవి ఉంది. ఇది సభముందు ఉంచడానికి ఎన్నో అవస్థలు పడవలసి వచ్చింది. చాలా రాష్ట్రాల చట్టాలను జాగ్రత్తగా పరిశీలించి రాజ్యాంగ విరుద్ధం కాకుండా రాజ్యాంగబద్ధంగా ఈ సవరణలో తీసుకొని రావలసిన అవశ్యకతను గుర్తించిన మీదనే మన రాష్ట్రంలో తెచ్చే కన్నా ఇన్ని రాష్ట్రాలకు తలమానికంగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే అన్ని జాగ్రత్తలు తీసుకొని దీనిని రూపొందించడం జరిగిందని మనవి చేస్తున్నాను. అటువంటి సభ్యులందరూ ఇంకా పక్కగా తయారుచేద్దాము, ట్రైమ్ ఇవ్వండి అంటే, తమరు అదేశిస్తే తప్పదు.

మిస్టర్ స్పీకర్:-దీని గురించి అదేశం కాదు. మీరు ఒప్పుకుంటే ఇవ్వండి. లేకపోతే లేదు. ఇంకొకటి ఇది రెండువందల పేజీలు వుంది.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:-మరి మూడ్ ఆఫ్ ది హౌస్.

మిస్టర్ స్పీకర్: రెండు వందల పేజీలు వుంది. డబుల్ సెంచరీ. దీనిని డిస్కషన్‌కు సెలక్ట్ కమిటీకి పంపడానికి అభ్యంతరం ఉండకూడదు.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:-10 మంది పదిసార్లు చదివితే ఏమయినా పొరబాట్లు ఉంటే సరిచేసుకోవచ్చు. దానిని నేను కూడా అంగీకరిస్తాను. తమరు కూడా న్యాయవాదే. విద్యాసాగర రావు కూడా న్యాయవాదే. ఒక సెక్షన్ ఒకటికి పదిసార్లు చదివితే ఎంతో ఇంటర్‌ప్రిటేషన్ వస్తుంది. గౌరవసభ్యులు వ్యక్త పరచారు. అందరిమూడ్ అదే అయితే తమరు అనుమతిస్తే నాకు ఎలాంటి అభ్యంతరం లేదు.

Mr. Speaker:- To move a motion for suspending the proviso, so that necessary consequences can follow. I can say that Rule - 99 is suspended.

Sri D.K. Samarasimha Reddy: under Rule - 317 the Rule - 99 is suspended.

Unless and until I move for suspending that proviso to Rule - 99, under Rule - 317, this House cannot refer to anything whatever been suggested by my friends. If that is the Mood of the House, I have nothing to say.

Sri Ch. Vidyasagara Rao:-Sir, we are very much .....

Sri D.K. Samarasimha Reddy:-What is that very much.

మిస్టర్ స్పీకర్: రూల్‌ను సస్పెండ్‌చేసి దీన్ని సెలక్ట్ కమిటీకి పంపితే మళ్ళీ డిస్కస్ చేయవచ్చు. ఏమిటోయింది అంటున్నారు·

శ్రీ డి·కె· సమరసింహా రెడ్డి: నాకు అభ్యంతరం లేదు· If that is the mood of the House.

శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు: సార్, మీరు సస్పెండ్ చేయండి· సస్పెండ్‌చేసి డిస్కస్ చేద్దాము·

శ్రీ డి·కె· సమరసింహా రెడ్డి:-ఇప్పుడు డిస్కషన్ అనడంలేదు· నేను మనవి చేసేది 23 ఏప్రిల్ ఆఖరిరోజు అని చెప్పాము· for making any legislative changes. ఇది కానిస్టిట్యూషన్ ప్రకారం ఇచ్చిన డేటు· ఆఖరిరోజు ఎందుకు పెట్టారు అంటే కొన్ని కానిస్టిట్యూషనల్ కాంప్లికేషన్స్ కంప్లయి చేయాలి· అది చేసిన తరువాత ప్రవేశపెట్టడం జరిగింది· మీ అభిప్రాయాలను మా సభ్యులు వక్తపరచిన అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకొని· చట్టంలో పొందుపరచవలసిన అభిప్రాయాలను పొందుపరచి ప్రవేశపెట్టడం జరిగిందనీ, ఇందులో దురుద్దేశ్యం లేదని మనవిచేస్తున్నాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు:-ఇందులో డబుల్ సెంచరీ వున్నాయి పేపర్లు· మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ కావాలని ఉత్సాహపడుతున్నట్లున్నారు సమరసింహా రెడ్డిగారు·

శ్రీ డి·కె· సమరసింహా రెడ్డి:- మీరు అన్నా అనకున్నా నేను మ్యాన్ ఆఫ్ ద మ్యాచే· I will take credit for it.

శ్రీ పి· నాగేశ్వర రావు: మేము సెలక్ట్ కమిటీకి ఇష్టపడడం లేదు· డిస్కషన్ పోస్ట్‌పోన్ చేయండి we want to discuss. We have got the right Sir..... మేము నిరసన తెలియజేస్తున్నాము·

మిస్టర్ స్పీకర్: సెలక్ట్ కమిటీకి వద్దా? . . . is not for the Select Committee. I have to suspend the Rule. Not for the discussion.

శ్రీ పి· నాగేశ్వర రావు:-వద్దని మా నిరసన తెలియజేస్తున్నాము·

శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు:-శాసనసభ సమావేశం కాకముందు ముఖ్య మంత్రిగారు కానీ, మంత్రిగారు కానీ ఏమీ స్టేట్‌మెంట్ ఇచ్చారంటే ఈ సమావేశంలో ఈ బిల్లు వస్తుంది· చర్చ జరుగుతుంది అని చెప్పారు· అధ్యక్షా, అసలు ప్రవేశపెట్టడం ఎందుకు?

చర్చించడానికి కదా? ప్రవేశపెట్టడం కోసం ప్రత్యేక సమావేశం అని, ఈ సమావేశాన్ని వాకౌట్లకు, సస్పెన్షన్లకు పెడితే ఎట్లా? లేకపోతే రికార్డుల నుండి మా డిస్కషన్స్‌ను తొలగించడానికనా ఈ సమావేశం?

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:-ప్రత్యేక సమావేశం అని చెప్పడంలేదు. గవర్నరు నోటిఫికేషన్‌లో లేదు. సమావేశం పెడతాము అని చెప్పాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:-గవర్నరు నోటిఫికేషన్‌లో ప్రత్యేక సమావేశం అని వుండదు కానీ, మీ నోటిఫికేషన్ చూడండి.

మిస్టర్ స్పీకర్:- నేను ప్రవేశపెడతారు అని చూశాను. ప్రభుత్వ పరంగా ఈ సమావేశం పంచాయతీరాజ్ బిల్‌ప్రవేశ పట్టే సమావేశం అని చర్చ కాకపోతే ఎట్లా? మీరు ఇప్పుడు సెలక్ట్ కమిటీకి వద్దంటే నాకు అభ్యంతరం లేదు. I have no objection.

శ్రీ పి. నాగేశ్వర రావు:- సర్ ఇతరపార్టీల వారు అడిగి వుండవచ్చు. మా పార్టీ తరపున మాత్రం నిరసన తెలియజేస్తున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:- విద్యాసాగర రావు గారికి సెలక్ట్ కమిటీకి పంపాలి, డిస్కషన్ చెయడం కావాలని అంటే బి.ఏ.సి లో సెషన్ ఈ రోజు క్లోజ్ చెస్తాము అన్నారు. దానికి లోబడి రాత్రి 12 గంటల వరకు అయినా చర్చిద్దాము. ఆ తరువాత క్లోజ్ చేద్దాము.

శ్రీ సిహెచ్. వాద్యాసాగర రావు:-రూల్‌ను సస్పెండ్ చేయండి.

మిస్టర్ స్పీకర్: నేను ఎందుకు సస్పెండ్ చేయాలి. డిస్కషన్ చేయడం కొరకా?

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:-మీరు సస్పెండ్ చేయండి. రాత్రి 12 గంటల వరకు చర్చిద్దాము. సెలక్ట్ కమిటీకి పంపుతారా లేదా తరువాత చూద్దాము.

శ్రీ ఎ. ధర్మారావు:- చర్చించిన తరువాత వోటింగ్ పెడతారు, పాస్ అవుతుంది. సెలక్ట్ కమిటీ ఎందుకు.

మిస్టర్ స్పీకర్:-రూల్ సస్పెండ్ చేస్తే సెలక్ట్ కమిటీకి పోతుంది బాగుంటుందని నా వూహ. మీకు అభ్యంతరం లేకపోతే. మీపార్టీ అభిప్రాయ పడితే .....

శ్రీ పి. నాగేశ్వర రావు:-ఎవరి అభిప్రాయం వారికి ఉండవచ్చు తప్పులేదు. మేము మాత్రం ఇది చట్టం చేయడంకోసం అవసరం అయితే రెండు రోజులు ఎక్స్‌టెండ్ చేయడం, లేకపోతే మధ్యలో రెండు రోజులు సెషన్ విలవమని అడిగాము. టర్న్ అవుట్ చేశారు. we are all participants to discuss. సెలక్ట్ కమిటీ కావాలని మేము

అడగలేదు. మాపార్టీ అభిప్రాయం తెలియజెస్తున్నాను. We are not asking it. We are for discussion and passing of the Bill.

మిస్టర్ స్పీకర్:-మీకు ఇంటరెస్ట్ లేకుంటే నాకెందుకు? If you are not interested, why should I go fo the .....

శ్రీ బి. వెంకటేశ్వర రావు: మిమ్ములను మాకు ఇష్టం లేకుండా బొరవ తీసుకోమని అనడంలేదు. మా అభిప్రాయం చెప్పే స్వేచ్ఛ ఉంది. మీత్రులు సమర సింహా రెడ్డి గారు మాపార్టీ అభిప్రాయం వినండి. గతంలో ఆయన చెప్పినట్లుగానే ప్రతిపక్ష నేతలు పిలిచి ఎక్స్‌పర్ట్స్ కమిటీకి ఏ పద్ధతిలో వేశారో చెప్పారు. ఇందులో ఆయన సమర్థత మేరకు మాకు అభిప్రాయభేదం లేదు. మంత్రిగా ఇష్టం వున్నా, లేకపోయినా, సమిష్టి నిర్ణయానికి బాధ్యుడు కావాలి. వ్యక్తిగత ఇష్టాఇష్టాలతో సంబంధం లేదని ధర్మారావు గారు కూడా చెప్పారు. ఇకపోతే వెస్ట్ బెంగాల్ ప్రభుత్వంలో అక్కడ ఇచ్చిన అధికారాలు, పీఠులు, నెదులు ఇక్కడ యిస్తేబాగుంటుంది. నేను దాని తోలికి పోవడంలేదు. నేను సవినయంగా మనవిచేసేది వినండి. వినే ఓపిక ప్రదర్శించకపోతే చాలా అన్యాయం అవుతుండి.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:- పింటాను సార్, పింటాను, బోడేపూడి వారు [illegible] అంటే చాలా గౌరవం నాకు, ఎక్కడైనా కాస్త తప్పు దొర్లితే సరిచేయాల్సిన బాధ్యత నాకు ఉంది. మీరు ఏదో నిధులు ఇచ్చారు అన్నారు. మేము పోయి వచ్చాము. ఒక్క రూపాయి ఇవ్వలేదు గవర్నమెంటు నుంచి అక్కడ ఏమీ కార్యక్రమం జరిగినా జె.ఆర్.వై. నిధుల క్రింద జరిగిన కార్యక్రమం తప్ప, మీగతా స్టేట్ గవర్నమెంట్ ఒక్క పైసా కూడా ఇవ్వలేదు.

శ్రీ బి. వెంకటేశ్వర రావు:- నేను చెబుతాను, స్టేట్ గవర్నమెంటు నుంచి ఏమి ఇచ్చారు అన్నది.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:- నేను చూసి వచ్చాను. క్యాబినెట్ సబ్ కమిటీ పోయి [illegible] చేసి వచ్చింది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- మనం అందులోకి పోవద్దు, మనం ఇవ్వరం అన్న చేసుకునే పరిస్థితి వద్దు. నేను మనవి చేసేది ఏమిటంటే, బిల్లు సెలక్ట్ కమిటీకి పంపించడానికి మేము వ్యతిరేకం. ఎందుకంటే, దీని చాటున ప్రభుత్వం అక్కడ ఎన్నికలు జరుపకుండా వాయిదా వేసే పరిస్థితి కనపడుతోంది. ఒక వైపున ప్రధాన ప్రతిపక్షం లేదు. వాళ్ళు బయట ఉన్నారు. కారణాలు ఏమైనా కాని నేను మిమ్మల్ని నిందించడంలేదు. ప్రభుత్వానికి నేను మనవి చేసేదేమిటంటే, మీరు వారం రోజులు వాయిదా వేయండి, వారం రోజుల లోపల మేము స్టడీ చేస్తాము. ఆ తరువాత మీరు పిలవండి, మేము చర్చించడానికి సిద్ధంగా ఉన్నాము. లేకపోతే మా పార్టీ తీవ్రమైన నిరసన తెలియచేస్తుంది. ఈ చర్చల్లో మేము పాల్గొనము. అదీ పరిస్థితి.

మిస్టర్ స్పీకర్:- మేము మిమ్మల్ని చర్చలలోకి పిలువలేదు. చర్చలలోకి పిలువకుండా పాల్గొనడం ఎక్కడ వస్తుంది?

శ్రీ టి. వెంకటేశ్వర రావు:- మా అభిప్రాయం మేము చెప్పవచ్చు కదా?

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- ఈ సెలక్ట్ కమిటీ అదీ ఏమీ కాదు. ఈ శాసనసభ సమావేశాలు ప్రత్యేకంగా కేవలం ఈ పంచాయతీరాజ్ బిల్లు కోసమే - ఇలా అని గవర్నరు నోటిఫికేషనులో ఉండదు కాని, ప్రభుత్వ పరంగా స్టేట్‌మెంట్స్ ఎచ్చాయి, ప్రత్యేకంగా దీనిని చర్చించాలని అనుకున్నాము కాని, ఈ ప్రభుత్వం కాని, ఈ మంత్రి గారు కాని, వారికి ప్రజలపట్ల గాని, కుట్ర, మోసం తప్ప, ఇంక ఏమీ లేవు. స్పెషల్ ఆఫీసర్లతో మీరు పరిపాలన సాగిస్తున్నారు. స్పెషల్ ఆఫీసర్‌కు జీతభత్యాలు ఇవ్వకుండా, గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో అభివృద్ధి కుంటుపడే విధంగా మీరు చేసి, ఎన్నికలు జరుపకుండా అసలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, నియంతృత్వ పాలన చేస్తున్నారు. మీరు సమయం ఇవ్వడం లేదు, అంతే కాకుండా ఒక స్వావలంబన పాలన అనేది లేదు. మీరు ఎన్నో స్టేట్‌మెంట్స్ ఇచ్చి, చివరకు 3 - టైర్ సిస్టమ్‌కు రావడం, సమర సింహా రెడ్డి గారి మనసులో లేకున్నా ఏమో మార్పు లేదు. కేవలం ఎన్నికలు తప్పించు కోవడానికి విరత్ కమిటీ అనీ, అడవి, ఇటనీ, ఏదో మార్పులు చేసి, తీవ్ర నియంతృత్వ పాలన చేస్తున్నారు కాబట్టి దీనికి వ్యతిరేకంగా నా పార్టీ వాకౌట్ చేస్తుంది. వాకౌట్ చేసే ముందు నేను చెప్పే ఒక మాట ఏమిటంటే, మీరు ప్రత్యేక సమావేశం పెట్టి, ఈ సమావేశంలో కావాలని అఖరు రోజున ఈ బిల్లును ప్రవేశ పెట్టి, దీనికి ఇంకా రాజ్యాంగాన్ని అధిగమించడానికి అందులో లొసుగులు పూడ్చడానికి అంటున్నారు. కాబట్టి.....

మిస్టర్ స్పీకర్:- ఇది బిల్లు ఇంట్రడక్షన్. కాబట్టి మీరు వాకౌట్ ఎందుకు చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు.

శ్రీ సిహెచ్. వాద్యాసాగర రావు:- ఈ బిల్లు మీద చర్చ జరగాల్సి ఉంది. మీరు సమయం ఇవ్వకుండా కేవలం ఈ సాయంత్రం పూట బిల్లును మీరు పాస్ చేసి ప్రజలకు సరియైన అలోచన ఇవ్వకుండా, ప్రజాస్వామ్య పద్ధతిలో మేము కొనసాగుదామనే నమ్మకాన్ని మీరు ఇవ్వలేదు. మా పార్టీ.....

మిస్టర్ స్పీకర్:- బిల్లు ఇంట్రడక్షన్ మీద వాకౌటా?

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:-మీరు సమయం ఇవ్వడం లేదు, చర్చించడం లేదు. బి.ఎ.సి. మీటింగు పెట్టడం లేదు, బిల్లును చర్చించే అవకాశం కల్పించడం లేదు.

మిస్టర్ స్పీకర్:- బిల్లు ఇంట్రడక్షన్ మీద చర్చ లేదు.

శ్రీ సివోచ్. విద్యాసాగర రావు:- అయ్యా, మీరు బిల్లు ఇంట్రడ్యూస్ చేశారు. నేను ఏమిటంటున్నాను అంటే, సమరసింహా రెడ్డి గారు ఇచ్చిన సేట్ మెంటును అధారంగా చేసుకొని వెంటనే పిపి గారిని ఆదేశించి, ముఖ్యమంత్రి గారిని రమ్మనండి. బి.ఎ.సి. పెట్టండి, ఆ తరువాత మీరు నిర్ణయించండి. ఈ బిల్లును ఇప్పుడే ఈ నాక్కి నుంచి నాలుగ్గెదు రోజులు చర్చిద్దాము, చర్చించి బిల్ పాస్ చెద్దాము.

Mr. Speaker:-You are the Member in the BAC. Do you agree with it. You are the Member of the Business Advisory Committee. ఈవాళ లాస్ట్ డేట్ అనే తీసుకున్నారు. లాస్ట్ డేట్ అయినా కూడా మీరు ఎప్పుడు ఇంట్రడ్యూస్ చేస్తున్నారు. పంచాయతీరాజ్ బిల్ అంటే, ఈవాళ అని చెప్పాము. మీరు ఇంట్రడ్యూస్ చేసిన దాని మీద వాకౌట్ అంటే ఎట్లా? మీరు ఏదో మీరే మాట్లాడుకున్నారు.

శ్రీ సివోచ్. విద్యాసాగరరావు:- అయ్యా, ప్రతి నిముషము, ప్రతి సెకనూ మిమ్మల్ని స్పందింపచేయడానికి మేము ప్రయత్నం చేస్తున్నాము. మీరు బిల్లు ఇంట్రడ్యూస్ చేశారు. మంత్రిగారు సిద్ధంగా ఉన్నారు. బి.ఎ.సి.లో ఏమీ కట్టివేయడం లేదు, బి.ఎ.సి.లో కేవలం బిల్లు ఇంట్రడ్యూస్ చేయండి, చర్చించవద్దని మేము అనడం లేదే?

మిస్టర్ స్పీకర్:- ఇంట్రడక్షన్ మీద చర్చ రాదు అని అంటున్నారు.

శ్రీ సివోచ్. విద్యాసాగరరావు:- ఇంట్రడక్షన్ మీద చర్చ కాదు అధ్యక్షా, ఇంట్రడ్యూస్ చేశాక మీరు చర్చకు అనుమతి ఇవ్వండి. మీరు అనుకుంటే ఏడ్నైనా చెయ్యమ్మ.

మిస్టర్ స్పీకర్:- ఇంట్రడ్యూస్ అయింది కనుక కన్సిడరేషన్ అప్పుడు తీసుకోవాలి. ఇప్పుడు తీసుకోము.

శ్రీ వి. నాగేశ్వరరావు:- నిన్ననే చెప్పారు. నిన్న చర్చించిన దాంట్లో ఏ బిల్లు ఏ రోజు వస్తుందని వారం రోజుల క్రితం నుంచి అడిగాము. మేము తరువాత చెబుతాము అని అన్నారు. కాని చెప్పలేదు. చివరి రోజున తీసుకువచ్చారు. తీసుకురావడం అనేది వారి ఇష్టం.

మిస్టర్ స్పీకర్:- సెలక్ట్ కమిటీకి పంపాలా వద్దా, ఏ రూల్ సస్పెండ్ కావాలి అని నేను చెప్పాను కాబట్టి దాని మీద లేదు. వాకౌట్ అనేది రాదు. బిల్లు ఇంట్రడ్యూస్ అయింది. డిస్కషన్స్ కాలేదు, కన్సిడరేషన్‌కు రాలేదు.

శ్రీ సివెూష్: విద్యాసాగరరావు:- నేను మిమ్మల్ని కోరుతున్నాను. డిస్కషన్‌కు ఎలా టేకుండి, కన్‌సిడరేషన్ పెట్టండి. ఈనాటి నుంచి సెషన్ పొడిగించండి అని అడుగుతున్నాము. టైం గేపు పెట్టండి, రాత్రి అంతా జాగారం చెయ్యండి, అని అడుగుతున్నాను. మీకు ఇబ్బంది, అది వేరే విషయం, నేను చెప్పడం లేదు. ప్రభుత్వం సిద్ధంగా ఉందా లేదా అని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- అది వారినే అడగండి. నన్ను అడుగుతారెందుకు?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, నేను ఇంట్రడ్యూస్ చేస్తాను అన్నాను, ఇంట్రడ్యూస్ చేశాను. మీరు సెషన్‌లో పోయే పనులు చేసి, 10 రోజులు అయినాక పెట్టండి, అనే దానికి నేను చెప్పలేను. సెషన్స్ ప్రోస్ట్రోన్ చేసి, 10 రోజుల తరువాత డిస్కషన్ చేద్దామని అన్న దానికి నేను సిద్ధంగా లేను. ఇప్పుడు ఈ రాత్రి డిస్కస్ చేద్దామని అంటారా, నేను సిద్ధంగా ఉన్నాను, అని మనవి చేశాను. లేదా సెలక్ట్ కమిటీకి పంపుదామని ఇందాక కొందరు ప్రతిపక్ష సభ్యులు నర్సిరెడ్డిగారు, జె.కె. రెడ్డిగారు, ఓంకార్‌గారు వంటి వారు చెప్పారు, దాని ప్రకారంగా. If there is the mood of the House, I am not against it. I welcome it. నెక్స్ట్ సెషన్‌లోపల పెట్టుకుని ఏ పద్ధతిలో చేసుకుందాము అనేదానికి అని గౌరవ సభ్యులతో మనవి చేశాను. Now it has become a better document. దీని మీద మనతోపాటు ప్రజల నుంచి కూడా ఏదైనా వస్తాయేమో, వాటిని కూడా తీసుకుని, చర్చించి, తరువాత చేద్దాము అంటే కూడా నాకు ఎలాంటి అభ్యంతరం లేదని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- టైమ్ ఫిక్స్ చేసి పంపించండి అని అన్నారు, అది కూడా నేనుఎలా చేయడం లేదు.

శ్రీ సివెూష్: విద్యాసాగరరావు:- మంత్రిగారు ముందు అన్నారు, రాత్రి 12 గంటల వరకు చర్చిద్దామంటే నాకు అభ్యంతరం లేదని అన్నారు. చర్చించా లంటే పర్మిషన్ ఇవ్వాలి. చర్చించడానికి సిద్ధంగా ఉన్నాము.

మిస్టర్ స్పీకర్:- బి.ఎ.సి. ప్రకారం అయనకు కూడా చర్చించే హక్కు లేదు

శ్రీ సివెూష్: విద్యాసాగరరావు:- హక్కు లేకున్నా, మంత్రిగారు పంచాయతీరాజ్ శాఖా మంత్రి.....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అక్కడ నుండి బోడేపూడి వారు చిత్తశుద్ధి లేదు అని అన్నదానికి నేను అన్నాను. మాకు చిత్తశుద్ధి ఉంది అన్నాను.

శ్రీ బి. పురుషోత్తమరావు:- ఇది ప్రజలకు గ్రామ స్థాయిలో పూర్తి అధికారాలు ఇవ్వాలని తలపెట్టిన బిల్లు. ఈ బిల్లును ఈ రోజు మన ముందు పెట్టారు. ఆ బిల్లు మీద

మనం చర్చ చేయడానికి ఆ వివరాలను మనం పూర్తిగా చదువలేదు. ఇది సెలక్టు కమిటీకి పోవడంతో పాటు ప్రజలలో కూడా దీని గురించి పూర్తిగా తెలుసుకున్న తరువాత ఇది మళ్లీ చర్చించడంలో అభ్యంతరం ఏమీ ఉందీ? వాస్తవంగా ఇది రాడికల్ బిల్లు. ఇది వరకు రాలేదు. స్వరాజ్యం వచ్చిన తరువాత గ్రామ్ రూట్స్‌లో ప్రజలకు సంపూర్ణమైన అధికారం ఇవ్వడానికి తలపెట్టిన బిల్లు. ఇటువంటి బిల్లు మీద చర్చ ఎందుకు మనకు.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, ఒకవేళ విద్యాసాగరరావుగారు వాకౌట్ చేద్దామన్నా, వారికి కాజ్ ఆఫ్ యాక్షన్ లేదు. బిల్లు ఇంట్రడ్యూస్ చేయడం అయిపోయింది. ఇంట్రడ్యూస్ చేయడం అయిన తరువాత 3 కోర్సెస్ మనకు ఉన్నాయి. దాని మీద ఫర్థర్ యాక్షన్ ఈ సెషన్‌లో తీసుకోకుండా అట్లా ఒదిలిపెట్టెయ్యడం, లేదా తమరు క్లేమ్ డిస్పోజ్ పిత్ చేసి ఈ రోజు చర్చ చేసి, పూర్తి చేయడానికి అవకాశం ఇవ్వడం. లేదా, సెలక్టు కమిటీకి పంపించడం. ఈ మూటింటిలో దేనికైనా మేము సిద్ధంగా ఉన్నాము. అటువంటప్పుడు ఆయన ఎట్లా వాకౌట్ చేస్తారు?

He has absolutely no cause for that action. He cannot have ground.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, వారు నాకు కజ్ ఆఫ్ యాక్షన్ లేదని అన్నారు, ధర్మారావుగారి స్టేట్‌మేంట్ నాకు కాజ్ ఆఫ్ యాక్షన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండీ మాకు ఆ కాజ్ ఆఫ్ యాక్షన్ వచ్చేసింది. ఇప్పుడు క్రొత్తగా వచ్చింది కాదు. ఈ బిల్లును ఈ సెషన్‌లోనే తీసుకువచ్చి, సంపూర్ణమైన చర్చ చేసి, మొత్తం రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు జరుపకుండా ఒక కుట్ర చేశారు కాబట్టి మీ పద్ధతులకు వ్యతిరేకంగాను, ఈ సెషన్‌ను దుర్వినియోగం చేశారు కాబట్టి దానికి వ్యతిరేకంగాను మా పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాము.

(బి.జె.పి.కి చెందిన గౌరవ సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ ఎం. ఓంకార్:- నేను ఒకరి ఉద్దేశ్యాలలోకి పోవడంలేదు. ఒకరి ఉద్దేశ్యాలను నేను శంకించడం లేదు. ప్రతి పార్టీకి తమ తమ అభిప్రాయాలు చెపుకునే హక్కు సంపూర్ణంగా ఉంది. మేము ఒక ముఖ్యమైన బిల్లు వచ్చినప్పుడు నా వరకు నాకు సంబంధించి, మా ఎం.సి.పి.ఐ.కి సంబంధించి స్పష్టం చేశాము. సెలక్టు కమిటీకి పంపుతూ ఉండండి అని అన్నాము. ప్రభుత్వం వారు పంపుతూలేరు. నిన్న మాత్రం మునిసిపాలిటీకి సంబంధించిన బిల్లును పంపించడానికి సిద్ధపడ్డారు. మార్చి 31లోగా ఎలక్షన్ ప్రాసెస్‌కి అవకాశం లేదు అన్నారు. ఆ తరువాతే ఎలక్షన్స్. ఏదయినా క్లేమ్‌లోపల పంచాయితీ ఎన్నికలకు, మునిసిపాలిటీలకు ఎన్నికలు జరుపుతారనేదానికి విఫలం అయ్యారు. ఇది అందరికి విదితమే. బి.ఏ.సిలో నేనూ భాగస్వామినే, ఆ జరిగిన చర్చలోన్ నేను ఇంకోరకంగా చెప్పాను. దాని ప్రకారంగా బిల్లు పెడ్తామన్నారు. పెట్టారు. దానికి సవరణలు పెట్టాలన్నా

సమయం లేదు. అర్ధరాత్రి, తెల్లవారు కూర్చొని చర్చలు జరిపినా ఏమీ లేదు. బిల్లు చాలా సెన్సిటివ్. విషయాలు చాలా సీరియస్. 4 పార్టీలవారు ఉన్నట్లయితే ఒకటీకాకుంటే ఒకటి రెండు సవరణలంత ఒక్కటి కాకుంటే ఇంకోటి అయినా అంగీకరిస్తారు. లేదా సభలో అత్యవసర సవరణలు పెడ్తారా లేకపోతే బడ్జట్ సమావేశంలో పెడ్తారా. ఎక్కడ పెట్టి నాకూడా అనకాశం ఉంటుంది కాబట్టి సెలెక్ట్ కమిటీకి పంపించడానికి ప్రస్తావించాము. మంత్రిగారిని కోరేదేమంటే వీలయినంత త్వరగా తక్కువ సమయంలో అయ్యేట్లు చూడండి. రెండవది బడ్జట్ సమావేశంలో ప్రత్యేకంగా మున్సిపల్ మరియు గ్రామపంచాయతీ బిల్లులు పరిశీలించడానికి అత్యవసర సమావేశం పిలవండి.

(అంతరాయం)

శ్రీ జె.కె. రెడ్డి:-అధ్యక్షా, నిన్న నాలుగు బిల్లులు ఇంట్రడ్యూస్ చేస్తే రెండు పాస్ చేశారు. రెండు సెలక్ట్ కమిటీకి పోవాలంటే ప్రభుత్వం ఒప్పుకుంది. మామూలుగా ఇటువైపు నుండి ప్రతీ బిల్లుకి సెలెక్ట్ కమిటీకి పంపాలనే వస్తుంది. ప్రత్యేకంగా ఈ పంచాయితీరాజ్ బిల్లులో మాత్రం విద్యాసాగరరావు సిద్ధంగా లేరు. త్వరగా ఎన్నికలు జరగాలి స్థానిక సంస్థలకు మళ్లీ ఎన్నికలు జరగాలని అందరూ కోరుకుంటున్నాము. ఈ ఎన్నికలు త్వరగా జరగాలంటే ఈ బిల్లు సెలెక్ట్ కమిటీకి త్వరగా పంపించవలసిందిగా కోరుతున్నాను. వీరి అభిప్రాయాలతో నేను ఏకీభవిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:-సెలక్ట్ కమిటీకి పంపడానికి మీరంతా ఒప్పుకుంటే అందరూ కలిసి రూల్స్ సస్పెండ్ చేస్తే పంపవచ్చు. నేను రెస్పాన్సిబిలిటీ ఎలా తీసుకుంటాను. నేను ఏమి చేయాలి?

(అంతరాయం)

What step should I take? Now, no discussion on this please.

(అంతరాయం)

Shri D.K. Samara Simha Reddy:- Sir, taking into consideration the views expressed by all the Hon'ble Members of this House, I have no objection to send it to a Select Committee, so that, within a stipulated time, the Select Committee would go into the details of the Bill and furnish its report, so that we can pass the Bill. నాకు అభ్యంతరం లేదు. స్పీకర్‌గారు స్పెషల్ సెషన్‌కి పిలవాలని చెప్పారు. దాని గురించి నేను ఏమీ చెప్పలేను.

Mr. Speaker:- I cannot say anything right now, because Rules No: (317) and 99 are there. మీరంతా ఏకగ్రీవంగా చెప్తే నేను తీసుకోవాలి కానీ సస్పెన్షన్‌కి ఎలా తీసుకోవాలి?

Shri P. Nageswara Rao:- Sir, they can move the Bill. ఏకగ్రీవం అయితేనే మూవ్ చేస్తారా? మేము పార్టిసిపేట్ చేయము. మీరు సలహా ఇచ్చారు. మా అభిప్రాయం చెప్పాము.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, నేను రెండు మాటలు చెప్పి మూవ్ చేస్తాను. ఈ సభలో ఈ బిల్లు ప్రవేశపెడ్తామని మాట చెప్పిన తర్వాత దాని స్వీకారం ఈ సభలో ఈ బిల్లును మూవ్ చేయడం జరిగింది. గౌరవసభ్యులు ఒకవేళ రూల్స్ ఎమెండ్ చేసి ఈ రోజు డిస్కస్ చేయాలని అంటే మేము చర్చించడానికి సిద్ధమే. అంటే మిగతావారు ఎవరూ చేయరాదు. ఈ విషయంలో 10 రోజులు వాయిదావేసి చర్చించాలంటే నేను అంగీకరించడానికి సిద్ధంగా లేను. దీని విషయంలో పబ్లిక్ డాక్యుమెంట్ అయ్యింది. మన అభిప్రాయాలు ప్రజల అభిప్రాయాలు కూలంకుషంగా సేకరించి ఏమయినా మార్పులు ఉంటే సర్దుకుందాము. సెలెక్ట్ కమిటీకి పంపుతాము అంటే రూల్ అమెండ్ చేసి మోషన్ మూవ్ చేయడానికి అభ్యంతరం లేదని మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

After all - anybody is a humanbeing.

(Interruptions)

Mr. Speaker:- The motion can be moved please.

Shri D.K. Samarasimha Reddy:- Sir, with the permission of the Hon'ble Speaker, I beg to move under Rule 317 of the Rules and Procedure and Conduct of the Business in the Andhra Pradesh State Legislative Assembly, that provision of Rule 99 may be suspended for the purpose of refering this Bill i.e., the Andhra Pradesh Panchayat Raj Bill, 1993 to the Select Committee.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మోషన్‌లో భాగస్వామ్యం చవించడం మాకు ఇష్టం లేదు. చేయమని అడగలేదు.

Mr. Speaker:- Motion moved.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఈ రోజు చర్చవద్దంటారు, వోస్ వోస్ చేయమంటారు ఇది ఎక్కడి పద్ధతి, నాకు అర్థం కావడం లేదు.

Shri P. Nageswara Rao:- Sir, now he has moved the Motion. It is before you. That is why we are very clear. I have studied the Bill, because you have given ample time to discuss. I know what is there in this Bill. ఇందులో భాగస్వామ్యం వహించడం మా పార్టీ పరంగా ఇష్టం లేదు. కాబట్టి మా పార్టీ తరపున మేమంతా వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ.పార్టీ గౌరవసభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ పి. వెంకటేశ్వరరావు:- ముందే మా అభిప్రాయం స్పష్టంగా చెప్పాము దీనికి మంత్రిగారు సంసిద్ధంగా లేరు. అందుకు మా పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ(ఎమ్) పార్టీ గౌరవసభ్యులు వాకౌట్ చేశారు)

Mr. Speaker:- The question is: That provision of Rule 99 of the Rules and procedure and Conduct of the Business in the Andhra Pradesh Legislative Assembly be suspended.

(Pause)

Motion was adopted and provision of Rule 99 of the Rules and procedure and Conduct of the Business in the Andhra Pradesh Legislative Assembly was suspended.

Shri D.K. Samarasimha Reddy:- Sir, with your permission, I beg to move that:

"The Andhra Pradesh Panchayat Raj Bill, 1993, be referred to the Select Committee."

Mr. Speaker:- Motion moved.

The question is:-"That the Andhra Pradesh Panchayat Raj Bill, 1993 be referred to the Select Committee"

(Pause)

The Motion was adopted and the Andhra Pradesh Panchayat Raj Bill, 1993 was referred to the Select Committee.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, వాకౌట్ చేసినవారు సెలెక్ట్ కమిటీలో ఉంటారా?

మిస్టర్ స్పీకర్:- చర్చ కోసం వారు వాకౌట్ చేశారేమో? తర్వాత ప్రభుత్వ బిల్లులు తీసుకుందాం.

(2) 1993, ఆంధ్రప్రదేశ్ మతపరమైన భవనములు, స్థలములు బిల్లు.

(Sri K. Yanadi Reddy) Minister for Endowments:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Religious Buildings and Places Bill, 1993."

Mr. Speaker:- Motion moved.

The Question is:
"That leave be granted to introduce the Andhra Pradesh Religious Buildings and Places Bill, 1993."

(Pause)
Motion was adopted and the Bill was introduced.

3-1993 ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకాల పన్ను
(రెండవ సవరణ బిల్లు)

Sri K. Prabhakara Rao:- (Minister for commercial Taxes) Sir, I beg to move that the Andhra Pradesh General Sales Tax (Second Amendment) Bill, 1993 be taken into consideration.

Mr. Speaker:- Motion moved. Now, discussion please.

శ్రీ టి. రాజేశ్వరరావు:- బిల్లు యొక్క సారీయెంటు ఫ్యూచరు చెప్పమనండి అధ్యక్షా.....

శ్రీ వి. నాగేశ్వరరావు:- సారీయెంటు ఫ్యూచరు గురించి అడిగే హక్కు మాకు ఉంది. అది చెప్పడం వారి ధర్మం.

శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్షా, మద్యపాన నిషేధం అమలు చేసినందు వల్ల రాష్ట్ర ఖజానాకు రావలసిన ఆదాయం సుమారుగా 650 కోట్ల కోల్పోవడం అట్లాగే 'వ్యాట్' రివిజను కమిటీ వల్ల దాదాపు 400 కోట్ల రూపాయలు అదనంగా ఖజానాకు ఖర్చు కావడం, అలాగే ఫుడ్ కార్పొరేషన్ వారు ఇస్యూ ప్రైస్ రైజ్ చేసినందువల్ల 200 కోట్ల రూపాయలు అదనంగా ఖర్చు ఖజానాపై పడడం, మొత్తం మీద 1250 కోట్ల రూపాయలు ఖజానాకు లోటు కనిపించడం వల్ల మనము కొన్ని అడిషనల్ రిసోర్సెస్ మొబిలైజ్ చేసుకోవలసినటు వంటి పరిస్థితి కల్గింది. ఇవి గౌరవ సభ్యులకు తెలిసిన విషయాలే. కాబట్టి కొన్ని కొన్ని విషయాలలో ఈ పన్నులు పెంచడం జరిగింది. దీని వల్ల కొంత ఆదాయం సంపాదించాలన్న ఉద్యేశ్యంలో కాన్సొలిడేటెడ్ పైన, గతంలో రూపాయి పది పైసలు పన్ను ఉంటే దానిని ఇప్పుడు 12 పైసలుగా 797 డి.ఓ. క్రింద పెంచడం జరిగింది. అలాగే డ్రగ్స్ విషయంలో

బేసిక్ రేటుని 5 పైసల నుండి 8 పైసలుగా మార్చడం జరిగింది. అడిషనల్ టాక్స్ సర్ చార్జ్ మొదట ఉండేది, మందులపై ఉన్నవారు టాక్సు విషయమై డ్రగ్సు మరియు కెమెస్ట్రీ అసోసియేషన్సు వాళ్ళు రిప్రెజెంటేషన్ ఇచ్చారు, స్పాట్ వేడ్ క్యాస్ ట్రేడింగు ఎఫెక్టు ఉంటుంది, నాయగు అయిదు పేజీలలో టాక్సు పడుతుందని రిప్రెజెంటు చేయడం దానిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని మొదటి స్పాజీ తరువాత టర్నోవరు టాక్సు లేకుండా చేయడం జరిగింది. కేవలం హోల్ సేలర్సు, ఒక ఫస్టు సేల్ లో ఉంటుంది. హోల్ సేలర్సు, రిటేలర్సుకి ఈ జి.ఓ. కి ఎగ్జమ్ప్ట్ చేయడం జరిగింది. అలాగే ప్రక్క ఉన్న రాష్ట్రాలలో మోర్ మాస్ట్ మొత్తంగా బేసిక్ టాక్సు 5 పర్సెంటు నుండి 8 పర్సెంటుకి మార్చాము అది మొత్తం టాక్సు అంతా కల్పుకొంటే 11 పర్సెంటు. బేసిక్ టాక్సుతో కలుపుకొని టర్నోవర్ టాక్సు 11 పర్సెంటు ఔతుంది. మహారాష్ట్రలో అయితే 12 పర్సెంటు ఉంది. కర్నాటకలో 12 పర్సెంటు ఉంది. కర్నాటకలో రిబేట్ లెవల్ టర్నోవర్ టాక్సు ఉంది. అలాగే ల్యాప్ సేవింగ్ డ్రగ్సు విషయంలో టర్నోవర్ టాక్సు ఎగ్జామ్ప్ట్ చేద్దామని అనుకోవడం జరిగింది. ఇలా ఎగ్జామ్ప్ట్ వల్ల లీగల్ డిస్ప్యూట్‌కి తావ తేస్తుందని డ్రగ్సు అండ్ కెమెస్ట్రీ అసోసియేషన్స్ వారు చెప్పిన మీదట దానిని ఎగ్జామ్ప్ట్ చేయమన్నాము.

మిస్టర్ స్పీకరు:– మీరు వినండీ, మీకు తెలుసా··· మిస్టర్ ఓంకార్.

శ్రీ యు. ఓంకార్:– అధ్యక్షా, ఈ బిల్లు వారు పెట్టారు వారు చెప్పింది ఏమంటే 5 కోట్ల 50 వేల రూపాయల ఆదాయం వస్తుందన్నారు, లేడీస్ వాడే కాస్మోటిక్సు పైన 10 పైసలనుండి దానిని 12 పైసలకు పెంచారు, అలాగే డ్రగ్సు పైన అయిదు పైసల నుండి 8 పైసలకు పెంచారు, అది కాకుండా రెండు క్రొత్త వస్తువులపైన కూడా దీనిని విస్తరింప జేశారు, మౌన్‌టెడ్ రిగ్సుపై రూపాయికి ఆరు పైసలు అది ఫస్ట్ పాయింటు ఆఫ్ సేల్సు టాక్సు మీద ఇంకో సెక్షను ద్వారా సేమియా పైన సేమియాతో తినే వాటిపైన పెర్మినెల్ పైన అడీ అంటే ఏమిటో నాకు తెలియదు కాని వాటి పైన పెంచారు. బహుశా మంత్రి గారికి ఒక విషయం గుర్తుకి రానట్లు ఉంది, మక్కజొన్న కంకులపైన, రేగు పండ్ల పైనా, జనాలు ఇష్టపడే సాంబారు పైన ఈ టాక్సుపడితే పదికోట్లు అదనంగా వచ్చేది ఏమో!

మందులపై ధరలు అయిదు పైసల నుండి ఎనిమిది పైసలకు పెంచితే దానిని ఆధారముగా చేసుకొని 12 పైసలకు వారు అదనంగా పెంచుతారు. అలంకరణ వస్తువులైన కాస్మోటిక్సుకి ఎందుకు వెళ్ళారో అర్థం కావడం లేదు. అదంతా వదిలి పెట్టి సేమియా మీదనా పెంచేది. పండుగలకు చేసుకొనే వీటి మీద పెంచడం మంచిది కాదు. ఇది అభివృద్ధి నిరోధకమైనా బిల్లు, ఇది ఇంతటితోటి ఊరుకున్నారు, లేకపోతే మొక్కజొన్న పైన, బొంగుల పేలాలపైన, రేగు పండ్ల పైనా మొదలైన వాటి మీద కూడా పన్ను వేయడానికి తయారౌతారు. మేము దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము. దీనిని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. రాజేశ్వరరావు:– అధ్యక్షా, నాలుగు రకాల్నెన వస్తువులమ్మె టాక్సు పెంచారు, కాంగ్రేసులో ఉన్న మహిళా సోదరీమణులు, నన్నపనేని రాజకుమారి మీగతా సభ్యులు ఉండగా ఈ సౌందర్య సాధనాలమ్మె అలంకరణ వస్తువులమ్మె పన్ను వేస్తుంటే వారు ఎట్లా ఊరుకొన్నారు సార్. మహిళల అలంకరణ వస్తువుల్నెన పౌడరు, లిపిస్టిక్ మొదల్నెన వాటి మ్మెన అమ్మకం పన్ను పెంచి సాధారణ సోదరీ మణుల అందుబాటులో లేకుండా చేస్తుంటే శ్రీమతి అరుణ మొదల్నెన వారు ఊరుకొంటుంటే నేను ఏమనాలి. ఈ రోజు నీటి ఎద్దడి రాష్ట్రంలో ఉంది, దాని గురించి 150 నుండి 160 అడుగులు బోర్లు త్రవ్వి రిగ్గు వేస్తున్నాము, మరి వాటికి అవసరమ్మెన మౌన్టెడ్ రిగ్గుమ్మె అమ్మకం పన్ను పెంచారు, అంతే కాదు, పండుగలకు చేసుకొనే సేమియా మ్మెనా కూడా అమ్మకం పన్ను పెంచారు. ఇంకా రెండు మూడు నెలల్లో బడ్జెట్టు వస్తుంది, ఇంకా మీగిలిన వాటిమ్మెన కూడా టాక్సు పెంచండి. నిన్న ఈరోజు ధరల పెరుగుదల గురించి చర్చించినాము, ఈ రోజు ఈ రకమ్మెన జనాన్ని ఇబ్బంది పెట్టి దొడ్డి దారిన ధరలు పెంచే విధానం మంచిది కాదని కాంగ్రెసు వారికి మనవి చేస్తున్నాను.

సామాన్య జనానికి అవసరమ్మెన వస్తువులమ్మెన, మందులమ్మెన, రిగ్గు మ్మెన, లేడీస్ ఉపయోగించే కాస్మోటిక్సు మ్మెన, జబ్బు వచ్చినప్పుడు, సేమియా కూడా తినలేని పరిస్థితి వచ్చింది. ఈ రకంగా మామూలు వస్తువులమ్మె ధరలు పెంచి అమ్మకం పన్ను పెంచే విధానం మంచిది కాదు. అమ్మకం పన్ను పెంచి ధరలు పెరగడానికి దోహదం చేసే విధానం మంచిది కాదని మీ ద్వారా చెపుతూ, ఈ ప్రభుత్వం యిలాగే మాకు అవకాశం రాదని ఈ పన్నులను సా పెంచి, పెంచి సామాన్య మానవుడి బ్రతుకును దుర్భరం చేయాలనుకోవడం మంచిది కాదు. కాబట్టి దీనిని మీరు ఉపసంహరించుకోవాలని తమద్వారా ప్రభుత్వానికి డిమాండు చేస్తున్నాను. 6.

మిస్టర్ స్పీకరు:– మన ఇండ్లలో కూడా ఆడవాళ్లు వున్నారు కదా వారు యిలా మాట్లాడమని అన్నారా?

శ్రీ టి. రాజేశ్వరరావు:– మన వాళ్లు అని కాదండీ, లేడీసుకు సంబంధించింది. మన వాండ్లు సభలో లేరు కదా? పౌడర్లు, స్నోలమీద కాస్మటిక్సు మీద పన్నులు వేశారు. సబ్బులు, గాజులు, తిలకాల మీద కూడా పన్నులు వేశారని చెపుతున్నాను.

మిస్టర్ స్పీకరు:– అదే నేను ఇంట్లో వారు అడగమన్నారాని అడుగుతున్నా.

శ్రీ టి. రాజేశ్వరరావు:– అదికాదండీ. సభలో లేడీస్ వున్నారు. అమ్మా రాజకుమారిగారూ, అరుణగారు మీకు సంబంధించనదే నండీ....

శ్రీ కె. ప్రభాకరరావు:– రాజేశ్వరరావు గారూ మీరు పొరబడుతున్నారు. గాజులు, బొమ్మలు, కాటుక, పసుపుల మీద పన్ను వేయలేదండీ. అలాంటి వాటికి అది అప్లై కాదు. ఈ విషయం మీరు గమనించాలి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:– థాంక్యు అండీ. మంత్రిగారు గాజులు, కాటుక, కుంకుమ వంటి వాటి మీద పన్ను పడదన్నారు. ఇకముందుకూడా అలాగే పన్ను పడకుండా చూడండి. మా విషయాలను గమనించి చెప్పినందుకు రాజేశ్వరరావు గారికి, మంత్రిగారికీమరొకసారి థ్యాంక్యు అండీ. మేము కూడా తప్పుగానే అర్థం చేసుకొన్నాం మిమ్మల్ని అలా గమనించ లేదు తరువాత మంత్రిగారు చెప్పారు అయా ఐటెమ్స్‌పై పన్నులు లేవని, యికముందు కూడా పన్నులు వేయవద్దని చెప్పండి.

శ్రీ యం. ఓంకార్:– దీని అర్థం చెప్పండి. The tax on ccsmetics and toilet preparations has been increased from 10 paise in a rupee to 12 paise in a rupee... This is what has been mentioned in the Statement of Objects and reasons. మరి దీనికి ఏమంటారు? అమ్మా బేఫ్ బిఫ్‌గారూ టాయిలెట్ సోప్పు, పర్‌ఫ్యూమ్స్ స్నోలు, పౌడర్లు, బూతుపేసుం అన్నిటి మీదా పన్ను వేశారమ్మా. వారు చెప్పే మాట యిది. మిమ్మలను కూడా తప్పుతోవ పట్టిస్తున్నారు.

శ్రీమతి ఫాతిమా ఇబ్రహీం:– ఇంతకు ముందు ఇదే అసెంబ్లీలో ఇదే బిల్లు వచ్చినప్పుడు మేము ఇదే విషయం చెప్పాం. అప్పుడు కూడా ఇదే విధంగా చెప్పారు. ఇప్పుడు మళ్ళీ ఇదే బిల్లు వచ్చింది. ఇప్పుడు కూడా ఇదే విధంగా చెప్తున్నారు. ఇంతకు ముందు ఇదే బిల్లు వచ్చినప్పుడు మేము ఇదే విధంగా చెప్పాం. ఇప్పుడు కూడా ఇదే విధంగా చెప్తున్నాం

సెలలు పోతే ఎలాగూ బడ్జెట్లు వస్తుందికదా? మళ్ళీ అప్పుడు కొత్త బడ్జెట్లు అంటూ పన్నులు పెంచుతారు. దేశం మొత్తం మీద వుంది మనకూ పెంచాలంటూ ... పెంచుతారు. మరి యిప్పుడు ఎందుకు పెంచుతున్నారు నాకు తెలీయడం లేదు. మీరు కేంద్ర పాలసీ ఇక్కడ కూడా అడాప్ట్ చేస్తున్నారు. కనుక దీనిని మీరు బందు చేయండి.

శ్రీ కె. ప్రభాకరరావు:– అధ్యక్షా, నేను మొట్టమొదటే చెప్పాను. 1200 కోట్ల రూపాయలు భర్తీ చేయడం కోసం అనేక రకాలుగా కొన్ని పన్నులు విధించి రినోవేన్ మొబిలైజ్ చేసే అవసరం వుందని. ఇందులో పెద్దలు శ్రీ ఓంకార్ గారూ, రాజేశ్వరరావుగారూ అన్యాయం అన్నారు. ఈ కాస్మటిక్సులో పన్నులు వేయడంలో అన్యాయం జరగలేదు. కొన్నిటికి మాత్రం పన్ను వేయడం జరిగింది. అది ఏదో లగ్జరీయస్ ఐటమ్సు మీద మాత్రం పన్నులు వేయడం జరిగింది. కుంకుమ, కాటుక వంటి కాస్మటిక్సు పై ఎక్సెంప్షన్ యివ్వడం జరిగింది. ఆ రేసు ఒకటి వుంది. అందులోకి యివి రావు.

శ్రీ టి. రాజేశ్వరరావు:– ఏవేవో లిస్టు చెప్పండి. ఒక ఉదాహరణ యివ్వండి.

శ్రీ కె. ప్రభాకరరావు:– లిస్టు చాలా వుంది. యావరేజ్ భారం మాత్రమే పడుతుంది. అలాగే సేమ్యా మీద, గోధుమ పిండి మీద అంటున్నారు. వాటి మీద మనకు 4 శాతం టాక్సేషన్ దేని మీద వుందో వాటిమీద 4 శాతం కాకుండా, ఒక శాతం మాత్రమే వేస్తున్నాం. వేటిమీద్దేతే ఆల్రెడీ టాక్సులేదో దాని మీద 4 శాతం, లేని వాటిమీద ఒక శాతం మాత్రం పడుతోంది. సేమ్యాకుడా నిత్యావసరం అయినదీ కాదు, ఏదో పండుగలకు వాడుకునేది. పేదవాడు రోజూ వాడేది కాదు. అలాంటి వాటిపై టాక్సువేశాం. నిత్యావసరాల పై వేయడం లేదు. యవరేజ్‌గా వాడే వస్తువులపై వేస్తున్నాం. అదీ ముందు టాక్సు వేస్తే, తరువాత ఒకశాతం మాత్రమే పడుతోంది. లేని చోట్ల 4 శాతం పడుతోంది. ఎప్పుడో పండుగలకు వాడుకునే ఈ స్యూడిలిపై టాక్సు వేసినంత మాత్రాన సామాన్యునికి భారం కలుగుతుందని నేను అనుకోవడం లేదు. సెంట్లు, కాస్మటిక్సు, పర్ఫూమ్స్, పౌడర్లు, స్నోలు, హేరాయల్, హేర్ టానిక్సు, టూత్ పౌడరు....

శ్రీ టి. రాజేశ్వరరావు:– రోజూ వాడే టూత్ పేస్టు, స్నోలు నిత్యావసరాలు కాదా? వాటి మీద కూడా పన్నువేస్తే యింక మిగిలినవి ఏమి వున్నాయి.

శ్రీ కె. ప్రభాకరరావు:– మీరు ప్రతిదానికి యిలా అంటే పన్ను వేయవద్దు అంటే, ఇక ప్రభుత్వం మనుగడ కష్టం.

శ్రీ జి. రాజేశ్వరరావు:– నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ తగ్గించండి; కార్పొరేషను లను తగ్గించండి; ప్రభుత్వం పరంగా వున్న ఖర్చు తగ్గించండి, బెండర్సుకు అయ్యే ఖర్చు తగ్గించండి. అభివృద్ధి కార్యక్రమాలను అదుపు చేయండి. అంతేగానీ సామాన్యుడి నిత్యావసరాలమ్మ సన్నులు చేసి ధరలు పెంచవద్దు;

(ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు.)

శ్రీ కె. ప్రభాకరరావు:– పెద్దల సలహాలకు నా ధన్యవాదాలు. అవసరం వచ్చినప్పుడు తప్పకుండా పాటించడానికి ప్రయత్నం చేస్తాను; అలాగే రిగ్స్ మీద కూడా. అందులో కంప్లిషన్, ఛాసీస్, రిగ్ అని 3 ఐటమ్సుగా వుంటాయి. ఈ మూడూ కలిసి రిగ్ కన్‌స్ట్రక్ట్ చేయడం జరుగుతుంది. అయితే కొంత మంది రిగ్ సపరేట్ ఐటమ్ అనీ, ఛాసీస్ సపరేట్ అనీ అనడం వల్ల టాక్స్ అఫిషియల్స్ కన్‌ఫ్యూజ్ కావడం వల్ల అనేక మంది అధికారులు To avoid that confusion అపుడు ఏమి చేసినామంటే రిగ్స్‌తోబాటు చాసిస్ ని సపరేట్ చేసిదాని మ్మీనా టాక్స్ చేయడం జరిగింది. ఇది కేవలం కన్‌ఫ్యూషన్ ఎవాడ్ చేసుకోడానికి మేము చేసినాము; అలాగే మరి అంతకన్న గౌరవసభ్యులు చేసినటువంటి విమర్శలు నేను వాటికి చెప్పిన సమాధానాలను దయచేసి అపార్థం చేసుకోవద్దు అని మనవిచేస్తున్నాను.

శ్రీ ఇబ్రాహింబిన్ అబ్దుల్లా మస్కతి:– అధ్యక్షా! నేద వాళ్లు తిన్నే మందులమ్మీనా కూడా మీరు ట్యాక్సు చేసారు;

శ్రీ కె. ప్రభాకరరావు:– అధ్యక్షా! నేను చెప్పేది మందుల మీద మొట్టమొదట టర్నోవర్ ట్యాక్సు ఉండేది; కాని తరువాత హోల్‌సేలర్సు, సబ్ హోల్‌సేలర్సు, రీటెయిలర్సు ఇలా ఐదు విభాగాలు ఉండడంవల్ల కాన్‌కేడింగు ట్యాక్సు ఎక్కువ అని చెప్పి ధర ఎక్కువ ఉంది అనే ఉద్దేశ్యంతో, రాష్ట్రం మొత్తం వాళ్లు వచ్చి రిప్రజంటేషన్ చేసిన తరువాత ఫస్టు సేలు మీద మాత్రమే టర్నోవర్ ట్యాక్సు పెట్టి హోల్‌సేలర్సు, సబ్–హోల్‌సేలర్సు, రిటెయిలర్సు మీద టర్నోవర్ ట్యాక్సు తీసివేయడం జరిగింది; మొత్తం ఇప్పుడు ట్యాక్స్ అంతా కలుపుకొని బేసిక్ టెక్స్ 5 పెర్సెసలు నుంచి 8 పెర్సెసలకు పెంచాము సర్‌చార్జ్ అన్నీ కలుపుకొని 11 పెర్సెసలు మాత్రమే అవుతుంది. కర్నాటక రాష్ట్రం తీసుకోండి 10 శాతం ఉంది. మహారాష్ట్రలో 12 శాతం ఉంది. మనకు మొత్తం కలుపుకొని 11 శాతం మాత్రమే ఉంది. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే మన ట్యాక్స్ ఎక్కువగా లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతి:– అధ్యక్షా! ఇది మంది మీద పడుతుంది తప్పక ఎందుకంటే ఇవ్వాళ మనం 10,20 30 శాతం దొంగవి మందులు మీద 100 శాతం, 200 శాతం డబ్బు తింటున్నారు; దానికి ఏమ్మీనా పెట్టుకో, ఇవి మంది మీద పడుతాయి ఏమీ లాభం. నాకు అదే అర్థంకావడంలేదు; టర్నోవర్ ట్యాక్సు ఇస్తారని ఇది

మంది మీద తీసుకొంటారు; ఏది ఎట్లా అయినా తీసివేయాలి. టర్నోవర్ ట్యాక్సు వీళ్ళ వేసి ఇవాళ మంది మీద వేస్తున్నారు.

శ్రీ కె. ప్రభాకరరావు:– అధ్యక్షా! మనం ఇతర రాష్ట్రాలలో ఉన్నటువంటి ట్యాక్సేషన్‌తో పోల్చుకుంటే ఇది వేవలం 11 శాతం ఉన్నది అధికం కాదు అని మనవిచేస్తున్నాను. మహారాష్ట్ర 12 శాతం కర్నాటక 10 ప్లస్ రిటెయిల్ వేలు టర్నోవర్ ట్యాక్స్ ఉంది. కాబట్టి మనదే అదికాదు అనిచెప్పి మనవిచేసుకొంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:– అధ్యక్షా! టర్నోవర్ ట్యాక్సు ఆర్డినెన్సు ప్రకటించగానే వాళ్ళ దగ్గర వసూలు చేయకముందే వాళ్ళు దృష్టిలో పెట్టుకొని పెంచేశారు. రెండవదశలో మీరు టర్నోవర్ టాక్సు వేస్తాం అన్నారు. అంతకు ముందు పెంచింది తరువాత పెంచింది వాళ్ళు కొనసాగిస్తారు. దానిని వాళ్ళు ఆపలేదు. ఇప్పుడు మీరు 8 పైసలు దానిని 12 పైసలు పెంచుతున్నారు. దీనికి తోడు అదనంగా పడుతుంది. కాబట్టి వాళ్ళు ఇది వరకు పెంచింది తగ్గించరు. ఇప్పుడు దీని వల్ల అదనంగా పెరుగుతుంది. ఎందుకు మీరు మాకు మాయమాటలు చెబుతారు; ప్రభుత్వం ఒక్కొక్క విషయంలో వస్తే ఎ.సి. రిటీయన్సు ఫ్యాక్టరీకి సహాయం చేయాలని 33 కోట్ల రూపాయలు ఉచితంగా ఇచ్చారు. 5.5 కోట్ల రూపాయలు కోసం సేమీయా తినే పదార్థాల మీద ఏమిటండీ,. అధివృద్ధి నిరోధక చర్య ఉపసంహరించుకోమని కోరుతున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు:– అధ్యక్షా! ఉపసంహరించుకోవడానికి సిద్ధంగా వేము రయత్నిస్తే అభ్యంతరం పెట్టకుండా ఈ బిల్లును పాస్ చేయమని సభవారిని కోరుతున్నాను.

శ్రీ ఇబ్రహీం టీన్ మస్కతి:– అధ్యక్షా! ముందు ప్రజలు చూస్తున్నారు ప్రభుత్వాన్ని అన్ని చేసుకోమనండి.

శ్రీ జె.కె. రెడ్డి:– అధ్యక్షా! మొత్తం ప్రక్క రాష్ట్రాలతో మనం కంపేరుచేసుకొని ఏమీ ఎక్కువ లేదు అన్నారు; In all types of taxes వేసుకొని మద్యాసు ఉన్నది కర్నాటక, మహారాష్ట్ర ఈ యొక్క రాష్ట్రాలలో ఉన్నటువంటి ట్యాక్సు స్ట్రక్చరును ఎలాగు ఉందో, అదే విధంగా మన వేటులో అన్నిటికి ఇంప్లిమెంటు వేస్తారా అని వేను అడుగుతున్నాను; total taxation structure ఒకే పరిధిలోకి తీసుకు రాగల్గితే ఇది చాలా బాగుంటుంది. చాలా మంది వెలిబుచ్చినట్లుగా తీవ్ర ఆహారంమీద మామూలుగా వేడీస్ వాడుకునే కాస్మటిక్సునైన, మందులనైన రిగ్గులు చానిస్ దానికి సంబంధించి పెట్టారు. ఇది ప్రత్యేకంగా ప్రభుత్వం రిగ్గు ఉపయోగించేటటువంటి రిగ్గు ఎన్నో ఉన్నాయి; వాటికి రేట్లు పెరుగుతాయి. పంచయితీరాజ్ బోర్డువెల్సు వేయాలన్నా ఇంకా ఇరిగేషన్ వేయాలన్నా మీరు పెంచినారు; తిరిగి ప్రభుత్వం మీద భారం పడుతుంది. ఇంకా

ఎవరి మీదకు పోదు. తిరిగి రైతుల మీదకు వస్తుంది. ఇవి అన్నీ చిన్న చిన్నవి అన్నీ మీరు ట్యాక్స్ పెంచుకొని ఆ రాష్ట్రం ఈ రాష్ట్రం అని కంపారిటివ్ స్టేటుమెంటు తీసుకొచ్చి పెడితే ఏమీ బాగా వేదండి. దయచేసి పునరాలోచన చేయండి. ఈ ట్యాక్స్ ఎంత ఉపయోగకరంగా ఉన్నది. అలాగే ట్యాక్సు ఎవేజన్ ఎంత ఉన్నది. దాని గురించి ఆలోచన చేయండి ట్యాక్స్ వేసుకొంటూ వేసుకొంటే వేర్ ఈజ్ ద ఎండ్ దీనిని పునరాలోచన చేస్తారా అని మీద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్షా! శ్రీ జె.కె. రెడ్డిగారు పర్సెంటు పాయింటు రెండు శాతం డ్యూటీ విషయంలో మీరు కంపేరిటివ్ శాతం ఇతర ఐటమ్సు నాచరుల్‌గా ప్రతి సంవత్సరం కూడా ఇతర రాష్ట్రాల ట్యాక్సేషన్ It is a question of economic warfare. ఆదాయం పెంచుకోడానికి వనరులు గురించి అప్పుడప్పుడు పెంచుతూ ఉంటారు. వారు పెంచినప్పుడు మనం కూడా వారిని బాధేస్తు చేసుకోడానికి మనం దృష్టిలో వాటిని కూడా పెట్టుకొని తప్పకుండా ప్రయత్నం చేయాలి. ఉదాహరణ చెబుతాను; 1992లో మోటారు చెక్కీస్ మీద విజయవాడలో 5 కోట్ల రూపాయలు ఎక్కువ వచ్చేది. ఒరిస్సా రాష్ట్రంలో ట్యాక్స్ తగ్గించడంతోటి ఒక సంవత్సరంలో మనకు వచ్చే ఆదాయం 5 కోట్ల రూపాయల దాకా తగ్గిపోవడం జరిగింది. It is a question of economic warfare లిక్కర్స్ ఉన్నాయి పాండిచేరిలో తక్కువ ధర పడుతుంది. ఒక్క బాటిల్ విస్కీ బ్రాంది 70/- 80/- రూపాయలు పాండిచెరి రాష్ట్రానికి ఉన్న రాష్ట్రానికి తేడా ఉంది. వాళ్ళు ఆదాయం కోసం అమ్ముతున్నారు. To compete with them is an economic warfare. We have to rationalise our structure also. అలాగే దృష్టికి వచ్చినప్పుడు సలహా ప్రకారంగానే ఇతర రాష్ట్రాల వారికి మనకు తేడా ఉన్నప్పుడు మన బిజినెస్ పోతుంది అనుకొన్నప్పుడు మనం దానిని రేషనలైజేషన్ చేసుకొన్నాము. ఈ బిల్లును ఏ అభ్యంతరం లేకుండా ఏకగ్రీవంగా పాస్ చేయమనికోరుతున్నాను.

శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతి:-అధ్యక్షా! ఉత్తర ప్రదేశ్‌లో మొత్తం సేల్సు ట్యాక్స్ తీసివేశారు. మీరు ఏమీచెబుతారు? మొత్తం సేల్సు ట్యాక్సు తీసివేశారు. మీరు పెంచుతూ పోతున్నారే.

Mr. Deputy Speaker:- Now the questioon is:

"That the Andhra Pradesh General Sales Tax (Second Amendment) Bill, 1993 be taken into consideration".

(Pause)

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా! ఈ బిల్లుకు అసమ్మతిగా నేను వాకౌట్ చేస్తున్నాను

(వాకౌట్ చేశారు)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

Mr. Deputy Speaker:- Now the question is:

"That clause 2, clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clause 2, clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri K. Prabhakar Rao:- Sir, I beg to move:

"That the Andhra Pradesh General Sales Tax (Second Amendment) Bill, 1993 be passed."

Mr. Deputy Speaker:- Motion moved. Now the question is:

"That the Andhra Pradesh General Sales Tax (Second Amendmet) Bill, 1993 be passed."

(Pause)

The motion was adopted and Bill was passed.

(4) 1993, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమనిధి (సవరణ) బిల్లు.

Sri A. Dharma Rao (On behalf of Sri K. Vijayabhaskara Reddy):- Sir, I beg to move:

"That the Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 1993 be taken into consideration."

Mr. Deputy Speaker:- Motion moved. Now, discussion on the consideration of the Bill.

Sri A. Dharma Rao:- Sir, there is no need for discussion on this Bill because it is very small bill. Moreover, it is an amendment bill. I request the Hon'ble Members to pass it.

Mr. Deputy Speaker:- Now, the question is:

"That the Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 1993 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

Clause 2. Clause 1. Enacting Formula and Long Title

Mr. Deputy Speaker:- There are no amendments to Clause 2 Clause 1, Enacting Formula and Long Title. Now, the question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Long Title to stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri A. Dharma Rao:- Sir, I beg to move.

"That the Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 1993 be passed."

Mr. Deputy Speaker:- Motion moved. Now, the question is:
"That the Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 1993 be passed."
(Pause)
The motion was adopted and the Bill was Passed.

(సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

(5) 1993, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయేతర భూముల పన్ను నిర్ధారణ (సవరణ) బిల్లు.
Sri K. Ram Reddy:- Sir, I beg to move:

"That the Andhra Pradesh non-Agricultural Lands Assessment (Amendment) Bill, 1993 be taken into consideration."

Mr. Speaker:- Motion moved.

5.40 p.m.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:- ఈ బిల్లు ఉద్దేశాలు చెప్పమనండి మంత్రిగారిని.

శ్రీ కె. రామిరెడ్డి:- అధ్యక్షా, ఇది సింపుల్ అమెండుమెంటు. 1963వ సంవత్సరం నుండి యీ ఎసెస్‌మెంటు గురించి ఆలోచన చేయ లేదు. పోతే దీనిలో, యింతకుపూర్వం తహసీల్దారు క్రింద వుండే దానిని యం. ఆర్. ఓ. జ్యూడిసీడిక్షన్ క్రిందకు మార్చడం జరిగింది. రెండవది, 63లో వున్న ఎసెస్‌మెంటును కొంత వరకు పెంచడం జరిగింది. దీని గురించి షోలాపూర్ లీడర్‌షిప్ మాట్లాడినప్పుడు వారు సలహాలు యిచ్చారు. రెసిడెన్షియల్ పర్పస్ కొరకు పెంచడం మంచిది కాదన్నప్పుడు అగ్రికల్చరల్ అమెండుమెంటు మూవ్ చేస్తున్నాను. ఇకపోతే పెనాల్టీయల్ రీవిజోర్సెస్ గురించి ఆలోచన చేసినప్పుడు, రూపాయ

వీలువ తగ్గిన విషయాన్ని దృష్టిలో పెట్టుకున్నప్పుడు ఇండస్ట్రియల్ అండ్ కమర్షియల్ పర్పస్ కొరకు ఉపయోగించే దానికి పెంచడం జరిగింది, రెసిడెన్షియల్ పర్పస్ కొరకు అన్న దాని మీద కొద్దిగా పెంచడం జరిగింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రెడ్డి:-షీకర్ సెక్షన్ను పెన కూడ వేస్తున్నారా?

శ్రీ కె. రామిరెడ్డి:- 100 చ.గ.ల బిల్డింగ్స్ వున్న చోట ఎగ్జంప్షన్స్ ఇవ్వడం జరిగింది. వీలే దీనిని షీకర్ సెక్షన్నుకు వర్తించకుండా అమలులోకి తీసుకు వస్తాము.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:- అధ్యక్షా, ఎనిమిదవ పంచవర్ష ప్రణాళికలో రీసోర్సెస్ పెంచుకోవడానికి బడ్జెటులో ప్రతిపాదించకుండా మధ్యంతరంగా పన్నులు పెంచి ప్రజల వెన్ను విరచడం మంచిది కాదు; మధ్యంతరంగా పెంచడం సాంప్రదాయం కాదు. అది సరైన పద్ధతి కాదు; ఇంతకు ముందు ప్రతిపక్ష నాయకులతో మాట్లాడితే రెసిడెన్షియల్ పన్ను వేయకూడదని చప్పారని అన్నారు. నా సలహా కూడ ఇండస్ట్రియల్ పర్పస్, కమర్షియల్ పర్పస్ అవే దాని మీద వేయడానికి మద్దత్తునిస్తాము-అయితే రిసిడెన్షియల్ పర్పస్ థర్డ్ కేటగిరీలో-15,000 నుండి 50,000 అని వున్న దానిలో 15 పైసలు అని వున్న దానిని తీసి వేయాలని కోరుతున్నాను. రెసిడెన్షియల్ పర్పస్ కొరకు సెస్ వేయకపోవడం మంచిదని మా వుద్దేశము. మూడవ కేటగిరిలో రెసిడెన్షియల్ పర్పస్ క్రింద వున్న దానిని రద్దు చేయుమని ఎబుతున్నాము; మధ్యంతరంగా పన్నులు వేయకుండా బడ్జెటు పెట్టినప్పుడే వేయడం మంచిదని మెతున్నాను.

శ్రీ కె. రామిరెడ్డి:- అధ్యక్షా, నోటిఫికేషను యివ్వడం జరిగింది. జూలై 1, నుండి అమలులోకి వచ్చింది. దయచేసి అందరు పాసు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఇబ్రహీం షేక్ అబ్దుల్లా మస్కతి:- స్పీకర్ సర్, ఇవాళ లాస్ట్ డే, అందరికి కొంత కొంత అవకాశం యివ్వండి-జీరో అవర్లో లాగా.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, రామాయణములో పిడుకల వేటలాగా ఇదేమిటీ? ఆ బిల్లు పాస్ అయిన తరువాత ఒక్కొక్కరు రెండు నిమిషాలు చెబితే ఓపిగ్గా వింటాం.

Mr. Speaker:- Now, the question is:

"That the Andhra Pradesh non-Agricultural Lands Assessment (Amendment) Bill, 1993 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

Mr. Speaker:- There are no amendments to Clauses 2 and 3. Now, the question is:

"That Clause 2 and Clause 3 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 and 3 were added to the Bill.

CLAUSE-4

Sri K. Ram Reddy:- Sir, I beg to move.

"That in the Schedule of Clause 4 against item 3, in column 4 for '15 Paise' substitute '5 Paise'.

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That in the Schedule of Clause 4 against item 3, in column 4 for '15 Paise' substitute '5 Paise'.

(Pause)

The amendment was carried.

Sri K. Ram Reddy:- Sir, I beg to move:

"That in the Schedule of Clause 4 against item 4 in column 4 for '25 Paise' substitute 15 Paise'.

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That in the Schedule of Clause 4 against item 4 in column 4 for '25 Paise' substitute '15 Paise'.

(Pause)

The amendment was carried.

Sri K. Ram Reddy:- Sir, I beg to move:

"That in the Schedule of Clause 4 against item 5 in column 4 for '25 Paise' substitute '20 Paise'.

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That in the Schedule of Clause 4 against item 5 in column 4 for '25 Paise' substitute '20 Paise'.

(Pause)

The amendment was carried

Mr. Speaker:- Now, the question is:

"That Clause 4, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 4, as amended, was added to the Bill.

Clause 1. Enacting Formula and Long Title:

Mr. Speaker:- There are no amendments to Clause 1, Enacting Formula and Long Title. Now, the question is:

"That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri K. Ram Reddy:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Non-Agricultural Lands Assessment (Amendment) Bill, 1993 be passed."

Mr. Speaker:- Motion moved. Now, the Question is:

"That the Andhra Pradesh Non-Agricultural Lands Assessmet (Amendment) Bill, 1993 be passed."

(Pause)

The Motion was adopted and the Bill was Passed.

శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతీ :- ఇప్పుడు బిల్ పాస్ అయిపోయింది కదా అని రామిరెడ్డి గారు అన్నారు. ఇప్పుడు మాట్లాడే అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ :- రెండు నిమిషాలు మాట్లాడండి.

సభాకార్యక్రమము

శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతీ :- జనాబ్ స్పీకర్ సాహెబ్ ఇంతకు ముందు సెషన్‌లో మన మంత్రి మహమ్మద్ జానీ గారు మంత్రిగా ఉన్నప్పుడు మాకు హామీ ఇచ్చారు. ఆ హామీ ఏమిటంటే మైనారిటీ కమీషన్‌కు ఇవ్వవలసిన 1 కోటి 61 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు. ఆ డబ్బు ఇవ్వలేదు. ఆ డబ్బు ఇవ్వాలని కోరుతున్నాను.

అల్పసంఖ్యాకుల కమిషన్ కు ఒక మెంబర్ తక్కువగా ఉన్నారు. ఆ మెంబర్ ను నియమించడానికి ఎటువంటి అభ్యంతరాలు లేవు. ఆ కమిషన్ కు ఒక

విషయం ప్రభుత్వం పరిశీలించి ఆ షేరు మార్పవలసిందిగా కోరుతున్నాను. గతంలో శంకరయ్యగారు చనిపోయినప్పుడు కూడా ఇట్లాగ మాట చెప్పి పంపత్సరంవరకు జీ.ఓ. ఇవ్వబేదు.

డాక్టరు పి. శంకరరావు:– అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోటు చేసుకున్నాను. దాని విషయం పరిశీలన చేస్తాము.

శ్రీ డి. వినమల్లయ్య:– అధ్యక్షా, నా నియోజక వర్గంలో చిగురుమామిడి గ్రామంలో మొన్న 19వ తేదీన బొల్లమల్లి సావిత్రి అనే హరిజన యువతి కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్నది. ప్రాణం పోయేముందు ఆమె వాంగ్మూలం ఇచ్చింది. అక్కడ అదే పోలీసు కానిస్టేబులు ప్రక్క ఇంటిలో ఉంటున్నాడు, ఆయన ఇంటిలో వాష్ పోయిందని, ఆ వాష్ నేను తీసాను అని నానా భీభత్సం చేసి తిట్టాడు, తిట్టడమే కాకుండా పోలీసు స్టేషనుకు పిలిపించి దెబ్బలు కొట్టాడు. ఆ అవమానం భరింపలేక చేను చనిపోతున్నాను అని ఆమె తన మరణ వాంగ్మూలం ఇచ్చింది. నిజంగా ఆయన నేరస్థుడు కనుక ఆయనను 302 సెక్షను క్రింద బుక్ చేసి ఆయనపై కఠిన చర్యలు తీసుకొని ఆ కుటుంబానికి తగినటువంటి నష్టపరిహారం ఇవ్వాలని నేను హోం మినిస్టరుగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:– ఇది హరిజన హెరాస్‌మెంటు అని చెప్పారు కనుక తప్పకుండా అవసరమైన చర్య తీసుకుంటాము. ఇది మామూలుగా అయితే రిప్లయి చెప్పనక్కర లేదు.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– అధ్యక్షా, మంత్రి రోశయ్య గారు అటెన్షన్ పై 7. చేయాలి నేను చెప్పబోయే విషయం మీద. యిదివరలో రాజేశ్వరరావు గారు చేశారు. సా. అనాడు మంత్రి రోశయ్యగారుబల్ల గుద్ది మాట యిచ్చారు. నేను మరల చెబుతున్నాను. కానిస్టిట్యూషనులో ఆర్టికల్స్ 29, 30 ప్రకారం–మైనారిటీ ఇనిస్టిట్యూషన్ ఒకటి మహబూబ్‌నగర్ డిల్లాలో జడచర్లలో యం.బి మైడికల్ కాలేజీ అని ఒకటి ఏర్పాటు చేసి ఎడ్వరైజ్‌మెంటు చేసి అప్లికేషన్లు కాల్‌ఫర్ చేసి అప్లికేషన్లు ద్వారా కొంత లక్షల రూపాయలు వసూలు చేసి బ్యాంకులో డిపాజిటు చేసి స్టూడెంట్సును ఎడ్మిట్ చేసుకుని ట్యూషన్లు ప్రారంభించారు. వారిని ఎగ్జామినేషనుకు కూర్చుండబెట్టి మత్తం చేస్తున్నారు. మొదటి బ్యాచ్ అయినది. అందులో 65 మంది స్టూడెంట్సును తీసు న్నారు. మరల రెండవ బ్యాచ్ గురించి పేపర్సులో ఎడ్వరైజ్‌మెంటు చేసి రెండవ బ్యాచ్ శ్రేణను గురించి ప్రయత్నాలు చేస్తున్నారు. యిదివరలో మా సభ్యులు చెప్పిన మీద గవర్నమెంటు కొన్ని చర్యలు తీసుకున్నది. ఆ చర్యలలో భాగంగానే సి.బి ఐ.డి. ఎంక్వైరీ దీని విషయంలో పెట్టారు. బ్యాంకులలో ఉన్నటువంటి డబ్బును సీజ్ యడం జరిగింది. తరువాత దాని మీద ఏమి యాక్షను తీసుకున్నారో తెలియదు. లాస్ట్ యరు బ్యాచ్ 65 మంది ఎగ్జామినేషనుకు కూర్చోవడానికి అర్హులు కాదు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పర్మిషన్ యిస్తేనే గాని ప్రయివేటు కాలేజీలకు వారిని ఎగ్జామినేషను

కూర్చోపెట్టడానికి వీలు పడదు; మొదటి బ్యాచ్ విషయం తేలకుండానే మరల రెండవ బ్యాచ్ గురించి ఎడ్వర్టైజ్‌మెంటు చేసినారు. మొదటి బ్యాచ్‌లో 65 మందిలో 4 గురు సూపరింటెండ్సు మాత్రమే మెనారిటీస్ ఉన్నారు. మిగతా 60 మంది మెజారిటీకి సంబంధించిన వారు ఉన్నారు. ప్రభుత్వం ఈ విధంగా కళ్ళు మూసుకుని ఉంటే మెనారిటీ కుక్క గోడుగుల్లాగ పెరిగిపోతున్నాయి. ప్రభుత్వం దీని విషయంలో ఎటువంటి చర్యలు తీసుకుంటున్నదీ, ఏమి యక్షను తీసుకంటారో, తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:– గౌ. సభ్యులు చెప్పినది విన్నాను. యిదివరకు తెలిసినదే. మరల దీని విషయంలో ఫ్రెష్‌గా చూసి ఏ పేపర్‌లో ఏమి యాక్షను తీసుకోవాలో అప్పుడే మాట లాలోచిస్తాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– కరువు విషయం అన్ని జిల్లాలకు సంబంధించినటువంటి విషయం. దీని విషయంలో చర్చ గురించి మొదట ఎడ్జిటేషన్ చేయడం జరిగింది. కరువు ప్రాంతాలలో ఉన్నటువంటి పరిస్థితుల విషయంలోనూ. మంచినీటి సమస్య గురించి మంత్రిగారిని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. రాంరెడ్డి:– అధ్యక్ష, యిదివరకే అందరి కలెక్టర్సుకు చెప్పడం జరిగింది. పూర్తిగా ప్లాన్సులో రెడిగా ఉంచమని చెప్పడం జరిగింది. మంచినీటి విషయంలో కూడా డబ్బు యివ్వడం జరిగింది. ఈ రోజున దీని మీద చర్చ ఉందనే ఉద్దేశ్యంతో – ముందుగానే సభ్యుల ముందు పూర్తి వివరాలతో ప్రత్యేకించి ఫిగర్సుతో డ్రాట్ విషయంలో రిపోర్టు ఉంచినానని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. పురుషోత్తంరావు:– కర్నీనగరు అదిలాబాదు కలుపుతూ మధ్యలో గోదావరి నది మీద వెంగళరావు గారి హయాములో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. కాని యిప్పటి వరకు పూర్తి కాలేదు. గత 20 సంవత్సరాలు నుంచి ఆ బ్రిడ్జి పూర్తి కావడం లేదు. అదే కోస్తా, కృష్ణా జిల్లాలో శంకుస్థాపన చేసినటువంటి బ్రిడ్జిలు ఎప్పుడు పూర్తి అయినవి. కర్నీనగరు అదిలాబాదు మధ్య గోదావరి నది మీద బ్రిడ్జి నిర్మాణము పూర్తి అయితే సుమారు 50, 60 కిలోమీటర్లు దూరము తగ్గుతుంది. ప్రజలు యిబ్బంది పడుతున్నారు. కోల్ బెల్ట్ ఏరియా అవ్వడం వలన పబ్లిక్ రష్ ఎక్కువ అయినది. ట్రాఫిక్ రష్ ఎక్కువ అయినది. ఈ సంవత్సరమైనా ఆ బ్రిడ్జి నిర్మాణము పూర్తి చేస్తారా అని మంత్రిగారిని మీద్వారా అడుగుతున్నాను. దయచేసి గోదావరి నది మీద ఈ బ్రిడ్జిని మార్చి నెల్లోపల పూర్తి చేయడానికి చర్యలు తీసుకొంటారా ? అని మంత్రిగారిని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ జి. యాదగిరి రెడ్డి:– మా కానిస్టిట్యూయన్సులో–ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ కార్పొరేషను, వారు ఇరిగేషను బోర్డు వారు 46 లక్షల రూపాయలతో ఒక ప్లాను తయారు చేశారు. డ్రింకింగు వాటరు గురించి, ఇరిగేషను ఫెసిలిటీ గురించి 2 కోట్ల 50 లక్షల రూపాయలతో ఎస్టిమేట్ చేశారు. దీని వలన 36 యకరాలకు నీరు సాగు అవుతుంది.

నల్లగొండ పట్టణానికి మంచినీటి సప్లయి జరుగుతుంది. దీని విషయం మంత్రిగారు నోట్ చేసుకోవాలి.

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, కరువు పీడిత ప్రాంతాలలో, వర్షాలు లేకపోవడం వలన భూములు సాగుకాలేదు. అదే విధంగా తుఫాను వలన పంటలు పాడైపోయిన చోట యకరానికి 200 రూపాయలు యిస్తామని ప్రభుత్వం వారు ప్రకటించారు. ఎప్పటి నుంచి వీరు చేస్తున్నారు?

శ్రీ కె. రాంరెడ్డి:– జి.ఓ. ఇస్యూ చేసినాము. కలెక్టర్లుకు ఇన్‌స్ట్రక్షన్లు యిచ్చినాము. డాటా కలెక్ట్ చేసి ఆ ప్రకారంగా యివ్వవలసిందిగా చెప్పడం జరిగింది.

శ్రీ పి. రామయ్య:– యిది మేజరు ఇరిగేషను సమస్య. నా నియోజకవర్గము నీడమోలులో గత రెండు సంవత్సరాల క్రిందట మ్నెనరు డ్రెన్స్ మరమత్తులు చేయించారు. యిప్పటికి వాటి బాపతు నిధులు విడుదల చేయలేదు. మరమ్మత్తు చేసిన కంట్రాక్టర్లు గడ్డలు, మీసాలు పెంచుకుని చేవదాసులు వలె తిరిగివోయిన, మానిన వంటలతో అక్కడ నిధుల వెంబడి తిరుగుతున్నారు. తరువాత తూటు, గుర్రపు డెక్క కూడా తీయించారు. దాని విషయంలో కూడా డబ్బులు చే చేయలేదు. డ్రెన్లు మరమ్మత్తులు బాపతు సామ్కు, తూటు, గుర్రపు డెక్క తీయించిన బాపతు సొమ్ము విషయంలో, వారికి వెంటనే చే చేసేందుకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరుతున్నాను. యిది చాలా తీవ్రమైన విషయం. వారు చాలా ఆందోళన చెందుతున్నారు. వెంటనే నిధులు రిలీజ్ చేయవలసిందిగా అందుకు తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె. రాఘవరావు:– యిసుక లీజు పద్ధతిని తీసి వేయడం జరిగింది. కాని కొన్ని పల్లెలలో, తీసివేయలేదని గొడవ చేస్తున్నారు. ఆ జి.ఓ. ఇంప్లిమెంటు చేస్తున్నారా లేదా అనే విషయం, పల్లెలలో గొడవలు లేకుండా చూడవలసిందిగా దీని మీద యిక్కడ గనుల శాఖ మాత్యులను చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యం. కోదండరెడ్డి:– యిది హోం మినిష్టరు గారికి సంబంధించినంతవరకు ఇస్యూ, గతములో యిక్కడనే 304 నిబంధన ప్రకారం ఈ విషయం లేవనెత్తడం జరిగింది. లాటరీలు నెలకు ఒకసారి తీస్తారు. కాని హైదరాబాదులోనూ–నా నియోజకవర్గములోనూ రోజుకు 18 సార్లు తీస్తూ ఉంటారు. ఈ లాటరీ సిస్టమును మాత్రము గమనములో ఉన్నటువంటి లాటరీలు, మట్కా జూదం కంటె దారుణంగా ఉంది. రిక్షావారు, బీదవారు, రోజు కూలీ చేసుకునేవారు, చదువుకుని నిరుద్యోగులుగా ఉన్నవారు, దీని వలన పాడైపోతున్నారు. వారి ఆస్తులు, ప్రాణాలు, సొమ్ములు పోతున్నవి. గౌరవనీయులైన మంత్రిగారికి కూడా తెలుసు–గుంటూరు జిల్లాలో ఈ సమస్య విషయంలో వారు ఎదుర్కొంటున్నారు. మీ ద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటే – చట్టం ఉన్నప్పటికి– హోం డిపార్టుమెంటు ద్వారా దీని విషయంలో రాష్ట్రములో ఉన్నటువంటి అన్ని పట్టణాలలో

ఈ వ్యాపారం జరుగుతున్నది కాబట్టి దీనిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని, (విధముగా ఆ పేదవారికి న్యాయం చేకూర్చాలని కోరుతున్నాను·

శ్రీ సివాచ్· వెంకట హరి రామ జోగయ్య:–అధ్యక్షా, రాష్ట్రంలో యిసుకలేజు పద్ధతి తీసి వేస్తూ ప్రభుత్వము నిర్ణయం చేసింది· కొన్ని కొన్ని చోట్ల ఆక్షను పెట్టడం, వారితో ఎగ్రిమెంటు కావడం జరిగింది· కొన్ని ప్రాంతాలలో ఆక్షన్ పెట్టడం, కొన్ని చోట్ల లీజుకు ఇవ్వడం జరిగింది· ఎక్కడయితే ఆక్షన్ లీజుకు ఇవ్వడం జరిగిందో, దానిపైన లీగల్ ఒపీనియన్ తీసుకొనడానికి, ఆ విషయం అడ్వకేట్ జనరల్ పరిశీలనలో వుంది· వారికి నోటీసు ఇవ్వాలా లేక డైరెక్టుగా చేయడమా· అనేది ఒపీనియన్ వచ్చిన తరువాత నోటీసు ఇచ్చి, కాన్సెల్ చేయాలని వుంది· ఒపీనియన్ వచ్చిన తరువాత దానికి సంబంధించిన వారికి ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుంది· లీజులు లేనిచోట కాళీగా వుండే ప్రాంతాలలో ఏవి సీనరేస్ కట్టకుండానే ఇసుకను తరలించుకొని వెళ్లడానికి అభ్యంతరమేమీ లేదు·

7·10 సా· శ్రీ ఏ· ధర్మారావు:– కోదండరెడ్డి గారు లాటరీస్, మట్కా, జూదము గురించి హైదరాబాదు సిటీలో జరుగుతున్నదని కంప్లయింట్ ఇచ్చారు· లాటరీస్‌కు సంబంధించి కొన్ని చట్టపరంగా ఇబ్బందులున్నప్పటికీ రాష్ట్రము మొత్తం మీద ఇది దీన్ని కంట్రోల్ చేసి, తీవ్రమైన చర్యలు అన్ని చోట్ల తీసుకోవడం జరుగుచున్నది· ఇంకా ఎక్కడయినా కాద్దో, గొప్పో జరుగుతూ వుంటే మా దృష్టికి తెచ్చినట్లయితే కఠినమైన చర్యలు తీసుకొంటామని మనవి చేస్తున్నాను· వాటిని రూపు మాపడం రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఉద్దేశము·

శ్రీ జి· అమృత కుమార్:– అధ్యక్షా, నా నియోజక వర్గము కొండేపిలో మూసి, పాలేరు రెండు నదులు ప్రవహిస్తున్నవి· ఆ నది ప్రక్కన వున్న బోక్· చెట్లు వేసి, లిప్ట్ ఇరిగేషన్ స్కీముకు నీరు రాకుండా పోవడం, వాటిని లీజుకు కూడా ఇవ్వడం జరుగుచున్నది· చాలా ఇబ్బందికరంగా వుంది· వీటి మీద ఎటువంటి చర్యలు తీసుకుంటారో రెవిన్యూ మంత్రి గారు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ కె· రాఘిరెడ్డి:– తప్పకుండా తీసుకుంటాను·

శ్రీ ఎం· మహేధర్ రెడ్డి:– అధ్యక్షా, ఇది ఆరోగ్య శాఖ మంత్రిగారికి సంబంధించినది· మా కందుకూరు మునిసిపాలిటీ ఏర్పడి గత ఆరు సంవత్సరాలు పైచిలుకు అయింది· రెవిన్యూ హెడ్‌క్వార్టర్సు డివిజన్· గత సంవత్సరం నుండి అక్కడ 30 పడకల ఆసుపత్రి పేరుకు మాత్రమే వుంది· అక్కడక్కడ 12 పడకల ఆసుపత్రులు నడుస్తున్నవి· కాని సరియైన కంపౌండు గాని, డాక్టర్లు గాని, మందులు గాని ఎక్విప్‌మెంటు గాని వుండవు· గతములో నెదురుమల్లి జనార్ధనరెడ్డి గారు కందుకూరు పట్టణానికి వచ్చినప్పుడు 60 పడకల ఆసుపత్రిగా చేస్తామని హామీ ఇచ్చారు· అప్పుడున్న రోశయ్య గారు దానికి సూచనప్రాయంగా, దాని మీద ఏ మేరకు చర్యలు తీసుకున్నారో తెలియ జేయాలని కోరుతున్నారు·

శ్రీ కె. రోశయ్య:– మహీధర రెడ్డి గారు చెప్పిన ఇన్‌ఫర్మేషన్ తీసుకొని మరల చూచి, ఎక్కడుందో ఏ స్టేజిలో వుందో వివరాలు తెలుసుకొని పరిష్కారానికి కావలసిన ప్రయత్నము చేస్తాను.

శ్రీ కె. పి. కొండారెడ్డి:– ప్రకాశం జిల్లా శాసన సభ్యులకు అసెంబ్లీ సమావేశము చివరి రోజున చాలా మంది సభ్యులకు అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

అధ్యక్షా, ఈ మధ్యనే మూడు నెలల క్రితం పెద్దలు, గౌరవనీయులు విజయభాస్కర రెడ్డిగారు, పెద్దలు ఫయినాన్స్ మరియు ఆర్థిక శాఖామాత్యుల వారు మార్కాపురం పట్టణానికి వచ్చిన సందర్భములో, ప్రకాశం జిల్లా, కడప జిల్లా, నెల్లూరు జిల్లాలకు సంబంధించిన వినుకొండ ప్రాజెక్టు దాదాపు 750 కోట్లతో ప్రిలిమినరీ ఎస్టిమేట్స్ తయారు చేశారు. ఆ రోజు బహిరంగ సభలో ఇన్వెస్టిగేషన్స్ 1994 మార్చి లోపల పూర్తి చేస్తామని చెప్పారు. ఆ హామీని త్వరలో పూర్తి చేయాలని ఫయినాన్స్ మినిష్టరు గారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:– ప్రిలిమినరీ ఇన్వెస్టిగేషన్స్ జరుగుతున్నాయని అన్నారు. అది వచ్చిన తరువాత, గవర్నమెంటు చర్య తీసుకుంటుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విష్ణువర్ధన రెడ్డి:– అధ్యక్షా, ఇది మత్స్య శాఖ మంత్రి గారికిసంబంధించినది. మా తీర ప్రాంతములో రొయ్యల పెంపకము విస్తీర్ణంగా వచ్చింది. ఈ ప్రాంతములో రొయ్యల పిల్లలను హేచరీస్ నుండి కొనకుండా, బ్రాకిష్ వాటర్‌లో వుండే నాచురల్ సీడ్‌ను పట్టుకొని రావడం వల్ల,–ప్రయివేటుగా కొనడంవల్ల, నాచురల్ సముద్రములో వుండే మత్స్యకారులకు రొయ్యలు లభ్యము కాకుండా,వారి వృత్తికే దెబ్బతగులుతున్నది. మత్స్య శాఖా మాత్యుల వారు సమాధానము చెప్పవలెనని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. వి. హరిరామ జోగయ్య:– నేను నోట్ చేసుకొన్నాను.

శ్రీ కె. వి. నర్సిరెడ్డి:–అధ్యక్షా, చీలకలూరిపేటలో 15–9–93న ఇందిరా వికాస పత్రాలు కోటి రూపాయల మేరకు పోయాయని పెద్ద గందరగోళంగా వుంది. ఎరువుల డీలర్ అయిన దివిల్లె వెంకట కోటయ్య అనే అయన 80 పత్రాలు పోయాయని, ఒక్కొక్కటి రు. 2,500 విలువైనవి కంప్లయింట్ ఇవ్వడం, 20–9–93న మద్దూరు హరిబాబు అనే అతనికి 40 పత్రాలు దొరికాయని, పోతేసులంతా కొట్టాయి, పెద్ద మోసము, గోలుమాలు జరిగితే దీన్ని సి.బి.సి.ఐ.డి. విచారణ చేశారు. సుమారు కోటి రూపాయలు విలువైన పత్రాలు పోయాయని పట్టణములో ప్రజలందరూ, జిల్లాలో

గందరగోళంగా వుంది· సి·బి·సి·ఐ·డి· చేత త్వరలో విచారణ చేసి, వారికి న్యాయము చేయాలని హోం మినిష్టరు గారిని కోరుతున్నాను·

శ్రీ ఎ· ధర్మారావు:– పరిశీలన చేస్తాను·

శ్రీ జె·కె· రెడ్డి:– అధ్యక్షా, ఇది మీ గురించి చెబుతున్నాను·ఇందులో రెండు రకాలుగా మీరే దీనిలో వున్నారు· ఒకటి న్యాయవాదులుగా, రెండవది స్పీకరుగా వున్నారు· మేము 304 నిబంధన క్రింద నోటీసు ఇస్తే మీరు నిరాకరించారు· మూడు మాసాలకు పైగా ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో న్యాయవాదులు ఆందోళన చేస్తున్నారు హైకోర్టు బెంచి కోసము· దీనికి 304 క్రింద నోటీసు ఇచ్చాము· ఈ అసెంబ్లీలో డిస్కషన్ వస్తే, ప్రభుత్వం వైపు నుండి హామీ వస్తుందని ఆశించాము· దాన్ని మీరు అడ్మిట్ చేయకుండానే·····

మిస్టర్ స్పీకర్:– మీరు పిటిషను ఇచ్చారు· దాన్ని ఫార్వర్డ్ చేసి, సి·యం· గారికి అప్పజెప్పడం జరిగిందని తెలియజేయడం కూడా జరిగింది·

శ్రీ జె·కె· రెడ్డి:– ఎన్నో రోజుల నుండి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు· కోర్టులు లేవు· న్యాయవాదులు రావడం లేదు· ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకోకపోతే, ప్రజలు ఎంత కాలము ఇబ్బంది పడాలి? మీ దృష్టికి తెస్తే, మీరెనా–ధర్మారావు గారు న్యాయ వాదులే, మీరూ న్యాయవాదులే· డిప్యూటీ స్పీకరుగా వచ్చిన వేదవ్యాస్ గారు కూడా న్యాయవాదులే· ఇంతమంది న్యాయవాదులెనా, ప్రజలకు న్యాయం జరగడం లేదు· ప్రజలు ఇబ్బంది పడుతున్నారు·

మిస్టర్ స్పీకర్:– న్యాయ న్యాయలు కోర్టులు మూస్తాయి· న్యాయవాదులు మూస్తారు·

శ్రీ ఏ· ధర్మారావు:– ఆ విషయంలో ప్రభుత్వం యొక్క స్టాండు లోగడ సి·ఎం· గారు క్లారిఫయి చేశారు· న్యాయవాదుల నుండి పిటిషన్ వచ్చినప్పుడు మొన్న శాసన సభలో నేను కూడా చెప్పడం జరిగింది వారు చీఫ్ జస్టిస్‌ను కూడా కలిసినట్లుంది· వారు కూడా వారియొక్క ఒపీనియన్ చెప్పివుంటారు· ఈ విషయంలో ఆందోళన విరమింపుకొని, న్యాయవాదులు కోర్టులకు పోతే మంచిది· కోర్టులకు న్యాయవాదులు వెళ్లటట్లు సభ్యులు వాళ్లకు సలహా ఇచ్చినట్లయితే బాగుంటుంది·

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:– అధ్యక్షా, మన స్టేట్ స్వాతంత్ర్య సమరయోధులకు ఇచ్చేటటువంటి 400లకు రు· 500 ఇస్తామని చెప్పి క్విట్ ఇండియా స్వర్ణోత్సవాల సందర్భములో ప్రకాశం జిల్లాలోని వీరాలలో జరిగిన కాన్ఫరెన్సులో స్వయంగా మన ముఖ్యమంత్రిగారు వారందరికి వాగ్దానము ఇవ్వడం జరిగింది· ఇంతకు ముందు ముఖ్య మంత్రిగా ఉన్నటువంటి జనార్ధనరెడ్డిగారు కూడా ఉచిత బస్‌పాసులు, మందులు, ఇవన్నీ ఇస్తామని చెప్పారు· దాని విషయములో ఏమిటంటే ఇప్పుడు పెన్షన్ను మినిస్టరు గారు

ఉన్నారు, రెవెన్యూ మినిస్టరు గారు ఉన్నారు. వారిని ఏదయినా మాట చెప్పమనండి. ఎందుకంటే చాలా అరకొరలతో వారి శేషజీవితాలు నడుస్తూ ఉన్నాయి. రు. 400 నుంచి రు. 500 ఇస్తామని వాగ్దానము చేశారు. ఫైనాన్సు మినిస్టరుగారు దయచేసి ఈ స్లేట్ ఫ్రీడం ఫైటర్సుకి ఇచ్చిన ఆ మాటను నిలబెట్టుకుంటామని చెప్పండి.

శ్రీ కె. రోశయ్య:– వారు చెప్పినటువంటి విషయాన్ని నోట్ చేసుకున్నాము. మాసి, ఏ స్లేట్‌లో ఉందో ఏమిటో–వాగ్దానం చేసిన మాటను అమలుపరిచేదానికి ప్రయత్నం చేస్తాము.

